ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

విజయవాడ 5-6-2019 బుధవారం సిటీ సంపుటి 45 . సంచిక 296

రూ. 6-50 పేజీలు 20+20

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

9 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

- 57 మంది ఉన్నతాధికారుల బదిలీ
- భారీగా ఐపీఎస్‌లు.. నలుగురు ఐపీఎస్‌లకు స్థానచలనం
- సీఆర్‌డీఏ కమిషనరుగా లక్ష్మీనరసింహం
- జీఏడీలో రిపోర్టు చేయాలని 12 మందికి ఆదేశం

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో కొత్త సర్కారు కొలువు దీరిన నేపథ్యంలో పాలనా యంత్రాంగంలో పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. 53 మంది ఐఏఎస్‌లు, నలుగురు ఐపీఎస్ అధికారులను మంగళవారం ప్రభుత్వం బదిలీ చేసింది. 9 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక అందరూ ఊహిస్తున్నట్లుగానే తొలి విడతలో భారీ ఎత్తున ఐఏఎస్‌లకు స్థాన చలనం కలిగింది. వీరిలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కీలక పదవుల్లో పని చేసిన ఇంధన, పెట్టుబడులశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, జల వనరులశాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఏఆర్ అనూరాధ, సీఆర్‌డీఏ కమిషనరు చెరుకూరి శ్రీధర్, రవాణాశాఖ కమిషనరు బాలసుబ్రమణ్యం, జెన్‌కో ఎండీ విజయానంద్, సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ షణ్మోహన్ తదితరులు 12 మందిని సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. చంద్రబాబు కార్యాలయంలో పని చేసిన నలుగురిని ఇప్పటికే బదిలీ చేసిన ప్రభుత్వం వీరిలో గిరిజాశంకర్‌ను మాత్రమే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనరుగా నియమించింది. కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో సీఎంఓలో పని చేసిన (మిగతా 6లో)

సీఎం ముఖ్య సలహాదారుగా అజేయకల్లం

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఈనాడు, అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌కు ముఖ్య సలహాదారుగా ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి అజేయ కల్లం నియమితులయ్యారు. (మిగతా 6లో)

1 కురిశెటి రవిశ్రీతేజ మార్కులు: 155
2 పి.వేద ప్రణవ్ 150
3 గొర్తి భానుదత్త 148

టాప్ 10 అబ్బాయిలే

- ఇంజినీరింగ్‌లో వారిదే పైచేయి
- తొలి పదిలో తెలంగాణ విద్యార్థులు ఆరుగురు
- 10 నుంచి ఆన్‌లైన్‌లో ర్యాంకు కార్డులు
- ఇంజినీరింగ్‌లో 74.39 శాతం.. వ్యవసాయ-ఫార్మసీలో 83.64 శాతం ఉత్తీర్ణత

ఈనాడు, అమరావతి: ఏపీఎంసెట్-2019 ఇంజినీరింగ్‌లో అబ్బాయిల హవా కనిపించింది. మొదటి పది ర్యాంకులను వారే కైవసం చేసుకున్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారు ఆరుగురు విద్యార్థులున్నారు. ఇంజినీరింగ్‌లో మొత్తం 74.39 % మంది విద్యార్థులు అర్హత (మిగతా 6లో)

17 నుంచి కౌన్సెలింగ్! 10లో



ముఖ్యమంత్రి జగన్‌కు స్వరూపానందేంద్ర ఆశీస్సులు

- విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన జగన్
- రాజశ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలు

6లో

విశాఖలోని శారదాపీఠంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని దీవిస్తున్న పీఠాధిపతి స్వరూపానందేంద్ర

కోహ్లి డుప్లెసిస్

సమరమే..

- ప్రపంచకప్‌లో భారత్ తొలి మ్యాచ్ నేడే
- దక్షిణాఫ్రికాతో కోహ్లి బృందం ఢీ

సమయం: మధ్యాహ్నం 3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

మంగళవారం హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయండి

- వ్యయభారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది
- హైకోర్టు ఏసీజేతో ముఖ్యమంత్రి

6లో

రాష్ట్ర అడ్వొకేట్ జనరల్‌గా సుబ్రమణ్యం శ్రీరామ్

- ఉత్తర్వులు జారీచేసిన సర్కారు

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ జనరల్(ఏజీ)గా సుబ్రమణ్యం శ్రీరామ్‌ను నియమిస్తూ సర్కారు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం ఈ మేరకు జీవో జారీచేశారు. శ్రీరామ్ బుధవారం ఏజీగా హైకోర్టులో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం. ప్రస్తుత ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ సమర్పించిన రాజీనామా లేఖను ప్రభుత్వం ఆమోదించింది. 1969 జులైలో జన్మించిన శ్రీరామ్.. 1992 ఆగస్టులో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. సీపీ రాములు వద్ద న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. రాములు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయిన అనంతరం సొంతంగా ప్రాక్టీసు ప్రారంభించారు. రాజ్యాంగం, విద్య, సర్వీసు సంబంధిత కేసులను వాదించడంలో పేరు గడించారు. 2009 నుండి 2011 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ)గా సేవలు అందించారు. మరోవైపు అదనపు ఏజీగా పొన్నవోలు సుధాకర్‌రెడ్డి నియామకంపై త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం.

ఐరోపా హవా అయిపోయింది..

అమెరికా ఆధిపత్యమూ సన్నగిల్లుతోంది..

ఈ శతాబ్దం

ఆసియాదే!

ఇందుకు చైనా చేపట్టిన 'జీఆర్ఐ' ప్రాజెక్టు బాటలు వేస్తుంది

ప్రముఖ అంతర్జాతీయ వ్యూహకర్త పరాగ్ ఖన్నాతో ముఖాముఖి..

11లో

కేంద్రంపై పోరాటమే

- హోదా, విభజన అంశాలపై ముందుకే..
- కార్యకర్తలపై దాడులు సరికాదు
- బాధితులకు అండగా నిలుద్దాం
- భవనాల అప్పగింత ఏకపక్ష నిర్ణయమే
- లోక్‌సభ నియోజకవర్గాలవారీగా తెదేపా కమిటీలు
- పార్టీ ముఖ్యనేతలతో చంద్రబాబు సమావేశం

14లో

దేన్నైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలి

- తెదేపా కార్యకర్తలతో చంద్రబాబు నాయుడు

5లో

ఏడాదికోసారే తిరుమలకు రండి

- వీఐపీలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి సూచన
- కుటుంబసమేతంగా శ్రీవారి దర్శనం
- మళ్లీ రాజకీయాల్లోకి రానని స్పష్టీకరణ

3లో

శ్రీవారి సేవకురాలిగా అన్నప్రసాదం వడ్డిస్తున్న వెంకయ్యనాయుడి సతీమణి ఉష

ఇదీ సంగతి!

సోషల్ మీడియా వివరాలతోపాటు నువ్వు ఎప్పుడెలా ఆలోచిస్తావో చెప్పే నీ డైరీ, బ్రెయిన్ స్కాన్, కిడ్నీ స్కాన్, గుండె ఈసీజీ, రక్త పరీక్ష రిపోర్టు, ఎక్స్‌రే కూడా కావాలి.

గొలుసు దుకాణాలు 10 రోజుల్లో బంద్

- నేటి నుంచే తొలగింపు ప్రారంభం కావాలి
- వారం రోజుల్లో మార్పు కనిపించాలి
- నిర్వాహకులకు తొలుత కౌన్సెలింగ్
- తీరు మారకపోతే బెయిలుకు వీలులేని కేసులు
- ఎక్సైజ్‌శాఖ సమీక్షలో నిర్ణయం

ఈనాడు - అమరావతి

రాష్ట్రంలో మద్యం గొలుసు దుకాణాలను తొలగించేందుకు ఎక్సైజ్‌శాఖ కార్యాచరణ ప్రారంభించింది. బుధవారం నుంచే తొలగింపు ప్రక్రియను ప్రారంభించి వారం రోజుల్లో మార్పు తేవాలని, 10 రోజుల్లో రాష్ట్రంలో మద్యం గొలుసు దుకాణమే లేకుండా చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఆ దిశగా ప్రతి గ్రామానికో ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను, ప్రతి మండలానికో ఎక్సైజ్ ఎస్సైను బాధ్యులుగా నియమించాలని నిర్ణయించింది. ఆయా గ్రామాల పరిధిలో గొలుసు దుకాణాల తొలగింపు బాధ్యతలను పూర్తిగా వారికే అప్పగించనుంది. దశల వారీ మద్యపాన నిషేధం అమల్లో భాగంగా తొలుత మద్యం గొలుసు దుకాణాలన్నింటినీ తొలగించాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.సాంబశివరావు, ఎక్సైజ్‌శాఖ కమిషనరు ముఖేష్ కుమార్ మీనా మంగళవారం విజయవాడలోని ఎక్సైజ్ కమిషనరేట్‌లో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గొలుసు దుకాణాలు ఎక్కడెక్కడ ఉన్నాయి? వాటిని ఎవరు నిర్వహిస్తున్నారు? ఎన్ని ఉన్నాయనే సమాచారాన్ని వెంటనే సేకరించి చర్యలకు ఉపక్రమించాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ సమావేశాలు (మిగతా 6లో)

తితిదే డైరెక్టర్ల రాజీనామా ఆమోదం

ఈనాడు, అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్లు పొట్టూరి రమేశ్ బాబు, చల్లా రామచంద్రా రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు కె.రాఘవేంద్రరావుల రాజీనామాలను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెదేపా హయాంలో నియమితులైన వీరు ఇటీవల రాజీనామా చేసిన విషయాన్ని తితిదే కార్యనిర్వహణాధికారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఆమోదిస్తున్నట్లు జీవో విడుదలైంది.

EKALAVYA IAS ACADEMY
IAS Coaching for the Sincere & Committed
DEGREE & Long-Term Students
UPSC Mains
Test series starts from – June 8th 2019
Beside Nagarjuna Hospital, Kanuru, VJA, Ph:6300181832

SI & కానిస్టేబుల్స్(ILB)
RRB(NTPC), GROUP-D
2వ బ్యాచ్: నేడే 10am తెలుగు & జనరల్ మీడియం జనరల్ & హాస్టల్ కలదు
శ్యామ్ ఇన్స్టిట్యూట్ కాకినాడ 98482 56254 98481 36254

సమాచార హక్కు చట్టం కార్యకర్త దారుణ హత్య

మండే శ్రీను

చోడవరం, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా చోడవరం పట్టణానికి చెందిన సమాచార హక్కు చట్టం కార్యకర్త మండే శ్రీనును (44) మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. ఆయన ముఖాన్ని చిద్రం చేసి గుర్తించలేని విధంగా చేశారు. చోడవరం ద్వారకానగర్‌లోని తన ఇంటి నుంచి మరో చోటకు శ్రీను ద్విచక్ర వాహనంపై వస్తుండగా దుండగులు అడ్డగించారు. దీనిని గమనించిన ఆయన భార్య రక్షించాలని కేకలు వేస్తూ ఇంటిపైపు పరుగులు తీసింది. ఈ సమయంలోనే దుండగులు శ్రీనుపై దాడికి దిగి ముఖాన్ని చిద్రం చేశారని పోలీసులు తెలిపారు. ఆయన అక్కడికక్కడే చనిపోయారు. కుటుంబ సభ్యులు పరుగున వచ్చేసరికి దుండగులు పరారయ్యారు. అధికారుల అవినీతిపై సమాచార హక్కు చట్టం ద్వారా శ్రీను వివరాలు రాబట్టేవారు. దీన్ని సహించలేకే కొందరు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఆయన గతంలో కాంగ్రెస్ పార్టీ చోడవరం పట్టణశాఖ అధ్యక్షుడిగా ఉండేవారు. ఇటీవల ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌ను వీడి వైకాపాలో చేరారు.

92 మంది భారతీయులకు క్షమాభిక్ష

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: దుబాయ్ జైళ్లలో మగ్గుతున్న 92 మంది భారతీయులకు క్షమాభిక్ష లభించింది. వీరిలో తెలుగువారు కూడా ఉన్నారని, రంజాన్ పండుగ నేపథ్యంలో వీరిని విడుదల చేసే అవకాశం ఉందని గల్ఫ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఐసంత్‌రెడ్డి తెలిపారు.

KL UNIVERSITY (DEEMED TO BE UNIVERSITY) VIJAYAWADA Ph: 0866-2577715
NAAC ACCREDITED A++ GRADE
Recognised as CATEGORY 1 UNIVERSITY by UGC, Ministry Rank of MHRD
KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD Ph: 040-23542127
KONERU LAKSHMAIAH EDUCATION FOUNDATION
(Deemed to be University estd., u/s 3 of UGC Act 1956)
EXCLUSIVE B.Tech COUNSELLING for EAMCET, JEE, CBSE & IPE CANDIDATES - VIJAYAWADA & HYDERABAD Campuses
08th June 2019 saturday & 09th June 2019 Sunday From 9.00 AM
*Candidates belonging to Open Category with
• EAMCET (AP / TS) Ranks 1- 50000 • JEE '19 - 60% & above
• IPE(AP) - 8.5 CGPA & above • IPE(TS) - 800 Marks & Above
• CBSE - 8.0 CGPA & Above
*Candidates belonging to EAMCET (AP/TS), IPE (AP / TS) Categories who have not applied earlier can directly attend the counseling
• 25% of the seats are reserved for these categories

CATEGORY	SCHOLARSHIPS				
	100%	50%	25%	15%	10%
EAMCET(AP&TS) Ranks	01-1000	1001-2000	2001-3000	3001-4000	
JEE MAINS percentile	95% & above	90% & above	85% & above	80% & above	
INTER(AP) CGPA	9.95 & above	9.90 & above	9.85 & above	9.80 & above	
INTER(TS) Marks	985 - 989	980 - 984	975 - 979	952 - 974	
CBSE/CISCE/IB/CAMBRIDGE	9.0 CGPA & above	8.75 CGPA & above	8.5 CGPA & above	8.25 CGPA & above	

EDUCATION LOANS : Students can apply education loans from the bank counters being kept at the campus counselling centers.
Director: 9490 36 1111 - Vijayawada - 9848432777, 7997995695 | Hyderabad - 9966695455, 9550344777, 9030027222 | Guntur - 7997995733 / 5696 | Khammam - 9290429635 | Prakasam - 7997995698 | Nellore - 7997995702 | West Godavary - 7997995730 | East Godavary - 7997995705 | Visakhapatnam - 7997995706 | Tirupati - 7997995713

Dr. KKR's GOWTHAM HIGH SCHOOLS
Gudavalli : 9160444111, Gudiwada: 9160444222, Guntur: 9160444477, Vizag: 9160100211, Rajahmundry: 9160444493, Hyderabad: 9160100203
e-mail: kkr_gis@yahoo.co.in, website: www.kkrgowtham.com
Andhra Pradesh • Telangana.
Dr. KKR's గౌతమ్ ఐఐటీ ఫౌండేషన్ స్టూడెంట్స్...
ఆల్ రౌండర్స్
నిన్న జేఈఈ మెయిన్స్‌లో చరిత్ర సృష్టించారు
నేడు ఏపీ ఎంసెట్‌లో అద్భుతంగా నిలిచారు
No. 1 School in IIT Foundation
ఎంసెట్‌లో 10 లోపు 3 స్టేట్ ర్యాంకులు
సాధించిన Dr. KKR's గౌతమ్ పూర్వ విద్యార్థులు.
AP EAMCET 2019 Engineering
3rd STATE RANK | 7th STATE RANK | 10th STATE RANK
State 3rd Rank G Bhanu Datta H.T.No. 5676220296
State 7th Rank GVKS Likhith H.T.No. 5476220299
State 10th Rank A Venkata Abhinav H.T.No. 5376220019
State 23rd Rank G Hithendra Kasyap H.T.No. 5276220279
State 26th Rank J Mukesh Reddy H.T.No. 5495210368
State 31st Rank P Charith Reddy H.T.No. 5395210697
State 32nd Rank LSH Vardhan Reddy H.T.No. 5576210231
State 45th Rank V Sathwik H.T.No. 5395210938
State 46th Rank KR Sreeman Reddy H.T.No. 5376220373
State 49th Rank B Yajneesh Gowtham H.T.No. 5595210078
State 51st Rank G Sathvika H.T.No. 5276240074
State 52nd Rank DS Chandra Sai H.T.No. 5276230091
State 58th Rank Ch Surya Sai Ram H.T.No. 5176250033
State 61st Rank Kshitij Raj H.T.No. 5176220438
State 63rd Rank Alladi Ajay H.T.No. 5176250005
State 65th Rank PVS Preetham H.T.No. 5676230346
State 77th Rank NV Sai Gangadhar H.T.No. 5576210286
State 93rd Rank K Gowtham Sai H.T.No. 5776260101
State 95th Rank G Santosh H.T.No. 5593210321
100లోపు ర్యాంకులు 19
ఏపీ ఎంసెట్ -19లో Dr. KKR's గౌతమ్ పూర్వ విద్యార్థుల విజయం... ఓ అద్భుతం, ఓ సంచలనం. ఎంసెట్‌లో విజయం సాధించిన మా పూర్వ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపకులకు శుభాభినందనలు... మీ డా॥కెకెఆర్

శంషాబాద్ విమానాశ్రయంలో త్వరలో బాడీస్కానర్లు

ఈనాడు, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో బాడీస్కానర్లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న క్రమంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోనూ ఆ తరహా సదుపాయం అందుబాటులోకి రానుంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలోని 84 విమానాశ్రయాల్లో వీటిని అమర్చేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం విమానాశ్రయాల్లో తనిఖీల కోసం డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు (డీఎఫ్ఎండీ), హ్యాండ్ హెల్డ్ డివైజ్‌లను వినియోగిస్తున్నారు. విమానం ఎక్కేందుకు అనుమతించేముందు వీటి ద్వారా ప్రయాణికులను తనిఖీ చేస్తారు. శరీరంలో ఏవైనా నిషేధిత వస్తువుల్ని దాచ్చించి తరలిస్తే ఇందులో బహిర్గతమయ్యే అవకాశముంది. కొన్ని సందర్భాల్లో నిషేధిత వస్తువుల అనవాళ్లు గుర్తించేందుకు వీల్లేకపోవడంతో బాడీ స్కానర్ల వ్యవస్థను అందుబాటులోకి తేనున్నారు. ముఖ్యంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ విధానం అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) ప్రమాణాల మేరకు త్వరలోనే ప్రయోగాత్మక పరీక్షలు నిర్వహించనున్నారు.

ప్రస్తుతం ఉన్న తనిఖీ వ్యవస్థతో పోలిస్తే బాడీస్కానర్ల వ్యవస్థ అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో కూడినది. కొన్ని సందర్భాల్లో మెటల్ డిటెక్టర్లు, సుశిక్షిత జాగిలాలు సైతం నిషేధిత వస్తువుల్ని గుర్తించలేకపోవచ్చు. ఉదాహరణకు సిరామిక్(పింగాణి) కత్తిని ఈ రెండు వ్యవస్థలు గుర్తించలేవు. అలాంటి వాటిని బాడీస్కానర్లు ఇట్టే గుర్తిస్తాయి. అలాగే శరీరం లోపలి అవయవాల్లో దాచి ఉంచే చిన్నపాటి పరికరాల్ని, నిషేధిత వస్తువుల్ని ఇవి పట్టేస్తాయి.

- సాధారణంగా విమానాశ్రయంలోని భద్రత సిబ్బంది ప్రయాణికుల దుస్తుల్ని తడమడం(ఫ్రిస్కింగ్) ద్వారా తనిఖీ చేస్తారు. అలాగే డీఎఫ్ఎండీలు, హ్యాండ్ హెల్డ్ డివైజ్‌లతో స్కాన్ చేస్తారు.
- తాజాగా అందుబాటులోకి తీసుకురానున్న బాడీస్కానింగ్ విధానంలో ప్రయాణికుడు విమానాశ్రయంలో అమర్చే ప్రత్యేక పరికరంలో నిల్చుంటే చాలు. సెకన్ల వ్యవధిలోనే లేజర్ కిరణాలు శరీరాన్ని స్కాన్ చేస్తాయి.
- గతంలోని అత్యంతరాల నేపథ్యంలో మహిళల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండా, రేడియేషన్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశముందని ఓ ఉన్నతాధికారి అభిప్రాయపడ్డారు. శరీరావయవాలేవీ కనిపించకుండా కేవలం ఎముకలు మాత్రమే కనిపించే వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో కస్టమ్స్ అధికారులు రూ.12.74 కోట్ల విలువైన 40 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకుని, 86 కేసులు నమోదు చేశారు. బాడీ స్కానర్లను ఈ దిశగా వినియోగిస్తే బంగారం, మాదకద్రవ్యాల అక్రమ దిగుమతికి అడ్డుకట్ట పడటం ఖాయం.

ఎస్పీ బాలసుబ్రమణ్యం నుంచి జాతీయ పురస్కారాన్ని అందుకుంటున్న ముంబయికి చెందిన అబిద్ సూర్తి, సినీనటుడు చంద్రమోహన్ దంపతులు

చంద్రమోహన్‌కు ఎస్పీబీ జాతీయ పురస్కారం

- అబిద్ సూర్తికి కూడా... • నెల్లూరులో బాలు జన్మదిన వేడుకలు

నెల్లూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: ప్రముఖ సినీ నేపథ్యగాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పేరుతో ఆయనే స్వయంగా ప్రదానం చేసే జాతీయ పురస్కారాలను సినీ రంగం నుంచి ప్రముఖ సినీ నటుడు చంద్రమోహన్‌కు, సేవా రంగం నుంచి ముంబయికి చెందిన అబిద్‌సూర్తికి ప్రదానం చేశారు. నెల్లూరు టౌన్‌హాల్‌లో మంగళవారం రాత్రి విజేత అర్చన ఆధ్వర్యంలో నిర్వహించిన బాలు జన్మదిన వేడుకల్లో ఈ పురస్కారాలను అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పుట్టినరోజున నిర్వహించే సత్కారాలు పేరుకోసం కాదని వారి అనుభవాలను పంచుకుని నేటితరాలకు స్ఫూర్తితో ముందుకు నడిపించటానికేనని అన్నారు. చంద్రమోహన్ మాట్లాడుతూ పుట్టిన రోజును సార్థకం చేసుకునే కొందరిలో బాలసుబ్రహ్మణ్యం ఒకరన్నారు. ఆయనతో 50 ఏళ్ల పాటు పోటాపోటీగా సినీ జీవితాన్ని సాగించానన్నారు. సామాజిక సేవకుడు ముంబయికి చెందిన అబిద్‌సూర్తి మాట్లాడుతూ నీటిని సంరక్షించుకునే యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ చిత్రాలలోని గీతాలతో నిర్వహించిన సంగీత విభావరి అలరించింది. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్, శాంత బయోటెక్స్ అధినేత వరప్రసాదరెడ్డి, సినీ గేయరచయిత వెన్నెలకంటి, ఆచార్య ప్రసన్నకుమార్, తుంగా శివప్రభాత్ రెడ్డి, పీరిశెట్టి హజరత్‌బాబు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ సతీమణి జలంధర, కుటుంబ సభ్యులతో కలిసి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యానికి బంగారాన్ని ఉంగరాన్ని తొడిగి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నిన్న JEE MAINS లో జయకేతనం!
నేడు AP EAMCET లోనూ
NRI విజయకేతనం!!
JEE MAINS ALL INDIA 51 RANK VADITHE GAYATRI
JEE MAINS ALL INDIA 56 RANK PABBE ABHISHEK
అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా NRI.. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిర్వహించే ఎలాంటి పోటీ పరీక్షల్లోనైనా అద్భుత ఫలితాలతో సంచలనాల చిరునామాగా నూతన ఒరవడిని సృష్టిస్తూ... సరికొత్త రికార్డులను తిరగరాసింది NRI. ఇప్పుడు AP EAMCET-2019 ఫలితాల్లో సైతం ర్యాంకుల పంట పండించింది.
AP EAMCET - 2019
AP EAMCET 316 RANK B.SNEHA SRIJA HT. NO: 9158220126
AP EAMCET 364 RANK K. BHUVANESWARI HT. NO: 9391210083
AP EAMCET 469 RANK P. VAMSI HT. NO: 9258210172
AP EAMCET 588 RANK C. SRAVYA CHARITHA HT. NO: 9158230037
AP EAMCET 680 RANK C. MAMATHA HT. NO: 9358230044
AP EAMCET 701 RANK S. BALAJI HT. NO: 9358220728
AP EAMCET 794 RANK M. JAHNAVI HT. NO: 9358220456
AP EAMCET 834 RANK G. HARITHA HT. NO: 9258220273
AP EAMCET 904 RANK C. PREETHI VARMA HT. NO: 9258220159
AP EAMCET 473 RANK CH. DHINAKAR HT. NO: 5470310024
AP EAMCET 891 RANK B. SANDEEP KUMAR HT. NO: 5291210019
1000/11 లోపు ర్యాంకులు | 2000/39 లోపు ర్యాంకులు | 3000/76 లోపు ర్యాంకులు | 4000/118 లోపు ర్యాంకులు
ఇంటర్ పరీక్షలైనా, ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రన్సులైనా...
మార్కుల్లో టాప్, ర్యాంకుల్లో టాప్
ఒక్క NRI మాత్రమే.
10వ తరగతిలో 10 GPA సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు IIT, NIT, NEET లో సీటే లక్ష్యంగా ప్రారంభించబడిన ప్రత్యేక ELITE-40/SPARK-50 BATCHES.
• సెక్షన్‌కు 40 మంది విద్యార్థులు మాత్రమే • ఏసి క్లాస్‌రూమ్స్ • 25 సం॥ పైబడిన అనుభవం ఉన్న ఫ్యాకల్టీ • సీనియర్ లెక్చరర్ల పర్యవేక్షణలో స్టడీ అవర్స్
• అనుభవం గల అధ్యాపకులచే తయారు చేయబడిన ప్రత్యేక స్టడీ మెటీరియల్స్ • డైరెక్టర్ల పర్యవేక్షణలోనే ELITE-40 / SPARK-50 ప్రత్యేక ప్రోగ్రాంలు
ELITE-40 / SPARK-50 ప్రోగ్రాం ద్వారా కోచింగ్ తీసుకున్న 732 మంది విద్యార్థులలో 460 మందికి పైగా మెడికల్ సీట్లు సాధించి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది NRI.
NEET (19-20) లాంగ్‌టర్మ్ కోచింగ్ కొరకు సంప్రదించండి.
NRI జూనియర్ కాలేజీలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ
IIT / Medical సీటు సాధింపచేసే ELITE-40 / SPARK-50 ప్రోగ్రామ్‌లకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
GUNTUR: 99597 03265, 92487 29888, 94407 52006 | HYDERABAD: 76600 03417, 70362 86789 | VIJAYAWADA: 88855 44399
VISAKHAPATNAM: 77022 00445 / 77022 00440 | ELURU: 92470 48222 / 333 | VIZIANAGARAM: 77022 00446
TIRUPATI: 95336 57575, 92469 77033 | ONGOLE: 73868 44781 | TENALI: 84979 39777 | NELLORE: 84649 55888
SRIKAKULAM: 89788 81190 | KADAPA: 84648 18111 | ANANTHAPURAM: 98484 03322

ఆ ముగ్గురిలో ప్రొటెం స్పీకర్ ఎవరు?

ఈనాడు అమరావతి: ఈ నెల 12న ఉదయం 11 గంటల తర్వాత రాష్ట్ర అసెంబ్లీ సమావేశం కానుంది. నాలుగైదు రోజులపాటు జరగనున్న ఈ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించే ప్రొటెం స్పీకర్‌గా ఎవరు వ్యవహరించనున్నారనే చర్చ ఆసక్తికరంగా మారింది. సాధారణంగా సభలో సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా చేస్తారు. ప్రస్తుత సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందరికంటే సీనియర్ ఎమ్మెల్యే. అయితే ఆయన 3సార్లు ముఖ్యమంత్రిగా, 2 పర్యాయాలు ప్రతిపక్ష నేతగా పని చేశారు. పైగా ప్రస్తుత సభలో ఆయనే ప్రతిపక్ష నేత కానున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించే అవకాశం లేదంటున్నారు. దీంతో ఆయన తర్వాత సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా గవర్నరు నియమించే అవకాశం ఉంటుంది. చంద్రబాబు తర్వాత.. ప్రస్తుత సభలో వైకాపా నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, తెదేపా నుంచి గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. దీంతో ఈ ముగ్గురిలో ఒకరిని ప్రొటెం స్పీకర్‌గా నియమించే అవకాశం ఉందని అసెంబ్లీ వర్గాలు చెబుతున్నాయి. మొదట గవర్నరు ప్రొటెం స్పీకర్‌తో ప్రమాణం చేయిస్తారు. తర్వాత సభలో ప్రొటెం స్పీకర్ సభ్యులందరితో ప్రమాణం చేయిస్తారు. తర్వాత సభాపతి, ఉప సభాపతి ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక కొత్త సభాపతి ఎన్నికయ్యాక సభా బాధ్యతలను సభాపతికి అప్పగించడం ద్వారా ప్రొటెం స్పీకర్ బాధ్యత పూర్తవుతుంది.

ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయండి

సీఎంకు వడ్డే శోభనాద్రీశ్వరరావు సూచన

ఈనాడు, అమరావతి: రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఇప్పటికే చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేసేలా చూడాలని మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు సూచించారు. ఉత్తరాంధ్రలో పెద్ద, మధ్యతరహా, చిన్న సాగునీటి పథకాలకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం సీఎం ముఖ్య సలహాదారు అజేయ కల్లంకు లేఖ రాశారు. ముఖ్యమంత్రి జగన్ చొరవ తీసుకుని ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్‌తో అంతర్రాష్ట్ర జల సమస్యల పరిష్కారంపై చర్చించాలని శోభనాద్రీశ్వరరావు సూచించారు.

తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ రాజీనామా

ఈనాడు, అమరావతి: సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా రాజాంలో తెదేపా ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి కోళ్ల అప్పలనాయుడు రాజీనామా చేశారు. విజయవాడలో తెదేపా అధ్యక్షుడు చంద్రబాబును కలిసి ఈ విషయాన్ని తెలిపారు. అనంతరం తన రాజీనామా పత్రాన్ని ఉన్నతాధికారులకు అందించినట్లు ఆయన చెప్పారు.

భూ వ్యవహారాల పరిష్కారంపై సమీక్ష

ఈనాడు, అమరావతి: ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత ప్రభుత్వం మంగళవారం సాయంత్రం తొలిసారిగా రెవెన్యూ శాఖ జిల్లాల సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్ భూ వ్యవహారాలకు సంబంధించి జిల్లాల వారీగా తీసుకుంటున్న చర్యలపై అధికారులతో చర్చించారు. అర్హులయిన కౌలు రైతులకు త్వరితగతిన రుణ అర్హత కార్డుల అందచేయాలని సూచించారు. చుక్కల భూములు, నిషిద్ధ భూముల సమస్యల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని కోరారు. రిజర్వు ఫారెస్ట్ భూముల హక్కులు, సర్వేయర్ల కొరత, ఇతర అంశాల గురించి కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది.

ఎమ్మెల్సీ పదవికి పయ్యావుల రాజీనామా

ఈనాడు, అమరావతి: తెదేపా సీనియర్ నాయకుడు పయ్యావుల కేశవ్ తన ఎమ్మెల్సీ పదవికి మంగళవారం రాజీనామా చేశారు. ఆయన ఇటీవల శాసనసభ ఎన్నికల్లో అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి పోటీ చేసి గెలిచారు. దాంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను మండలి ఛైర్మన్ ఆమోదించారు.

ఎదుటివారి మాటలు వినండి: శ్రీశ్రీ రవిశంకర్

బెంగళూరు: అంతరంగంలో శాంతి ఉన్నప్పుడే బయటి ప్రపంచంలో శాంతంగా ఉండగలమని... మన మనస్తత్వం మారాలంటే ముందుగా ఎదుటివారి మాటలు వినడం నేర్చుకోవాలని ఆధ్యాత్మిక వేత్త, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ తెలిపారు. 'పరిశుభ్రమైన వాతావరణంలో క్రీడలు' అనే అంశంపై నోబెల్ శాంతికేంద్రం నార్వేలోని ఓస్లో నగరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. దిల్లీ పరిసర ప్రాంతాల్లో కాలుష్యానికి ప్రధాన కారణమైన వ్యవసాయ వ్యర్థాలను కాల్చడానికి ప్రత్యామ్నాయాలను ఆయన సూచించారు. వాటిని భూమిలో కలిపి దున్నడం ద్వారా భూమిలో సత్రజని స్థాయిని పెంపొందించడమే కాక.. వాయుకాలుష్యాన్ని అరికట్టి గాలిని శుభ్రంగా ఉంచొచ్చని సూచించారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నప్పుడు.. అక్కడ చేపట్టిన నదుల పునరుజ్జీవన కార్యక్రమం ద్వారా అక్కడి భూగర్భ జలాల స్థాయి గణనీయంగా పెరిగిందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం లాభసాటి కాదన్న వాదన తప్పని ఇప్పటికే నిరూపించామని అన్నారు.

ఈనాడు 1869 - 2019 మహోన్నత 150వ జయంతి వేడుకలు
అంత ఖరీదేం కాదు!
స్వేచ్ఛ కోసం మనం ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చినా అది ఎక్కువ కాదు. అది మన జీవనాధార ప్రాణ శ్వాస. ప్రాణం కోసం ఖర్చు పెట్టేందుకు మనం వెనకాడతామా?
– మహాత్మా గాంధీ

గ్రహం అనుగ్రహం

5-6-2019 బుధవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం॥ ఉత్తరాయణం
గ్రీష్మ రుతువు; జ్యేష్ఠ మాసం; శుక్ల పక్షం
తిథి: మ. 1.18 తదుపరి తదియ
ఆర్ద్ర నక్షత్రం: రా. 11.36 తదుపరి పునర్వసు
అమృత ఘడియలు: మ.1.55 నుంచి 3.22 వరకు
వర్జ్యం: ఉ. 8.30 నుంచి 10.02 వరకు
దుర్ముహూర్తం: ఉ. 11.31 నుంచి 12.22 వరకు
రాహుకాలం: మ. 12.00 నుంచి 1.30 వరకు
సూర్యోదయం: ఉ.5-28; సూర్యాస్తమయం: సా.6.25
బుద్ధజయంతి

ఎండా కాలం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
అదిలాబాద్	45.5	29.6
నిజామాబాద్	44.4	27.5
తిరుపతి	42.4	29.9
ఖమ్మం	42.0	31.0
రాజమహేంద్రవరం	42.0	29.0
హన్మకొండ	42.0	34.0
కరీంనగర్	42.0	28.0
రామగుండం	41.4	25.4
మెదక్	41.4	22.2
నెల్లూరు	41.0	32.0
కడప	40.0	29.0
తాడేపల్లిగూడెం	39.0	28.0
కర్నూలు	38.9	27.5
అనంతపురం	38.9	27.0
విజయవాడ	38.8	28.0
ఒంగోలు	38.3	30.0
గుంటూరు	37.9	29.8
హైదరాబాద్	36.8	24.1
విశాఖపట్నం	36.2	23.6
శ్రీకాకుళం	35.0	28.0
నరసాపురం	34.2	26.5

నైరుతి వచ్చేదాకా ఎండలే

ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

ఈనాడు, విశాఖపట్నం: నైరుతి రుతుపవనాలు ఈ నెల రెండో వారంలో ఆంధ్రప్రదేశ్‌ను తాకుతాయని వాతావరణశాఖ అధికారుల అంచనా. కేరళ తీరాన్ని 6 లోపు తాకుతాయని ఇప్పటికే ఐఎండీ అంచనా వేసింది. కేరళకు వచ్చాకే.. వాటి ప్రభావం తెలుగు రాష్ట్రాలపై ఏ విధంగా ఉంటుందో అంచనా వేయొచ్చని అధికారులు తెలిపారు. అవి మన రాష్ట్రాన్ని తాకడానికి ముందు వారం పదిరోజులపాటు ఎండలు తీవ్రంగానే ఉంటాయన్నారు. ఉత్తర తెలంగాణలో 43-44 డిగ్రీలదాకా, పశ్చిమ, దక్షిణ తెలంగాణలో 40-42 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో కూడా సాధారణ ఉష్ణోగ్రతలకన్నా 2 నుంచి 4 డిగ్రీలు అదనంగా నమోదయ్యే అవకాశాలున్నట్లు చెప్పారు. తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో పలుచోట్ల వడగాలులు వీయొచ్చని హెచ్చరించారు. ఉత్తర కోస్తాలో సాధారణం కన్నా 1 నుంచి 2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

సాయంత్రానికి మబ్బులు..

తెలుగు రాష్ట్రాల్లో గాలిలో తేమ వల్ల సాయంత్రం పూట మేఘాలు ఏర్పడతాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. దీనివల్ల నైరుతి రుతుపవనాలు వచ్చేలోపు కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురవొచ్చని అంచనా వేశారు. కోస్తాంధ్రలో ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరాలను ఆనుకుని బంగాళాఖాతం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వల్ల తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు రెండు రోజులుగా చల్లబడ్డాయి. దీని ప్రభావం వల్ల తేమ వాతావరణం ఏర్పడింది. ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం బలహీనపడటంతో ఎండల తీవ్రత పెరిగింది.

జస్టిస్ సుభాషణ్‌రెడ్డికి హైకోర్టు ఘన నివాళి

న్యాయసేవలను కొనియాడిన ఏసీజే

ఈనాడు, అమరావతి: ప్రజల ఆస్తులను రక్షించేందుకు జస్టిస్ సుభాషణ్‌రెడ్డి ఎంతగానో కృషిచేశారని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి(ఏసీజే) జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్ కొనియాడారు. ఆయన సూచనలు, సలహాలతో ఎంతో మందికి ప్రయోజనం కలిగిందన్నారు. ఆ సలహాల వల్ల ప్రయోజనం పొందిన వారిలో తానొకనిని గుర్తుచేశారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన జస్టిస్ బి.సుభాషణ్‌రెడ్డికి హైకోర్టు మంగళవారం నివాళి అర్పించింది. ఏసీజే జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో న్యాయమూర్తులు మొదటి కోర్టు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముందుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్(పీపీ) పోసాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జస్టిస్ సుభాషణ్‌రెడ్డి అందించిన న్యాయసేవలను గుర్తుచేశారు. అందరితో స్నేహపూర్వకంగా మెలిగేవారని పేర్కొన్నారు. జస్టిస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా, మద్రాసు, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా, లోకాయుక్తగా జస్టిస్ సుభాషణ్‌రెడ్డి సేవలు అందించారని గుర్తుచేశారు. న్యాయవ్యవస్థపై తనదైన ముద్రవేశారని కొనియాడారు. జస్టిస్ సుభాషణ్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ అందరూ రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ సుభాషణ్‌రెడ్డి తనయులు, హైకోర్టు సిబ్బంది, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగులకు వేతనం పెంపు హర్షణీయం

ఈనాడు డిజిటల్– అమరావతి: గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో ఒప్పంద విధానంలో పనిచేస్తున్న పాఠశాల సహాయకులు, ఎస్టీటీలకు కనీస వేతన స్కేలు వర్తింపజేయడం హర్షణీయమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వేతన సవరణ స్కేలు-2015 అనుసరించి పాఠశాల సహాయకులకు రూ.22,290 నుంచి రూ.28,940కి, ఎస్టీటీలకు రూ.16,350 నుంచి రూ.21,230కి వేతనాలు పెరుగుతాయని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.

ఏడాదికోసారే తిరుమలకు రండి

- ఏఐపీలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచన

తిరుమల – న్యూస్‌టుడే

శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనానికి ఏడాదికోసారి మాత్రమే తిరుమల వచ్చేలా ప్రముఖులు స్వీయ నిర్బంధం తీసుకుంటే సామాన్య భక్తులకు స్వామి దర్శనం సులభంగా ఉంటుందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. ఏడాదిగా తాను ఇదే విధానం అనుసరిస్తున్నట్లు చెప్పారు. ఉపరాష్ట్రపతి మంగళవారం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల విలేకరులతో మాట్లాడారు. సకాలంలో వర్షాలు కురిసి, ప్రకృతి వైపరీత్యాలు లేకుండా రైతులు, ప్రపంచ మానవాళి సుఖసంతోషాలతో జీవించాలని, తన వంతు కర్తవ్య నిర్వహణకు శక్తిని ఇవ్వాలని స్వామిని వేడుకున్నట్లు చెప్పారు. తాను రాజకీయాల్లో లేనని, ఎన్నికలతో సంబంధంలేదని, భవిష్యత్తులోనూ రాజకీయాల్లోకి రాబోనని స్పష్టం చేశారు.

వెంకయ్యనాయుడు దంపతులకు శ్రీవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న తితిదే ఈవో సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు తదితరులు

సామాన్య భక్తుడిలా..

ఉపరాష్ట్రపతి దంపతులకు మహద్వార ప్రవేశ అర్హత ఉన్నప్పటికీ గతంలో మాదిరిగానే వైకుంఠం-1 నుంచి క్యూలైను మార్గంలో వెంకయ్యనాయుడు కుటుంబ సమేతంగా ఆలయంలోకి ప్రవేశించారు. సంప్రదాయ వస్త్రధారణ, నొసట తిరునామం ధరించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉపరాష్ట్రపతి సతీమణి ఉష.. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి సేవకులుగా సేవలందించారు. తితిదే నిబంధనల ప్రకారం వస్త్రాలు ధరించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఉదయం ఆలయంలో ఉపరాష్ట్రపతి దంపతులకు ఘన సత్కారం జరిగింది. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, తిరుమల జేఈవో శ్రీనివాసరాజు శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని బహూకరించారు.

ఆలయ ధర్మకర్తలుగా మత్స్యకారులకు అవకాశం ఇవ్వాలి

సీఎం జగన్‌ను కోరిన పుదుచ్చేరి మంత్రి

ఈనాడు డిజిటల్– అమరావతి: తూర్పుగోదావరి జిల్లా అంతర్వేదిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని నిర్మించిన మత్స్యకార కుటుంబాలకే ధర్మకర్తలుగా అవకాశం కల్పించాలని పుదుచ్చేరి వైద్యఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కోరారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఇక్కడ ధర్మకర్తలుగా మత్స్యకార కుటుంబాలకు చెందిన వారిని తప్పించడంపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. పుదుచ్చేరి నుంచి యానాంకు లిక్కర్ రవాణా చేసేందుకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. అలాగే జీఎస్‌టీకి ప్రైవులైను ఏర్పాటు ద్వారా నష్టపోయిన 17 వేల మత్స్యకార కుటుంబాలకు పరిహారం విషయంలో అన్యాయం జరిగిందని, దీనిపై పెట్రోలియం శాఖ మంత్రితో మాట్లాడి న్యాయం చేయాలని కోరామన్నారు.

AP EAMCET 2019 Results

ఎప్పుడైనా ఇంజినీరింగ్ & మెడికల్‌లో 'శ్రీచైతన్య'తో పోటీ పడేవారే లేరు!

ఇంజినీరింగ్‌లో స్టేట్ 1 ర్యాంకుతో పాటు అత్యధిక టాప్ ర్యాంకులు సాధించిన విజయవాడ క్యాంపస్‌ల విద్యార్థులకు శుభాభినందనలు

STATE 1 ENGINEERING RANK – KURISETI RAVI SRI TEJA, H.T.No. 5676220481

STATE 2 RANK – P VEDA PRANAV H.T.No. 5595210652

STATE 3 RANK – GORTHI BHANU DATTA H.T.No. 5676220296

STATE 4 RANK – D C S S HETHAHAVYA H.T.No. 5295210209

STATE 4 RANK – TIPPARAJU HASITHA H.T.No. 9394210912

STATE 5 RANK – BATTEPATI KARTHIKEYA H.T.No. 5695210114

STATE 7 RANK – G V K SURYA LIKHITH H.T.No. 5476220299

STATE 8 RANK – A ABHIJITH REDDY H.T.No. 5495210059

STATE 9 RANK – ARYAN LADDHA H.T.No. 5595210065

STATE 10 RANK – A HEMA VENKATA ABHINAV H.T.No. 5376220019

AP EAMCET మెడికల్ / అగ్రి / ఫార్మా లో టాప్ 100 లోపు 57 ర్యాంకులూ ఒక్క శ్రీచైతన్యవే

11	13	14	15	16	19	21	23
25	27	28	29	30	31	33	34
37	39	40	41	42	44	48	49
50	51	55	57	58	59	62	63
66	72	74	75	77	78	79	80
81	82	83	84	85	86	87	88
91	92	93	94	97	99	100	100 లోపు EAMCET ర్యాంకులు 57

AP EAMCET ఇంజినీరింగ్‌లో టాప్ 100 లోపు 75 ర్యాంకులూ ఒక్క శ్రీచైతన్యవే

11	13	14	17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30	31	32	33
34	35	36	37	38	42	45	46	47	49
50	51	52	54	55	58	60	61	62	63
64	65	68	71	72	74	75	76	77	78
82	83	84	85	86	87	88	89	90	93
94	95	96	98	99	100	100 లోపు ఇంజినీరింగ్ ర్యాంకులు 75		500 లోపు ఇంజినీరింగ్ ర్యాంకులు 282	

500 లోపు MEDICAL ర్యాంకులు 265 | 1000 లోపు MEDICAL ర్యాంకులు 468 | 1000 లోపు ఇంజినీరింగ్ ర్యాంకులు 481 | మొత్తం ఇంజినీరింగ్ సెలక్షన్లు 28,777

శ్రీచైతన్య విద్యాసంస్థలు

AP EAMCET 2019

విద్యారంగంలో సరిలేరు నారాయణ కెవ్వరూ!

నారాయణ మెడికల్ & ఇంజినీరింగ్ టాప్ ర్యాంకులతో సరితూగలేరెవ్వరూ!

NARAYANA SCHOOL STUDENT – MEDICAL 1st RANK STATE – S. SAI SWATHI HT. NO. 9258220866

2nd RANK – P VEDA PRANAV H.T. No. 5595210652

NARAYANA SCHOOL STUDENT – 4th RANK – D CHANDRASEKHARA H.T. No. 5295210209

NARAYANA SCHOOL STUDENT – 5th RANK – BATTEPATI KARTHIKEYA H.T. No. 5695210114

NARAYANA SCHOOL STUDENT – 5th RANK – MADHURI REDDY GANGADASARI H.T. No. 9194220517

6th RANK – RISHI SARRAF H.T. No. 5793210751

NARAYANA SCHOOL STUDENT – 6th RANK – KRISHNA VAMSI H.T. No. 9166210140

7th RANK – K JAYASREE VAISHNAVI H.T. No. 9359230075

8th RANK – A ABHIJITH REDDY H.T. No. 5495210059

9th RANK – ARYAN LADDHA H.T. No. 5595210065

EAMCET 100లోపు ర్యాంకులు

11 THIVESH CHANDRA M H.T.No : 5295210886
12 A.BHANU TEJA H.T.No : 5595210001
13 SURAPANENI SAI VIGNA H.T.No : 5495210886
15 B SAI KRISHNA SHANMUKH H.T.No : 5695220089
17 SAVYASACH REDDY E H.T.No : 5295210798
18 B SHIVANI SRI VASTAVA H.T.No : 9194220149
20 LAKSHMI VENEELA H.T.No : 9170230242
22 VADADA RAM SAI H.T.No : 9386240895
24 MONISHA PRIYA H.T.No : 9194220598
26 J MUKESH REDDY H.T.No : 5495210368
28 GILLELLA AKASH REDDY H.T.No : 5195210304
30 VALETI BHARAT CHANDU H.T.No : 5595210944
31 P CHERRITH REDDY H.T.No : 5395210097
34 D GNANA HEEMMANSHUU H.T.No : 5595210225
35 A SANTOSH SAHOO H.T.No : 5695210079
36 PUNNA HITESH KUMAR H.T.No : 5195210737
36 HARSHITH CHOWDARY H.T.No : 9266210204
37 B SAI VAMSHI H.T.No : 5695210090
38 B SATHVICK REDDY H.T.No : 5495210106
39 BOYINA AKASH RAJA H.T.No : 5386250023
41 KUSUMA KUMARI H.T.No : 5786250117
42 N CHAITHANYA KUMAR H.T.No : 5695210649
43 HIMANSHU H.T.No : 5594210291
45 VEERAMALLI SATHWIK H.T.No : 5395210938
45 AISHWARYA H.T.No : 9286230388
47 VISHNUVARDHAN A H.T.No : 5395210960
47 KEERTHIKA H.T.No : 9186250078
49 B YAJNEESH GOWTHAM H.T.No : 5595210078
52 YENNI SUPRIYA H.T.No : 9386230470
53 PINJALA DEEPAK H.T.No : 5495210225
54 ANDRAJU MANOJ VARMA H.T.No : 5495210047
54 ASRA H.T.No : 9393210766
56 SRAVYA H.T.No : 9286240777
59 C SAI SHASHANK REDDY H.T.No : 5394210149
60 SANJANA SONTHOSHI H.T.No : 9294220850
62 PERUGU RISHIK H.T.No : 5695210706
67 AKSHAYA H.T.No : 9195210021
68 TEJASWINI H.T.No : 9376210026
69 SUGGALA VISHAL H.T.No : 9376210419
69 MANOJ H.T.No : 5386240229
70 Y.SHIVA SAI SASHANK H.T.No : 5694210902
71 VANSALA KRISHNA SAI H.T.No : 5595210947
72 K SRAVANKUMAR REDDY H.T.No : 5295210473
73 NIMMATURI KOUSHIK SAI H.T.No : 5294210578
75 Y PRATHYUSHA H.T.No : 5495210979
76 G VENKATA SHANMUKHA S H.T.No : 5295210332
78 GUDLA SANJAY H.T.No : 5595210306
80 A.S.R.PRANAVADI VYAHRUTH H.T.No : 5494210001
82 N SREEHITHA REDDY H.T.No : 5605210636
84 A KRANTHI CHANDRA REDDY H.T.No : 5295210051
85 M DILEEP KUMAR REDDY H.T.No : 5595210541
87 ARPENABOINA AKHIL H.T.No : 5595210061
88 UPPALA SEHOURIEY H.T.No : 5405210023
90 SAI GOKUL V H.T.No : 5495210798
90 JYOTHSNA H.T.No : 9358220894
92 G SRI HARSHITHA H.T.No : 5394210262
96 AKASH CHERUKURI H.T.No : 5195210025
96 SAYI SHREE H.T.No : 9170230135
97 S HARSHA VARDHAN H.T.No : 5685240730
98 D L KUMAR NAIK H.T.No : 9366210064
99 PALTI RAMYASRI H.T.No : 5495210676

AP EAMCET TOP 10 లో 10 | TOP 100 లో 71

మొత్తం ఇంజినీరింగ్ సెలెక్షన్స్ 31,578

SRAMAYEVA JAYATHE – నారాయణ విద్యాసంస్థలు - ఇండియా

www.narayanagroup.com

ఈనాడు

మోసాల ఖాతా ఇంతలంతలు!

బ్యాంకుల్లో మేటవేసిన నిష్పూచీతనం అక్రమార్కులకు అయాచిత వరమై వ్యవస్థను ఎంతగా రుజాగ్రస్తపరుస్తున్నదో చాటే ఉదాహరణలు దేశంలో ఇప్పటికే లెక్కకు మిక్కిలిగా పోగుపడ్డాయి. తప్పుడు పత్రాలతో బ్యాంకుల్ని బురిడీ కొట్టించి, వేలకోట్ల రూపాయల మేర అప్పులు ఎగ్గొట్టి విదేశాలకు పలాయనం చిత్తగించిన ప్రబుద్ధుల్ని వెనక్కి రప్పించడం ఎలాగన్నదానిపై తర్జనభర్జనలింకా సాగుతున్నాయి. అనుభవమైనా తత్వం బోధపడని బ్యాంకుల్లో మోసాలు అంతులేని కథగా మారాయన్న తాజా వివరాలు దిగ్భ్రాంతపరుస్తున్నాయి. సమాచారహక్కు చట్టం ద్వారా నిరుడు రాబట్టిన వివరాల ప్రకారం, అయిదేళ్ల వ్యవధిలో 23 వేలకుపైగా బ్యాంకు మోసాలు వెలుగుచూశాయి. ఆ చట్టంకింద సరికొత్తగా వెల్లడైన సమాచారం, గడచిన పదకొండేళ్లలో బ్యాంకు మోసాలకు సంబంధించి నమోదైన కేసులు 53వేలకు మించిపోయాయని స్పష్టీకరిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులకు రూ.71,500కోట్లదాకా నష్టాలు మిగిల్చిన 6800కేసుల సంఖ్య ఈ దశాబ్దంలోనే గరిష్ఠంగా 'రికార్డు' సృష్టించింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే కేసులు(5961), మోసాల విలువ(సుమారు రూ.41వేలకోట్లు)లో 'గణనీయ వృద్ధి'- వ్యవస్థాగత వైఫల్యాన్ని ద్రువీకరిస్తోంది. ఈ పదకొండేళ్లలో తాము నష్టపోయినట్లు బ్యాంకులు ఆర్‌బీఐకి నివేదించిన వివరాల ప్రాతిపదికన, దర్జాగా దారిమళ్ళి ఆర్థిక నేరగాళ్ల పాలబడిన మొత్తం రెండు లక్షలకోట్ల రూపాయలకు పైబడింది. భవిష్యత్తులో ఈ తరహా మోసాలు పునరావృతం కాకుండా నివారించే లక్ష్యంతో కేసులవారీగా వంచకులు ఎలా టోకరా వేశారో కేంద్ర నిఘా సంఘం లోతుగా విశ్లేషిస్తోందట! ఇలా తీరిగ్గా 'శవపరీక్షలు' నిర్వహించడం తాలూకు హేతుబద్ధత మాట అలా ఉంచి- బ్యాంకులు సజావుగా విధులు నిర్వహించడానికి ఉద్దేశించిన అంతర్గత కట్టుబాట్లు, వెలువలి నియంత్రణలు ఏ ఏట్లో కలిసినట్లు?

బ్యాంకుల్లో అంతర్గతంగా ఎన్నో కంతలున్నాయని లోగడ రిజర్వ్ బ్యాంకే అంగీకరించింది. కేవలం రెండేళ్లలో 5200మంది ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు రకరకాల మోసాలకు పాల్పడ్డట్లు ఆర్‌బీఐ అధికారికంగా నిర్ధారించింది. సిబ్బంది లోపాయికారీ తోడ్పాటుతో జరిగే మోసాల సంఖ్య తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల్లో అధికమని, ఇంటిదొంగల కారణంగా రాజస్థాన్‌లో గరిష్ఠ నష్టం వాటిల్లుతోందన్న నిరుటి గణాంకాలు- అత్యవసర చికిత్స ఎక్కడ ఆరంభం కావాలో ఎలుగెత్తాయి. బాకీ చెల్లింపుపరంగా అధ్వాన రికార్డున్నా, ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ముద్ర పడినా పట్టించుకోకుండా రుణపందేరం ఎలా చేపడుతున్నారన్న కేంద్ర నిఘా సంఘం సూటి ప్రశ్నకు బదులిచ్చిన నాథుడు లేడు! సాధారణ పౌరులు, నిస్సహాయ రైతులు బ్యాంకులో అప్పు పుట్టాలంటే నానా తిప్పలూ పడాల్సిందే. అలవిమాలిన షరతులకు తలొగ్గి, సిబ్బంది సూచనలకు 'జో హుకుం' అంటూ పద్ధతిగా పూచీకత్తులు సమర్పించాల్సిందే. ఈ బాదరబందీ పెద్దగా ఏమీ లేకుండా బడా కార్పొరేట్ శక్తులకు భూరి మొత్తాల్లో రుణాలెలా మంజూరవుతున్నాయి? తప్పుడు గ్యారంటీలను బ్యాంకు సిబ్బందే సృష్టించి, నీరవ్ మోదీ ఖాతాలోకి వందల కోట్లు ప్రవహించేలా సహకరించినట్లు ఏడాదిక్రితం కేసు నమోదైంది. కేతన్ పరేఖ్‌లకు, భూషేష్ జైన్లకు గుట్టుచప్పుడు కాకుండా సహకరించిన ఉద్యోగులు అప్పనంగా కోట్లకు కోట్లు దోచిపెట్టిన బాగోతాల దరిమిలా- ఎక్కడ, ఎంతమంది విధిద్రోహుల ఆనుపానుల్ని గుర్తించి కొరడా ఝుళిపించారు? చెన్నైలో ఇద్దరు బ్యాంకు ఉద్యోగులు 170మంది రైతులకు టోపీ పెట్టి రూ.60 కోట్లు తస్కరించిన ప్రహసనం, భోపాల్‌లో బ్యాంకు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కుమ్మక్కై పంట రుణ కుంభకోణానికి తెరతీసిన ఉదంతం- వ్యవసాయం పేరిట ఘరానా మోసగాళ్ళ 'ఫలసాయాన్ని' కళ్లకు కడుతున్నాయి. నిజాయతీకి నిలువుటద్దం లాంటి రైతుకు పరపతి లేదనే బ్యాంకులు మాయగాళ్ల ఉచ్చులో చిక్కి తామే పరువు మాస్తున్నాయి!

అవకతవకల్ని నివారించి బ్యాంకులు సజావుగా పనిచేసేలా చూసేందుకంటూ అనేకానేక నిబంధనల్ని కొలువు తీర్చారు. అంతా సవ్యంగా ఉందో లేదో పరిశీలించే బృహత్తర బాధ్యత దఖలుపడిన ఆడిటర్లు బ్యాంకుల నెలవారీ నివేదికల్ని పరిశీలిస్తుంటారు. అయినా చాపకింద నీరులా నష్టాల తీవ్రత పెచ్చుమీరుతూనే ఉంది! వెలుపలి శక్తుల ప్రలోభాలు, ఇతరత్రా ఒత్తిళ్లు- సిబ్బంది నిబద్ధతకు, నిఘా వ్యవస్థ రక్షణ చత్రానికి తూట్లు పొడుస్తున్నాయి. కీలక స్థానాల్లోని అధికారులు ఏళ్ల తరబడి అక్కడే పాతుకుపోవడం బ్యాంకుల పుట్టి ముంచుతోందని కేంద్ర నిఘా సంఘమే ఆక్షేపించింది. ఫలానా నిబంధనలు ఉల్లంఘనకు గురైనట్లు రుజువైనా, బాధ్యులైనవారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టి మరెక్కడా తప్పిదాలు పునరావృతం కాకుండా నట్లు బిగించే వాతావరణమే దేశంలో కొరవడింది. సగటున ప్రతి నాలుగు గంటలకొక కుంభకోణం చోటుచేసుకోవడానికి, చూస్తూ ఉంటే మేస్తూ పోయిన చందంగా అధికార సిబ్బంది చేతివాటం పెచ్చరిల్లడానికి- అలవిమాలిన అలసత్వమే పుణ్యం కట్టుకుంటోంది. ఆర్‌బీఐ సారథ్య బాధ్యతలు చేపడుతూ శక్తికాంతదాస్ ప్రస్తావించిన పాలన ప్రమాణాల మెరుగుదల, అంచెలవారీ సంస్కరణలు సత్వరం పట్టాలకు ఎక్కాల్సి ఉంది. మోసాల రూపేణా బ్యాంకులు నష్టపోతున్న వేల కోట్ల రూపాయల్లో ప్రతి పైసా ప్రజాధనమే. గత సంవత్సరం అరవింద్ సుబ్రమణియన్ సూచించినట్లు- బ్యాంకుల గతిరీతుల్ని, యాజమాన్య బాధ్యతలన్నింటినీ సాకల్యంగా పరిశీలించి చురుగ్గా మరమ్మతు చర్యలు చేపట్టాల్సిందే. ఇతోధిక అధికారాలతో రిజర్వ్‌బ్యాంక్ పరిపుష్టమై, బ్యాంకుల పనితీరు పారదర్శకంగా మారితేనే- ఉద్దేశపూర్వక ఎగవేతదారులకు, మోసగాళ్లకు, విధిద్రోహులకు దారులు మూసుకుపోతాయి. సమగ్ర ప్రక్షాళన ఒక్కటే, నేలమట్టమైన బ్యాంకుల ప్రతిష్ఠను పునరుద్ధరించగలిగేది!

ఆయువు తీస్తున్న ప్రాణవాయువు

గంజివరపు శ్రీనివాస్

ప్రకృతి వ్యవస్థలను పరిరక్షించుకుంటూ, పర్యావరణ సమతుల్యతను కాపాడాలనే నినాదంతో 1973 నుంచి ఏటా జూన్ అయిదున ఐక్యరాజ్య సమితి పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ ఏడాది 'వాయు కాలుష్యాన్ని అధిగమిద్దాం' అనే నినాదాన్ని 'ఎరాస' ప్రపంచం ముందు ఉంచింది. ఆ దిశగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తోంది. గడచిన నాలుగు దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమస్యలపై ప్రజల్లో కొంతమేరకు అవగాహన పెరిగింది. పాలన వ్యవస్థల తీరులోనూ మార్పు వచ్చింది. అదే సమయంలో పర్యావరణ సమస్యలు, సవాళ్లు విపరీతంగా పెరిగిపోయాయి. జనాభా పెరుగుదల, పారిశ్రామికీకరణ, నగరాలు పెరగడం, అడవులు తరిగిపోవడం, సహజ వనరుల వినియోగంపై నియంత్రణ కొరవడటంతో అరుదైన, సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు వినాశనానికి కారణమవుతున్నాయి. దీనితో ప్రకృతిలో సమతుల్యత దెబ్బతిని స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం కాలుష్యకారకమై మానవాళికి ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. ముఖ్యంగా పీల్చే వాయువు కలుషితమవడంపై ప్రపంచదేశాలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నాయి. రోజురోజుకీ పెరుగుతున్న వాయుకాలుష్యాన్ని నిలువరించకపోతే భవిష్యత్తులో పరిస్థితులు మరింత దెబ్బతినే ప్రమాదం ఉంది. నేడు వందకు పైగా దేశాలు వాయు కాలుష్యాన్ని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాయి. పట్టణాలు, నగరాల్లో వాయుకాలుష్య సమస్య మరింత తీవ్రంగా ఉంది. కాలుష్య వాయువుల మూలంగా ఆత్యయిక ఆరోగ్య పరిస్థితిని ఎదుర్కొనాల్సి వస్తుంది. మనిషితో సహా అనేక జీవరాశుల మనుగడకు పీల్చే గాలి అత్యంత ప్రధానమైనది. ఆహారం లేకున్నా కొద్దిరోజులు బతకవచ్చు కానీ, స్వచ్ఛమైన గాలి లేకపోతే ఉండలేం. మనం పీల్చే ప్రాణవాయువులో నాణ్యత అంతకంతకూ తగ్గిపోతోంది. ఈ పరిస్థితి భయాందోళన కలిగిస్తోంది. వాతావరణంలో వివిధ రకాల వాయువులు సాధారణ నిష్పత్తిలో ఉంటే ప్రాణవాయువు కాలుష్యానికి గురికాదు.

ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం

ప్రపంచవ్యాప్తంగా కేవలం ఎనిమిది శాతం జనాభా మాత్రమే స్వచ్ఛమైన ప్రాణవాయువును పీల్చగలుగుతోంది. మిగతా 92 శాతం నాణ్యతలేని ప్రాణవాయువును పీల్చి వ్యాధుల బారిన పడుతోంది. దుళి కణాలు, పొగ, పొగమంచు వంటి వాయువులు గాలిలో అధికంగా చేరడంతో వాయుకాలుష్యం ఏర్పడుతోంది. ఇది శ్వాస, రక్త ప్రసరణ వ్యవస్థలపైన తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ కాలుష్యం శరీరంలోని హిమోగ్లోబిన్‌తో కలిసిపోయి తగినంత ఆక్సిజన్ అందకుండా చేస్తుంది. ఊపిరితిత్తులపై ప్రభావాన్ని చూపి ఆస్తమాకు కారణమవుతోంది. మూత్రపిండాల పనితీరుపైనా ప్రభావాన్ని చూపుతోంది. వాయుకాలుష్య నిరోధానికి నియంత్రణ పరికరాల వినియోగం పెరగాల్సిన ఉన్నా పరిశ్రమలు, నగర పాలక సంస్థలు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయి. ఐరాస పర్యావరణ, మానవనుకుల విభాగం అంచనా ప్రకారం ఏటా సుమారు 70 లక్షల మంది వాయు కాలుష్యం మూలంగా మృత్యువాత పడుతున్నారు. వాయు కాలుష్యం నిశ్శబ్దంగా ప్రజల ప్రాణాలను హరిస్తోంది. నిరుపేదలు, మహిళలు, చిన్నారులపై దీని ప్రభావం అధికంగా ఉందని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న, నిరుపేద దేశాల్లో ఎక్కువగా వంటచెరకును, కలపను మండించడం, ఇతర ఇంధనాలను వంటకు వినియోగించడం వల్ల వాయుకాలుష్యం పెచ్చరిల్లుతోంది. వాయుకాలుష్యం పలితంగా ఏటా 38 లక్షల శిశు మరణాలు సంభవిస్తున్నట్లు అంచనా. ప్రపంచదేశాల్లో పరిశ్రమల ద్వారా వెలువడే వాయు కాలుష్యాన్ని అవకాశం ఉన్నా అరికట్టలేని దుస్థితి నెలకొంది. పర్యావరణ నియమాలను పాటించకుండా పరిశ్రమల నుంచి వెలువడే ప్రమాదకర వాయువులు, ప్లాస్టిక్ వస్తువులను తగులబెట్టడం, ప్రమాదకర రసాయనాలు వినియోగించి తయారుచేసే బాణాసంచా కాల్చడం, అణుధార్మిక పదార్థాల వినియోగం వంటి కార్యకలాపాల మూలంగా తలెత్తే వాయుకాలుష్యం ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావాలను చూపిస్తుంది. ప్రధానంగా బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తి పరిశ్రమలు కాలుష్యం పెరిగిపోవడానికి కారణమవుతున్నాయి. మితిమీరిన వాహనాల వినియోగమూ ఇందుకు ఒక కారణమే.

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

వాహనాల నుంచి వెలువడే కాలుష్యం పలితంగా ఏటా నాలుగు లక్షల మంది మృత్యువాత పడుతున్నట్లు అంచనా. పర్యావరణానికి హాని కలిగించని రవాణా వ్యవస్థలుంటే కాలుష్యాన్ని కొంతవరకు తగ్గించొచ్చు.

ప్రపంచ వాయు నాణ్యత నివేదిక- 2019 ప్రకారం వాయు కాలుష్యం మూలంగా జరిగే నష్టం అంతా ఇంతా కాదు. వాయుకాలుష్య నియంత్రణలో ప్రభుత్వ వ్యవస్థలతో పాటు, పౌరసమాజం జవాబుదారీగా వ్యవహరించాల్సి ఉంది. స్వచ్ఛమైన గాలి పీల్చకపోతే వ్యక్తిగా మనుగడ సాగించలేం. వాయుకాలుష్యాన్ని నియంత్రించలేని వ్యవస్థల వైఫల్యాలను దుమ్మెత్తిపోస్తూ కూర్చుంటే పరిస్థితిలో మార్పు కనిపించదు. పౌరసమాజంలో ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో మార్పులు అనివార్యంగా భావించి పాటిస్తే మేలు చేకూరుతుంది. పొరుగు వాహనాల వినియోగం నుంచి ప్రైవసీ ఆలవాట్ల వరకూ అనేక చర్యలు కాలుష్యకారకంగా పరిణమిస్తున్నాయి. నిర్ణీత సమయాల్లో వాహనాలను తనిఖీ చేసి వాటి ద్వారా వెలువడే కాలుష్య వాయువులను నియంత్రించాలి. వ్యక్తిగత వాహనాలను వినియోగించకుండా ప్రజా రవాణా వ్యవస్థలపై ఆదారపడితే వాహన కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. భారత్ లాంటి జనాభా అధికంగా ఉన్న దేశాల్లో ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించడం సురక్షితం. ఈ చర్యలు వాయుకాలుష్య నియంత్రణకు విశేషంగా దోహదపడతాయి. ట్రాఫిక్‌లో ఇరుక్కున్న సందర్భాల్లో వాహన ఇంజిన్‌ను నిలిపివేయడం, వాహనాల్లో అవసరం మేరకు ఏసీ వినియోగించడాన్ని వాహన దోపిడులకు అలవాటు చేయాలి. గృహాలు, కార్యాలయాల్లో లైట్లు, ఏసీల వినియోగం విషయంలో స్వీయ నియంత్రణ అవసరం. దైనందిన జీవితంలో ఈ తరహా అలవాట్లు కాలుష్యం నియంత్రణకు దోహదపడతాయి.

ప్లాస్టిక్ వాడకంతో పెనుముప్పు

ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరగడం, దాన్ని కాల్చడం మూలంగా వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాం. ప్లాస్టిక్ సంచులు, వస్తువుల వాడకంలో స్వీయనియంత్రణ పాటిస్తే దీర్ఘకాలిక ప్రయోజనాలు లభిస్తాయి. దైనందిన జీవనంలో ఉత్పత్తి చేస్తే వ్యర్థాలను కంపోస్టుగా మార్చడం, అందుబాటులో ఉన్న వనాలను, వృక్షాలను కాపాడటం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల ద్వారా వాయువుల్లో స్వచ్ఛదనాన్ని పెంచవచ్చు. సైకిల్ వినియోగం తోపాటు నడక అలవాటు పెరిగితే వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతేకాక వాహన కాలుష్యాన్ని తగ్గించొచ్చు. నెదర్లాండ్స్ వంటి దేశాల్లో ప్రజల్లో సైక్లింగ్ అలవాటు పెరగడంతో మంచి ఫలితాలు వచ్చాయి. అక్కడ కారు, మోటారు సైకిల్నూ పొరుగు సైక్లింగ్‌కే ప్రాధాన్యం ఇస్తారు. అక్కడి ప్రభుత్వ వ్యవస్థలు రహదారులను, పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పాదచారుల భద్రత అవసరాలకు తగ్గట్టుగా వాటిని తీర్చిదిద్దడం మూలంగా ప్రజల్లో సానుకూల ధోరణి ఏర్పడింది. ఈ తరహా విధానాలను ఇతర దేశాలూ అందిపుచ్చుకోవల్సిన అవసరం ఉంది. వాయుకాలుష్య నియంత్రణ కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలు చేపడుతున్న కార్యక్రమాలను భారత్ వంటి దేశాలు అమలు చేయాలి. బొగ్గు ఆధారిత ధర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి అధికంగా కాలుష్యం వెలువడుతోంది. కాలుష్య నియంత్రణ వ్యవస్థల వైఫల్యాల మూలంగా ఈ కేంద్రాల నుంచి అధికమొత్తంలో విషవాయువులు వెలువడుతున్నాయి. ఉపగ్రహ చిత్రాల సహాయంతో ధర్మల్ విద్యుత్కేంద్రాల నుంచి విడుదలయ్యే కాలుష్య వాయువుల స్థితిని తెలుసుకుని నష్టనివారణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తున్నారు. యంత్ర పరికరాల సాయంతో కాలుష్య గాలుల దిశను మార్చడం, రసాయన గాలులను విడుదలచేసే యంత్రాలను అందుబాటులో ఉంచడం వంటి చర్యల ద్వారా కాలుష్యస్థాయిని తగ్గించవచ్చు. ఈ తరహా పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యుత్ సాయంతో నడిచే మెట్రో రైళ్లతో ప్రజా రవాణా వ్యవస్థల వినియోగం పెంచాలి. వాయు కాలుష్యం సవాళ్లను ఎదుర్కొనేందుకు మన ముందున్న ప్రధాన మార్గం పచ్చదనాన్ని కాపాడుకోవడమే. వనాలను పరిరక్షించుకోవడంతోపాటు వాటిని విస్తరించుకోవాల్సిన అవసరం ఉంది. వాహనాల కొనుగోలు, వినియోగం పైనా నియంత్రణ ఉండాలి. ఒక వ్యక్తి పరిమితికి మించి వాహనాలను కలిగి ఉండరాదు. ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పౌరసమాజం, ప్రభుత్వ వ్యవస్థలు వాయుకాలుష్యాన్ని ఎదుర్కొనడానికి కలిసికట్టుగా ముందుకు సాగాలి!

(రచయిత- పర్యావరణ నిపుణులు)

వాయు కాలుష్యంతో ముమ్మరిస్తున్న వ్యాధులు

ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులు, గుండెపోటు మూలంగా తలెత్తే మరణాల్లో మూడింట ఒక వంతు వాయుకాలుష్యం వల్లే తలెత్తుతున్నాయి. తొంభై శాతం వాయుకాలుష్య ప్రభావ మరణాలు అల్ప, మధ్య ఆదాయం కలిగిన ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనే నమోదవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వాయు కాలుష్యమయమైన 20 నగరాల్లో 14 మన దేశంలోనే ఉన్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వాయు కాలుష్యం మూలంగా మనదేశంలో 66 కోట్ల మందికి సగటున 3.2 సంవత్సరాల ఆయుష్షు తగ్గిపోతోందని అంచనా. గాలిలో కలుస్తున్న అధికశాతం రసాయన కాలుష్య కారకాలు ప్రజల ఆరోగ్యంపై పెను ప్రభావం చూపిస్తున్నాయి. నగరాల్లో ఊపిరితిత్తుల వ్యాధులు, గుండెపోటు, హృద్రోగ సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఒక అంచనా ప్రకారం దిల్లీ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల్లో సగం మంది ఊపిరితిత్తుల సమస్యను ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యమైన గాలి పీల్చడం జీవించే హక్కు కిందకు వస్తుంది. వాయు కాలుష్య నియంత్రణలో విఫలమవుతున్న ప్రభుత్వ వ్యవస్థలు మానవ జీవన హక్కులను కాలరాస్తున్నట్టే లెక్క!

పొరస్వేచ్ఛకు సంకెళ్లు!

చీకటి అధ్యాయాలను చరిత్రనుంచి చెరిపేసేందుకు ఏ దేశమైనా ప్రయత్నిస్తోందంటే అది తప్పుడు పునాదులపై ఎదుగుతోందని అర్థం. ప్రజాస్వామ్య హక్కులకోసం శాంతియుత పంథాలో ఉద్యమిస్తున్న వేలమంది ప్రజలను యుద్ధ ట్యాంకులతో కర్కశంగా తొక్కించి, సైనికులతో విచక్షణరహితంగా కాల్పులు జరిపించి బీజింగ్‌లోని తియానన్మెన్ స్క్వేర్ వద్ద కదలేర్పడం ద్వారా చైనా ప్రభుత్వం సరిగ్గా 30 ఏళ్లక్రితం చరిత్రపై నెత్తుటి సంతకం చేసింది! సాయుధ బలగాల దమననీతికి సుమారు పదివేల నిండు ప్రాణాలు బలైన ఆ ఘటనపై చైనా ప్రభుత్వం ఇప్పటివరకూ కనీసం నోరుమెదపడం గానీ, మరణించినవారి కుటుంబాలకు క్షమాపణ చెప్పడంగానీ చేయలేదు. పైపెచ్చు ఆనాటి పాశవిక ఘటనకు సంబంధించిన ఏ చిన్న గుర్తూ, జ్ఞాపకమూ, సమాచారమూ ప్రజాబాహుళ్యంలో లేకుండా పూర్తిగా చెరిపివేయడంతోపాటు- ఆ వ్యవహారంపై దేశంలో ఎవరైనా నోరుమెదిపితే వారిని కటకటాల పాలు చేస్తోంది. ప్రపంచంలోనే ప్రబల ఆర్థికశక్తిగా ఎదిగిన చైనా- పౌరస్వేచ్ఛ, మానవ హక్కుల పరిరక్షణ విషయంలో మాత్రం అధ్వానమైన రికార్డులనే మూటగట్టుకుంటోంది. మీడియా పూర్తిగా ప్రభుత్వ కనుసన్నల్లో పని చేస్తుండటం, సామాజిక మాధ్యమాలపైనా ఇనుప కచ్చడాలు కొనసాగుతున్న నేపథ్యంలో చైనా ప్రజా జీవనంపై నిష్పాక్షిక సమాచారం అందుబాటులో లేదన్నది ఎంతోకాలంగా వినిపిస్తున్న ఆరోపణ. జింగ్రియాంగ్ రాష్ట్రంలో ముస్లిములపైన కొనసాగుతున్న అలవిమాలిన ఆంక్షలు మొదలు, టైవాన్‌తో వివాదాల వరకు వివిధ అంశాల్లో బీజింగ్ సర్కారు వ్యవహారసరళిపై విమర్శలు అంతకంతకూ పదునెక్కుతున్నాయి.

ఒక మనిషిని మరో మనిషి, ఒక జాతిని వేరొక జాతి పీడించని సామాజిక స్వర్గం సామ్యవాదాన్ని లెనిన్ అభివర్ణిస్తారు. ఆ తాత్వికుల ఆదర్శాలు, మూల సూత్రాల ప్రాతిపదికన నిర్మితమైన దేశాలు కాలగమనంలో ఏదో స్థాయిలో గతి తప్పిన చైనానికి చైనాను విమర్శకులు ఉదాహరణగా చూపుతుంటారు. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించిన అవినీతి సూచీలో కిందటేడాదితో పోలిస్తే పది ర్యాంకులు దిగజారి చైనా 87వ స్థానంలో నిలవడం, మునుపెన్నడూ లేని స్థాయికి అసమానతలు విస్తరించడం, గతంలో సాక్షాత్తూ దేశాధ్యక్షుడి బంధువులే విదేశాల్లో అక్రమంగా డబ్బు దాచుకున్నారంటూ 'పనామా పేపర్లు' వెల్లడించడం వంటివన్నీ ఆ దేశంలో వ్యవస్థలు దారితప్పుతున్న ధోరణికే దర్పణం పడుతున్నాయి. పౌరులుగా తమకు మరింత స్వేచ్ఛను ఇవ్వాలని, అవినీతి కట్టడికి గట్టి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎనిమిదో దశకం మలినాళ్లలో చైనాలో మొదలైన ఉద్యమస్వరాలు 1989 నాటికి సంఘటితమై బలం పుంజుకున్నాయి. అసమానతలకు అంతం పలికి, స్వేచ్ఛా సమానావకాశాలకు లాకులెత్తే విధానాలకోసం పోరాడిన చైనా పీపుల్స్ పార్టీ కీలక నాయకుడు హు యాంగ్‌బాంగ్‌ను అగ్రనాయకత్వం పార్టీ కార్యదర్శి పదవినుంచి తొలగించడం, అనంతరం రెండేళ్లకే ఆయన కన్నుమూయడం వంటివి అప్పట్లో ప్రజాగ్రహానికి ఆజ్యం పోశాయి. ఆయనకు శ్రద్ధాంజలి ఘటించేందుకు పెద్దయెత్తున వీధుల్లోకి వచ్చిన జనవాహిని ముఖ్యంగా విద్యార్థి లోకం అవినీతి లేని స్వేచ్ఛాయుత సమాజ ఆవిష్కారాన్ని గట్టిగా డిమాండ్ చేయడంతో అది కాస్తా ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనగా పరిణమించింది. ప్రజాస్వామిక హక్కుల కోసం తియానన్మెన్ స్క్వేర్‌లో గుమిగూడిన లక్షలాది ప్రజలపై తుపాకీ గుళ్ల వర్షం కురిపించడం ద్వారా 1989 జూన్ 4న చైనా ప్రభుత్వం శాంతియుత జనోద్యమానికి రక్తపాత ముగింపు పలికింది. అంతర్జాతీయ వేదికపై చైనాను అనేక సంవత్సరాలపాటు తలెత్తుకోనీయకుండా చేసిన దారుణ ఘటన అది. ఆ అమానుషం చోటుచేసుకొని ఇప్పటికి ముప్పయ్యేళ్లు. అమెరికానే తలదన్నే ఆర్థికశక్తిగా రూపాంతరం చెందుతున్న చైనా ఈ మూడు దశాబ్దాల కాలంలో జనస్వామ్య హక్కులకు పెద్దపీట వేసే దిశగా ఏమేరకు పరిణతి చెందిందన్న ప్రశ్నకు జవాబు మాత్రం నిరుత్సాహాన్నే కలిగిస్తోంది.

'మానవ హక్కులకోసం పోరాడుతూ జైలుపాలైన పౌరులందరినీ తియానన్మెన్ స్క్వేర్ ఘటన జరిగిన జూన్ 4న (నిన్నటి రోజున) విడుదల చేయాలి. తద్వారా మానవ హక్కులకు, పౌర స్వేచ్ఛకు ప్రాధాన్యం ఇస్తున్నామన్న విషయాన్ని చైనా కమ్యూనిస్టు పార్టీ వెల్లడించాలి'- అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో చేసిన వ్యాఖ్యలివి. అయితే ఆయన వ్యాఖ్యలను అహంకారపూరితమైనవిగా చైనా సర్కారు కొట్టిపారేయడం గమనార్హం. తియానన్మెన్ స్క్వేర్ ఘటనను ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటుపై విజయంగా 'బీజింగ్ నాయకత్వం అభివర్ణిస్తోంది. మరోవంక తియానన్మెన్ స్క్వేర్ ఘటనను చారిత్రక తప్పిదంగా తేల్చిచెప్పిన తైవాన్ అధ్యక్షుడు త్సాయ్ ఇంగ్‌వెన్- ఆ తప్పును క్షమించుకునేందుకు ప్రయత్నిస్తూ చైనా తప్పుమీద తప్పు చేస్తోందని వ్యాఖ్యానించారు. మానవ హక్కులకోసం, స్వేచ్ఛగా గళం విప్పే అవకాశం కోసం, గ్రామీణ-పట్టణ ప్రాంతాల మధ్య అసూహ్యంగా విస్తరిస్తున్న అసమానతలను తగ్గించడంకోసం, స్త్రీ-పురుషుల మధ్య అవకాశాలపరంగా పొడగడుతున్న తీవ్రమైన దుర్విచక్షణను రూపుమాపడం కోసం ఇప్పటికీ చైనాలో ఏదో మూల నిరసన స్వరాలు వినిపిస్తూనే ఉన్నాయి. మెరుగైన వేతనాలు, ఆరోగ్యవరమైన హక్కుల పరిరక్షణను డిమాండ్ చేస్తూ ఆ దేశంలో కార్మికులు కిందటేడు 1701 సందర్భాల్లో పనులు నిలిపివేసినట్లు (స్ట్రైకులు) అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అంతర్జాతీయ వేదికపై సుసంపన్నమైన, శక్తిమంతమైన దేశంగా అవిర్భవించేందుకు అవిరళ ప్రయత్నం చేస్తున్న చైనా- సామాజిక న్యాయం, జవాబుతత్వ విలువలు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ వంటి ప్రాథమిక అంశాలకూ ఆచరణలో ప్రాధాన్యమిచ్చినప్పుడే ఒక దేశంగా దాని ఎదుగుదలకు సార్థకత!

– శ్రీదీప్తి

చైనా యుద్ధ ట్యాంకులకు ఎదురొడ్డి నిలుచున్న నిరసనకారుడు (ప్రాతినిధ్యం)

'తియానన్మెన్' చీకటి అధ్యాయానికి 30ఏళ్లు

ఈనాడు లేఖలు

కూలీ సొమ్ము అందక కష్టాలు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు నగదు చెల్లింపులో జాప్యం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. కూలీడబ్బులు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. పొట్ట కూటి కోసం మండు వేసవిలోనూ వారు పనులకు వెళ్లారు. వివిధ కారణాలు చూపి కూలీ సొమ్ము మంజూరులో అధికార యంత్రాంగం జాప్యం చేస్తోంది. దీంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ జీవనానికి సతమతమవుతున్నారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి బకాయిల విడుదలకు చర్యలు చేపట్టాలి.

- ఆర్. వెంకన్న, ఎడన, కృష్ణా జిల్లా

చొరవ అభినందనీయం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు స్నేహధోరణితో ముందుకు సాగడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఇది ఉభయ రాష్ట్రాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. 2014 నాటి విభజన చట్టానికి సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య గత అయిదేళ్లుగా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. వీటి పరిష్కారానికి ప్రయత్నాలు జరిగినప్పటికీ వివిధ కారణాల వల్ల ఫలవంతం కాలేదు. కేంద్ర ప్రభుత్వానికి ఈ సమస్యలపై దృష్టి సారించేంత 'తీరిక' లేకపోయింది. నిర్దిష్టంగా వ్యవహరించడం తప్ప గత అయిదేళ్లలో ఏనాడూ ముందుకు వ

బాధపడితే పోరాడలేం

- దేన్నైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి
- కార్యకర్తలతో చంద్రబాబు

ఈనాడు డిజిటల్ - అమరావతి

ఉండవల్లిలోని తన నివాసంలో తెదేపా నేతలతో చర్చిస్తున్న ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

బాధపడితే పోరాడలేమని, పోరాడేవారు బాధపడరని, దేన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తనను కలిసిన తెదేపా కార్యకర్తలతో అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అందరూ ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో పశ్చిమగోదావరి జిల్లా పోలవరం నియోజకవర్గం టి. నర్సాపురం మండలం, చిత్తూరు జిల్లా సత్యవేడు, కృష్ణా, గుంటూరు, విశాఖపట్నం, ప్రకాశం జిల్లాల నుంచి భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలు ఆయనను మంగళవారం కలిశారు. 'మీ వల్లే మాకు ఉపాధి దొరికింది. బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్నాం. మా కుటుంబాలు నిలదొక్కుకున్నాయి. మీకెప్పుడూ అండగా ఉంటాం' అని ఈ సందర్భంగా చంద్రబాబుతో పలువురు యువకులు పేర్కొన్నారు. 'మా బిడ్డల భవిష్యత్తు నీవేనయ్యా. రాష్ట్ర భవిష్యత్తు కోసం ధైర్యంగా పోరాడాలి. నీవెంటే మేమంతా ఉంటాం' అని మహిళలు చంద్రబాబుకు చెప్పారు. 'ఏ ఎన్నికల్లోనూ ఇన్ని ఇబ్బందులు ఎదురు కాలేదు. వైకాపా నేతల నుంచి ఎన్నో ప్రలోభాలు, బెదిరింపులు ఎదురయ్యాయి. దాడులు, దౌర్జన్యాలను ఎదుర్కొన్నాం. చాలా కష్టపడ్డాం. అయినా ఇటువంటి ఓటమిని ఊహించలేదు' అని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. 'మొదటి నుంచి పార్టీ అభిమానులు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా పని చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీ బాటలోనే నడుస్తాం' అని తెదేపా నేత యార్లగడ్డ కోటేశ్వరరావు తెలిపారు. చిత్తూరు జిల్లా సత్యవేడు నుంచి రాజశేఖర్, పశ్చిమగోదావరి జిల్లా నుంచి శ్రీరామమూర్తి, మధుసూదన్, ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, ఉపాధి హామీ చట్టం 13 జిల్లాల రాష్ట్ర స్థాయి కౌన్సిల్ మెంబర్లు, తదితరులు చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు.

'విద్యార్థులకు మీరే స్ఫూర్తి'

'విద్యార్థులందరికీ మీరే స్ఫూర్తి' అని కాలిగ్రఫీ (చేతి రాత) పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తెదేపా అధినేత చంద్రబాబును ఉద్దేశించి అన్నారు. జాతీయ స్థాయి చేతిరాత నిపుణుడు భువన చంద్ర ఆధ్వర్యంలో 'అమ్మబడి' కాలిగ్రఫీ (చేతిరాత) పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన 45 మంది విద్యార్థులకు చంద్రబాబు తన నివాసంలో మంగళవారం ప్రశంసాపత్రాలు అందించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సిరిచందన, పరుచూరి అక్షర, తదితరులను చంద్రబాబు అభినందించారు.' మీ ద్వారా ధ్రువపత్రాలు అందుకుంటే విద్యార్థుల్లో ఒక ఉత్తేజం వస్తుందనే ఇక్కడికి వచ్చాం' అని ఈ సందర్భంగా నిర్వాహకులు చంద్రబాబుకు తెలిపారు. ఉయ్యూరు, పామర్రు, గుంటూరుకు చెందిన వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

అల్లా ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలి

అల్లా ఆశీస్సులతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. రంజాన్ పండగ సందర్భంగా ముస్లింలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దాతృత్వం, పరమత సహనం, శాంతియుత జీవనమే మహ్మద్ ప్రవక్త సూక్తులని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు స్నేహానికి మారుపేరని, సమాజంలో స్నేహ, సౌహార్ద సంబంధాల కోసం అంతా కృషి చేయాలని కోరారు.

శ్రీకృష్ణమాయ పట్టుచీర ఆవిష్కరిస్తున్న నాగరాజు

చీరలో త్రీడీ మాయ

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టుచీరల తయారీకి ఖ్యాతిగాంచిన ధర్మవరంలో డిజైనర్ నాగరాజు పట్టుచీరపై కొత్త ప్రయోగం చేశారు. మంగళవారం ధర్మవరంలో తాను తయారు చేసిన త్రీడీ శ్రీకృష్ణమాయ పట్టుచీరను ఆవిష్కరించారు. త్రీడీ అద్దాలు ధరించి పట్టుచీరను ఒకవైపు కంటితో చూస్తే పట్టుచీరపై రూపొందించిన శ్రీకృష్ణుడు, గోపిక కనిపిస్తారు. మరో కంటితో చూస్తే శ్రీకృష్ణుడు, గోమాత కనిపిస్తారు. పట్టుచీర పల్లుపై శ్రీకృష్ణుడి చిత్రాన్ని అందంగా రూపొందించారు. ఐదేళ్ల శ్రమతో త్రీడీ సినిమాలో చూసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని గమనించి, త్రీడీ అద్దాలు ధరించి చూస్తే పట్టుచీర పలు రకాలుగా కనిపించేలా తయారు చేశానని నాగరాజు తెలిపారు. రూ. 45 వేలు ఖర్చు చేసి, 40 రోజుల పాటు చేనేత మగ్గంపై చీర తయారు చేశానని పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లోనూ నోటా

బ్యాలెట్ సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం: సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ బ్యాలెట్ పేపరుపై నోటా దర్శనమివ్వనుంది. 2013లో జరిగిన పల్లెపోరులో బ్యాలెట్ పేపర్‌పై పోటీ చేసే అభ్యర్థుల గుర్తులు మాత్రమే ఉన్నాయి. ఈసారి నిర్వహించనున్న ఎన్నికల్లో అభ్యర్థుల గుర్తులతోపాటు విధిగా నోటాను కూడా బ్యాలెట్‌పై ముద్రించాల్సిందే. ఆ మేరకు సిద్ధం కావాలని జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. పొరుగు రాష్ట్రం తెలంగాణలోనూ ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో నోటాను వినియోగించారు. దీంతో మన రాష్ట్రంలో కూడా తొలిసారిగా బ్యాలెట్ పేపర్‌పైకి నోటా రానుంది. ఇప్పటి వరకూ అభ్యర్థులకు వారి పేర్లతో అక్షర క్రమం (ఆల్ఫాబెటికల్ ఆర్డర్) ఆధారంగా గుర్తులు కేటాయిస్తున్నారు. ఎన్నికలకు ముందుగానే ఆయా గుర్తులతో బ్యాలెట్ పేపర్‌ను సిద్ధం చేసుకునేవారు. పోటీచేసిన అభ్యర్థుల సంఖ్యను బట్టి వాటిని వినియోగించుకునేవారు. ఈ సారి నోటాను చేర్చడంతో బ్యాలెట్ ముద్రణలో మార్పులు చోటు చేసుకోనున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థులెందరో తేలిన తరువాతే బ్యాలెట్‌ను ముద్రించుకోవాల్సి ఉంటుంది. దీంతో జిల్లా పంచాయతీ కార్యాలయాల్లో నిల్వ ఉన్న పాత బ్యాలెట్ పేపర్ మొత్తం వృథాగా మారనుంది.

ఆర్వీఎస్ వైద్య విద్యార్థుల ప్రవేశాలకు రంగం సిద్ధం

- ప్రభుత్వ కళాశాలల్లో సర్దుబాటుకు ఎంసీఐ నుంచి రెండోసారి ఆదేశాలు
- త్వరగా పూర్తి చేయాలని తల్లిదండ్రుల అభ్యర్థన

ఈనాడు, అమరావతి: చిత్తూరు జిల్లాలోని ఆర్వీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బాధిత ఎంబీబీఎస్ (2016-17) విద్యార్థులను 10 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సర్దుబాటు చేసే ప్రక్రియ మొదలైంది. వీరికి ఏ, బీ, సీ కేటగిరీల్లో తృతీయ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించబోతున్నారు. ఆంధ్ర, గుంటూరు, కర్నూలు, కాకినాడ, ఎస్వీ విజయవాడ సిద్ధార్థ, అనంతపురం, కడప, ఒంగోలు, శ్రీకాకుళం వైద్య కళాశాలల్లో వారిని సర్దుబాటు చేస్తారు. కన్వీనరు కోటాలో 75, బీ కేటగిరీలో 52, సీ కేటగిరీలో 23 మంది విద్యార్థులకు ప్రవేశాలను కల్పించనున్నారు. నిబంధనలను అనుసరించి వీరు సంబంధిత వైద్య కళాశాలల్లో ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఏ, బీ కేటగిరీల సీట్ల ఫీజులపై స్పష్టత ఉన్నా... సీ కేటగిరీ ఫీజును నిర్ధారించాల్సి ఉంది. 2016-17 విద్యా సంవత్సరంలో 150 మంది విద్యార్థులు కౌన్సెలింగ్ ద్వారా ఆర్వీఎస్ కళాశాలలో ఏ, బీ, సీ, కేటగిరీల్లో చేరారు. అయితే అక్కడ ఆసుపత్రిగానీ, సౌకర్యాలుగానీ సరిగా లేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. దీంతో వీరికి ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలివ్వాలని, సంబంధిత కళాశాల ఎన్వైస్లియల్ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జాతీయ వైద్య మండలి గత డిసెంబరులో ఆదేశించింది. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకునే క్రమంలో కళాశాల యాజమాన్యం న్యాయస్థానాన్ని ఆశ్రయించి 'స్టే' తెచ్చుకుంది. దీంతో తడుపరి చర్యల్లో ప్రతిష్టంభన నెలకొనడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు మళ్లీ ఆందోళనకు దిగారు. జాతీయ వైద్య మండలిని మరోమారు సంప్రదించారు. పరిశీలన అనంతరం గత నెల 27వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి భారతీయ వైద్య మండలి మళ్లీ లేఖ రాసింది. ఆర్వీఎస్ కళాశాల విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో చేర్చేందుకు అనుమతిచ్చినందున ప్రవేశాలను యథావిధిగా జరపాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను అనుసరించి 150 మంది విద్యార్థులను ఏ, బీ, సీ కేటగిరీల్లో చేర్చేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. తృతీయ సంవత్సరం తరగతులు ఇప్పటికే ప్రారంభమైనందున ప్రవేశాల ప్రక్రియను వెంటనే ముగించేలా ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయాన్ని ఆదేశించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అర్థిస్తున్నారు.

స్త్రీ-పురుషుల సమానత్వంలో.. 94 దేశాల వెనుక భారత్!

దిల్లీ: స్త్రీ-పురుషుల సమానత్వంలో భారత్ ఇంకా సుదూరంలోనే ఉండిపోయింది! 129 దేశాల్లో పేదరికం, ఆరోగ్యం, అక్షరాస్యత, విద్యార్హతలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల ప్రాతిపదికన మదింపు చేయగా... 56.2 సగటు స్కోరుతో భారత్ 95వ స్థానంలో నిలిచింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని 23 దేశాల్లో 17వ ర్యాంకు సాధించింది! డెన్మార్క్ మొదటి స్థానం దక్కించుకోగా, ఆఫ్రికా దేశం చాడ్ చివరలో నిలిచింది. చైనా-74, పాకిస్థాన్-113 ర్యాంకులు తెచ్చుకున్నాయి. బ్రిటన్ కేంద్రంగా 'తత్వల్ మిజర్స్-2030' నిర్దేశించిన 'స్త్రీ-పురుషుల సమానత్వ స్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే దిశగా ఈ సూచీలు మంగళవారం విడుదలయ్యాయి. ఆఫ్రికన్ ఉమెన్స్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్, ఆసియన్-పసిఫిక్ రిసోర్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ఉమెన్, గేట్స్ ఫౌండేషన్, అంతర్జాతీయ సంస్థలు సంయుక్తంగా ఈ క్రతువులో పాలుపంచుకుంటున్నాయి.

ఏయే అంశాల్లో మన దేశం ఎక్కడుందంటే...: ఒక్కో అంశంలో మొత్తం వంద మార్కులకు గాను- ఆరోగ్యంలో 79.9, పోషకాహారంలో 76.2 స్కోర్ సాధించిన భారత్... భాగస్వామ్యం (పార్టనర్‌షిప్) విషయంలో మాత్రం 18.3 స్కోరుతో చివరి పది దేశాల్లో ఒకటిగా ముద్ర వేసుకొంది! పరిశ్రమలు, వసతులు, నవకల్పనలో 38.1, వాతావరణంలో 43.4 చొప్పున మార్కులు సాధించింది. 2018లో పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యానికి 23.6 (ప్రాంతీయంగా 16వ దేశం), సుప్రీంకోర్టులో మహిళల భాగస్వామ్యానికి 18.2 (ప్రాంతీయంగా దిగువ నుంచి నాలుగో దేశం) చొప్పున స్కోర్ సాధించింది.

ఈడబ్ల్యూఎస్‌తో అదనంగా 23% వైద్య సీట్లు!

ఎంసీఐ నుంచి అందిన సంకేతాలు

ఈనాడు, అమరావతి: ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) కేంద్ర ప్రభుత్వం కల్పించిన 10% రిజర్వేషన్ అమలువల్ల ప్రభుత్వ వైద్య కళాశాలల్లో దాదాపు 23% సీట్లు పెరిగే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1850 సీట్లున్నాయి. 23% పెరిగితే అదనంగా 425 సీట్లు అందుబాటులోకి వస్తాయి. యూజీ (ఎంబీబీఎస్) సీట్లను ఈ విద్యా సంవత్సరం (2019-20) నుంచి పెంచనున్నారు. పీజీ వైద్య సీట్లను 2020-21 విద్యా సంవత్సరం నుంచి పెంచనున్నారు.

10% కోటాను అమలు చేయాలంటే...

ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ విధానానికి ఏ మాత్రం ఆటంకం లేకుండా 10% కొత్త కోటాను అమలు చేయాల్సి ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం... ప్రస్తుతం ఓ వైద్య కళాశాలలో 100 సీట్లుంటే... అందులో ఎస్సీలకు 15, ఎస్టీలకు 7.5, ఓబీసీ వారికి 27 సీట్లను కేటాయిస్తున్నారు. పెరిగే సీట్లకు తగినట్లుగా రిజర్వేషన్ కోటాలో సీట్లను పెంచాల్సి ఉంది. దీంతో 23శాతం వరకూ సీట్లు పెరుగుతాయని భావిస్తున్నారు.

★ ఆంధ్ర, గుంటూరు, కాకినాడ, కర్నూలు, తిరుపతి వైద్య కళాశాలల్లో 200 వంతున, సిద్ధార్థ, కడప, అనంతపురం, నెల్లూరు, శ్రీకాకుళం వైద్య కళాశాలల్లో 150 వంతున, ఒంగోలు వైద్య కళాశాలలో 100 సీట్లున్నాయి. ఆంధ్ర వైద్య కళాశాలలో 200 సీట్లున్నందున 46వరకు పెరగాల్సి ఉంది.

★ కొత్తగా పెరిగే సీట్లకు కళాశాలల్లో ఎంసీఐ తనిఖీలు ఉండవని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. సాధారణంగానైతే ఎంసీఐ తనిఖీల అనంతరమే సీట్ల పెంపునకు ఆమోదం లభిస్తుంది. ఇది ప్రత్యేక సందర్భమైనందున తనిఖీల జోలికి జాతీయ వైద్య మండలి వెళ్లదంటోంది.

ADMISSIONS OPEN FOR
M.B.B.S (GUIDANCE) B.V.Sc.
Ag.B.Sc. VERY LOW PACKAGE
FOR SEAT IN TOP COLLEGES. CONTACT:
95535 35222, 99487 57444

కర్ణాటక సంకీర్ణానికి కొత్త తలనొప్పులు

- జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ రాజీనామా
- కాంగ్రెస్‌లో రామలింగారెడ్డి అసమ్మతి గళం



రాజీనామా పత్రాన్ని చూపిస్తున్న విశ్వనాథ్

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: కర్ణాటకలోని జేడీ(ఎస్), కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వానికి సొంత పార్టీ నేతల నుంచే తలనొప్పి తీవ్రమైంది. త్వరలో మంత్రివర్గాన్ని విస్తరించి, ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలకు పదవులు ఇవ్వాలని రెండు పార్టీల నేతలు తీర్మానించడంతో వివాదాల తేనెతుట్టె కదిలింది. తమ అధినాయకులపైనే పలువురు విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు తన మాట వినడం లేదని, క్రమశిక్షణ పాటించడంలేదని ఆరోపిస్తూ జేడీ(ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు హెచ్.విశ్వనాథ్ మంగళవారం పదవికి రాజీనామా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొందరు మంత్రుల తీరు సరిగా లేదని పేర్కొన్నారు. ఈ కారణాలతో పాటు.. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ హోర పరాజయానికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసినట్లు మంగళవారం ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ కేవలం ఒకే స్థానానికి పరిమితం కావడంతో ఫలితాల రోజే రాజీనామా చేసేందుకు విశ్వనాథ్ సిద్ధపడగా.. పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ప్రధాని దేవేగౌడ వారించారు.

కాంగ్రెస్‌లో..

ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనకు మంత్రి పదవి ఇవ్వకుండా మొండి చేయి చూపించారని మాజీ హోం మంత్రి, కాంగ్రెస్ నేత రామలింగారెడ్డి విమర్శించారు. పదవి ఇవ్వకపోయినా.. చివరికి కూరలో కరివేపాకులా తీసి పక్కన పెట్టేశారని మంగళవారం ట్విటర్‌లో వాపోయారు. ఈ నేపథ్యంలో ఆయన మద్దతుదారులు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. రామలింగారెడ్డితో పాటు సీనియర్ నేతలు రోషన్ బేగ్, రమేశ్ జార్కిహొళికి, తనకు అన్యాయం జరిగిందని చిక్కబళ్లాపుర శాసనసభ్యుడు డాక్టర్ సుధాకర్ విమర్శలు గుప్పిస్తున్నారు. రమేశ్ జార్కిహొళికి ఉప ముఖ్యమంత్రి పదవి, తనకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గత నెలలో.. పార్టీ నాయకులను విదూషకులు, కీలుబొమ్మలుగా అభివర్ణించిన మాజీ మంత్రి రోషన్‌బేగ్ తన స్వరాన్ని మరింత తీవ్రం చేశారు.



ఈద్ ముబారక్‌కు సైకత రూపం

ముస్లిం సోదరుల పవిత్రమైన రంజాన్ సందర్భంగా నెలరోజుల ఉపవాసదీక్షలు ముగిశాయి. బుధవారం ఈద్-ఉల్-ఫితర్ పండగను పురస్కరించుకొని ప్రముఖ సైకతశిల్పి సుదర్శన్ పట్నాయక్ పూరీ తీరంలో 'ఈద్' పండగ శుభాకాంక్షలు తెలుపుతూ సైకత శిల్పాన్ని తీర్చిదిద్దారు. - న్యూస్‌టుడే, గోపాలపూర్

నర్సు రూప రాక్షసుడు

ఇంజెక్షన్లు ఇచ్చి 100 మందికి పైగా హత్య

బెర్లిన్: ఆసుపత్రిలో రోగులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వారిని కాపాడేవారిని దేవుడిలా చూస్తారు. కానీ, తానే ప్రాణాపాయంలోకి నెట్టి.. ఆ తర్వాత వారిని వీలైతే కాపాడి పేరు సంపాదించాలని అనుకుంటే! జర్మనీలో సరిగ్గా ఇలాగే జరిగింది. నీల్స్ హోగెల్ (42) వివిధ ఆసుపత్రులలో నర్సుగా పనిచేసేవాడు. బోరు కొట్టినపుడు అక్కడున్న రోగుల్లో ఎవరో ఒకరిని ఎంచుకునేవాడు. వారికి అప్పటిప్పుడు గుండెపోటు తెప్పించలా, లేదా రక్తప్రసారం ఆగిపోయేలా ఇంజెక్షన్ ఇచ్చేవాడు. వాళ్లు మృత్యుముఖంలోకి వెళ్తున్నారనగా కాపాడేందుకు ప్రయత్నించి, బతికితే అందరిముందు హీరోలా పోజు కొట్టేవాడు. ఇలా ఇప్పటివరకు అతడి చేతుల్లో సుమారు 100 మంది వరకు మరణించారని పోలీసులు కేసు నమోదుచేశారు. వాస్తవానికి మృతుల సంఖ్య 200కు పైగా ఉండొచ్చని అంచనా. ఎట్టకేలకు 2005 జూన్‌లో ఒక రోగికి అలాంటి ఇంజెక్షన్ ఇస్తూ పట్టుబడ్డాడు. రెండు కేసులలో హోగెల్ దోషిగా తేలడంతో అతడికి 15 సంవత్సరాల జైలుశిక్ష పడింది. ఇప్పుడు మూడో కేసులో తీర్పు గురువారం వెలువడే అవకాశముందని న్యాయవాదులు చెబుతున్నారు.

పౌరసత్వంపై రాహుల్‌కు ఇచ్చిన నోటీసును వెల్లడించలేం: హోంశాఖ

దిల్లీ: పౌరసత్వ స్థాయి ప్రశ్నిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి జారీ చేసిన నోటీసును సమాచార హక్కు (సహ) చట్టం కింద వెల్లడి చేయడానికి కేంద్ర హోంశాఖ నిరాకరించింది. రాహుల్ పౌరసత్వ స్థాయిని ప్రశ్నిస్తూ భాజపా ఎంపీ సుబ్రమణ్య స్వామి దాఖలు చేసిన ఫిర్యాదుపై కేంద్ర హోంశాఖ ఏప్రిల్‌లో ఈ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. బ్యాకాప్స్ లిమిటెడ్ అనే కంపెనీ 2003లో బ్రిటన్‌లో నమోదైందని, అందులో రాహుల్ డైరెక్టర్‌గా ఉన్నారని స్వామి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. 2005 అక్టోబర్ 10న ఆ సంస్థ దాఖలు చేసిన వార్షిక రిటర్న్‌లలో రాహుల్‌ను బ్రిటిష్ జాతీయుడిగా పేర్కొందని తెలిపారు. 2009 ఫిబ్రవరి 17న ఆ సంస్థ దాఖలు చేసిన ఒక దరఖాస్తులోనూ ఇదే అంశం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో పౌరసత్వంపై వాస్తవ పరిస్థితిని వెల్లడించాలని కేంద్ర హోంశాఖ తన నోటీసులో రాహుల్‌కు స్పష్టం చేసింది. ఈ నోటీసు ప్రతిని, దానికి రాహుల్ ఇచ్చిన సమాధానాన్ని వెల్లడించాలంటూ సహ చట్టం కింద దరఖాస్తు దాఖలైంది.

నా కుమారుడి ఓటమికి పైలట్‌దే బాధ్యత

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ వ్యాఖ్య

దిల్లీ, జైపూర్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ హోర పరాజయం నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్, ఉప ముఖ్యమంత్రి-పీసీసీ అధ్యక్షుడు సచిన్ పైలట్‌ల మధ్య పొడచూపిన విభేదాలు తాజాగా బహిర్గతమయ్యాయి. జోధ్‌పుర్ లోక్‌సభ స్థానంలో పోటీ చేసిన తన కుమారుడు వైభవ్ ఓటమికి సచిన్ పైలట్ బాధ్యత వహించాలని అశోక్ గహ్లోత్ వ్యాఖ్యానించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా వైభవ్‌కు టికెట్ ఇచ్చింది పైలట్ కాబట్టి ఆయనే బాధ్యత వహించాలన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన పైలట్ ఎలాంటి వ్యాఖ్యా చేయలేదు. మరోవైపు తన వ్యాఖ్యలు సంచలనం సృష్టించడంతో ట్విటర్‌లో అశోక్ స్పందించారు. పైలట్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, అంతా మీడియా సృష్టేనని ట్వీట్ చేశారు.

సీఎంకు స్వరూపానందేంద్ర ఆశీస్సులు

ఈనాడు, విశాఖపట్నం: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం విశాఖపట్నంలోని శారదాపీఠాన్ని సందర్శించారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతితో సుమారు 45 నిమిషాలసేపు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఆయనతో చర్చించినట్లు తెలుస్తోంది. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక విశాఖ రావటం ఇదే తొలిసారి. మంగళవారం ఉదయం 11.45 గంటలకు ఆయన నగరానికి విచ్చేశారు. 12.20 గంటలకు శారదా పీఠానికి చేరుకున్న ముఖ్యమంత్రికి వేదపండితులు పూర్ణకుంభంతో మన స్వాగతం పలికారు. జగన్ సంప్రదాయ వస్త్రాలు ధరించారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతిని దర్శించుకొని పట్టు వస్త్రాలు, పండ్లు అందజేశారు. స్వామీజీ నుంచి ఆత్మీయ ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం, ఇతర అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. జనరంజక పాలన అందించేలా స్వామీజీ పలు సూచనలు చేసినట్లు సమాచారం. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితి, ఆర్థికపరమైన సమస్యలు, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక జరిగిన పరిణామాలు, శాఖల వారీగా చేస్తున్న సమీక్షలు, ఇతర మార్పులు చేర్పులపై సీఎం జగన్ స్వామీజీతో మాట్లాడినట్లు విశ్వసనీయ సమాచారం. అనంతరం స్వామీజీ ముఖ్యమంత్రిని స్వయంగా పీఠంలోని స్వర్ణమందిరంలో కొలువై ఉన్న రాజశ్యామల అమ్మవారి సన్నిధికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. సుపరిపాలన అందించాలని దీవిస్తూ సీఎం చేతికి రక్షా బంధనం కట్టారు. వల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యస్వామి, దాసాంజనేయ స్వామికి ముఖ్యమంత్రి పూజలు చేసి కొద్దిసేపు అక్కడ గడిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు శారదా పీఠం నుంచి విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో జగన్‌కు శారదా పీఠం విశిష్టతను స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వివరించారని, ఎన్నికల్లో విజయం సాధించాక నేరుగా అమ్మవారిని దర్శించుకొని వెళ్లాలని సూచించడంతో ఆ మాట ప్రకారం వచ్చారని వైకాపా వర్గాలు తెలిపాయి. సీఎం వెంట ఎంపీలు విజయసాయిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సత్యనారాయణ, మాధవి, వెంకటసత్యవతి, ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎన్నికల పలితాలు వెలువడిన అనంతరం స్వామీజీకి జగన్ ఫోన్ చేసి ఆయన ఆశీస్సులు అందుకున్న విషయం తెలిసిందే.

రాజశ్యామల అమ్మవారికి శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సమక్షంలో పూజలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

వేతనాలు పెంచినందుకు కృతజ్ఞతగా విశాఖపట్నంలో జగన్‌ను కలవడానికి వచ్చిన ఆశా కార్యకర్తలు

సీఎంకు ఆశా కార్యకర్తల కృతజ్ఞతలు

ఆశా కార్యకర్తలకు వేతనాలను రూ. 10 వేలకు పెంచిన నేపథ్యంలో జిల్లాకు చెందిన పలువురు కార్యకర్తలు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పీఠం ఆవరణలో ఆయనను కొంతమంది ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు కలిశారు. పాత బకాయిలను కూడా త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని వండే బాధ్యతను కూడా తమకే అప్పగించాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు కోరగా సీఎం సానుకూలంగా స్పందించారు. పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయండి

- వ్యయభారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది
- హైకోర్టు ఏసీజేతో ముఖ్యమంత్రి భేటీ

ఈనాడు, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి(ఏసీజే) జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్‌తో మంగళవారం భేటీ అయ్యారు. సాయంత్రం ఆరుగంటల సమయంలో ఏసీజే నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి సుమారు 50 నిమిషాల పాటు ఏసీజేతో ఉన్నారు. టెండర్లలో అవినీతికి అస్కారంలేని పారదర్శక విధానాన్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేకమైన జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయవలసిందిగా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏసీజేకు విజ్ఞప్తి చేశారు. హైకోర్టు ఆధ్వర్యంలోని కమిషన్‌కు, అందులోని సిబ్బందికి అయ్యే వ్యయం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పిలిచే టెండర్లను ముందుగానే హైకోర్టు జడ్జి నేతృత్వంలోని ఈ కమిషన్‌కు పంపుతామని, టెండర్‌కు సంబంధించిన అంశాలను జ్యుడీషియల్ కమిషన్ సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చిస్తుందని, కమిషన్ మార్పులు చేర్పుల్ని సూచిస్తే ఆ ప్రకారంగానే టెండర్లను పిలుస్తామని చెప్పారు. హైకోర్టులో మౌలిక సదుపాయాల పైన కూడా చిన్న మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌కు ముఖ్యమంత్రి శాలువా కప్పి సన్మానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంట ఏజీగా నియమితులైన ఎస్.శ్రీరామ్, త్వరలో అదనపు అడ్వొకేట్ జనరల్‌గా నియమితులు కానున్న పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, పలువురు అధికారులు ఉన్నారు.

విమానాశ్రయంలో సీఎంకు బాధితుడి పరిస్థితి వివరిస్తున్న స్నేహితులు

క్యాన్సర్ రోగికి సీఎం అండ

ఎన్ఏడీకొత్తరోడ (విశాఖపట్నం), న్యూస్‌టుడే: విశాఖపట్నంలో క్యాన్సర్‌తో బాధపడుతున్న నీరజ్ కుమార్‌కు వెంటనే తగిన వైద్యం చేయించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నగర పర్యటనకు వస్తున్నారని తెలుసుకున్న బాధితుడి స్నేహితులంతా విమానాశ్రయంలో బ్యానర్ పట్టుకుని నిల్చున్నారు. పర్యటన ముగించుకుని తిరుగు పయనమవుతున్న ముఖ్యమంత్రి జగన్ వారిని చూసి. . ఆగి విషయం అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వం తరఫున వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

టాప్ 10 అబ్బాయిలే

(మొదటి పేజీ తరువాయి)

సాధించగా, వ్యవసాయ, ఫార్మసీ విభాగంలో 83.64%మంది ఉత్తీర్ణులయ్యారు. ఏపీఎంసెట్ ఫలితాలను మంగళవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి దమయంతి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ విజయరాజు, జేఎన్‌టీయూ కాకినాడ ఉపకులపతి ఎం.రామలింగరాజు, కన్వీనర్ సీహెచ్.సాయిబాబు విడుదల చేశారు. ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల ప్రవేశ పరీక్షలకు 2,67,627 మంది హాజరు కాగా, అందులో 2,06,672 మంది (77.22%) అర్హత సాధించారు.

ఇంజినీరింగ్‌లో అర్హత సాధించినా..

ఇంజినీరింగ్‌కు మొత్తం 1,85,711మంది విద్యార్థులు హాజరు కాగా 1,38,160మంది అర్హత సాధించారు. వీరిలో 82,088 మంది అబ్బాయిలు, 56,072మంది అమ్మాయిలు ఉన్నారు. గతేడాదితో పోలిస్తే ఉత్తీర్ణత 2.11% పెరిగింది. ఇంజినీరింగ్ విభాగంలో అర్హత పొందిన వారిలో 12,874 మంది ఇంటర్‌లో అనుత్తీర్ణులయ్యారు. 1,22,188 మందికి అధికారులు ర్యాంకులు కేటాయించారు. ఏడు విడతల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో నిపుణుల సలహా మేరకు 139 ప్రశ్నలకు ఎచ్చికాలను మార్పు చేయగా 10 ప్రశ్నలకు మార్కులు ఇచ్చారు.

వ్యవసాయ-ఫార్మసీలో ఇలా..

వ్యవసాయ, ఫార్మసీ విభాగంలో పరీక్షకు 81,916మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో 68,512 మంది అర్హతసాధించారు. ఇందులో 3,152 మంది ఇంటర్‌లో అనుత్తీర్ణులయ్యారు.

పశ్చిమగోదావరి జిల్లాకు 1, 3 ర్యాంకులు

ఎంసెట్ ఇంజినీరింగ్‌లో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన రవిశ్రీతేజ, భానుదత్త 1, 3 ర్యాంకులు సాధించారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన వేద ప్రణవ్ 2వ ర్యాంకు కైవసం చేసుకున్నారు.

5,220 మంది ర్యాంకులు వాయిదా

ఇంటర్మీడియట్ కాకుండా వేరే బోర్డుల నుంచి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు హాజరైన 3,067మంది, వ్యవసాయ, ఫార్మసీ విభాగాల్లో 2,153మంది విద్యార్థులు ఇంటర్ మార్కులు సమర్పించకపోవడంతో వారికి ర్యాంకులు కేటాయించలేదు. ఎంసెట్‌లో అర్హత సాధించి, ర్యాంకు రానివారు వెబ్‌సైట్‌లోని డిక్లరేషన్ ఫారంతోపాటు ఇంటర్ మార్కుల జాబితాను కన్వీనర్ కార్యాలయానికి పోస్టు ద్వారా గాని, ఈ-మెయిల్ helplineapeamcet2k19@gmail.com ద్వారా పంపించాల్సి ఉంటుంది. అనంతరం ర్యాంకులు కేటాయిస్తారు. ఐదు రోజులపాటు రెండు విడతలుగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో సాధారణీకరణ పద్ధతిలో మూల్యాంకనం చేశారు. ఈ విధానాన్ని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అర్హతసాధించిన విద్యార్థులు ర్యాంకు కార్డులను పడే తేదీ నుంచి www.sche.ap.gov.in/eamcet వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు ప్రాథమిక కీతో సరిపోల్చుకునేలా ఆన్‌లైన్‌లో జవాబు పత్రాలను పంపించారు.

ఎంసెట్‌లో అర్హత సాధించిన వారు

విషయం	ఇంజినీరింగ్		వ్యవసాయ-ఫార్మసీ	
	బాలురు	బాలికలు	బాలురు	బాలికలు
దరఖాస్తు చేసినవారు	1,18,119	77,600	29,313	57,673
పరీక్షకు హాజరు	1,12,155	73,556	27,675	54,241
అర్హత సాధించినవారు	82,088	56,072	22,946	45,566

జిల్లాల వారీగా అర్హత సాధించినవారు

జిల్లా పేరు	ఇంజినీరింగ్ రాసినవారు	అర్హత	వ్యవసాయ-ఫార్మసీ	అర్హత
అనంతపురం	8,855	6,011	2,981	2,138
చిత్తూరు	13,815	9,662	8,088	6,443
తూర్పుగోదావరి	15,379	11,203	6,345	5,212
గుంటూరు	21,989	15,936	8,039	6,943
కృష్ణా	26,799	20,743	9,457	8,651
కర్నూలు	9,406	6,703	5,528	4,367
ప్రకాశం	7,384	5,190	3,193	2,607
నెల్లూరు	12,117	8,596	4,604	3,980
శ్రీకాకుళం	6,043	4,390	2,152	1,714
విశాఖపట్నం	18,613	14,029	7,972	6,565
విజయనగరం	4,154	3,095	1,713	1,346
పశ్చిమగోదావరి	9,641	7,158	4,146	3,469
కడప	8,574	5,875	3,941	3,001
హైదరాబాద్	22,942	19,569	13,757	12,076
మొత్తం	1,85,711	1,38,160	81,916	68,512

గొలుసు దుకాణాలు 10 రోజుల్లో బంద్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించి గొలుసు దుకాణాల నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేయాలని చెప్పారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మార్చాలని, అప్పటికీ మారకపోతే బెయిలుకు వీలులేని కేసులు పెట్టి జైళ్లకు పంపించాలని సూచించారు. 2, 3 వారాల వ్యవధిలో కొత్త మద్యం విధానం వస్తుందని, దానికనుగుణంగా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తామని చెప్పారు. కొన్నిచోట్ల గరిష్ఠ చిల్లర ధరకు మించి మద్యం విక్రయాలు జరుపుతున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి వాటిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాబోయేది గంజాయి సాగు సమయమని, సాగు కాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మద్యం గొలుసు దుకాణాల తొలగింపులో అత్యుత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రభుత్వపరంగా పురస్కారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అనుసరించి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని, లేకపోతే వేటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరు పి. హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

9 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత సహకారశాఖ కమిషనరు జె.మురళిని మళ్లీ సీఎంవోలో ఓఎస్‌డీగా నియమించారు.

3 శాఖలపై ప్రత్యేక దృష్టి

గత ప్రభుత్వ హయాంలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని సీఎం జగన్ పేర్కొంటున్నారు. తాజాగా చేపట్టిన అధికారుల బదిలీల్లోనూ ఈ శాఖలపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. అమరావతిని రాజధానిగా ప్రకటించడానికి ముందే తమకు సంబంధించిన వారితో అక్కడ భూములు కొనుగోలు చేయించారని ముఖ్యమంత్రి ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) కమిషనరు శ్రీధర్‌ను బదిలీ చేసి ఆ స్థానంలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరున్న లక్ష్మీనరసింహాన్ని నియమించారు. నీటి ప్రాజెక్టుల్లో రివర్స్ టెండరింగ్‌కు వెళ్తామని సీఎం స్పష్టం చేస్తున్నారు. దీనికి అనుగుణంగా గతంలో ఈ శాఖలో పని చేసిన ఆదిత్యనాథ్‌దాసకే పోస్టింగ్ ఇచ్చారు. రద్దీ సమయాల్లో పవన విద్యుత్తును అధిక ధరలకు కొంటున్నారని జగన్ తరచూ పేర్కొంటున్నారు. ఈ క్రమంలో శ్రీకాంత్ నాగులపల్లిని ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖల ముఖ్య కార్యదర్శిగా జేఏస్ జవహర్‌రెడ్డి, మౌలిక సౌకర్యాలు, పెట్టుబడులశాఖ ముఖ్య కార్యదర్శిగా రజత్ భార్గవ, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా హూనం మాల కొండయ్య నియమితులయ్యారు.

జిల్లాలు మారిన నలుగురు కలెక్టర్లు

ప్రస్తుతం కలెక్టర్లుగా ఉన్న వారిలో నలుగురికి మళ్లీ అవే బాధ్యతలను అప్పగిస్తూ జిల్లాలను మార్చారు. మార్కెటింగ్, వ్యవసాయశాఖ కమిషనర్లుగా పని చేస్తున్న శామ్యూల్ ఆనంద్, మురళీధర్‌రెడ్డిలను గుంటూరు, తూర్పుగోదావరి కలెక్టర్లుగా నియమించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ పౌర సరఫరాలశాఖ కమిషనరు, ఎక్స్‌అఫీషియో కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం తూర్పుగోదావరి కలెక్టరుగా ఉన్న కార్తికేయ మిశ్రాను సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

రహదారి భద్రతా సంస్థ వైర్మన్‌గా నవాంగ్

రాష్ట్ర రహదారి భద్రతా సంస్థ వైర్మన్‌గా గౌతం సవాంగ్‌ను నియమించారు. ఆయనకు డీజీపీగా (పోలీసు దళాల అధిపతి) పూర్తి అదనపు బాధ్యతలను ఇప్పటికే అప్పగించారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డిని నియమించారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా కేఆర్‌ఎం కిశోర్ కుమార్‌ను నియమించారు.

9 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

అధికారి	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
ఐ.శామ్యూల్ ఆనంద్ కుమార్	ప్రత్యేక కమిషనరు, మార్కెటింగ్	కలెక్టర్, గుంటూరు
పి.భాస్కర	కమిషనరు, సాంఘిక సంక్షేమం	కలెక్టర్, ప్రకాశం
డి.మురళీధర్‌రెడ్డి	ప్రత్యేక కమిషనరు, వ్యవసాయం	కలెక్టర్, తూర్పుగోదావరి
ఎంవీ శేషగిరిబాబు	పీసీ, ఎండీ, క్రీడాభివృద్ధి సంస్థ	కలెక్టర్, నెల్లూరు
ఎస్.సత్యనారాయణ	కలెక్టర్, కర్నూలు	కలెక్టర్, అనంతపురం
ముత్యాలరాజు రేవు	కలెక్టర్, నెల్లూరు	కలెక్టర్, పశ్చిమగోదావరి
వాడరేవు వినయ్‌చంద్	కలెక్టర్, ప్రకాశం	కలెక్టర్, విశాఖపట్నం
జి.వీరపాండియన్	కలెక్టర్, అనంతపురం	కలెక్టర్, కర్నూలు
నారాయణ భరత్ గుప్తా	సంయుక్త కార్యదర్శి పంచాయతీరాజ్	కలెక్టర్, చిత్తూరు

సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాల్సిన వారు

అధికారి	ప్రస్తుత స్థానం
అజయ్ జైన్	ముఖ్య కార్యదర్శి, ఇంధన, పెట్టుబడులశాఖ
కె.విజయానంద్	ఎండీ, ఏపీజెన్‌కో
డి.వరప్రసాద్	కమిషనరు, ఎక్స్‌అఫీషియో కార్యదర్శి, పౌర సరఫరాలశాఖ
ఏఆర్ అనూరాధ	ముఖ్య కార్యదర్శి హోంశాఖ
శశిభూషణ్‌కుమార్	ముఖ్య కార్యదర్శి జల వనరులశాఖ
బి.ఉదయలక్ష్మి	ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వెనుకబడిన తరగతుల సంక్షేమం
రంజిత్‌బాషా	కమిషనరు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి
సి.శ్రీధర్	కమిషనరు, రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ
కె.కన్నబాబు	కమిషనరు, పురపరిపాలన, పట్టణాభివృద్ధి
బాలసుబ్రమణ్యం	కమిషనరు, రవాణాశాఖ
కార్తికేయ మిశ్రా	కలెక్టర్, తూర్పుగోదావరి
సగిలి షణ్మోహన్	అదనపు కమిషనరు, సీఆర్‌డీఏ

ఐపీఎస్‌లు

అధికారి	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
జేఏస్వీ ప్రసాద్	కార్మికశాఖ, నైపుణ్యాభివృద్ధి	ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, పశు సంవర్ధక (అదనపు బాధ్యతలు)
నీరజ్ కుమార్ ప్రసాద్	రహదారులు, భవనాలు	ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతికశాఖ
ఆదిత్యనాథ్ దాస్	పాఠశాల విద్య	ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జలవనరులశాఖ
హూనం మాలకొండయ్య	వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం	ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వ్యవసాయం
కరికాల వలవన్	పురపాలక, పట్టణాభివృద్ధి	ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వెనుకబడిన తరగతుల సంక్షేమం
రజత్ భార్గవ	నిరీక్షణ	ముఖ్య కార్యదర్శి పరిశ్రమలు, మౌలిక సౌకర్యాలు, పెట్టుబడులు
కేఎస్ జవహర్‌రెడ్డి	పంచాయతీరాజ్	ముఖ్య కార్యదర్శి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం
జి.అనంతరాము	పర్యావరణ, అటవీ	ముఖ్య కార్యదర్శి గృహనిర్మాణం
కె.ప్రవీణ్ కుమార్	సాధారణ పరిపాలన (జీపీఎం, ఏఆర్)	ముఖ్య కార్యదర్శి యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతికం
రామ్‌ప్రకాశ్ సిసోడియా	గిరిజన సంక్షేమం	ముఖ్య కార్యదర్శి, సాధారణ పరిపాలన(రాజకీయ వ్యవహారాలు)
బుడితి రాజశేఖర్	వ్యవసాయ, సహకార	ముఖ్య కార్యదర్శి పాఠశాల విద్య
ఎంటీ కృష్ణబాబు	నిరీక్షణ	ముఖ్య కార్యదర్శి, రవాణా, ఆర్ అండ్ బీ
కె.దమయంతి	ఉన్నత విద్య	ముఖ్య కార్యదర్శి, మహిళా, శిశు సంక్షేమం
జే.శ్యామలరావు	కమిషనరు, వాణిజ్య పన్నులు	కార్యదర్శి, పురపరిపాలన, పట్టణాభివృద్ధి
శ్రీకాంత్ నాగులపల్లి	సాధారణ పరిపాలన	ముఖ్య కార్యదర్శి, ఇంధనశాఖ, సీఎండీ, ఏపీ ట్రాన్స్‌కో
ముకేశ్‌కుమార్ మీనా	కమిషనర్, ఎక్సైజ్	కార్యదర్శి, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం (అదనపు బాధ్యతలు)
వై.మధుసూదన్‌రెడ్డి	ఎండీ, మార్క్‌ఫెడ్, ఏపీ అగ్రోస్	ప్రత్యేక కార్యదర్శి, మార్కెటింగ్, సహకారశాఖ
బి.శ్రీధర్	కార్యదర్శి, పశుసంవర్ధక	ఎండీ, ఏపీజెన్‌కో
పీయూష్ కుమార్	కార్యదర్శి ఆర్థిక	కమిషనరు, వాణిజ్య పన్నులు
కాంతీలాల్ దండే	పీసీ, ఎండీ, గృహనిర్మాణం	కమిషనరు, ఇంటర్ విద్య
జీఏస్ఆర్ విజయకుమార్	పీసీ, ఎండీ, ఎస్సీ ఆర్థిక సహకార సంస్థ	కమిషనరు, పురపరిపాలన, ఎస్సీ ఆర్థిక సహకార సంస్థ (అదనపు బాధ్యతలు)
ఎం.గిరిజా శంకర్	నిరీక్షణ	కమిషనరు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి
పి.లక్ష్మీ నరసింహం	కార్యదర్శి సాధారణ పరిపాలన	కమిషనరు, రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థ
ఎం.ఎం.నాయక్	సీఎండీ, ఏపీ ఎస్పీడీసీఎల్	కమిషనర్, ఎక్సైజ్
కె.హర్షవర్ధన్	డిప్యూటీ కార్యదర్శి ఉన్నత విద్య	డైరెక్టర్, సాంఘిక సంక్షేమం
జె.మురళి	ప్రత్యేక కమిషనర్, సహకారశాఖ	సీఎం కార్యాలయ ప్రత్యేక అధికారి (ఓఎస్‌డీ)
విజయ కె.	సీఈవో, పర్యాటక సంస్థ	అదనపు కమిషనర్, సీఆర్‌డీఏ
చిరంజీవి చౌదరి	కమిషనరు, ఎక్స్‌అఫీషియో కార్యదర్శి, ఉద్యానశాఖ	కమిషనరు, ఉద్యాన, పట్టు పరిశ్రమ

కలెక్టర్ల నుంచి కమిషనర్లుగా..

కోన శశిధర్	కలెక్టర్, గుంటూరు	కమిషనరు, ఎక్స్‌అఫీషియో కార్యదర్శి, పౌరసరఫరాలు
ప్రవీణ్ కుమార్	కలెక్టర్, పశ్చిమ గోదావరి	ప్రత్యేక కమిషనరు, వ్యవసాయశాఖ
పీఎస్ ప్రద్యుమ్న	కలెక్టర్, చిత్తూరు	ప్రత్యేక కమిషనరు, మార్కెటింగ్
భాస్కర్ కాటమనేని	కలెక్టర్, విశాఖపట్నం	ఎండీ, క్రీడాభివృద్ధి సంస్థ, యువజన సర్వీసులు, పర్యాటకం

ఐపీఎస్‌లు

కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి	డీజీ, ఔషధ నియంత్రణశాఖ	డీజీ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్
కేఆర్ఎం కిశోర్ కుమార్	డీజీ, రైల్వేస్	ముఖ్య కార్యదర్శి, హోంశాఖ
పి.సీతారామాంజనేయులు	నిరీక్షణ	కమిషనరు, రవాణాశాఖ

1.80 లక్షల గ్రామ వలంటీర్లు!

- ప్రాథమికంగా అంచనా
- ఎంపికకు మొదలైన కసరత్తు
- పట్టణాల్లోనూ 70 వేల మందికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యం
- ముఖ్యమంత్రితో చర్చించాక మరింత పెరిగే వీలు

ఈనాడు, అమరావతి: ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడటంలో క్రియాశీలక ప్రాత పోషించేలా గ్రామాల్లో వలంటీర్ల ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం 13 జిల్లాల్లో 1.80 లక్షల మందిని నియమించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కేఏస్ జవహర్‌రెడ్డి అధికారులతో మంగళవారం సమావేశమై ఈ అంశంపై చర్చించారు. కొద్ది రోజుల్లోనే ముఖ్యమంత్రితో చర్చించాక ఆయన సూచనల మేరకు అవసరమైన సవరణలు చేసి అమలుకు ఆదేశాలు జారీ చేయనున్నారు. గ్రామాల్లో యాభై కుటుంబాలకో వలంటీర్‌ను నియమించి నెలకు రూ.5 వేలు చొప్పున వేతనం చెల్లిస్తామని ప్రమాణ స్వీకారోత్సవ సభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే.

ఆగస్టు 15 నుంచి వలంటీర్ల వ్యవస్థ అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి హామీపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 90 లక్షల కుటుంబాలున్నాయని రెండేళ్ల క్రితం నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడైంది. వీరిలో 50 కుటుంబాలకో వలంటీర్‌ను నియమించాలంటే ఎంతమంది అవసరమవుతారు? ఏవిధంగా ఎంపిక చేయాలి? ఇందుకు అనుసరించాల్సిన విధానం తదితర అంశాలపై జవహర్‌రెడ్డి తాడేపల్లిలోని సచివాలయంలో అధికారులతో ప్రధానంగా చర్చించారు. ప్రాథమిక లెక్కల ప్రకారం 1.80 లక్షల వలంటీర్లు అవసరమని ప్రతిపాదించినా.. ముఖ్యమంత్రితో సమావేశం తరువాత ఈ సంఖ్యను పెంచుతారా? అనేది చూడాలి. ఎందుకంటే..జగన్‌మోహన్‌రెడ్డి 4 లక్షల మందిని నియమిస్తామని వెల్లడించిన విషయం తెలిసిందే. వలంటీర్ల ఎంపికకు పదో తరగతి కనీస విద్యార్హతగా నిర్ణయించనున్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రాధాన్యమిస్తారు. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఎంపికలో స్థానికులకు ప్రాధాన్యమివ్వనున్నారు. దరఖాస్తులను మీ-సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో స్వీకరించి మండల స్థాయి అధికారులతో ఏర్పాటుచేసే కమిటీ అర్హులను ఎంపిక చేస్తుంది. ముఖ్యమంత్రితో చర్చించాక విధివిధానాలు ఖరారు చేసి అధికారిక ప్రకటన చేయనున్నారు. ముసాయిదా దశలో ఉన్నందున ఈ అంశంపై ఎక్కువగా మాట్లాడేందుకు అధికారులు సుముఖత చూపడం లేదు.

నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లోనూ ప్రతి యాభై కుటుంబాలకో వలంటీర్‌ని ఏర్పాటు చేసేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. పట్టణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వార్డులు/డివిజన్ల వారీగా కూడా అవసరమని భావించి ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. 110 పట్టణ స్థానిక సంస్థల్లో 70 వేల మందిని నియమించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

సీఎం ముఖ్య సలహాదారుగా అజేయకల్లం

(మొదటి పేజీ తరువాయి)

ఆయనకు కేబినెట్ మంత్రి హోదాను కల్పిస్తూ

ఆగస్టు తర్వాత కశ్మీర్ ఎన్నికలు!

- అమర్‌నాథ్ యాత్ర ముగిశాక షెడ్యూల్ విడుదల
- ఈసీ ప్రకటన

దిల్లీ: అమర్‌నాథ్ యాత్ర ముగిశాక జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషన్ (ఈసీ) మంగళవారం ప్రకటించింది. ఈ ఏడాది చివర్లోగా ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలిపింది. గత ఏడాది జూన్‌లో పీడీపీ-బీజేపీ సంకీర్ణ సర్కారు పడిపోయినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం లేదు. జూన్ 19న రాష్ట్రంలో గవర్నర్ పాలన విధించారు. డిసెంబర్ 19న రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇది ఈ నెల 19న ముగుస్తుంది. "జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితిని కమిషన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. సంబంధీకులందరి నుంచి అవసరమైన సమాచారాన్ని తీసుకుంటోంది. అమర్‌నాథ్ యాత్ర ముగిశాక ఎన్నికలపై షెడ్యూల్‌ను ప్రకటిస్తాం" అని ఈసీ తెలిపింది. వచ్చే నెల 1న ప్రారంభమయ్యే అమర్‌నాథ్ యాత్ర ఆగస్టు 15న ముగుస్తుంది.

పునర్ వ్యవస్థీకరణపై కమిటీ!

జమ్మూకశ్మీర్‌లోని తాజా పరిస్థితులపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు అధికారులు మంగళవారం సవివర ప్రెజంటేషన్ ఇచ్చారు. సున్నితమైన ఈ రాష్ట్రంలో భద్రతా పరిస్థితులను ఆయనకు వివరించారు. జులై 1 నుంచి ప్రారంభమయ్యే అమర్‌నాథ్ యాత్రకు చేస్తున్న సన్నాహక కాల గురించి కూడా తెలియజేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాజీవ్ గౌబాతోపాటు ఆ శాఖలోని కశ్మీర్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అసెంబ్లీలో జమ్మూ ప్రాంతానికి మరిన్ని సీట్లు లభించేలా పునర్వ్యవస్థీకరణ కసరత్తు చేయాలని భాజపా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అమిత్ షా సమీక్షకు ప్రాధాన్యం ఏర్పడింది. పునర్వ్యవస్థీకరణ కమిటీ ఏర్పాటుపై తాజా భేటీలో ఎలాంటి చర్చ జరగలేదని అధికారులు తెలిపారు. అయితే భాజపా నేతల డిమాండ్ల నేపథ్యంలో రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని వేసే అవకాశం ఉందని చెబుతున్నారు. దేశంలోని మిగతా రాష్ట్రాల తరహాలోనే జమ్మూకశ్మీర్‌లో పునర్వ్యవస్థీకరణ కమిషన్‌ను 2026 వరకూ స్తంభింపచేయాలని 2002లో ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వం రాష్ట్ర రాజ్యాంగాన్ని సవరించింది. పునర్వ్యవస్థీకరణ అంశంపై మిగతా రాష్ట్రాలకు భిన్నంగా జమ్మూకశ్మీర్‌లో వ్యవహరించాలనుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రాంతంలో 46, జమ్మూ ప్రాంతంలో 37, లద్దాఖ్‌లో 4 చొప్పున అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. జమ్మూ ప్రాంతంలో సీట్లను పెంచాలని స్థానిక భాజపా నేతలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ కోసం ఖాళీగా ఉంచిన 13 సీట్లను జమ్మూలో స్థిరపడ్డ పశ్చిమ పాకిస్తాన్ శరణార్థులకు ఇవ్వాలని అడుగుతున్నారు.

హిట్ లిస్ట్‌లో 10 మంది ఉగ్రవాదులు: కశ్మీర్‌లో ప్రత్యేక ఆపరేషన్

దిల్లీ: కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్న 10 మంది ఉగ్రవాదులతో ఒక 'హిట్ లిస్ట్'ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో ఆ శాఖ రూపొందించింది. ఆ జాబితాలో హిజ్బుల్ ముజాహిదీన్ అధిపతి రియాజ్ నాయకూ, లష్కరే తొయిబా జిల్లా కమాండర్ వసీం అహ్మద్ అలియాస్ ఒసామా, హిజ్బుల్‌కు చెందిన అష్రాఫ్ మౌల్వీ ఉన్నారు. వీరిని పట్టుకోవడానికి కానీ తుదముట్టించడానికి కానీ త్వరలోనే ప్రత్యేకంగా ఆపరేషన్‌ను మొదలుపెట్టనున్నట్లు అధికారులు తెలిపారు. భద్రతా దళాల నుంచి అందిన వివరాల ఆధారంగా ఈ జాబితా రూపొందింది. అందులో నాయకూ అగ్రస్థానంలో ఉన్నాడు. హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తొయిబా, జైష్ ఎ మహ్మద్, అల్ బాదర్ ముష్కర మూకకు చెందిన కరుడుగట్టిన ఉగ్రవాదుల పేర్లు ఉన్నాయి. వీరిలో బారాముల్లాలో హిజ్బుల్ జిల్లా కమాండర్ మెహరాజుద్దీన్, శ్రీనగర్‌లో ముష్కర క్యాడర్‌ను పెంచాలనుకుంటున్న డాక్టర్ సైఫుల్లా మిర్, పుల్వామాలో హిజ్బుల్ జిల్లా కమాండర్ అర్షాదుల్ హక్, జైష్ మూకకు చెందిన జహీద్ షేక్, అల్ బాదర్‌కు చెందిన జావెద్ మట్టూ, కుప్వారాలో హిజ్బుల్ జిల్లా కమాండర్ ఇజాజ్ అహ్మద్ మాలిక్ ఉన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 102 మంది ఉగ్రవాదులు హతమయ్యారని, మరో 286 మంది ఇంకా క్రియాశీలంగా ఉన్నారని హోంశాఖ పేర్కొంది. బాధ్యతలు చేపట్టిన వెంటనే హోంమంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌ను కలిశారు.

కీలక మంత్రులతో అమిత్ షా సమీక్ష

దిల్లీ: కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన కేంద్రంలోని కీలక శాఖల మంత్రులు మంగళవారం సమావేశమయ్యారు. ఇందులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్.జయ్‌శంకర్, వాణిజ్య, రైల్వే శాఖల మంత్రి పీయూష్ గోయల్, పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాల్గొన్నారు. దాదాపు గంట పాటు ఈ భేటీ జరిగింది. ముడి చమురు సరఫరా, పెరుగుతున్న ధరల అంశాలను ఇందులో చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంతోషాన్ని పంచ్‌కున్నారు

దిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం బాక్సింగ్ క్రీడాకారిణి మేరీ కోమ్‌తో సరదాగా బాక్సింగ్ చేస్తున్న కేంద్ర క్రీడలశాఖ మంత్రి కిరణ్ రిజిజు

సీపీఐకి త్వరలో కొత్త ప్రధాన కార్యదర్శి?

ఆరోగ్య కారణాల రీత్యా వైదొలగాలని సుధాకర్‌రెడ్డి యోచన!

ఈనాడు, దిల్లీ: కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ)కి త్వరలోనే కొత్త ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరోగ్య కారణాల రీత్యా ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాలని యోచిస్తున్నట్లు ప్రస్తుత పార్టీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి పార్టీకి తెలిపినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ అత్యున్నత నిర్ణాయక విభాగమైన సీపీఐ జాతీయ మండలి.. కొత్త ప్రధాన కార్యదర్శి పేరును ఈ ఏడాది జులై ఆఖరు నాటికి ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ పదవికి గానూ డి. రాజా, బినోయ్ విశ్వం, అతుల్ అంజన్, అమర్జీత్ కౌర్, కనమ్ రాజేంద్రన్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

బెంగాల్ మున్సిపాలిటీలో తొలిసారి కమల వికాసం

బేరక్‌పోర్: పశ్చిమ బెంగాల్ చరిత్రలో తొలిసారిగా ఓ స్థానిక సంస్థలో భాజపా విజయించింది. తృణమూల్ కాంగ్రెస్‌కు కౌన్సిలర్లు తమ పార్టీకి చెందిన సోమ్‌నాథ్ తాలుక్‌దార్‌ను కాదని భాజపాకు చెందిన సౌరవ్‌సింగ్‌కు జైకొట్టారు. ఫలితంగా ఉత్తర 24 పరగణాలు జిల్లాలోని బాట్‌పర మున్సిపాలిటీకి ఆయన చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈయన బేరక్‌పోర్ భాజపా ఎంపీ అర్జున్‌సింగ్‌కు మేనల్లుడు.

ఆర్థికపరమైన నిర్ణయాలు అమలు చేయొద్దు

పుదుచ్చేరి ముఖ్యమంత్రికి సుప్రీంకోర్టు ఆదేశం

దిల్లీ: పుదుచ్చేరి మంత్రిమండలి నిర్ణయాల్లో ఆర్థికంగా ప్రభావం చూపే అంశాల అమలుపై సుప్రీంకోర్టు తాత్కాలిక నిలుపుదల ఆదేశాలిచ్చింది. అధికార విషయంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ, ముఖ్యమంత్రి వి.నారాయణస్వామిల మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 7న నిర్వహించదలచిన మంత్రిమండలి సమావేశంలో తీసుకొనే నిర్ణయాల్లో ఆర్థిక వ్యవహారాలతో ముడిపడిన అంశాలను తదుపరి విచారణ వరకు అమలు చేయరాదని మంగళవారంనాడు ముఖ్యమంత్రికి స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

'ఆపరేషన్ బ్లూస్టార్'పై కేంద్రం క్షమాపణలు చెప్పాలి

భాజపా ఎమ్మెల్యే వివాదాస్పద డిమాండ్

దిల్లీ: 'ఆపరేషన్ బ్లూస్టార్' నిర్వహించినందుకు కేంద్రం క్షమాపణ చెప్పాలని డిమాండుచేసి... దిల్లీ భాజపా ఎమ్మెల్యే మంజీందర్ సింగ్ సిర్సా వివాదానికి తెరతీశారు. జర్నైల్‌సింగ్ భింద్రన్‌వాలేను, అతడి అనుచరులను సమర్థించారు. భింద్రన్‌వాలే అప్పట్లో హర్‌మందిర్ సాహిబ్‌ను, ఆకల్‌తఖ్త్‌ను ఆక్రమించి ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించారన్న ఆరోపణలొచ్చాయి. భింద్రన్‌వాలే, అతడి అనుచరులు 1984లో భారతసైన్యం స్వర్ణదేవాలయంలో నిర్వహించిన ఆపరేషన్ బ్లూస్టార్‌లో చనిపోయారు.

రాజస్థాన్ సచివాలయంలో అసభ్య దృశ్యాలు!

జైపుర్: అది రాజస్థాన్ సచివాలయంలోని ఎన్‌ఐసీ కార్యాలయం. అక్కడ మంగళవారం ఆహార, పౌరసరఫరాల శాఖ సమావేశం జరుగుతోంది. దానికి ఆ శాఖ కార్యదర్శి ముగ్డాసింగ్ అధ్యక్షత వహించారు. సమావేశం సగంలో ఉండగా తెర మీద అసభ్య దృశ్యాలు కనిపించడం మొదలైంది. దాంతో అక్కడున్నవాళ్లంతా ఆవాక్కయ్యారు. వెంటనే ఎన్‌ఐసీ సందాలకుడిని పిలిచి, ఈ ఘటనపై దర్యాప్తు జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా ముగ్డాసింగ్ ఆదేశించారు.

ఆస్ట్రేలియాలో కాల్పులు: నలుగురి మృతి

సిడ్నీ: ఆస్ట్రేలియాలోని డార్విన్ నగరంలో ఒక దండగుడు జరిపిన కాల్పుల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో మహిళ గాయపడింది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక హోటల్‌లోకి ప్రవేశించిన దుండగుడు కొన్ని గదుల్లోకి చొరబడి కాల్పులకు పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. అతడు ఎవరి కోసమో గాలిస్తున్నట్లు కనిపించిందన్నారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇది ఉగ్రవాద చర్య కాకపోవచ్చని చెప్పారు.

కేరళలో నిఫా నిర్ధారణ

కేచి: అనుమానం నిజమైంది. కేరళలో 23 ఏళ్ల ఓ విద్యార్థికి ప్రాణాంతక నిఫా వైరస్ సోకింది. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఎర్నాకుళం జిల్లాకు చెందిన ఓ విద్యార్థి ఇడుక్కి జిల్లా తొడుపుళలోని ఓ కళాశాలలో చదువుకుంటున్నాడు. ఇటీవల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకుగాను అతడు కొందరు విద్యార్థులతో కలిసి త్రిశూర్ జిల్లా వెళ్లాడు. అక్కడ జ్వరం తీవ్రమవడంతో రెండు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్నాడు. అతడిలో నిఫా లక్షణాలు బయటపడటంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, కేరళ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీల్లో విద్యార్థి రక్త నమూనాలను పరిశీలించగా నిఫా సూచనలు కనిపించాయి. పూర్తిస్థాయి స్పష్టత కోసం ఎన్‌ఐవీకి రక్త నమూనాలను పంపించగా.. విద్యార్థికి నిఫా సోకినట్లు అక్కడి పరీక్షల్లో తేలింది. బాధితుడు ప్రస్తుతం కోచిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతడి ఆరోగ్యం నిలకడగా ఉందని కేరళ ఆరోగ్యశాఖ మంత్రి కె.కె. శైలజ తెలిపారు. జ్వరం వంటి లక్షణాలు బయటపడ్డాక బాధిత విద్యార్థితో మాట్లాడిన, అతణ్ని కలిసిన 311 మందిని గుర్తించామని, వారందరినీ వైద్యుల పరిశీలనలో ఉంచామని శైలజ తెలిపారు.

12 లక్షల పాఠశాలల్లో ఇక అల్పాహారం!

ఈనాడు, దిల్లీ: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయపు అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) కూడా వడ్డించాలని కేంద్రం యోచిస్తోంది. ఇప్పటికే మానవ వనరుల అభివృద్ధిశాఖ దీనిపై కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం సుమారు 12 లక్షల ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. వీటిల్లోనే అల్పాహార కార్యక్రమాన్ని కూడా అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. తద్వారా 12 కోట్ల మంది చిన్నారులకు లబ్ధి చేకూరుతుందని అంచనా! "ఆయా పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులు తీవ్ర పౌష్టికాహార లేమితో బాధపడుతున్నారు. ఒక పూట ఆహారం అందించడం వల్ల సమస్య కొంతవరకూ తగ్గింది. రెండు పూటలా ఆహారం అందిస్తే వారిలో పౌష్టికాహార లేమిని చాలామటుకు దూరం చేయవచ్చు. ఉచితంగా ఆహారం అందించడం ద్వారా పేద కుటుంబాల పిల్లలు బడులకు వచ్చే అవకాశమూ ఉంటుంది. అందుకే ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం" అని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

అల్పాహారంలో భాగంగా విద్యార్థులకు పాలు, పండ్లు ఇవ్వాలని అధికారులు యోచిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని త్వరలోనే ప్రయోగాత్మకంగా కొన్ని జిల్లాల్లో ఆరంభించనున్నారు.

విద్యాదానం చేయగ రండి!

'గివ్ ఇట్ అప్' స్ఫూర్తితో నిధుల సేకరణ

ఈనాడు, దిల్లీ: వంటగ్యాస్ సబ్సిడీని స్వచ్ఛందంగా వదులుకునే 'గివ్ ఇట్ అప్' కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో.. ఇదే స్ఫూర్తితో మోదీ ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల కోసం మరో యోచన చేస్తోంది. దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో చదువుకునే పేద విద్యార్థులకు బోధన ఖర్చును భరించేందుకు ఎవరైనా ముందుకొచ్చేలా ప్రోత్సహించేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. 'ఒకరి బోధనకు.. ప్రతి ఒక్కరు (ఈచ్ వన్, టీచ్ వన్)' పేరిట ప్రతిపాదిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా, అవకాశం ఉన్నవారంతా కనీసం ఒక పేద విద్యార్థి చదువుకు విరాళం అందించేలా ప్రోత్సహిస్తారు. ఇందుకు గాను ఓ జాతీయ డిజిటల్ వేదికను ఏర్పాటు చేసి దాతలకు, విద్యార్థులు-విద్యాసంస్థలకు నేరుగా అనుసంధానం చేస్తారు. ఇలా అందించే విరాళాలకు పన్ను మినహాయింపు ఇచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. సేవాతత్పరత ఉన్నవారితో పాటు, ఆయా విద్యాసంస్థల్లో గతంలో చదువుకున్నవారు కూడా ముందుకొచ్చి కనీసం ఒక పేద విద్యార్థికి బోధన రుసుం చెల్లించేలా ప్రోత్సహిస్తారు. దీనిద్వారా నిర్ణీత కాలానికి రూ. 25,000 కోట్లు సేకరించి, ఉన్నతవిద్యను అభ్యసించే దాదాపు 10 లక్షల మంది పేద విద్యార్థులకు సహాయం అందించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. ఈ విరాళాలను నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోనే జమయ్యేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు. క్రమేపీ ఆ మొత్తం విద్యాసంస్థలకు అందేలా ఏర్పాట్లు చేస్తారు. 2015 మార్చి 27న ప్రధాని మోదీ 'గివ్ ఇట్ అప్' కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈమేరకు 2018 జూన్ వరకు 1.04 కోట్ల మంది వినియోగదారులు గ్యాస్ రాయితీని వదులుకోవడానికి ముందుకొచ్చారు.

ఇక క్షణాల్లో బస్సులు, రైళ్ల సమాచారం

- హైదరాబాద్ సహా 10 నగరాల్లో

గూగుల్ మ్యాప్స్ 'లైవ్ ట్రాఫిక్'

దిల్లీ: గూగుల్ మ్యాప్స్ వినియోగదారులు ఇక బస్సులు, రైళ్లకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు (లైవ్ ట్రాఫిక్) తెలుసుకోవచ్చు. హైదరాబాద్ సహా దేశంలోని 10 ప్రధాన నగరాల్లో ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు గూగుల్ ఓ ప్రకటనలో తెలిపింది. భారత్‌లో తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఈ ఫీచర్ ద్వారా ప్రజా రవాణా వాహనాల ద్వారా ప్రయాణాలు చేయదలిచేవారికి సులువుగా, త్వరితగతిన సమాచారం తెలుస్తుందని పేర్కొంది. ప్రయాణికులకు మరింత కచ్చితమైన, అవసరమైన, విశ్వసనీయమైన సేవలను అందించేలా కొత్త ఫీచర్లపై దృష్టి సారించినట్లు గూగుల్ మ్యాప్స్ ప్రోడక్ట్ మేనేజర్ తేలహ్ హసబల్లా తెలిపారు. ఈ 'లైవ్ ట్రాఫిక్' ఆధారంగా బస్సులు ఎప్పుడు వస్తాయి? ఎంత ఆలస్యమవుతాయి? వంటి వివరాలను కచ్చితంగా తెలుసుకునే వీలుంటుంది. రైళ్ల ప్రయాణ సమయాలను కూడా పక్కాగా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. బయల్దేరే ప్రాంతం, గమ్యానికి సంబంధించి ఆ మార్గంలోని రైళ్ల జాబితాను కూడా ఈ ఫీచర్ ద్వారా తెలుసుకునే వీలుంది. ప్రస్తుతం హైదరాబాద్, దిల్లీ, బెంగళూరు, ముంబయి, పుణే, లఖ్‌నవూ, చెన్నై, మైసూర్, కోయంబత్తూర్, సూరత్‌లలో ఈ ఫీచర్‌ను గూగుల్ అందుబాటులోకి తెస్తోంది. 'వేర్ ఈజ్ మై ట్రెయిన్' యాప్ భాగస్వామ్యంతో దీన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపింది. అలాగే ఆటోలకు సంబంధించి ఏ స్టేషన్‌కు ఎక్కడి నుంచి వాటిపై ప్రయాణానికి వీలుంటుంది? ప్రయాణ దూరం ఎంత? వంటి వివరాలు కూడా తెలుసుకోవచ్చు. ఈ ఫీచర్‌ను ప్రారంభంలో దిల్లీ, బెంగళూరుల్లో అందుబాటులోకి తెస్తారు.

గుజరాత్ నుంచి రాజ్యసభకు జయ్‌శంకర్?

దిల్లీ: విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా నరేంద్రమోదీ మంత్రివర్గంలో బాధ్యతలు చేపట్టిన ఎస్.జయ్‌శంకర్‌ను గుజరాత్ నుంచి రాజ్యసభకు పంపే అవకాశం కనిపిస్తోంది. ఆరు నెలల్లోగా ఆయన ఏదో ఒక సభ నుంచి పార్లమెంటుకు ఎన్నిక కావాల్సి ఉంది. వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి రాంవిలాస్ పాసవాన్ సైతం గుజరాత్ నుంచే రాజ్యసభకు వెళ్లొచ్చని తెలుస్తోంది. భాజపాకు ప్రస్తుతం గుజరాత్ నుంచి రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. బిహార్‌లో మరో స్థానం ఉంది. ఇంతకుముందు అమిత్ షా, స్మృతి ఇరానీ, రవిశంకర్ ప్రసాద్ రాజ్యసభ సభ్యులుగా ఉండేవారు. వీరంతా లోక్‌సభకు ఎన్నికవ్వడంతో వారి స్థానాలు ఖాళీ అయ్యాయి.

ఐఎండీ అధిపతిగా మృత్యుంజయ

దిల్లీ: ప్రముఖ శాస్త్రవేత్త, తుపాను హెచ్చరికలు నిపుణుడిగా పేరొందిన మృత్యుంజయ మొహాపాత్ర భారత వాతావరణ విభాగం(ఐఎండీ) అధిపతిగా నియమితులయ్యారు. ఐఎండీలోని తుపాను హెచ్చరికల డివిజన్‌కు నేతృత్వం వహించిన మృత్యుంజయ, అతని బృందానికి తుపాన్ల రాక, గాలి వేగం, ప్రజలు, ఆస్తులపై ప్రభావం వంటి హెచ్చరికలను నిక్కచ్చిగా అంచనా వేస్తారనే పేరుంది.

విద్యా వ్యవస్థ మొత్తాన్నీ చక్కదిద్దండి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు

సుప్రీం కోర్టు ఆదేశం

దిల్లీ: వివిధ కోర్టుల్లో ప్రవేశాలు కోరే సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా దేశంలోని విద్యా వ్యవస్థ మొత్తాన్నీ చక్కదిద్దాలని సుప్రీం కోర్టు మంగళవారం స్పష్టంచేసింది. ప్రవేశాల్లో అనిశ్చితిని తొలగించాలని స్పష్టంచేసింది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. 2019-20 విద్యా సంవత్సరంలో మహారాష్ట్రలో పీజీ వైద్య, దంత కోర్సుల్లో ప్రవేశంపై నెలకొన్న అనిశ్చితి వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై జస్టిస్ ఇందు మల్హోత్ర, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇది చాలా కష్టమైన పరిస్థితి అని వ్యాఖ్యానించింది. "విద్యార్థుల గురించే మా ఆందోళన. ఏటా ఈ గందరగోళం చెలరేగుతూనే ఉంది. కోర్టుల్లో ప్రవేశాలకు సంబంధించి విద్యార్థుల మనస్సుల్లో అనిశ్చితి నెలకొంటూనే ఉంది. విద్యా వ్యవస్థ మొత్తాన్నీ ఎందుకు చక్కదిద్దరు? విద్యార్థులపై ఎందుకు ఇలా ఒత్తిడి పెడతారు? ఈ దావాలన్నీ ఎందుకు" అని అక్షేపించింది. దేశంలోని విద్యార్థుల ఇబ్బందులపై దృష్టి సారించాలని కేంద్రాన్ని, అన్ని రాష్ట్రాలకు తాము స్పష్టం చేస్తున్నట్లు తెలిపింది. ప్రవేశాల్లో నెలకొనే అనిశ్చితి ప్రభావం విద్యార్థుల కెరీర్ మొత్తం కొనసాగుతుందని పేర్కొంది. పీజీ వైద్య దంత కోర్సుల్లో ప్రవేశాల్లో అనిశ్చితిపై మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టింది. అక్కడ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితికి పూర్తి బాధ్యత ఆ రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. మహారాష్ట్రలోని పీజీ ప్రవేశాలపై సర్వోన్నత న్యాయస్థానం ఇప్పటికే జారీ చేసిన ఆదేశాలు, తదుపరి జరిగిన పరిణామాలను ప్రస్తావించిన ధర్మాసనం.. విద్యార్థులకు నష్టం కలిగేలా తాము ఎలాంటి ఉత్తర్వులను జారీ చేయజేసేవడంలేదని తెలిపింది. 2019-20 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ వైద్య, దంత కోర్సుల్లో ప్రవేశాలకు తుది విడత కౌన్సెలింగ్‌ను ఈ నెల 14 లోగా నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విద్యా సంవత్సరంలో ఈ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఎలాంటి పిటిషన్లను స్వీకరించరాదని అన్ని న్యాయస్థానాలకు స్పష్టంచేసింది. మెరిట్ జాబితాను తిరిగి రూపొందించాక తాజాగా మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించాలని కొందరు వైద్య విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) విద్యార్థులకు 10 శాతం కోటా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీం కోర్టు స్టే విధించిన నేపథ్యంలో వారు ఈ పిటిషన్లను వేశారు. స్టే తర్వాత ఎలాంటి కౌన్సెలింగ్‌ను నిర్వహించకపోవడమేంటని ప్రశ్నించింది.

ఎస్పీతో శాశ్వత తెగతెంపులు కాదు

మాయావతి స్పష్టీకరణ

దిల్లీ, లఖ్‌నవూ: ఉత్తర్ ప్రదేశ్‌లో 11 అసెంబ్లీ స్థానాలకు త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగుతున్నంత మాత్రాన సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)తో తాము శాశ్వతంగా తెగతెంపులు చేసుకున్నట్లు కాదని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) అధ్యక్షురాలు మాయావతి స్పష్టం చేశారు. రాజకీయ అనివార్యతల కారణంగానే ప్రస్తుతం ఒంటరి పోరుకు మొగ్గుచూపినట్లు పేర్కొన్నారు. ఇరు పార్టీల మధ్య సంబంధాలు దెబ్బతినకుండా ఉండేందుకు తాను ప్రయత్నిస్తానన్నారు. ఎస్పీ అధినేత తన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించగలిగితే భవిష్యత్తులో తాము కచ్చితంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. దిల్లీలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మరోవైపు, ఉప ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామంటూ మాయావతి ప్రకటించిన నేపథ్యంలో ఎస్పీ అధినేత అఖిలేశ్ స్పందించారు. గాజీపుర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. "పొత్తు లేకపోతే ఉప ఎన్నికల కోసం మేం కూడా ఒంటరిగా సన్నద్ధమవుతాం. మొత్తం 11 స్థానాల్లోనూ అభ్యర్థులను నిలబెడతాం. పార్టీ సీనియర్ నేతలతో చర్చించాక ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకుంటాం" అని అన్నారు.

మానని గాయం

తియానన్మెన్ స్క్వేర్ అణచివేత.. చరిత్రలో మానవ హక్కులు మంటగలిసిన ఉదంతానికి నిలువుటద్దం. ఈ ఘటనకు 30 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం హాంకాంగ్‌లోని విక్టోరియా పార్క్ వద్ద వేలమంది పౌరులు ఇలా కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. మరోవైపు, తియానన్మెన్ స్క్వేర్ ఘటనను వీరోచిత ఉద్యమంగా అమెరికా పేర్కొంది.

బెంగాల్‌లో సీరియల్ కిల్లర్ అరెస్టు

- ఆరుగురు మధ్యవయస్కులపై అఘాయిత్యాలు

కోల్‌కతా: అది పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు బర్ద్వాన్ జిల్లా.. సమయం మధ్యాహ్నం 12.30 గంటలు. ఎరుపు ప్యాంటు, షర్టు.. ఎర్రని శిరస్త్రాణం ధరించిన ఓ పొట్టి వ్యక్తి ఎర్రటి బైక్‌పై ఓ ఇంటి ముందు ఆగాడు. ఆ ఇంటి కాలింగ్ బెల్ కొట్టాడు. ఓ మధ్య వయస్కురాలు ఇంటి తలుపు తీసి 'ఎవరు మీరు?, ఏం కావాలి?' అని అడిగింది. తను విద్యుత్తుశాఖ ఉద్యోగినని, మీటర్ రీడింగ్ తీయడానికి వచ్చానని పరిచయం చేసుకున్నాడు. మీటరు చూపించమని కోరాడు. ఆమె చూస్తుండగా మీటరు రీడింగ్ తీస్తున్నట్లు నటించాడు. ఆమె ఏమరుపాటుగా ఉండటం గమనించి, ఒక్క ఉదుటున సైకిల్ చైన్‌తో ఆమె గొంతు బిగించాడు. ఈ హఠాత్ పరిణామంతో ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆమె తలపై ఇనుప రాడ

సెన్సెక్స్	నిఫ్టీ	డోజోన్స్	నాస్‌డాక్	రూపాయి (ఒక అమెరికా డాలరుకు)	ముడి చమురు (బ్రెంట్ ధర డాలర్లలో)
40084 ▼184	12022 ▼67	25277 ▲457	7496 ▲163	69.26 పైసలు	61.72 ▲

అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

ఘనం (+)

నిఫ్టీ	4వ	మార్పు%
YES BANK	152.80	2.24
BHARTI INFRATEL	274.00	1.95
NTPC	135.05	1.47
AXIS BANK	822.80	1.25
VEDANTA	165.90	1.04
COAL INDIA	263.40	0.96
WIPRO	293.75	0.84

గ్రహణం (-)

నిఫ్టీ	4వ	మార్పు%
ZEE ENTERTAINMENT	346.05	-3.75
HERO MOTOCORP	2752.70	-3.08
TCS	2183.10	-2.64
HCL TECH	1085.85	-2.63
ASIAN PAINTS	1421.50	-2.59
INDIAN OIL CORP	165.35	-2.56
DR. REDDYS LAB	2665.35	-2.16

విదేశీ మారకపు రేట్లు

(థామస్ కుక్) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం			
అమెరికా డాలరు	62.83	72.85	ఐస్రాయిల్ షీకెల్	169.78	194.55
పౌండ్ స్టెర్లింగ్	79.56	92.26	కువైట్ దీనార్	187.73	233.38
యూరో	70.67	81.99	ఒమన్ రియాల్	165.96	190.61
జపనీస్ యెన్/100	58.16	67.46	సౌదీ రియాల్	16.66	19.80
ఆస్ట్రేలియా డాలరు	43.80	50.68	యూఏఈ దిర్హమ్	17.06	19.99
సింగపూర్ డాలరు	45.91	54.38	మలేషియా రింగిట్	14.73	18.12
థాయ్ బాత్/100	200.27	239.53	పైసీస్ యువాన్	7.07	11.46



మదుపర్ల అప్రమత్తత

- ఆర్‌బీఐ పరపతి సమీక్ష నేపథ్యం
- వాహన, ఐటీ షేర్లు డీలా

సూచీలు రికార్డు గరిష్ఠాల నుంచి వెనక్కి వచ్చాయి. రంజాన్ సందర్భంగా నేడు మార్కెట్ సెలవు కావడంతో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష ఆప్రమత్తతకు కారణమైంది. ఇటీవల రాణించిన వాహన, ఐటీ షేర్లు డీలాపడ్డాయి. అయినప్పటికీ సెన్సెక్స్ 40000 పాయింట్లు, నిఫ్టీ 12000 పాయింట్ల స్థాయిలను నిలబెట్టుకోగలిగాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి ఎటువంటి మార్పు లేకుండా 69.26 వద్ద ముగిసింది. ఆసియా మార్కెట్లు నష్టాల్లో ముగియగా, ఐరోపా సూచీలు మెరుగ్గా ట్రేడయ్యాయి.

సెన్సెక్స్ ఉదయం 40,196 పాయింట్ల వద్ద స్వల్పంగా ప్రారంభమైంది. అనంతరం లాభాల్లోకి వచ్చిన సూచీ.. 40,312.07 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. మళ్లీ కొనుగోళ్ల వెల్లువెత్తడంతో నష్టాల్లోకి జారుకున్న సూచీ.. ఒకానొకదశలో 40,031.05 పాయింట్లకు పడిపోయింది. చివరకు 184.08 పాయింట్ల నష్టంతో 40,083.54 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 66.90 పాయింట్లు కోల్పోయి 12,021.65 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 12,005.85-12,095.20 పాయింట్ల మధ్య కదలాడింది.

✦ కంపెనీలో ప్రమోటర్ ఎల్ అండ్ టీ 3.88 శాతం వాటా విక్రయించనున్నట్లు వెల్లడించడంతో ఎల్ అండ్ టీ టెక్నాలజీ షేరు డీలాపడింది. ఇంట్రాడేలో రూ.1663 వద్ద కనిష్ఠాన్ని తాకిన షేరు.. చివరకు 3.27 శాతం నష్టంతో రూ.1667.40 వద్ద ముగిసింది.

✦ ఇక జీఎస్‌టీ ఎగవేత కేసు ఎదుర్కొంటున్న మన్‌పసంద్ బెవరేజెస్ షేరు పతనం ఏడో రోజుకు చేరింది. బీఎస్‌ఈలో 4.91 శాతం కోల్పోయిన షేరు రూ.46.45 వద్ద ముగిసింది. గత 7 సెషన్లలో షేరు 58 శాతం కుప్పకూలింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 17 నష్టాలు చవిచూశాయి. హీరో మోటోకార్ప్ 3.08%, హెచ్‌సీఎల్ టెక్ 2.58%, టీసీఎస్ 2.58%, ఏషియన్ పెయింట్స్ 2.52%, ఇండస్ ఇండ్ బ్యాంక్ 1.67%, బజాజ్ ఆటో 1.66%, ఇన్ఫోసిస్ 1.34%, సన్‌ఫార్మా 1.28%, హిందుస్థాన్ యునిలీవర్ 1.14%, ఓఎన్‌జీసీ 1.02% చొప్పున డీలాపడ్డాయి. యెస్ బ్యాంక్ 2.28%, ఎన్‌టీపీసీ 1.47%, వేదాంతా 1.19%, యాక్సిస్ బ్యాంక్ 1.12%, కోల్ ఇండియా 1.04% రాణించిన వాటిలో ఉన్నాయి. రంగాల వారీ సూచీల్లో ఐటీ అత్యధికంగా 1.63 శాతం కోల్పోయింది. టెక్, ఆరోగ్య సంరక్షణ, చమురు- గ్యాస్‌లు అదే బాటలో నడిచాయి. బీఎస్‌ఈలో 1472 స్క్రిప్‌లు ప్రతికూలంగా, 1085 షేర్లు సానుకూలంగాను ముగిశాయి. 184 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

నేడు మార్కెట్లకు సెలవు

ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) సందర్భంగా నేడు బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలకు సెలవు ప్రకటించారు. బులియన్, ఫారెక్స్, మనీ మార్కెట్లు కూడా పనిచేయవు.

రూ.5,189 కోట్ల నిధుల సమీకరణ

భారీ ఐపీఓకు ఎయిర్‌టెల్ ఆఫ్రికా సిద్ధం

దిల్లీ: భారతీ ఎయిర్‌టెల్ అనుబంధ సంస్థ ఎయిర్‌టెల్ ఆఫ్రికా 750 మిలియన్ డాలర్ల (సుమారు రూ.5,189 కోట్లు) నిధుల సమీకరణ కోసం భారీ ఐపీఓకు సిద్ధమవుతోంది. ఈ షేర్లను లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీలో నమోదు చేయాలని భావిస్తోంది. ఐపీఓకు అనూహ్య స్పందన వస్తే, 15 శాతం నిధులను అట్టే పెట్టుకోవడానికి వీలుగా గ్రీన్ షూ ఆప్షన్ కూడా వినియోగించుకోనుంది. ఈ ఆదనపు మొత్తాన్ని నికర రుణాలను తగ్గించుకునేందుకు వినియోగించుకోవాలని అనుకుంటున్నట్లు నియంత్రణ సంస్థలకు భారతీ ఎయిర్‌టెల్ సమాచారమిచ్చింది. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ప్రీమియం సెగ్మెంట్)తో పాటు నైజీరియన్ స్టాక్ ఎక్స్ఛేంజీలోనూ ఎయిర్‌టెల్ ఆఫ్రికా షేర్లను నమోదు చేయాలని భావిస్తున్నట్లు తెలిపింది. 'రాబోయే కొన్ని వారాల్లో పబ్లిక్ ఇష్యూకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎయిర్‌టెల్ ఆఫ్రికా తెలిపింది. ఇదిలా ఉంటే, గత ఏడాది అరుగురు పెట్టుబడిదార్ల నుంచి సుమారు 1.25 బిలియన్ డాలర్లను (సుమారు రూ.8,750 కోట్లు) ఎయిర్‌టెల్ ఆఫ్రికా సమీకరించింది. ఆఫ్రికాలోని 14 దేశాల్లో ఎయిర్‌టెల్ ఆఫ్రికా టెలికాం సేవల్ని అందిస్తోంది. ఈ సంస్థకు 9.89 కోట్ల మంది చందాదారులున్నారు.

రైల్వే స్టేషన్ల నవీకరణ కార్యకలాపాల్లోకి అదానీ!

అహ్మదాబాద్: రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణ కార్యకలాపాల్లోకి అదానీ ఎంటర్‌ప్రైజెస్ అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విమానాశ్రయాల అభివృద్ధి పనులను ఈ గ్రూపు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దేశంలో ఆరు విమానాశ్రయాలు-అహ్మదాబాద్, జయపుర, లఖ్‌నవూ, గువాహటి, మంగళూరు, తిరువనంతపురం విమానాశ్రయాల నిర్వహణ, అభివృద్ధి అర్హర్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ చేతిలో ఉన్నాయి. తొలుత దిల్లీ రైల్వే స్టేషన్ నవీకరణ పనులను అదానీ గ్రూపు చేపట్టాలని భావిస్తోందని తెలుస్తోంది. ఆ తర్వాత మహారాష్ట్రలోని ఓ రైల్వేస్టేషన్ అభివృద్ధి బాధ్యతను తీసుకోనుంది. రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణంలో అడుగుపెట్టడం వల్ల స్థిరాస్తి రంగంలో తన ఉనికిని విస్తరించుకునేందుకు అదానీ గ్రూపునకు ఉపయోగపడే అవకాశం ఉంది. దిల్లీ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ నిమిత్తం అదానీ గ్రూపు ఇప్పటికే భారతీయ రైల్వేస్‌తో చర్చలు జరుపుతోంది. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.1000 కోట్ల నుంచి రూ.2000 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా. అయితే రైల్వే పునర్నిర్మాణ కార్యకలాపాల్లోకి అడుగుపెడుతున్నట్లు వస్తున్న వార్తలపై కంపెనీనీ స్పందన కోరగా.. ఎటువంటి సమాధానం రాలేదు.

నిరాళి స్మారక ఆసుపత్రి నిర్వహణ బాధ్యత అపోలో హాస్పిటల్స్‌కు

ఈనాడు, హైదరాబాద్: లార్సన్ అండ్ టుబ్రో (ఎల్‌అండ్‌టీ) గ్రూపు వైర్మన్ ఏ.ఎం. నాయక్ ప్రారంభించిన నిరాళి మెమోరియల్ మెడికల్ ట్రస్టు గుజరాత్‌లో నిర్మించబోతున్న ఆసుపత్రి నిర్వహణ బాధ్యతను అపోలో హాస్పిటల్స్ చేపట్టనుంది. ఈ మేరకు ఇరు వర్గాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఆసుపత్రిని రెండేళ్ల వయసులో క్యాన్సర్ కారణంగా మరణించిన నాయక్ మనవరాలు నిరాళి స్మారకంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా భవన నిర్మాణం, అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాలు అన్నీ ట్రస్టు సమకూరుస్తుంది. వైద్య చికిత్సకు సంబంధించిన అంశాన్ని అపోలో చూసుకుంటుంది. సామాజికంగా వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తమ ఆసుపత్రిలో అధునాతన వైద్యం అందుబాటు ధరలకే అందుతుందని నాయక్ అన్నారు. అపోలో హాస్పిటల్స్ వైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా సవ్‌సారీ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు.

ఒప్పంద పత్రాలు ప్రదర్శిస్తున్న ఏ.ఎం.నాయక్, డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి

గ్రీన్‌కోకి రూ.3,500 కోట్ల పెట్టుబడులు

ఈనాడు, హైదరాబాద్: ఘనరుత్పాదకత ఇంధన సంస్థ గ్రీన్‌కో, ఎనర్జీ హోల్డింగ్స్ జీఐసీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీల నుంచి 49.5 కోట్ల డాలర్ల (సుమారు రూ.3,500 కోట్లు) ఈక్విటీ పెట్టుబడుల కోసం ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ పెట్టుబడుల అనంతరం గ్రీన్‌కోలో జీఐసీ మెజార్టీ వాటాదారుగా మారనుంది. పవన, సౌర, జల విద్యుత్ ప్రాజెక్టులను నిర్వహిస్తోన్న గ్రీన్‌కోకు దాదాపు 4.2 గిగావాట్ విద్యుత్ శక్తి ఉత్పత్తి సామర్థ్యంతో ప్రాజెక్టులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని పిన్నాపురం, కర్నాటకలోని సౌందట్టిలో 1.2 గిగావాట్ చొప్పున మొత్తం 2.4 గిగావాట్ స్టోరేజ్ ప్రాజెక్టుల కోసం ఈ పెట్టుబడిని ఖర్చు చేయనుంది. ఈ ప్రాజెక్టులు 2022 కల్లా పూర్తయ్యే అవకాశం ఉందని గ్రీన్‌కో తెలిపింది. క్లీన్ ఎనర్జీ విభాగంలో వినూత్న పరిష్కారాలను ఆవిష్కరిస్తూ గ్రీన్‌కో ఈ విభాగంలో తన సత్తా చాటుతోందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అనిల్ చలమశెట్టి తెలిపారు.

మెప్పించిన ఫ్యూచర్ జనరలీ

దిల్లీ: గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఫ్యూచర్ జనరలీ ఇండియా ఇన్స్యూరెన్స్ (ఎఫ్‌జీఐఐ) రూ.118 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం సంస్థ ఆర్జించిన రూ.79 కోట్ల నికర లాభంతో పోలిస్తే, ఇది 50 శాతం అధికం. కిశోర్ బియానీ నేతృత్వంలోని రిటైల్ దిగ్గజం ఫ్యూచర్ గ్రూపు, గ్లోబల్ ఇన్స్యూరర్ జనరలీ సంయుక్తంగా ఏర్పాటు చేసిందే ఈ ఎఫ్‌జీఐఐ సంస్థ. 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 33.3 శాతం పెరిగి రూ.2,601 కోట్లకు చేరింది. కంపెనీ నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) 2019 మార్చి నాటికి 2017-18 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ.2,992 కోట్ల నుంచి రూ.3,629 కోట్లకు పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంలో సుమారు 18 లక్షల పాలసీలను ఫ్యూచర్ జనరలీ ఇండియా ఇన్స్యూరెన్స్ విక్రయించింది.

4వ ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

కోడి గుడ్లు				
	హైదరాబాద్	325	వరంగల్	328
	చిల్లరగా(ఒక గుడ్డు)	3.85	విశాఖపట్నం	330
	బెంగళూరు	360	చెన్నై	385
	5వ తేదీకి...		చిత్తూరు	378
	విజయవాడ/గోదావరి	320	నమక్కల్	375

ఔషధ విక్రేతల ఏకీకరణతో ధరల పతనం కొనసాగుతుంది

- అమెరికా మార్కెట్‌పై డాక్టర్ రెడ్డీస్

హైదరాబాద్: అమెరికాలో ఔషధ విక్రేతల ఏకీకరణ భవిష్యత్తులోనూ కొనసాగే అవకాశం ఉండటంతో ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలపై ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉందని డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. ఈ ప్రభావం తనపై కూడా ఉంటుందని పేర్కొంది. హోల్‌సేల్, రిటైల్ ఔషధ విక్రేతలు, పైవేటు బీమా సంస్థలు, ఆరోగ్య సంరక్షణలో ఉన్న ఇతర సంస్థలు, ఔషధ కొనుగోలు సంస్థల ఏకీకరణ, సమీకృత వల్ల ఫార్మా సంస్థలపై కొంత ప్రతికూల ప్రభావం ఉంటుందని అభిప్రాయపడింది. భారతీయ ఫార్మా సంస్థ అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించిన వార్షిక నివేదికలో ఈ విషయాలను వెల్లడించింది. ఉత్తర అమెరికా గ్రోలర్ జనరిక్స్ నుంచి వస్తున్న ఆదాయంలో దాదాపు 77శాతం ఆదాయం 10 సంస్థల నుంచే లభిస్తోందని తెలిపింది. ఈ సంస్థలు కలిసిపోవడం వల్ల.. వాటికి ఔషధ కొనుగోళ్లకు సంబంధించి కొన్ని ఆదనపు వెసులుబాట్లు లభిస్తాయనీ, దీనివల్ల ధరలు పెంచాలని అనుకున్నప్పుడు ఇబ్బందులు వస్తాయని తెలిపింది. ధరల పెంచకుండా ఒత్తిడి ఎదుర్కోవాల్సి రావచ్చనీ, తద్వారా ఆదాయాలు, మార్జిన్లు, లాభదాయకతపై ప్రభావం పడుతుందని పేర్కొంది. అమెరికాలో ఇతర ఫార్మా సంస్థల మాదిరిగానే.. డాక్టర్ రెడ్డీస్ తన ఔషధాలను హోల్‌సేల్ పంపిణీదారులు, పెద్ద రిటైల్ వర్తకుల ద్వారానే అధికంగా విక్రయిస్తుంది. వీటితో పాటు ఆసుపత్రులు, పార్మసీలు, ఇతరులకూ ఔషధాలను విక్రయిస్తోంది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో డాక్టర్ రెడ్డీస్‌కు ఉత్తర అమెరికా నుంచి వచ్చిన ఆదాయం రూ.11,401 కోట్లు (1.65 బిలియన్ డాలర్లు) ఉండగా, 2018-19 ఆర్థిక సంవత్సరంలో 8 శాతం వృద్ధితో రూ.12,290 కోట్లకు (1.78 బిలియన్ డాలర్లు) చేరుకుంది. పెద్ద ఎత్తున ఔషధాలను కొనే సంస్థలు ఆరోగ్య సంరక్షణ సంస్థల ప్రభావంతో ఫార్మా కంపెనీల మధ్య పోటీ వాతావరణాన్ని సృష్టించే అవకాశం కూడా ఉందని డాక్టర్ రెడ్డీస్ అభిప్రాయపడింది. ట్రంప్ ప్రభుత్వం భారత్‌కు ప్రాధాన్య వాణిజ్య హోదాను వెనక్కి తీసుకోవడం వల్ల తమపై ప్రత్యక్షంగా ప్రభావం ఉండకపోవచ్చని వెల్లడించింది.

సినీ నటి జూహీచావ్లా చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న ఆకూరి శ్రీనివాసరెడ్డి, చిత్రంలో సంస్థ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి

విస్తరణ దిశగా ఫార్చూన్ పెయింట్స్

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన ఫార్చూన్ పెయింట్స్ దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో రెండు ప్లాంటు, ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్లాంటు ఉన్న ఈ సంస్థ త్వరలోనే హైదరాబాద్‌లో మరో ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించనుంది. ఈ సంస్థ టెక్నో పెయింట్స్ పేరుతో రంగులను ఉత్పత్తి చేస్తోంది. ఇప్పుడు ఏడాదికి 20 మెట్రిక్ టన్నుల రంగులను ఉత్పత్తి చేస్తుండగా.. కొత్త ప్లాంటు ద్వారా అభివృద్ధి, పరిశోధనతోపాటు 10 మెట్రిక్ టన్నులను ఉత్పత్తి చేయబోతున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆకూరి తెలిపారు. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, చెన్నై, విశాఖపట్నం, లఖ్‌నవూలలో పలు ప్రాజెక్టులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. రూ.2 కోట్లు అంతకుమించిన ప్రాజెక్టులపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకూ 600 ప్రాజెక్టులను పూర్తి చేశామని వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలో తమ ఫార్చూన్ గ్రూపు రూ.100 కోట్ల టర్నోవర్‌ను సాధించిందని తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు చూస్తున్నట్లు, ఇప్పటికే పుణెలో కొత్త ప్రాజెక్టులు చేపట్టామని పేర్కొన్నారు. అమరావతిలోనూ కార్యాలయాన్ని నెలకొల్పుతున్నామని చెప్పారు. ఇటీవలే తమ సంస్థకు 2019 ఏడాదికి గాను ఏపీఎస్ రీసెర్చ్ అండ్ మీడియా నుంచి ప్రతిష్ఠాత్మక 'క్వాలిటీ పెయింట్ మాన్యుఫ్యాక్చరర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం లభించిందని చెప్పారు.

రుణాల్లో 10-12% వృద్ధి

- 2019-20కు ఎస్‌బీఐ లక్ష్యం
- గిరాకీ, వసూళ్లు పుంజుకోవడంపై ఆశాభావం

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2019-20) 10-12% రుణాల వృద్ధిని సాధించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) లక్ష్యంగా పెట్టుకుంది. రుణ గిరాకీ పుంజుకునేందుకు అనుకూలతలు కనిపిస్తుండటం, రుణాల వసూళ్లు కూడా ఆశాజనకంగా ఉండటంతో లక్ష్యాన్ని సాధిస్తామనే నమ్మకాన్ని కూడా వెలిబుచ్చింది. 2018-19 మలిభాగంలో రుణాల వృద్ధికి సానుకూల పరిస్థితులు నెలకొనడాన్ని ఎస్‌బీఐ గుర్తించింది. అలాగే ఏవైతే వ్యూహాలను అనుసరించిందో అవి అనుకున్న రీతిలో ఫలితాలను కూడా తెచ్చిపెట్టాయి. వ్యాపారంలో పటిష్ఠ వృద్ధి, మూలధనం, నిధుల లభ్యత తదితరాలతో మున్ముందు కూడా అగ్రస్థానంలో కొనసాగేందుకు పటిష్ఠ స్థితిలో ఉన్నామని 2018-19 వార్షిక నివేదికలో ఎస్‌బీఐ వెల్లడించింది. '2019-20లో రుణాల్లో 10-12 శాతం వృద్ధిని సాధించాలని బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంది. 2018-19లో రుణాల మంజూరులో వృద్ధి, వసూళ్లు సానుకూలంగా నమోదయ్యాయి. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధిస్తామనే నమ్మకం ఉంది' వాటాదారులకు ఎస్‌బీఐ చైర్మన్ రజనీశ్ కుమార్ సందేశం పంపారు. కార్పొరేట్ రంగంలో రుణాలకు గిరాకీ పెరగడంతో 2018-19లో రుణాల వృద్ధి పుంజుకుందని ఆయన చెప్పారు. 2019 మార్చితో ముగిసిన ఆర్థిక ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బీఐ స్టాండలోన్ పద్ధతిలో రూ.862 కోట్లు, ఏకీకృత ప్రాతిపదికన రూ.2,300 కోట్లు చొప్పున లాభాన్ని నమోదుచేసింది. రైతాప్ చేసిన రుణ ఖాతాల్లో 57 శాతం మేర బకాయిలను కూడా వసూలు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ మొండి బకాయిల వసూళ్లలో ఇదే ఒరవడి కనిపించే అవకాశం ఉందని ఎస్‌బీఐ భావిస్తోంది. 2018-19లో స్థూల నిరర్థక ఆస్తులు కూడా 10.91 శాతం నుంచి తగ్గి 7.53 శాతానికి పరిమితమయ్యాయి.

ఐఓసీతో బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ జట్టు

రూ.9,000 కోట్ల ప్రాజెక్టులో చెరో 25% వాటా

దిల్లీ: దేశంలోనే అతి పొడవైన రూ.9,000 కోట్ల ఎల్‌పీజీ పైప్‌లైన్ ప్రాజెక్టు నిర్మాణానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) శ్రీకారం చుట్టింది. దేశ జనాభాలో నాలుగో వంతు మందికి వంట ఇంధనం అవసరాలు తీర్చే ఉద్దేశంతో దీన్ని నిర్మాణం చేయబోతోంది. ఇప్పుడు ఈ ప్రాజెక్టులోకి భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌లు (హెచ్‌పీసీఎల్) కూడా చేరాయి. చెరో 25 శాతం వాటాను తీసుకున్నట్లు నియంత్రణ సంస్థలకు సమాచారమిచ్చాయి. గుజరాత్‌లోని కండ్ల నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ వరకు సుమారు 2,757 కి.మీ పొడవైన పైప్‌లైన్ నిర్మాణానికి 2016లోనే ఐఓసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. గత ఫిబ్రవరి 24న ప్రధాని మోదీ చేతుల మీదుగా పునాది రాయి కూడా పడింది. తాజాగా ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సంయుక్తంగా ఓ సంస్థను (జాయింట్ వెంచర్) ఏర్పాటు చేసి పైప్‌లైన్‌కు సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించడానికి ఒప్పందం చేసుకున్నాయి. ఐఓసీకి ఇందులో 50 శాతం వాటా కొనసాగుతుంది. వెస్ట్‌కోస్ట్‌లోని చమురు శుద్ధి కర్మాగారాల నుంచి కండ్ల ప్రాంతంలో ఎల్‌పీజీని దిగుమతి చేసుకుని ఈ పైప్‌లైన్ ద్వారా అహ్మదాబాద్ (గుజరాత్), ఉజ్జయిని, భోపాల్ (మధ్యప్రదేశ్), కాన్పూర్, అలహాబాద్, వారణాసి, లఖ్‌నవూ (ఉత్తర్‌ప్రదేశ్) వరకు సరఫరా చేయనున్నారు. ఒక ఏడాదికి సుమారు 6 మిలియన్ టన్నుల ఎల్‌పీజీని ఈ పైప్‌లైన్ ద్వారా సరఫరా చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ రంగ సంస్థ గెయిల్ ప్రస్తుతం 1,415 కి.మీ. పొడవైన పైప్‌లైన్‌ను జామ్‌నగర్ నుంచి లోని వరకు నిర్వహిస్తోంది. 2.5 మిలియన్ టన్నుల ఎల్‌పీజీని ఏడాదికి సరఫరా చేస్తోంది. ఇప్పుడు ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ నిర్వహించబోయే పైప్‌లైన్ ప్రాజెక్టు దేశంలోనే అత్యంత పొడవైనది కావడం విశేషం.

మార్కెట్ కబుర్లు

✦ **అరబిందో ఫార్మా**కు హైదరాబాద్‌లో ఉన్న యూనిట్ 3 ప్లాంటుపై అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్ఎఫ్‌డీఏ) 10 అభ్యంతరాలను వ్యక్తం చేసింది.

✦ ఔషధ సంస్థ **నాట్కో ఫార్మా** బోసెన్టన్ 32 ఎంజీ మాత్రల జెనెరిక్ వెర్షన్ కోసం అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్ఎఫ్‌డీఏ) వద్ద అబ్బివియేటెడ్ న్యూ డ్రగ్ అప్లికేషన్‌ను (ఎఎన్‌డీఏ) సమర్పించింది.

✦ సిగ్నా టీటీపీ హెల్త్ ఇన్సూరెన్స్‌లో **మణిపాల్ గ్రూప్** తమ వాటాను 51 శాతానికి పెంచుకోబోతోంది. టీటీపీ గ్రూప్ నుంచి 31.48 శాతం వాటాను కొనుగోలు చేయబోతోంది.

✦ **పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్** ఐపీఓకి సెబీ అనుమతి లభించింది. ఈ ఐపీఓ విలువ రూ.1,550 కోట్లు.

✦ **శ్యామ్ స్టీల్ ఇండస్ట్రీస్** పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు ముసాయిదా పత్రాల్ని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. ఈ ఇష్యూతో రూ.200 కోట్ల నిధుల్ని సమీకరించబోతోంది.

ఎన్ఎస్ఈ

మంగళవారం ముగింపు, క్రితం ముగింపు, ట్రేడింగ్ పరిమాణం (వరుసగా)

నిఫ్టీ 50

ADANI PORT & 425.55 (424.75) 7683485
ASIAN PAINTS 1421.50 (1459.25) 1493226
AXIS BANK LT 822.80 (812.65) 9515354
BAJAJ AUTO L 2983.90 (3034.60) 450220
BAJAJ FINANC 3531.15 (3511.05) 1051400
BAJAJ FINSER 8312.85 (8348.10) 132333
BHARTI AIRTE 352.40 (352.75) 6625043
BHARTI INFRA 274.00 (268.75) 2551900
BPCL 408.35 (417.10) 3727312
BRITANNIA 2963.10 (2970.20) 211082
CIPLA 562.65 (568.25) 1558827
COAL INDIA L 263.40 (260.90) 6111033
DR. REDDYS 2665.35 (2724.10) 2438393
EICHER MOTOR 20043.45 (19948.15) 127955
GAIL 358.25 (357.45) 3121245
GRASIM IND 886.50 (895.05) 997897
HCL TECH 1085.85 (1115.20) 2064485
HDFC 2223.95 (2230.45) 2430870
HDFC BANK 2452.30 (2457.10) 1610747
HERO MOTOCOR 2752.70 (2840.25) 1051402
HINDALCO IND 197.80 (199.40) 4728557
HINDUSTAN UN 1815.60 (1839.70) 842283
ICICI BANK 419.10 (422.90) 14514451
INDIABULLS H 796.45 (810.85) 5211001
INDIAN OIL 165.35 (169.70) 9515155
INDUSINDBANK 1638.00 (1662.65) 2614383
INFOSYS LTD 735.30 (744.65) 11733702
ITC 279.25 (278.55) 13850737
JSW STEEL LT 274.20 (274.55) 4512003
KOTAK MAHIND 1531.35 (1531.25) 1174433
LARSEN & TOU 1569.80 (1559.40) 3854101
M&M 650.75 (653.40) 1640476
MARUTI SUZIK 7051.80 (7022.90) 575281
NTPC LTD 135.05 (133.10) 10439893
ONGC 170.60 (172.15) 8578302
POWER GRID C 192.95 (193.05) 6439005
RELIANCE IND 1351.65 (1360.20) 7059911
SBI 352.40 (355.45) 18130636
SUN PHARMA 411.15 (416.80) 3279047
TATA CONSULT 2183.10 (2242.30) 2408658
TATA MOTORS 173.25 (174.50) 17428731
TATA STEEL L 497.65 (497.65) 6212566
TECH MAHINDR 748.30 (757.60) 2332547
TITAN IND 1248.00 (1266.25) 1378780
ULTRATECH 4692.00 (4782.30) 529891
UPL LIMITED 1010.95 (1007.10) 1137729
VEDANTA LIM 165.90 (164.20) 7576919
WIPRO 293.75 (291.30) 11081667
YES BANK LTD 152.80 (149.45) 45560540
ZEE ENTERTAI 346.05 (359.55) 9926310

###

ఆర్థిక శాఖ 'అష్ట దిగ్బంధం'

- నిమ్మా వలయంలో నార్త్‌బ్లాక్ కార్యాలయం
- బడ్జెట్ కసరత్తు ప్రారంభం నేపథ్యం

దిల్లీ: నరేంద్ర మోదీ 2.0 ప్రభుత్వం తొలి బడ్జెట్ రూపకల్పనకు సిద్ధమవుతుండటంతో నార్త్‌బ్లాక్‌లో ఉండే ఆర్థిక శాఖ కార్యాలయం అష్ట దిగ్బంధంలోకి వెళ్లనుంది. ఎందుకంటే ఇందులోనే బడ్జెట్ రూపకల్పన అత్యంత రహస్యంగా జరుగుతుంది. అందుకే ఈ ప్రక్రియ పూర్తయ్యేవరకు దీనిని నిమ్మా వలయంలో ఉంచుతారు. కార్యాలయంలోకి వచ్చే పోయే వాళ్లతో పాటు చుట్టుపక్కల మనుషుల కదలికలను ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు, పోలీసులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారు. బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు అంటే జులై 5వ తేదీ వరకు నార్త్ బ్లాక్‌కు ఈ 'అష్టదిగ్బంధం' కొనసాగుతుంది.

- కేంద్ర ఆర్థిక మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నిర్మలా సీతారామన్ 'బడ్జెట్ రూపకల్పన' బృందానికి నేతృత్వం వహిస్తారు. ఆమె బృందంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్, ముఖ్య ఆర్థిక సలహాదారు కృష్ణమూర్తి సుబ్రమణియన్ ఉంటారు.
- అధికారుల జట్టులో ఆర్థిక శాఖ కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్, వ్యయ కార్యదర్శి గిరీశ్ చంద్ర ముర్ము, రెవెన్యూ కార్యదర్శి అజయ్ భూషణ్ పాండే, దీపమ్ సెక్రటరీ ఆతాను చక్రవర్తి, ఆర్థిక సేవల కార్యదర్శి రాజీవ్ కుమార్ ఉంటారు.
- నెమ్మదించిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం ప్రస్తుతం ఆర్థిక మంత్రి ముందున్న ప్రధాన సవాలు. దీనిపైనే కాకుండా బ్యాంకింగ్ రంగంలో మొండి బకాయిల సమస్య, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు ద్రవ్య కొరత లాంటి వాటిపైనా బడ్జెట్లో మంత్రి దృష్టి సారిస్తారని భావిస్తున్నారు.
- ఉద్యోగాల సృష్టి, ప్రైవేట్ పెట్టుబడులను పెంచడం, ఎగుమతులకు ఊతమివ్వడం, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటపడేయడం, ద్రవ్యలోటుకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ వ్యయాలు పెంచడం తదితరాలకు కూడా బడ్జెట్లో సీతారామన్ ప్రాధాన్యమిస్తారని అనుకుంటున్నారు.

మెయిళ్లు.. సందేశాలు బంద్

- బడ్జెట్ రూపకల్పన ప్రక్రియ రహస్యంగా జరిగేందుకు నార్త్‌బ్లాక్ కార్యాలయం భద్రతా పర్యవేక్షణలోకి వెళ్లిపోతుంది. ఎలక్ట్రానిక్ స్వీపింగ్ పరికరాలు అమరుస్తారు. ఆర్థిక శాఖలోని చాలా కంప్యూటర్లకు ప్రైవేట్ ఇ-మెయిల్ సదుపాయాన్ని బ్లాక్ చేస్తారు.
- 'అష్ట దిగ్బంధం' సమయంలో ఆర్థిక శాఖ కార్యాలయానికి వచ్చే పోయే మార్గాలను భద్రతా సిబ్బంది పర్యవేక్షిస్తుంది. బడ్జెట్ ప్రక్రియలో పాల్గొనే అధికారుల గదులోకి వెళ్లే వారి కదలికలను ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీకి) నిరంతరం గమనిస్తుంటుంది. ఐబీకి దిల్లీ పోలీసులు కూడా ఇందుకు సహకారం అందిస్తారు.
- కొత్తగా ఎన్నికైన 17వ లోక్‌సభ తొలి పార్లమెంటు సమావేశాలు జూన్ 17న ప్రారంభమై జులై 26న ముగుస్తాయి.
- 2019-20 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక సర్వేను జులై 4న పార్లమెంటులో ప్రవేశపెడతారు. మర్నాడు బడ్జెట్‌ను సమర్పిస్తారు.

ఫారం-16 ఇచ్చే గడువు జులై 10 వరకు పొడిగింపు

ఫారం-24క్యూ సమర్పణకు చివరి తేదీ 30



దిల్లీ: గత ఆర్థిక సంవత్సరానికి (2018-19) సంబంధించి ఫారం-16ను ఉద్యోగ సంస్థలు తమ ఉద్యోగులకు జులై 10 వరకు ఇవ్వొచ్చు. ఈ మేరకు గడువు తేదీని 25 రోజులు పొడిగిస్తూ ఆదాయపు పన్ను విభాగం నిర్ణయం తీసుకుంది. అయితే గడువు పొడిగింపు తేదీ నుంచి చూస్తే వేతనజీవులు రిటర్న్‌లు దాఖలు చేసేందుకు కేవలం 20 రోజులు మాత్రమే సమయం ఉంటుంది. ఎందుకంటే వ్యక్తిగత పన్ను చెల్లింపుదారు 2019 జులై 31లోగా ఆదాయపు పన్ను రిటర్న్‌లు సమర్పించాలి. ఉంటుంది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఫారం 24క్యూ దాఖలు చేసేందుకు కూడా ఉద్యోగ సంస్థలకు అదనంగా నెల రోజుల సమయం ఇచ్చింది. జూన్ 30వ తేదీ వరకు గడువు తేదీని పొడిగించింది. పార్ట్‌బి లో మార్పులు, ఆన్‌లైన్ విధానం నమోదు దృష్ట్యా నిర్ణీత సమయంలోగా ఉద్యోగ సంస్థలు టీడీఎస్‌ను సమర్పించేందుకు గడువు తేదీని పొడిగించినట్లు ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు (సీబీడీటీ) వెల్లడించింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఫారం 24క్యూలో టీడీఎస్ వివరాల దాఖలుకు గడువు తేదీని మే 31 నుంచి జూన్ 30వ తేదీకి పొడిగించగా.. ఫారం 16లో టీడీఎస్ సర్టిఫికేట్ జారీకి గడువు తేదీని జూన్ 15 నుంచి జులై 10కి మార్చినట్లు తెలిపింది. ఉద్యోగ సంస్థలు తమ ఉద్యోగులకు వేతనాలు చెల్లించే సమయంలో టీడీఎస్‌ను మినహాయించుకుంటాయి. ఈ టీడీఎస్ వివరాలను ఫారం 24క్యూలో మూడు నెలలకోసారి ఆదాయపు పన్ను విభాగానికి సమర్పించాలి. ఉద్యోగులకు ఇచ్చిన వేతనాలతో పాటు మినహాయించుకున్న టీడీఎస్ వివరాలు ఫారం 24క్యూలో కనిపిస్తాయి.

ఫోర్డ్ 2019 ఎకోస్పోర్ట్

ధర రూ.7.69- 11.33 లక్షలు ● రూ. 57,000 వరకు తగ్గింపు

దిల్లీ: ఫోర్డ్ ఇండియా కాంపాక్ట్ ఎస్‌యూవీ ఎకోస్పోర్ట్‌లో 2019 వెర్షన్‌ను విపణిలోకి ప్రవేశపెట్టింది. కొత్త మోడల్‌లో పలు ఆధునాతన ఫీచర్లు జోడించిన కంపెనీ.. ధరను రూ.57,400 వరకు తగ్గించడం గమనార్హం. కొత్త ఎకోస్పోర్ట్ పెట్రోల్, డీజిల్ ఇంజిన్ వేరియంట్లలో లభించనుంది. వీటి ధరల శ్రేణి రూ.7.69- 11.33 లక్షలు (ఎక్స్- షోరూమ్)గా నిర్ణయించారు. అదనంగా పెట్రోల్ థండర్ ఎడిషన్ ధర రూ.10.18 లక్షలు, డీజిల్ ఇంజిన్ ఎడిషన్ రూ.10.68 లక్షలుగా ఉన్నాయి. గతేడాది ఎకోస్పోర్ట్‌తో పోలిస్తే ఈ ఏడాది శ్రేణి ధర రూ.8300- 57400 వరకు తక్కువ. 2019 ఎకోస్పోర్ట్‌లో స్పోర్టీ 18 అంగుళాల అలాయ్ చక్రాలు, బ్లాక్ పెయింటెడ్ ఫ్రంట్ గ్రిల్, రేర్ వ్యూ అద్దాలు, డ్యూయల్ టోన్ బానెట్, డోర్‌లపై డెకాల్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

శామ్‌సంగ్ రూ.60 లక్షల టీవీ!

- ప్రపంచంలోనే తొలిసారి క్యూఎల్ఈడీ 8కే టీవీల ఆవిష్కరణ
- 75-82 అంగుళాల టీవీలే రూ.10.99-16.99 లక్షల శ్రేణిలో
- మార్కెట్ వాటా 34 శాతానికి పెంచుకుంటాం
- సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్

దిల్లీ: పెద్దతెర టీవీలకు ఆదరణ పెరుగుతున్నందున, ఈ విభాగంలో అత్యంత స్పష్టత కలిగిన క్యూఎల్ఈడీ టీవీల ఆవిష్కరణపై శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ దృష్టి సారించింది. ప్రపంచంలోనే తొలిసారిగా క్వాంటమ్ ప్రాసెసర్‌తో పనిచేసే 8కే రిజొల్యూషన్ కలిగిన ఎల్ఈడీ టీవీలను రూ.10.99 లక్షలు (75 అంగుళాలు), రూ.16.99 లక్షల (82 అంగుళాలు) శ్రేణిలో దేశీయ విపణిలోకి ప్రవేశపెడుతున్నట్లు మంగళవారం శామ్‌సంగ్ ఇండియా ఇక్కడ ప్రకటించింది. ముందస్తు ఆర్డర్లపై 98 అంగుళాల క్యూఎల్ఈడీ 8కే టీవీ (రూ.59.99 లక్షలు)ని తయారు చేస్తామనీ తెలిపింది. ఈ విభాగంలోనే 65 అంగుళాల టీవీ ధరను త్వరలోనే వెల్లడిస్తామంది. క్యూఎల్ఈడీ 4కే టీవీలు 12 రకాలను ఇటీవలే సంస్థ విడుదల చేసిన సంగతి విదితమే.

మార్కెట్‌వాటాను 34 శాతానికి పెంచుకుంటాం: విలాసవంత గృహాలకు తగిన విధంగా క్యూఎల్ఈడీ టీవీలను విడుదల చేస్తున్నామని శామ్‌సంగ్ ఇండియా కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ తెలిపారు. టీవీల విపణిలో శామ్‌సంగ్ వాటా 30 శాతమని, వచ్చే పండుగల సీజన్ (అక్టోబరు-నవంబరు)లో దీన్ని 34 శాతానికి పెంచుకోవాలనేది లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 55 అంగుళాలు, అంతకుమించిన తెరల విపణిలో మార్కెట్ వాటాను ప్రస్తుత 47 శాతం నుంచి పెంచుకునేందుకు క్యూఎల్ఈడీ టీవీలు ఉపకరిస్తాయన్నారు. 75 అంగుళాలు, అంతకుమించిన క్యూఎల్ఈడీ విభాగంలో 70 శాతం వాటా లక్ష్యమని పేర్కొన్నారు. దేశీయంగా 66 శాతం గృహాల్లో టీవీలున్నాయని, ఈ విపణి శరవేగంగా పెరుగుతోందని వివరించారు.

ఇవీ ప్రత్యేకతలు

- 33 మిలియన్స్ పిక్సెల్స్‌తో రూపొందే ఈ తెరలపై చిత్రం అత్యంత స్పష్టంగా ఉంటుంది.
- ప్రస్తుతం అందుబాటులో ఉన్న 4కే యూహెచ్‌డీ తెరలతో పోలిస్తే 4 రెట్లు, పూర్తి హెచ్‌డీ తెరలతో పోలిస్తే 16 రెట్ల స్పష్టత వీటి సొంతమని శామ్‌సంగ్ తెలిపింది.
- హెచ్‌డీఎంఐ, యూఎస్‌బీ, సెట్‌టాప్ బాక్స్‌ల నుంచి నుంచి ఎంత రిజొల్యూషన్‌తో వచ్చే చిత్ర నాణ్యతను అయినా 8కే రిజొల్యూషన్‌కు పెంచేందుకు ఏఐ (కృత్రిమమేధ) ఆధారిత క్వాంటమ్ ప్రాసెసర్ ఉపయోగ పడుతుంది.

జెట్ వైఫల్యం ఓ పెద్ద హెచ్చరిక

- అధిక నిర్వహణ వ్యయాలే విమానయాన రంగానికి భారం
- స్పైస్‌జెట్ సీఎండీ అజయ్‌సింగ్

సిమ్లా: జెట్ ఎయిర్‌వేస్ వైఫల్యాన్ని విమానయాన రంగానికి హెచ్చరికగా భావించాలని స్పైస్‌జెట్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ పేర్కొన్నారు. విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులు అధికంగా ఉండేందుకు కారణమవుతున్న విధానాలు కూడా ఆ సంస్థ దెబ్బతినేందుకు కారణమని వివరించారు. జెట్ ఎయిర్‌వేస్ నిర్వహించిన విమానాల్లో కనీసం 30 వరకు అయినా చౌక ధరల విమానయాన సంస్థ అయిన స్పైస్‌జెట్ లీజుపై తీసుకుంటూ, కార్యకలాపాలు విస్తరిస్తున్న నేపథ్యంలో, అజయ్‌సింగ్ ఇక్కడ పలు విషయాలు తెలిపారు.

జెట్ ఎయిర్‌వేస్ కార్యకలాపాలు నిలిచిపోవడం అత్యంత బాధాకరమని, అంతర్గత సమస్యలతో పాటు నిర్వహణ వ్యయాలు అధికంగా ఉండటమే ఇందుకు కారణమని అజయ్‌సింగ్ పేర్కొన్నారు. 'ప్రతిష్ఠాత్మక (బడ్జెట్) బ్రాండ్ అయిన జెట్ ఎయిర్‌వేస్ నిలిచి పోయేందుకు నిర్వహణ వ్యయాలు మరీ అధికం కావడమే ప్రధాన కారణం. ఇందుకు సంబంధించి విధాన నిర్ణేతలనూ తప్పు పట్టాల్సి ఉంది. జెట్ వ్యయాలు చూస్తే, పోటీని తట్టుకునే పరిస్థితి లేదు. ఖర్చులకు తగ్గ ఆదాయాలు వచ్చే పరిస్థితి లేదు' అని అజయ్‌సింగ్ వివరించారు. దేశీయ విమానయాన రంగంలో వృద్ధికి భారీ అవకాశాలున్నా, సంస్థల నిర్వహణ వ్యయంలో 40 శాతం వాటా కలిగిన విమాన ఇంధన (ఏటీఎఫ్) ధర పన్నుల వల్ల అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. విమానాశ్రయాల నిర్మాణం/నిర్వహణ బిడ్‌లలోనూ మార్పులు రావాలని అన్నారు.

జెట్ మూసివేత వల్ల..: 'జెట్ విమానాలు నిలిచిపోవడం వల్ల ఇతర సంస్థలకు ఆదాయం/మార్జిన్లు పెరిగాయి. స్పైస్‌జెట్ కూడా గణనీయంగా వృద్ధి చెందుతోంది. మామూలుగా అయితే ఇంతటి వేగం సాధ్యం కాదు. అయితే ఇవన్నీ కూడా స్వల్ప కాలిక లాభాలు మాత్రమే. దీర్ఘకాల దృక్పథంతో చూస్తే, విమానయాన రంగం ఆరోగ్యకరంగా ఉండే చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని అజయ్‌సింగ్ తెలిపారు.

ఆడిటర్లపై చర్యకు ఎస్ఎఫ్ఐఓ సిఫారసు

- నష్టాల భారం వసూలు చేయాలి
- ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కేసు వ్యవహారం

దిల్లీ: ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కేసులో కుట్రపూరితంగా వ్యవహరించిన మోసగాళ్లపై కఠిన చర్యలకు రంగం సిద్ధమవుతోంది. తప్పుచేశారని తేలిన ఆడిటర్లపై తగిన చర్యలు తీసుకోవాలని, లోపాలను కనిపెట్టడంలో ఆలస్యం ఎందుకు జరిగిందో ఆర్‌బీఐ విచారించాలని తీవ్ర నేరాల విచారణా కార్యాలయం (ఎస్ఎఫ్ఐఓ) సిఫారసు చేసింది. కొందరు అధికారులు, మోసగాళ్ల వల్ల జరిగిన నష్టం మొత్తాన్ని రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఐఫిస్) ప్రస్తుత యాజమాన్యానికి సిఫారసు చేసింది. ఐఫిస్‌లో భారీ ఆర్థిక మోసానికి పాల్పడిన కేసుకు సంబంధించి 9 మంది సభ్యుల బృందాన్ని తమ తొలి ఛార్జిషీట్‌లో ఎస్ఎఫ్ఐఓ నమోదు చేసింది. కొందరు స్వతంత్ర డైరెక్టర్లు, చట్టబద్ధ ఆడిటర్లు కూడా లోపాయికారీగా సహకరించారని ఆరోపించింది. దీంతోపాటు ఎస్ఎఫ్ఐఓ 3 కీలక సిఫారసులు చేసింది.

- రుణాలిచ్చేందుకు ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ రూపొందించిన నిబంధనలు ఐఫిస్‌లో అమలు కావడం లేదని, ఆర్‌బీఐ 2015 నుంచి రూపొందించిన తనిఖీ నివేదికల్లో పలుమార్లు ప్రస్తావించింది.
- 2017 నవంబరు 1న రాసిన లేఖలో మాత్రం ఐఫిస్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. సరైన సమయంలోనే చర్యలు తీసుకుని ఉంటే, పొరపాట్లు అధికమయ్యేవి కాదని ఎస్ఎఫ్ఐఓ పేర్కొంది. ఇంత ఆలస్యం జరిగేందుకు కారణాలపై ఆర్‌బీఐ అంతర్గతంగా విచారణ నిర్వహించాలని సూచించింది.
- మోసపూరితంగా వ్యవహరించిన ఆడిటర్లపై నిబంధనలను అనుసరించి, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ (ఎన్ఎఫ్ఆర్ఏ), ఐసీఏఐ చర్యలు తీసుకోవాలని కోరింది. ప్రస్తు చట్టబద్ధ ఆడిటర్ల (బీఎస్ఆర్ అండ్ అసోసియేట్స్ ఎల్ఎల్పీ)ను తొలగించడంతో పాటు 2017-18 వరకు ఆడిటర్లుగా వ్యవహరించిన డెలాయిట్, హాస్కిన్స్ అండ్ సెల్స్ పై చర్యలు తీసుకోవాలని పేర్కొంది.
- వేర్వేరు మోసాలు, నేరాలకు పాల్పడ్డారంటూ మొత్తం 30 సంస్థలు, వ్యక్తులపై ఎస్ఎఫ్ఐఓ ఛార్జిషీట్ దాఖలు చేసింది. వీరిలో కొందరు జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

సతీష్ సరాఫ్, చార్టర్డ్ అకౌంటెంట్

? మా వ్యాపారాన్ని 2017 అక్టోబరులో మూసివేశాం. ఇప్పుడు మేం ఆ సంవత్సరానికి జీఎస్‌టీ ఆర్-9 దాఖలు చేయాల్సి ఉంటుందా

- రామకృష్ణ సోమంచి

జీఎస్‌టీ చట్టంలోని నిబంధనల ప్రకారం.. సంవత్సరంలో కొంత సమయం పాటైనా జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ కలిగి ఉంటే, ఆ సంవత్సరానికి వార్షిక రిటర్న్ (జీఎస్‌టీఆర్-9) దాఖలు చేయాల్సి ఉంటుంది. అందువల్ల మీరు కూడా 2017-18 ఆర్థిక సంవత్సరానికి 2019 జూన్ 30వ తేదీ లేదా ఆలోగా జీఎస్‌టీఆర్-9 సమర్పించాలి.

? కార్మికుల సరఫరా కాంట్రాక్టర్లపై చెల్లించాల్సిన పన్నును ఇతర కాంట్రాక్టులు లేదా కొనుగోళ్లపై చెల్లించిన పన్నుల ద్వారా లభించిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ద్వారా సర్దుబాటు చేసే వీలుంటుందా?

- కొలిపర్లి రమేశ్

ఒకటే రిజిస్ట్రేషన్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పుడు ఒక దానిపై లభించిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను ఇతర కార్యకలాపాల పన్ను చెల్లింపులకు ఉపయోగించవచ్చు. అయితే నిర్మాణదార్లకు కొన్ని పరిమితులు ఉంటాయనే విషయాన్ని ఇక్కడ గుర్తుపెట్టుకోవాలి. ఒకవేళ మీరు నిర్మాణదారు కాకుంటే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను దేనికైనా నిరభ్యంతరంగా ఉపయోగించుకోవచ్చు.

? స్థల యజమాని వాటా కిందకు వచ్చే ఫ్లాటును 2019 ఏప్రిల్ 1 తర్వాత విక్రయిస్తే ఎంత జీఎస్‌టీ వర్తిస్తుందో తెలియజేయగలరు. ఈ ఫ్లాట్లకు 2018 జూన్ 2న స్వాధీన ధ్రువీకరణ పత్రం (ఆక్యుపెన్సీ సర్టిఫికేట్) వచ్చింది. అలాంటప్పుడు స్థల యజమానిగా నేను కాని లేదంటే కొనుగోలుదార్లు కాని ఏమైనా జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుందా? ఒకవేళ చెల్లించాల్సి వస్తే ఎంత జీఎస్‌టీ రేటు వర్తిస్తుంది? నాకు ఎటువంటి వ్యాపార కార్యకలాపాలు లేవు. జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ కూడా లేదు. నేను ఫ్లాట్లను అమ్మినా లేదంటే అట్టేపెట్టుకున్నా జీఎస్‌టీ కట్టాల్సి ఉంటుందని నిర్మాణదారు అడుగుతున్నారు? దీనిపై స్పష్టత ఇవ్వగలరు

- కె.లక్ష్మీ దేవి

స్వాధీన ధ్రువీకరణ పత్రం లభించాక ఫ్లాట్లను విక్రయిస్తే నిర్మాణదారే కాదు స్థల యజమాని కూడా ఎటువంటి పన్ను చెల్లించనక్కర్లేదు. అందువల్ల కొనుగోలుదార్లకు కూడా జీఎస్‌టీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. అయితే మీ ప్రశ్న ప్రకారం నాకు అర్థమైన విషయమేమిటంటే నిర్మాణ సేవలపై నిర్మాణదారు మిమ్మల్ని జీఎస్‌టీ అడుగుతున్నారు. ఆయన అలా అడగడం సరైనదే. మీరు ఫ్లాటు విక్రయించినా లేదా అట్టేపెట్టుకున్నా నిర్మాణ సేవల నిమిత్తం నిర్మాణదారుకు మీరు జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది.

? మా మిత్రుడు నర్సరీ మొక్కల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. కాంపోజిషన్ పథకం కింద జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ తీసుకున్నాడు. వేరే రాష్ట్రంలోని ఓ రోడ్డు కాంట్రాక్టరుకు మొక్కలు విక్రయించాడు. కాంట్రాక్టు పనుల కోసమని వీటిని కొనుగోలు చేసినందున 18 శాతం జీఎస్‌టీతో బిల్లు ఇవ్వమని ఆ కాంట్రాక్టరు అడుగుతున్నాడు. మొక్కల సరఫరాకు ఎంత జీఎస్‌టీ వర్తిస్తుంది? జీఎస్‌టీఆర్4 రిటర్న్‌లో ఈ లావాదేవీ వివరాలను ఎలా పొందుపరిచాలి

- సాయి గోపాల్

మొక్కలకు జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఉంది. మీ స్నేహితుడు జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ తీసుకోవాల్సిన అవసరం కూడా లేదు. ఒకవేళ మొక్కలతో పాటు ఇతరత్రా జీఎస్‌టీ పరిధిలోకి వచ్చే వస్తువులను విక్రయిస్తున్నట్లయితే జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ అవసరం పడుతుంది. మరో విషయమేమిటంటే కాంపోజిషన్ డీలర్లు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి సరకును సరఫరా చేసే వీల్లేదు. మీ మిత్రుడు విషయానికొస్తే ముందటగా కాంపోజిషన్ పథకంలో ఉండి ఆ రోడ్డు కాంట్రాక్టర్లకు మొక్కలు కాని ఇతరత్రా వస్తువులను సరఫరా చేసే వ్యాపారం చేయకూడదు. అలాగే ఇలాంటి సందర్భాల్లో సరఫరా చేసినట్లు బిల్లు ఇస్తే సరిపోతుంది. అంతేకాని శూన్య జీఎస్‌టీ రేటుతో పన్ను రాశీదు ఇవ్వాల్సిన అవసరం లేదు.

? 2019 జనవరి 1న మేం ఫ్లాటును బుక్ చేసుకున్నాం. అడ్వాన్స్ కింద కొంత మొత్తాన్ని చెల్లించాం. ఫ్లాటు మొత్తం విలువపై 12 శాతం జీఎస్‌టీ చెల్లించాలని ఒప్పంద పత్రంలో రాసుకున్నాం. ప్రస్తుతం ఫ్లాటు నిర్మాణదశలోనే ఉంది. 2019 ఫిబ్రవరి 5న బ్యాంకు రుణం కూడా మంజూరు అయ్యింది. మరుసటి రోజు రిజిస్ట్రేషన్ చేయించాం. స్వాధీన ధ్రువీకరణ పత్రం కోసం నిర్మాణదారు దరఖాస్తు పెట్టుకున్నాడు. అలాంటప్పుడు ఎంత జీఎస్‌టీ రేటు వర్తిస్తుంది. మా నుంచి 12 శాతం జీఎస్‌టీని నిర్మాణదారు వసూలు చేశాడు. వాస్తవంగా ఇంతే జీఎస్‌టీ రేటు వర్తిస్తుందా? నిర్మాణదారుకు ఎంత ఐటీసీ వచ్చిందో ఎలా తెలుసుకోవాలి? మా నుంచి అధికంగా వసూలు చేసిన పన్నును నిర్మాణదారు నుంచి ఎలా రాబట్టుకోవాలి? తెలియజేయగలరు

- సుదర్శన్

మీరు 2019 మార్చి 31న లేదంటే ఆ లోగా సొంతంగా చెల్లించినా లేదంటే బ్యాంకు రుణం ద్వారా చెల్లించినా 12 శాతం జీఎస్‌టీ వర్తిస్తుంది. అందువల్ల మీ నుంచి నిర్మాణదారు వసూలు చేసిన జీఎస్‌టీ సరైనదే. మీరు చెప్పిన తేదీలను పరిగణనలోకి తీసుకుంటే ఆ సమయంలో పన్ను రేట్లు తగ్గలేదు. నిర్మాణదారుకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లాభంగా రావడం లేదు. అందువల్ల దానిని నిర్మాణదారు తిరిగి మీకు చెల్లించాల్సిన అవసరం లేదు.

ఒకటే పాన్‌పై ఎన్ని లైసెన్సులైనా తీసుకోవచ్చు!

? నిర్మాణదారు 5 శాతం లేదా 12% జీఎస్‌టీ రేట్లలో దేనినైనా ఎంపిక చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని నేను విన్నాను. అయితే నిర్మాణదారు 5 శాతాన్ని ఎంపిక చేసుకున్నామని ప్రభుత్వానికి వెల్లడించి.. కొనుగోలుదార్ల నుంచి 12% వసూలు చేసే అవకాశం ఉంటుంది కదా? ఏ రేటును నిర్మాణదారు ఎంపిక చేసుకున్నారో తెలుసుకునేది ఎలా? ప్రభుత్వానికి ఆయన ఏమైనా డిక్లరేషన్ సమర్పిస్తారా? హెచ్ ఎమ్‌డీఏ లేదా ఇతరత్రా అధికారుల నుంచి దీనిని పొందే వీలుంటుందా? నిర్మాణదారు ఏ రేటును ఎంపిక చేసుకున్నారో దానికి సంబంధించిన దస్త్రాలను అడగొచ్చా

- రమేశ్.ఎస్

స్థిరాస్తి రంగంలోని తాజా నిబంధనల ప్రకారం 5% లేదా 12 శాతం జీఎస్‌టీ రేట్లలో దేనినైనా ఎంపిక చేసుకునే వెసులుబాటు నిర్మాణదారుకు ఉంది. అయితే కొంత మందికేమో 12%, మరికొంత మందికి 5 శాతం లెక్కన జీఎస్‌టీ రేటును వసూలు చేసే అధికారం నిర్మాణదారుకు లేదు. సెంట్రల్ ట్యాక్స్ రేట్ నోటిఫికేషన్ సంఖ్య 03/2019, తేదీ: 29-03-2019 ప్రకారం నిర్మాణదారు అనెగ్జర్-4లో ఇచ్చి పార్మాట్‌లో డిక్లరేషన్‌ను సమర్పించాలి. దీని కాపీని మీరు నిర్మాణదారును అడగొచ్చు. ఒకవేళ ఆయన ఇచ్చేందుకు నిరాకరిస్తే సమాచార హక్కు చట్టం కింద జీఎస్‌టీ అధికారుల నుంచి వివరాలు అడగొచ్చు.

? ఏప్రిల్‌లో మేం ఒక ఫ్లాటు తీసుకున్నాం. 25వ తేదీన రిజిస్ట్రేషన్‌ను చేయించాం. కొత్త జీఎస్‌టీ టారిఫ్‌ల ప్రకారం చెల్లిస్తానని ముందుగానే నిర్మాణదారుకు చెప్పాను. ఫ్లాటు విస్తీర్ణం 990 చదరపు అడుగులు. దీనిపై 5% జీఎస్‌టీ చెల్లించమని నిర్మాణదారు అడుగుతున్నారు. 990 చ.అడుగుల ఫ్లాటుకు ఎంత జీఎస్‌టీ చెల్లించాలి! శాతమా లేదంటే 5 శాతమా

- కె.వి.ఆర్.మూర్తి

990 చదరపు అడుగుల విస్తీర్ణమున్న ఫ్లాటు అందుబాటు గృహ విభాగం కిందకు రాదు. అందువల్లనే మీరు 5 శాతం జీఎస్‌టీనే చెల్లించాల్సి ఉంటుంది. 1 శాతం కాదు. నిర్మాణదారు మిమ్మల్ని 5 శాతం చెల్లించమని అడగడం సరైనదే.

? గ్రానైట్ వ్యాపారం నిమిత్తం కొంత మంది భాగస్వామ్యంతో ఓ సంస్థను ఏర్పాటు చేశాం. జీఎస్‌టీ చట్టం అమల్లోకి వచ్చిన తొలినాళ్లలో ఈ సంస్థ పేరుపై జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ తీసుకున్నాం. అయితే పర్యావరణ అనుమతులు రాకపోవడంతో ఆ సంస్థ కార్యకలాపాలు ప్రారంభించలేదు. భాగస్వాములు మారిపోవడం కూడా ఇందుకు మరో కారణం. దీంతో వ్యాపారాన్ని ఆపివేసి.. జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ రద్దుకు దరఖాస్తు చేసుకున్నాం. ఆ తర్వాత కొన్ని రోజులకు రిజిస్ట్రేషన్ కూడా రద్దయ్యింది. ఇప్పుడు అంతకుముందు భాగస్వాములందరూ కలిసి సంస్థలో మార్పులు చేశారు. సంస్థ పాన్‌పై జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాం. అయితే ఒకటే పాన్‌పై జీఎస్‌టీఐఎన్‌ను కేటాయించడం వీలు కాదంటూ జీఎస్‌టీ అధికారులు మా దరఖాస్తును తిరస్కరించారు. ఇప్పుడు మేం ఏం చేయాలో సలహా ఇవ్వగలరు

- పి.జి.మోహన్ శాస్త్రి, పలమనేరు

జీఎస్‌టీ చట్టంలోని నిబంధనల ప్రకారం.. ఒకటే పాన్‌పై ఎన్నైనా జీఎస్‌టీ రిజిస్ట్రేషన్‌ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అందువల్ల మీ విషయంలో జీఎస్‌టీ అధికారులు వ్యవహరించిన తీరు సరికాదు. రిజిస్ట్రేషన్ తిరస్కరణపై అప్పీలుకు దరఖాస్తు చేయండి లేదా కోర్టును ఆశ్రయించండి. అదే సమయంలో మరోమారు జీఎస్‌టీ లైసెన్సుకు దరఖాస్తు చేసుకోండి. అవసరమైతే ఆ అధికారికి జీఎస్‌టీ చట్టంలోని నిబంధనలను తెలియజేయండి.

మీ సందేహాలు పంపండి

జీఎస్‌టీకి సంబంధించి మీ సందేహాలు మాకు పంపించండి.. మీ సందేహాలు ఎలాంటివైనా సరే అవి క్లుప్తంగాను, సరళంగాను ఉండాలి.. మా చిరునామా
eenadubusinessdesk@gmail.com; businessdesk@eenadu.net

ఇష్టపడి చదివాం.. విజయం సాధించాం

● ఏపీ ఎంసెట్ విజేతల అంతరంగమిది..

వారు స్థిరమైన లక్ష్యాన్ని పెట్టుకుని చిత్తశుద్ధితో శ్రమించారు. విద్యా ప్రయాణంలో మరో అడుగు ముందుకేశారు. తమ, తల్లిదండ్రుల కలల సాఫల్యానికి శ్రమించారు. ఏపీ ఎంసెట్‌లో అగ్రగణ్యులుగా నిలిచారు. ఇంజినీరింగ్ తొలి పది స్థానాల్లో, అగ్రికల్చర్, మెడికల్ విభాగంలో తొలి నాలుగు స్థానాల విజేతలు తమ అంతరంగాలను పంచుకున్నారు. ఇష్టంగా చదువుతూ తాము వేసుకున్న మెట్లను వివరించారు.

–ఈనాడు, న్యూస్‌టుడే బృందం.

సరికొత్త సాఫ్ట్‌వేర్ అవిష్కరిస్తా

కళాశాలలో చక్కటి శిక్షణ ఫలితంగా ర్యాంకును సాధించగలిగా. మా నాన్న ఉదయ్‌కుమార్ ప్రైవేటు కళాశాల లెక్చరర్. అమ్మ శాంతి ప్రియదర్శిని గృహిణి. జేఈఈ మెయిన్స్‌లో 46వ ర్యాంకు వచ్చింది. తెలంగాణ ఎంసెట్ ఫలితాల కోసం నిరీక్షిస్తున్నా. ఫలితాలను బట్టి మంచి కళాశాలను ఎంపిక చేసుకొని ఇంజినీరింగ్ పూర్తి చేస్తా. తరువాత కమ్యూనికేషన్స్ రంగంలో సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను ఆవిష్కరించాలనేది నా లక్ష్యం.

– పి.వేద ప్రణవ్, రెండో ర్యాంకర్, రంగారెడ్డి జిల్లా.

చరవాణి.. టీవీకి దూరం

పరీక్షలంటే నిద్ర పట్టేది కాదు. గంట నిద్రపోతే పది గంటలపాటు చదివేవాణ్ని. శిక్షణ సమయంలో అధ్యాపకులిచ్చేవాటితో పాటు నేనూ ప్రత్యేకంగా ప్రశ్నపత్రాలు తయారు చేసుకున్నా. చిన్నప్పటినుంచి చరవాణి, టీవీలకు దూరంగా ఉన్నా. మూడో తరగతిలో అబాకస్‌లో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం వచ్చినందుకు అమ్మానాన్న సూర్యసుందరలక్ష్మి, విశ్వనాథ్ బహుమతిగా కంప్యూటర్ కొనిచ్చారు. జేఈఈ మెయిన్స్‌లో 44వ ర్యాంకు సాధించా. అడ్వాన్స్‌డ్‌లోనూ మంచి ర్యాంకు వస్తుందనే నమ్మకంతో ఉన్నా. పరిశోధన రంగంలో స్థిరపడతా.

– గొర్తి భానుదత్త, మూడో ర్యాంకరు, భీమవరం.

కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చేస్తా

మాది విజయవాడ. నాన్న మనోహర్‌ప్రసాద్ హోమియో వైద్యుడు. అమ్మ మణి గృహిణి. జేఈఈ మెయిన్స్‌లో 33వ ర్యాంకు వచ్చింది. ఇప్పుడు ఏపీ ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకు రావడం ఆనందంగా ఉంది. 146 మార్కులు వచ్చాయి. కంబైన్డ్ స్కోర్ 93పైన ఉంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల కోసం నిరీక్షిస్తున్నా. ఐఐటీ ముంబయి లేదా దిల్లీలో కంప్యూటర్ సైన్స్ చేస్తా.

– డి.చంద్రశేఖర ఎస్ఎస్ హేతహవ్య, 4వ ర్యాంకరు, రంగారెడ్డి జిల్లా

ఐపీఎస్‌గా సేవలందిస్తా

లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదివితే ర్యాంకును సులభంగా పొందవచ్చు. అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా వినటంతోపాటు రోజుకు పది గంటలు చదువుకునేవాణ్ని. కష్టపడకుండా ఇష్టంతో చదవాలి. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మన గురి ఎప్పుడూ లక్ష్యంపైనే ఉండాలి. మా అమ్మానాన్నలు గీతాకుమారి, ఉమామహేశ్వరగుప్తలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రథమ ర్యాంకు సాధించా. ఐఏఎస్‌గా నిరుపేదలకు సేవ చేయాలన్నదే నా జీవితాశయం.

– కురిశేటి రవిశ్రీతేజ, ప్రథమ ర్యాంకర్, తాడేపల్లిగూడెం

తల్లిదండ్రులతో రవిశ్రీతేజ

బీఈఈ లోనూ అదే ర్యాంకు

మాది నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట మండలం నర్సాపురం. నాన్న సురేష్‌నాయుడు ఫిషరీస్ వ్యవసాయం చేస్తుంటారు. అమ్మ అమరావతి గృహిణి. జేఈఈ మెయిన్స్‌లోనూ ఐదో ర్యాంకు వచ్చింది. బీఈఈ పిలానీలో 450కి 442 మార్కులు వచ్చాయి.

–బత్తిపాటి కార్తికేయ, 5వ ర్యాంకర్

ఐఐటీ బాంబేలో చదవాలని..

ఐఐటీలో కంప్యూటర్ సైన్సు బ్రాంచి చదవడమే నా లక్ష్యం. ఐఐటీ బాంబేలో చదవాలని అనుకుంటున్నాను. జేఈఈ మెయిన్‌లో 186వ ర్యాంకు వచ్చింది. అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకు మెరుగుపడుతుందని అనుకుంటున్నాను. ఎంసెట్‌లో కంబైన్డ్ స్కోరు 92.1881 వచ్చింది. మాది బిహార్‌లోని మాధేపురా అయినా... ఇక్కడి కొచ్చి చదువుకున్నా.

–రిషిప్రధ్, బిహార్, ఏపీ ఎంసెట్, ఆరో ర్యాంకు

కష్టం ఫలించింది



ఇంటర్‌లో చేరినప్పటి నుంచి ఎంసెట్‌కు ప్రత్యేకంగా సిద్ధమయ్యా. ఓవైపు చదువుతూ మరోవైపు ముఖ్యమైన అంశాలపై నోట్సు రాసుకునేవాణ్ని. ఇది ఎంతో ఉపకరించింది. అధ్యాపకులు, సీనియర్ల సలహాలు ఉపయోగపడ్డాయి. నా తల్లిదండ్రులు లక్ష్మీప్రియ, సత్యనారాయణ ప్రోత్సహించారు. మా స్వస్థలం పోలూరు మండలం కవిటం గ్రామం. తణుకులో ఉంటున్నాం. నా కష్టం ఫలించింది. ముంబయి ఐఐటీలో సీటు సంపాదిస్తా.

–వెంకటకృష్ణసూర్యలిఖిత్, ఏడో ర్యాంకర్, తణుకు.

సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉన్నతోద్యోగం సాధిస్తా

మాది ఆనంతపురం జిల్లా హిందూపురం. నాన్న కృష్ణమోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. అమ్మ సుమతి అగ్రికల్చర్ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్. జేఈఈ మెయిన్స్‌లో 72వ ర్యాంకు వచ్చింది. నేను నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌కు ఎంపికై ముంబయి క్యాంప్‌లో ఉన్నా. ఐఐటీలో కంప్యూటర్ ఇంజినీరింగ్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉన్నతోద్యోగం చేయాలని ఉంది.

–అప్పికొండ అభిజిత్‌రెడ్డి, 8వ ర్యాంకరు.

మా నాన్నే స్ఫూర్తి

మా నాన్న విశాఖ నగర పోలీస్ కమిషనర్ మహేష్‌చంద్ర లడ్డా స్ఫూర్తితో నేను కూడా సివిల్స్ రాయాలని నిర్ణయించుకున్నా. ఐఏఎస్ గానీ, ఐపీఎస్ గానీ సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నా. హైదరాబాదులో పదో తరగతి చదివాను. చదువుతో పాటు టెన్నిస్‌లోనూ రాణించి అనేక పతకాలను గెలుచుకున్నా. నా చదువు కోసం మా అమ్మ సునీతా లడ్డా కూడా హైదరాబాదులోనే ఉంటున్నారు. జేఈఈ అడ్వాన్స్ రాశా. అందులోనూ మంచి ర్యాంకు వస్తుందని ఆశిస్తున్నా. దాని ఆధారంగా ఐఐటీలో ఇంజినీరింగ్ చేస్తా. పోటీ పరీక్షల విషయంలో అమ్మ నాన్నా ఇద్దరూ నన్ను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు.

–అర్యన్ లడ్డా, 9వ ర్యాంకు, ఏపీ ఎంసెట్

ఐఐటీయన్ కావడమే లక్ష్యం



ఏపీ ఎంసెట్‌లో 141.17 మార్కులు సాధించా. ప్రణాళికాబద్ధంగా చదవడం, పాఠ్యాంశాలను ఆకళింపు చేసుకోవడం, పునశ్చరణ, కీలక అంశాల్లో విశ్లేషణ నా విజయానికి దోహదం చేశాయి. తల్లిదండ్రులు భవానీ, సునీల్‌వర్మ, గురువులు అందించిన ప్రోత్సాహం ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. జేఈఈ మెయిన్స్‌లో 466వ ర్యాంకు సాధించా. ఐఐటీయన్‌ను కావడమే లక్ష్యం.

– హేమ వెంకట్ అభినవ్, 10వ ర్యాంకరు, కొత్తగూడెం (తెలంగాణ)

అగ్రికల్చర్, మెడికల్ ర్యాంకర్ల మనోగతం

న్యూరోసర్జన్‌గా సేవలందించాలనేది నా లక్ష్యం.

ఏపీ ఎంసెట్‌లో 154 మార్కులు వచ్చాయి. 97.23 కంబైన్డ్ స్కోరు సాధించా. ఎంసెట్‌తో పాటు నీట్ రాశా. నీట్‌లో ర్యాంకు సాధించి డాక్టర్ కావాలన్నదే నా ఆశయం. మా నాన్న సంతోష్‌కుమార్ ఎల్ఐసీలో అధికారి. అమ్మ ప్రశాంతి ప్రైవేటు డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. అమ్మానాన్న, అక్క నాగశ్రుతి ప్రోత్సాహంతో ర్యాంకు సాధించా.

–ఎస్.సాయిస్వాతి, 1వ ర్యాంకు, తిరుపతి

నాన్న కల నెరవేరుస్తా

మెడికల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకు రావడం సంతోషంగా ఉంది. నాన్న సూర్యభాస్కర రావు రైల్వేలో ఉద్యోగి. నన్ను డాక్టర్‌ను చేయాలన్నది ఆయన కల. కార్డియాలజిస్టుగా పేరు తెచ్చుకోవాలి. గ్రామీణ ప్రజలకు వారానికోరోజు ఉచిత వైద్య సేవలందిస్తా. రోజుకు 16 గంటలపైనే కష్టపడ్డా.

–కిరణ్‌కుమార్‌రెడ్డి, 2వ ర్యాంకర్, రాజమహేంద్రవరం

పేదలకు ఉచిత వైద్యం అందిస్తా

నీట్‌లోనూ మంచి ర్యాంకు తెచ్చుకుని ఎయిమ్స్‌లో సీటు సాధించాలన్న పట్టుదలతో ఉన్నా. నాన్న రామారావు, అమ్మ సీతామహాలక్ష్మి, మా అధ్యాపకులు నా విజయానికి సహకరించారు. పది, ఇంటర్మీడియట్‌లో పదికి పది జీపీఏ సాధించా. 14 ఏళ్ల వయసులో చిన్నపాటి ఆరోగ్య సమస్య కారణంగా వైద్యులతో ఎక్కువసేపు గడపాల్సి వచ్చింది. అప్పుడే వైద్య వృత్తి ఎంత గౌరవప్రదమైందనేది తెలిసింది. గుండె జబ్బులున్న గ్రామీణ పేదలకు ఉచిత వైద్యం అందించాలన్నది నా లక్ష్యం.

–సాయిప్రవీణ్ గుప్తా, 3వ ర్యాంకర్, కాకినాడ, తూ.గో. జిల్లా

పేదలకు సేవచేస్తా

నీట్‌లోనూ ఉత్తమ ర్యాంకు సాధించి వైద్యురాలినవుతా. తెలంగాణ ఎంసెట్, ఎయిమ్స్, నీట్ పరీక్షలను కూడా రాశా. వైద్య వృత్తి చేపట్టి పేదలకు సేవ చేయడమే నా జీవిత లక్ష్యం. మా నాన్న వేణుప్రకాశ్‌రావు ఎల్ఐసీలో అధికారి. ఏపీ ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకు రావడం ఆనందంగా ఉంది. 148.1764 మార్కులను సాధించా. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే లక్ష్య సాధన సులువే.

–తిప్పరాజు హసిత, 4వ ర్యాంకర్, హైదరాబాద్

ఎంసెట్ ర్యాంకర్లు వీరే!

ఈనాడు, అమరావతి: పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కురిశెటి రవిశ్రీతేజ ఇంజినీరింగ్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథముడిగా నిలిచాడు. ఈ విభాగంలో మొదటి 10 ర్యాంకుల్లో అందరూ అబ్బాయిలే ఉండడం విశేషం. వ్యవసాయ-ఫార్మసీ విభాగంలో చిత్తూరుకు చెందిన సుంకర సాయిస్వాతి మొదటి ర్యాంకు దక్కించుకున్నారు. ఏపీఎంసెట్ పరీక్ష మొత్తం 160 మార్కులకు నిర్వహించారు. 40 మార్కులు కనీస అర్హతగా ఉంది. ర్యాంకుల కేటాయింపునకు ఎంసెట్ మార్కులకు 75%, ఇంటర్ మార్కులకు 25% వెయిటేజీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి అర్హత మార్కులు లేవు.

ఇంజినీరింగ్‌లో మొదటి పది ర్యాంకర్లు

పేరు	ఎంసెట్ మార్కులు	సంయుక్త స్కోర్	జిల్లా
కురిశెటి రవిశ్రీతేజ	155.1295	97.5086	పశ్చిమగోదావరి
పి.వేద ప్రణవ్	150.5321	95.5619	రంగారెడ్డి(తెలంగాణ)
గొర్తి భానుదత్త	148.1187	94.1806	పశ్చిమగోదావరి
డి.చంద్రశేఖర్ ఎస్ఎస్ హేతహవ్య	146.0302	93.3683	రంగారెడ్డి(తెలంగాణ)
బత్తిపాటి కార్తికేయ	145.6113	93.0886	రంగారెడ్డి(తెలంగాణ)
రిషి షధప్	144.3125	92.1881	మాధేపురా(బీహార్)
గంపర్తి వెంకట కృష్ణసూర్య లిఖిత్	144.3126	91.9799	పశ్చిమగోదావరి
అప్పకొండ అభిజిత్‌రెడ్డి	143.4256	91.8558	రంగారెడ్డి(తెలంగాణ)
అర్యన్ లడ్డా	140.6021	90.8656	రంగారెడ్డి(తెలంగాణ)
అల్లంపల్లి హేమ వెంకట అభినవ్	141.1781	90.7606	కొత్తగూడెం(తెలంగాణ)

వ్యవసాయ-ఫార్మసీ విభాగంలో ...

సుంకర సాయిస్వాతి	154.6270	97.2314	చిత్తూరు
దాసరి కిరణ్‌కుమార్‌రెడ్డి	148.6894	94.4065	తూర్పుగోదావరి
అత్తం సాయిప్రవీణ్ గుప్తా	148.1935	94.3407	తూర్పుగోదావరి
తిప్పరాజు హసిత	148.1764	94.2910	హైదరాబాద్(తెలంగాణ)
జి.మాధురిరెడ్డి	146.1387	93.3359	రంగారెడ్డి(తెలంగాణ)
గోగంటి కృష్ణవంశీ	146.1979	93.1553	నెల్లూరు
కంచిజయశ్రీ వైష్ణవి వర్మ	145.5612	93.1485	కర్నూలు
డి.సుబిక్ష	144.2653	92.6243	తూర్పుగోదావరి
కొర్రెపాటి హరిప్రసాద్	144.4406	92.5816	గుంటూరు
ఎంపటి కుశ్వంత్	144.3841	92.5134	భూపాలపల్లి(తెలంగాణ)

ధ్రువపత్రాల సమర్పణకు త్వరలో ప్రకటన

ఈనాడు, అమరావతి: ఎంసెట్‌లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలను ఆంధ్ర వర్సిటీ స్థానికులుగా పరిగణిస్తారు. నెల్లూరుతోపాటు రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలను శ్రీవేంకటేశ్వర వర్సిటీ పరిధిలో స్థానికులుగా తీసుకుంటారు. తెలంగాణ మొత్తాన్ని ఉస్మానియా వర్సిటీ కింద పరిగణిస్తారు. తెలంగాణ నుంచి ఏపీకి వచ్చి, స్థానికత ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నవారు పత్రాలను ప్రవేశాల నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం సమర్పించాల్సి ఉంటుంది. స్థానికత ఆధారంగానే కౌన్సెలింగ్ సమయంలో సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి, పరీక్ష రాసిన వారిని స్థానికేతరులుగా పరిగణిస్తారు.

స్థానిక ప్రాంతం	ఇంజినీరింగ్-ఫార్మసీ	అర్హత	వ్యవసాయం	అర్హత
ఆంధ్ర వర్సిటీ	1,07,046	79,056	40,037	33,430
ఉస్మానియా	23,937	20,224	11,413	10,251
శ్రీవేంకటేశ్వర	52,307	36,998	29,416	23,949
స్థానికేతరులు	2,421	1,882	1,050	882
మొత్తం	1,85,711	1,38,160	81,916	68,512

ఎంసెట్‌తో ఈ కోర్సుల్లో ప్రవేశాలు

ఈనాడు, అమరావతి: ఎంసెట్ రాసి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బీటెక్ ఇంజినీరింగ్, బయోటెక్నాలజీ, డెయిరీ టెక్నాలజీ, వ్యవసాయ ఇంజినీరింగ్, ఫుడ్ సైన్సు, టెక్నాలజీ, బీ ఫార్మసీ, ఫార్మా-డీ కోర్సుల్లో ఇంజినీరింగ్ పరీక్ష ద్వారా ప్రవేశం కల్పిస్తారు. బీ ఫార్మసీ, ఫార్మా-డీ కోర్సులు, బీఎస్సీ ఉద్యాన, అగ్రికల్చర్, బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ, మత్స్య, పారా మెడికల్ కోర్సులలో వ్యవసాయ-ఫార్మసీ పరీక్ష ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

మెరిసిన గురుకుల విద్యార్థులు

ఈనాడు డిజిటల్– అమరావతి: ఎంసెట్ ఫలితాల్లో సాంఘిక సంక్షేమ గురుకులాల సొసైటీ విద్యార్థులు మెరిశారు. మెడికల్ విభాగంలో పి.తిరుమలేష్ నాయక్ 1,728, ఎం.పవనసత్య 2,100, ఇంజినీరింగ్ విభాగంలో బి.రఘుబాబు 6,936వ ర్యాంకులు సాధించినట్లు సాంఘిక సంక్షేమ గురుకులాల సొసైటీ కార్యదర్శి కల్పల రాములు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసారి ఎంసెట్‌కు 2,527 మంది విద్యార్థులు హాజరవగా, 2,267 మంది అర్హత సాధించినట్లు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి ఫలితాలే సొసైటీకి అత్యుత్తమమని వివరించారు.

విజ్ఞాన్ మెరుపు

ఈనాడు, హైదరాబాద్! ఆంధ్రప్రదేశ్ ఎంసెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తాచాటారని విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సమన్వయకర్త జి.కూర్మనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలకు చెందిన 10శాతం మంది విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు 264, 430, 517, 523వ ర్యాంకులు సొంతం చేసుకున్నారని వివరించారు. జూనియర్ మహిళా కళాశాలకు చెందిన విద్యార్థులు 983, 1543వ ర్యాంకులు సాధించారని వెల్లడించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు.

శశి ఆధిక్యత

ఈనాడు, హైదరాబాద్: ఏపీ ఎంసెట్ ఫలితాల్లో శశి విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో కె.సి.హెచ్. నాగసాయి 146, కె.మురళీసాయి 151వ ర్యాంకులు సాధించగా 500లోపు 19, వెయ్యిలోపు 49 ర్యాంకులు వచ్చాయని వెల్లడించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఎ.హర్షిత 61, పి.సత్యానందన్ 64, కె.భావన 73వ ర్యాంకులు సొంతం చేసుకోగా వెయ్యిలోపు 57 ర్యాంకులు వచ్చాయని వివరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీ సుప్రియ అభినందించారు.

శ్రీచైతన్య ఆధిపత్యం

ఈనాడు, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ఎంసెట్ ఫలితాల్లో శ్రీచైతన్య చరిత్ర సృష్టించిందని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ డా.బీఎస్ రావు, అకడమిక్ డైరెక్టర్ సుమ్మ ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో 1వ ర్యాంకుతో పాటు 2, 3, 4, 4, 5, 7, 8, 9, 10, 10వంటి ర్యాంకులతో శ్రీచైతన్య విద్యార్థులు తిరుగులేని ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ఇంజినీరింగ్‌లో తొలి పదింటిలోపు 9 ర్యాంకులు, వందలోపు 75, ఐదు వందలలోపు 281, వెయ్యిలోపు 475 ర్యాంకులు సొంతం చేసుకున్నారని వివరించారు. మెడికల్‌లో తొలి వందలోపు 57 ర్యాంకులు, 500లోపు 265, వెయ్యిలోపు 468 ర్యాంకులు కైవసం చేసుకున్నారని తెలిపారు.

నారాయణ జైత్రయాత్ర

ఏపీ ఎంసెట్ ఫలితాల్లో నారాయణ జైత్రయాత్ర కొనసాగిందని ఆ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పి.సింధూర నారాయణ, డైరెక్టర్ పి.శరణి నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. తొలి పది ర్యాంకుల్లో 1, 2, 4, 5, 5, 6, 6, 7, 8, 9 వంటి అత్యుత్తమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించిందని పేర్కొన్నారు. తమ విద్యార్థులు వందలోపు 71 ర్యాంకులు, వెయ్యిలోపు 522 ర్యాంకులు సాధించి సంస్థ విజయప్రస్థానాన్ని కొనసాగించారని వివరించారు. గత సంవత్సరంతో పోల్చితే ప్రతి విభాగంలోనూ ర్యాంకుల పరంపర కొనసాగిందని హర్షం వ్యక్తంచేశారు.

తిరుమల విజయకేతనం

రాజమహేంద్రవరంలోని తిరుమల జూనియర్ కళాశాల విద్యార్థులు ఏపీ ఎంసెట్ ఫలితాల్లో సత్తాచాటారని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు ఓ ప్రకటనలో వెల్లడించారు. అగ్రికల్చరల్ విభాగంలో 3, 35, 102, 124, 168, 208, 225, 245, 265, 272, 281 వంటి ర్యాంకులతో పాటు వెయ్యిలోపు మొత్తం 44 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో 16, 91, 110, 117, 126, 148, 154, 168, 180, 207, 219, 225, 229, 233, 235, 239, 265, 267, 269 వంటి ర్యాంకులతో పాటు వెయ్యిలోపు 60 ర్యాంకులు సొంతం చేసుకున్నారని వివరించారు.

శ్రీ విశ్వశాంతి ప్రభంజనం

ఉయ్యూరు శ్రీ విశ్వశాంతి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంసెట్‌లో ప్రతిభ కనబరిచారని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు, డైరెక్టర్ మాదల సూర్యశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 124 మంది ఎంపీసీ విద్యార్థులో 78 మంది, బైపీసీ విద్యార్థుల్లో 53 మందిలో నలభై ఏడుగురు ఇంజినీరింగ్, ఫార్మసీ, వెటర్నరీ, అగ్రికల్చరల్ కోర్సుల్లో ప్రవేశానికి ర్యాంకులు సాధించారని వివరించారు. 719, 1061, 1737, 1801, 2738, 2823, 2901, 3504, 3850 తదితర ర్యాంకులతో సత్తాచాటారని పేర్కొన్నారు.

ఆదిత్య జయకేతనం

ఏపీ ఎంసెట్ ఫలితాల్లో ఆదిత్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో ఆధిక్యతను చాటారని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. మెడిసిన్ విభాగంలో డి.సుబిక్ష 8వ ర్యాంకుతో సత్తాచాటిందని తెలిపారు. దీంతో పాటు17, 248, 303, 363, 438, 509, 576, 590, 609 వంటి ర్యాంకులు ఆదిత్య విద్యార్థులు సొంతం చేసుకున్నారని వివరించారు. ఇంజినీరింగ్ విభాగంలో డీఎస్ రోహిత్ 40వ ర్యాంకు సాధించాడని పేర్కొన్నారు. ఇంకా 44, 48, 56, 81, 107, 218, 319, 368, 454, 495 తదితర ర్యాంకులతో ఆదిత్య విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని ఆనందం వ్యక్తంచేశారు.

ఎన్ఆర్ఐ విజయం

ఎంసెట్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ అకాడమీ విజయకేతనం ఎగురవేసిందని ఆ విద్యాసంస్థల సెక్రటరీ, కరెస్పాండెంట్ ఆలపాటి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ కొండ్రగుంట బుచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వెయ్యిలోపు 11 ర్యాంకులు, రెండువేలలోపు 39 ర్యాంకులు, మూడువేలలోపు 76 ర్యాంకులు, నాలుగు వేలలోపు 118 ర్యాంకులు ఎన్ఆర్ఐ అకాడమీ విద్యార్థులు సాధించారని వివరించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అంకితభావంతో పనిచేసిన అధ్యాపకులను అభినందనలు తెలిపారు.

భాష్యం సత్తా

ఏపీ ఎంసెట్-2019 ఫలితాల్లో భాష్యం విద్యార్థులు సత్తా చాటారని ఆ విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, సీతఆర్ భాష్యం హనుమంతరావు ఓ ప్రకటనలో తెలిపారు. బైపీసీ విభాగంలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు 9, 26, 32, 43, 53, 65, 70, 71, 89, 95వ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విభాగంలో భాష్యం ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యార్థులు 66, 67, 79 ర్యాంకులు సాధించారని తెలిపారు. మొత్తంగా 100లోపు 13 రాష్ట్ర ర్యాంకులు సొంతం చేసుకున్నారని వివరించారు.

డా.కేకేఆర్ గౌతమ్ సంచలనం

ఎంసెట్ ఫలితాల్లో డా.కేకేఆర్ గౌతమ్ స్కూల్స్ పూర్వ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ డా.కేకేశ్వరరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంజినీరింగ్ విభాగంలో 3, 7, 10వ ర్యాంకులను సాధించి చరిత్ర సృష్టించారని తెలిపారు. అలాగే 23, 26, 31, 32, 45, 46, 49, 51, 52, 58, 61, 63, 65, 77, 93, 95వంటి ర్యాంకులు సొంతం చేసుకున్నారని వివరించారు. తాము అందించిన అత్యుత్తమ శిక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని డైరెక్టర్ అవినాష్ పేర్కొన్నారు. ర్యాంకర్లకు, అధ్యాపకులకు డైరెక్టర్ శ్రీజ అభినందనలు తెలిపారు.

విధులకు వైద్యుల డుమ్మా!

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో కొందరు వైద్యులు అనధికారికంగా సెలవులు పెట్టి విధులకు దూరంగా ఉంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగం ఎక్కడికి పోదనే ఉద్దేశంతో సొంత ప్రాక్టీస్ చేసుకుంటున్నారు. విధులకు దూరంగా ఉన్న వారిని సర్వీసు నుంచి తప్పించాలంటే అవలంబించాల్సిన విధివిధానాలు ఎక్కువగా ఉండటాన్ని వీరు అవకాశంగా తీసుకుంటున్నారు. అధికారికంగా ఈ ఉద్యోగాలు భర్తీ అయినట్లు ఉంటున్నందున మళ్లీ భర్తీ చేయడానికి వీల్లేని పరిస్థితులు నెలకొంటున్నాయి.

నోటీసులు జారీ చేస్తున్నా...

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో కనీసం 50 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు గత కొన్నేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్నారు. కృష్ణా, గుంటూరు, అనంతపురం జిల్లాల్లో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. చిత్తూరు జిల్లా మదనపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ఐదుగురు విధులకు హాజరుకావడం లేదు. గుంటూరు జిల్లా బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రిలో ఇలా నలుగురున్నారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ ప్రాంతీయ ఆసుపత్రిలో ముగ్గురు వైద్యులు విధులకు డుమ్మా కొడుతున్నారు. దీనిపై వైద్య విధాన పరిషత్తు వివరణ కోరుతున్నా వైద్యులు స్పందించడంలేదు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఛార్జి మెమోలను జారీ చేసినప్పటికీ వీరు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. తాజాగా వైద్య విధాన పరిషత్తు కార్యాలయానికి వచ్చి వివరణ ఇవ్వాలని కమిషనరు పి.దుర్గాప్రసాదరావు నోటీసులు జారీచేశారు. గత నెల చివర్లో వీటిని జారీచేస్తే ఇప్పటివరకూ ఇద్దరు, ముగ్గురు మాత్రమే కార్యాలయానికి రావడం గమనార్హం. మిగిలిన వారి నుంచి ఉలుకూపలుకూలేదు.

2003 నుంచి....

కొందరు 2003 నుంచి కూడా విధులకు దూరంగా ఉంటుండటం గమనార్హం. వీరు సర్వీసులో ఉంటూ విధులకు దూరంగా ఉంటున్నందున మరొకరిని నియమించేందుకు అవరోధాలు ఏర్పడుతున్నాయి. సొంత ప్రాక్టీస్, వ్యక్తిగత కారణాలు, నిబంధనల్లో ఉన్న లొసుగులను ఆధారంగా చేసుకుని వీరు విధులకు దూరంగా ఉంటున్నారు.

సర్వీసు కోటాలో వీజీ

ఈ శతాబ్దం ఆసియాదే!

19వ శతాబ్దంలో ఐరోపా హవా నడిచింది. 20వ శతాబ్దంలో అమెరికా పైచేయి సాధించింది. 21వ శతాబ్దం మాత్రం ఆసియాదే!

- పరస్పర సంధానతతో ఆసియాలో మరింత వృద్ధి
- అందుకు 'బీఆర్ఐ' ప్రాజెక్టు బాటలు
- అది 'డ్రాగన్' పెత్తనం పెంచేది కాదు
- బహుళ ధ్రువ ప్రపంచంలో కీలకం కానున్న భారత్
- వాణిజ్య యుద్ధం అమెరికాకే నష్టం
- చైనాపై పెద్ద ప్రభావం ఉండబోదు

ప్రముఖ అంతర్జాతీయ వ్యూహకర్త పరాగ్ ఖన్నాతో ప్రత్యేక ముఖాముఖీ

భారత్, చైనాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కన్నెర్ర చేస్తున్నారు. భారత్‌ను తరచూ బెదిరిస్తున్న ఆయన చైనాతో అయితే ఏడాదిగా ఏకంగా వాణిజ్య యుద్ధమే ఆరంభించారు. దీంతో రెండు దేశాలూ పోటాపోటీగా పరస్పరం సుంకాలు విధించుకుంటున్నాయి. చైనాతో మొదలుపెట్టిన ఈ వాణిజ్య యుద్ధం వల్ల నష్టం అమెరికాకే ఎక్కువనీ, వీటి ప్రభావం చైనాపై పెద్దగా ఉండబోదని అంతర్జాతీయ భౌగోళిక-రాజకీయ వ్యూహకర్త పరాగ్ ఖన్నా చెబుతున్నారు. అంతేకాదు.. అమెరికాను దీటుగా ఎదుర్కొంటూ.. ప్రపంచ వాణిజ్యంలోనూ, భౌగోళిక-రాజకీయ సమీకరణాల్లోనూ ఆసియా పైచేయి సాధించే రోజు ఎంతో దూరంలో లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా చైనా చేపట్టిన 'బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ)' ప్రాజెక్టు వల్ల ఆసియా దేశాల మధ్య అనుసంధానత పెరిగి.. వాణిజ్యపరంగా, ఆర్థికంగా అనూహ్య పురోగతితో ఇవి ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరతాయని విశ్లేషిస్తున్నారు. ఆయన 'ఈనాడు డిజిటల్' ప్రతినిధి **సత్యపాల్ మేనన్**కు ఇచ్చిన ప్రత్యేక ముఖాముఖీ...



పరాగ్ ఖన్నా..

ప్రఖ్యాత 'లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో చదువుకున్నారు. 'ఫ్యూచర్ ఈజ్ ఏషియన్' అనే పుస్తకంతో పాటు పలు రచనలు చేశారు. చాలా దేశాలకు, సంస్థలకు అంతర్జాతీయ సలహాదారుగా వ్యవహరిస్తున్నారు.

చైనా తెస్తున్న 'బీఆర్ఐ' ప్రాజెక్టు.. అంతర్జాతీయంగా ఆసియా ఆధిపత్యానికి నాంది పలుకుతుందని మీ పుస్తకంలో విశ్లేషించారు, దీనికి ప్రాతిపదిక ఏమిటి?

అవును, 'బీఆర్ఐ' ఒక ఒక మైలురాయి కాబోతోంది. ఎందుకంటే ఇది ఆసియా దేశాలన్నీ కలిసి, ఒక సమిష్టి శక్తిగా సత్తా చాటేందుకు దోహదం చేసే బృహత్తర ప్రాజెక్టు. నిజానికి దశాబ్ద కాలంగా ఆసియా దేశాల మధ్య వాణిజ్య బంధాలు ముందెన్నడూ లేనంతగా బలపడుతున్నాయి. ఇప్పుడీ దేశాలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలతో కంటే తమలో తామే ఎక్కువగా వాణిజ్యాన్ని నెరపుతున్నాయి. దీనికి దారి తీసిన పరిణామాలు చాలా ఆసక్తికరం. 1990ల నుంచీ వర్ధమాన దేశాల్లో నిత్యావసరాల డిమాండ్‌కు తగినట్లు సరఫరా లేకపోవటం (కమోడిటీస్ సూపర్‌సైకిల్).. పశ్చిమాసియాని దక్షిణ, తూర్పు ఆసియాలకు మరింత చేరువ చేసింది. ఒకవైపు సిల్క్ రోడ్ల పునరుద్ధరణ జరుగుతోంది. దీనికి ఇప్పుడు వాణిజ్య సరళీకరణ, ఈ 'బీఆర్ఐ' ప్రాజెక్టు కూడా తోడవుతుండటం వల్ల ఆసియా సంఘటితంగా, ఒక ప్రబల శక్తిగా ఎదిగేందుకు పునాదులు పడుతున్నాయి. నిజానికి వలస పాలన, ప్రచ్ఛన్న యుద్ధాల కారణంగా దాదాపు 500 ఏళ్ల పాటు ఆసియా తన పూర్తి సామర్థ్యాన్ని చాటలేకపోయింది. ఇప్పుడు ఆసియావాసులంతా కలసి వస్తున్నారు. చమురు, సహజవాయువు, ఖనిజాలు, ఆహారం, సాంకేతిక, కార్మిక శక్తి, వస్తుసేవలు వంటి రంగాల్లో ఇచ్చిపుచ్చుకునే ధోరణి పెరుగుతోంది. ఫలితంగా ఆసియా తన సామర్థ్యాన్ని మించి పనితీరును ప్రదర్శిస్తోంది. వీరిని మరింత ఎక్కువగా సంధానించేలా బీఆర్ఐ ఆవిష్కృతమవుతుంది. అంతా అనుకుంటున్నట్లుగా ఇది కేవలం చైనాకే పరిమితమైనదేం కాదు. అయితే చాలావరకూ చైనా ప్రాబల్యం ఆసియాతో అనుసంధానంపైనే ఆధారపడి ఉంటుంది.

> చైనా ఒక అప్రతిహత శక్తి అన్న భావన ఉన్న మాట వాస్తవమే అయినా.. సుదీర్ఘ ఆసియా వ్యవస్థలో ఏదో ఒక్క దేశమే వలుకుబడి పెంచుకోవటమనేది ఎప్పటికీ కుదరదని అర్థమవుతుంది.

మీరు చెబుతున్నట్లు 'ఆసియా ఆధిపత్యం' వాస్తవ రూపం దాలిస్తే దానిలో భారత స్థానం ఎలా ఉంటుందంటారు?

ఆసియా వ్యవస్థకు భారత్ ఇప్పటికే ఒక మూలస్తంభంగా ఎదిగింది. గతంలోనూ భారత్‌ను పరిగణనలోకి తీసుకునేవారు కానీ ప్రముఖ స్థానం ఉండేది కాదు. బ్రెగ్జిట్ అనంతర ఆర్థిక వ్యూహంలో బ్రిటన్‌కు భారత్ చాలా కీలకం. చతుర్భుజ (క్వాడ్)లో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లతో కలసి భారత్ కూడా ఒక కీలక కేంద్రంగా ఉంది. చైనా ఎదుగుదలపై ప్రతివ్యూహాలను సమన్వయం చేసేందుకు ఈ కూటమి ఒక కీలక వేదికగా ఎదిగింది. నిజానికి ప్రపంచ వేదిక మీద తన పాత్ర ఎలా ఉండాలన్న దానిపై భారత్‌కు స్పష్టత లేదు. అయినా భారత్‌కు అనుకూలంగా పరిస్థితులు రూపుదిద్దుకుంటున్నాయి. చైనాలోని సంక్లిష్ట ఆర్థిక విధానం, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం వంటి అంశాల్లో చిక్కుకుపోయే పరిస్థితిని తప్పించుకోవడానికి చైనా నుంచి బయటపడే మార్గాలను అనేక కంపెనీలు అన్వేషిస్తున్నాయి. అలాగే చైనా 'బీఆర్ఐ' ప్రణాళికపైనా అనేక దేశాలకు అనుమానాలున్నాయి. ఈ నయా సిల్క్ రోడ్లు కేవలం చైనాకు మాత్రమే అనుసంధానమయ్యేలా కాకుండా భారత్‌కూ పాత్ర ఉండేలా నడవాలను ఏర్పరిచేలా చూడాలని భావిస్తున్నాయి. చైనా ఒక అప్రతిహత శక్తి అన్న భావన ఉన్న మాట వాస్తవమే అయినా.. అదే సమయంలో భారత్‌లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం చూస్తే.. సువిశాల ఆసియా వ్యవస్థలో ఏదో ఒక్క దేశమే వలుకుబడి పెంచుకునేలా కాకుండా ఈ ఖండానికే ప్రత్యేకమైన బహుళధ్రువ స్వభావం ఎప్పటికీ మారదని అర్థమవుతుంది. మనం భౌగోళిక-రాజకీయ పరిణామాల్లో వస్తున్న ఈ ప్రబల మార్పులను విస్మరించకుండా.. వీటిని భారత్‌కు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు కొనసాగించాలి.

> చైనా చేపట్టిన బీఆర్ఐ వంటి ప్రాజెక్టులు కీలక మౌలిక వసతుల స్థాపనకు ప్రేరకంగానే ఉంటాయిగానీ చైనా పెత్తనం చెలాయించేందుకు కాదు.

చైనా వాణిజ్య విధానాలు, రక్షణాత్మక పద్ధతుల వల్ల ఆ దేశంతో ఇప్పటికే భారత్, ఇతర ఆసియా దేశాల వాణిజ్య సంబంధాలు అసమతౌల్యంగా తయారయ్యాయి కదా?

ద. కొరియా వంటి కొద్ది దేశాలే చైనాతో మిగులు వర్తకం ఉందిగానీ చాలా దేశాలకు లోటే ఉంది. అమెరికాతో జరిగే వాణిజ్యంతో పోలిస్తే చైనాకు ఆసియాలోని దాని పొరుగు దేశాలతో వర్తకం సమతులంగానే ఉంటోంది. చైనాతో భారత్‌కు కూడా వాణిజ్య లోటే ఉంది. కాబట్టి భారత్ తన ఉత్పాదకతను పెంచి, చైనాకు ఎగుమతులను పెంచాలి. 'ఆసియాన్' దేశాలు కుదుర్చుకున్న 'ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య' (ఆర్‌సీఈపీ) వాణిజ్య ఒప్పందం వల్ల భారత కంపెనీలు చైనాలోకి మరింతగా చొచ్చుకెళ్లే అవకాశం దొరుకుతుంది.

చైనా ఒక అప్రతిహత శక్తి అన్న భావన ఉన్న మాట వాస్తవమే అయినా.. సువిశాల ఆసియా వ్యవస్థలో ఏదో ఒక్క దేశమే వలుకుబడి పెంచుకోవటమనేది ఎప్పటికీ కుదరదని అర్థమవుతుంది.

చైనా వ్యవహారం చూస్తే వాణిజ్య అవసరాలకే కాదు, ఇతరత్రా ప్రయోజనాల కోసం కూడా 'వారధులను నిర్మించే' అలవాటు ఉందని అర్థమవుతుంది. అరుణాచల్ ప్రదేశ్‌కు రహదారిని నిర్మించడమే ఇందుకు ఉదాహరణ. మరి చైనా ధోరణిలో మార్పు సాధ్యమేనా?

2017 నాటి డోక్లామ్ సైనిక ప్రతిష్ఠంభన భారత్‌కు, చైనాకు, ప్రపంచానికి ఒక సందేశం ఇచ్చింది. చైనాకు దురుసు శక్తిగా ఎంత పేరున్నా.. డోక్లామ్ వివాదంలో భారత్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా దృఢంగా వ్యవహరించింది. చివరికి చైనానే దిగి రావాల్సి వచ్చింది. మనతోనే కాదు, పొరుగునున్న మరో డజను దేశాలతో కూడా చైనా జాగ్రత్తగా ఉండాలని డోక్లామ్ ఘటన సందేశాన్నిచ్చింది. 4 వేల ఏళ్ల ఆసియా చరిత్రలో సింహభాగం 'బహుళ ధ్రువ' రీతిలోనే సాగింది. భవిష్యత్‌లోనూ కచ్చితంగా అదే ఒరవడి కొనసాగుతుంది. భారత్, జపాన్, రష్యా, ఆస్ట్రేలియాలను చైనా ఆక్రమించజాలదు. చైనా చేపట్టిన బీఆర్ఐ వంటి ప్రాజెక్టులు కీలక మౌలిక వసతుల స్థాపనకు ప్రేరకంగానే ఉంటాయిగానీ చైనా పెత్తనం చెలాయించేందుకు కాదు. ఆసియాలోని వర్ధమాన దేశాలకు ఆధునికీకరణ, ఉద్యోగ సృష్టి, పెట్టుబడులకు బీఆర్ఐ ఒక కొత్త వేదికగా ఉపయోగపడుతుంది. దీంతో క్రమంగా ఆయా దేశాల్లో చైనా ప్రాబల్యం తగ్గుతుంది. సామ్రాజ్యవాద దేశాల చరిత్ర చూస్తే మనకీ పరిణామం కనిపిస్తూనే ఉంటుంది.

అమెరికా, చైనాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న వాణిజ్య యుద్ధం ఎటు దారి తీస్తుందని అంటారు?

> చైనా విషయంలో ట్రంప్ తెంపరితనాన్ని ప్రదర్శిస్తున్నారనే చెప్పాలి. దీనివల్ల ప్రస్తుతానికి చైనా ఎగుమతులు క్షీణించినా దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం జరుగుతుంది. ఎందుకంటే అమెరికా దిగుమతులకు మెల్లగా చైనా శాశ్వత ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తుంది. ఇదే సమయంలో ఆసియా మార్కెట్లలోకి ఐరోపా చొచ్చుకొచ్చి భారీగా లబ్ధి పొందనుంది.

భాగస్వామ్య దేశాల భౌగోళిక రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం ఏర్పడిన అలీనోద్యమం (నామ్), బ్రిక్స్ వంటి మిశ్రమ కూటములతో ప్రయోజనం ఉంటుందంటారా?

మార్కెటింగ్ లేదా బ్రాండింగ్ కోసం ఏర్పడిన ఈ తరహా కూటములకు వాస్తవ ప్రపంచంలో ఎలాంటి ప్రాముఖ్యతా లేదు. దేశాలను 'భౌగోళిక సామీప్యత' అన్నటి కలిపి ఉంచినంతగా మరేదీ వట్టి ఉంచలేదు. కాబట్టి వాణిజ్యం, వృద్ధి వంటివాటిని పరస్పరం బలోపేతం చేసుకోవడం ద్వారా 'బ్రిక్స్' వంటి వాటి కన్నా ఆసియానే మరింత ప్రాధాన్య కూటమిగా అవతరిస్తుంది. సంబంధంలేని అర్జెంటీనా లేదా దక్షిణాఫ్రికా వంటి దేశాలతో ఆసియా మార్కెట్లను కలపకూడదు.

ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య భావజాలం విస్తరిస్తున్నా చైనా మాత్రం కాలం చెల్లిన సొంత సిద్ధాంత కవచంలోనే కొనసాగుతోంది. ఒకవైపు ఇతర దేశాల వాణిజ్య ప్రవేశానికి అస్కారం ఇవ్వకుండా.. మరోవైపు వివిధ ప్రాంతాలకు రోడ్డు సంధానతలకు ప్రయత్నిస్తోంది. ఇది ద్వంద్వ వైఖరి కాదా?

సామ్రాజ్యవాద దేశాల వైఖరికి ఇది భిన్నమైనదేం కాదు. వలస రాజ్యాల్లో స్థానికంగా పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా దిగుమతులకు ప్రత్యామ్నాయాన్ని ఏర్పరచడం ఇందులో ప్రధానాంశం. ఆ తర్వాత ఆ ఉత్పత్తులను వాణిజ్య భాగస్వామ్య దేశాలపై రుద్దుతారు. బీఆర్ఐలోనూ ఇదే కీలకాంశంగానీ.. ఇది వలసపాలన కాలం కాదు. సార్వభౌమాధికార శక్తులు, ఇచ్చిపుచ్చుకునే ధోరణి కోసం సాగే డిమాండ్లు చైనా దూకుడుకు తప్పకుండా కళ్లెం వేస్తాయి. చైనా మార్కెట్‌తో మరింత సంధానత కోసం ఐరోపా నుంచి డిమాండ్లు రావడమే ఇందుకు ఉదాహరణ.

రెరాలోకి రాని ప్రాజెక్టులపై అపరాధ రుసుం

గడువులోగా రిజిస్ట్రేషన్‌కు వచ్చిన దరఖాస్తులు 100

ఈనాడు, అమరావతి: స్థిరాస్తి వ్యాపార నియంత్రణ సంస్థ (ఏపీ రెరా) పరిధిలోకి రాని కొత్త ప్రాజెక్టులపై చట్ట ప్రకారం నిర్దేశించిన రుసుంలతో పాటు అదనంగా అపరాధ రుసుం విధించనున్నారు. ఈ మేరకు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తోంది. 2017 జనవరి 1 నుంచి 2019 ఏప్రిల్ 15 మధ్య వివిధ నిర్మాణాలు, లేఅవుట్‌ల అభివృద్ధి ప్రాజెక్టులకు పట్టణ స్థానిక సంస్థల నుంచి అనుమతులు పొందిన వ్యాపార సంస్థలు గత నెల 31లోగా నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకునేలా ఏపీ రెరా గడువు విధించింది. గత 15 రోజుల వ్యవధిలో కేవలం 100 ప్రాజెక్టుల నమోదుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులొచ్చాయి. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులతో కలిపి వీటి సంఖ్య ప్రస్తుతం 5918 చేరింది. 2017 జనవరి 1 నుంచి 2019 మార్చి 31 మధ్య రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగం నుంచి 1,725 అపార్ట్‌మెంట్లు, భవనాలు, మరో 872 లేఅవుట్లకు వ్యాపార సంస్థలు అనుమతులు తీసుకున్నాయి. వీటిలో 10 శాతం కూడా రెరాలో నమోదు చేసుకోపోవడంతో తాఖీదులిచ్చి రుసుంలతోపాటు అపరాధ రుసుం విధించాలని స్థిరాస్తి వ్యాపార నియంత్రణ సంస్థ నిర్ణయించింది. అయినప్పటికీ గడువులోగా నమోదుకు వ్యాపార సంస్థల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు.

అపరాధ రుసుములిలా...

- ఈనెల 1 నుంచి 30లోగా రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రాజెక్టులపై నిర్దేశించిన రుసుంల మొత్తాలతోపాటు అదనంగా 25శాతం అపరాధ రుసుం విధిస్తారు.
- జులై 1 నుంచి 31 మధ్య రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రాజెక్టులపై రుసుంలతోపాటు అదనంగా 50 శాతం అపరాధ రుసుం వసూలు చేస్తారు.
- ఆగస్టు 1 నుంచి 31 మధ్య ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్లపై నిర్దేశించిన ఫీజుల తోపాటు అదనంగా 100 శాతాన్ని అపరాధ రుసుం కింద విధిస్తారు.

వృత్తి విద్య కోర్సుల్లో ఉచిత ప్రవేశం

ఈనాడు, హైదరాబాద్: పదో తరగతి ఉత్తీర్ణులైన బాలికలకు కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్, ఫిజియోథెరపీలో రెండేళ్ల వృత్తి విద్య కోర్సుల్లో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు శ్రీ లక్ష్మి నృసింహ ఒకేషనల్ బాలికల కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్ హయత్‌నగర్ సమీపంలోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులో ఉన్న ఈ కళాశాల గత 14 సంవత్సరాలుగా ఉచిత సేవలు అందిస్తున్నట్లు వైస్ చైర్‌పర్సన్ శైలజ సుంకరపల్లి తెలిపారు. అవసరమైన బాలికలకు ఇందులో ఉచిత వసతి సౌకర్యం సైతం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9848493596 ఫోన్ నంబరును సంప్రదించాలని సూచించారు.

శారీరక దివ్యాంగులకు ఉచిత విద్యావకాశం

ఈనాడు, హైదరాబాద్: శారీరక దివ్యాంగులకు ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉచిత ప్రవేశం కల్పించనున్నట్లు వేగేశ్న పద్మావతి ఫిజికల్లీ హ్యాండీకాప్డ్(ఇంగ్లిష్ మీడియం) పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. పాఠశాలలో చేరిన దివ్యాంగులకు విద్యతో పాటు శస్త్ర చికిత్సలు, ప్రతిరోజు ఫిజియోథెరపీ, భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొంది. హైదరాబాద్ శివారు పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరులో ఉన్న తమ పాఠశాల ద్వారా మూడు దశాబ్దాలుగా దివ్యాంగులకు సేవ చేస్తున్నట్లు పాఠశాల కరెస్పాండెంట్ సుంకరపల్లి శైలజ తెలిపారు. మరిన్ని వివరాలకు 9848493596 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

అమెరికాలో విశాఖ యువకుడి మృతి

నదిలో ఈతకు దిగి..

కూన అవినాష్

ఉక్కునగరం (విశాఖపట్నం), న్యూస్‌టుడే: విశాఖపట్నం ఉక్కునగరానికి చెందిన కూన అవినాష్(32) అమెరికాలోని న్యూజెర్సీలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉక్కు కర్మాగారంలోని ఫౌండ్రీ విభాగంలో సీనియర్ జనరల్ ఫోర్‌మెన్‌గా పని చేస్తున్న కూన వెంకట్రావు కుమారుడు అవినాష్ అమెరికాలో యూనియన్ పోస్టల్ సర్వీసెస్‌లో సీనియర్ సిస్టమ్ ప్రోగ్రామర్‌గా పని చేస్తున్నారు. ఈ నెల 1వ తేదీ శనివారం కావడంతో ఆయన, మరో ఏడుగురు స్నేహితులు విహార యాత్రకు వెళ్లారు. స్థానిక నదిలో ఈతకు దిగిన అవినాష్ ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. గాలింపు చర్యలు చేపట్టిన సిబ్బంది బారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడి తల్లి అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఈ సమాచారాన్ని కాస్త ఆలస్యంగా కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అవినాష్ మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విశాఖ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు ఉక్కు సిటు నాయకులు చెప్పారు.

సీఆర్‌పీఎఫ్ జవాను ఆత్మహత్య

ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో ఘటన

బరగడ్, న్యూస్‌టుడే: తుపాకీతో కాల్చుకుని సీఆర్‌పీఎఫ్ జవాను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లా జుజుమురాలో మంగళవారం చోటుచేసుకుంది. సంబల్‌పూర్ ఎస్పీ సంజీవ్ ఆరోరా తెలిపిన వివరాల ప్రకారం...పంజాబ్ రాష్ట్రం సర్దుల్‌గడ్‌కి చెందిన బుట్టాసింగ్(28) జుజుమూరా సీఆర్‌పీఎఫ్ క్యాంపులో జవానుగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం విధులో ఉన్న సమయంలో సింగ్ తలపై తుపాకీతో మూడు రౌండ్లు కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాల కారణంగా ఈ ఘటనకు పాల్పడినట్లు భావిస్తున్నామని ఎస్పీ ఆరోరా తెలిపారు.

6న వాణిజ్యాభివృద్ధి ప్రోత్సాహక మండలి సమావేశం

మంత్రి, అధికారులను పంపాలని సీఎం జగన్‌కు కేంద్రమంత్రి లేఖ

ఈనాడు, దిల్లీ: కేంద్ర వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6న దిల్లీలో నిర్వహించనున్న వాణిజ్యాభివృద్ధి ప్రోత్సాహక మండలి సమావేశానికి రాష్ట్రం నుంచి పరిశ్రమల శాఖ మంత్రి, అధికారులను పంపాలని కేంద్రం కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్‌గోయెల్ మంగళవారం లేఖ రాశారు. దేశీయ ఉత్పత్తులను పెంచాలని ప్రధాని నరేంద్రమోదీ 'మేకిన్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారని, దీనికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పరస్పర సహకారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు పెంచడం ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి కూడా సహకారం అవసరమన్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు రెట్టింపు చేయొచ్చని లేఖలో పేర్కొన్నారు.

సాంబారు పాత్రలో పడి బాలుడి మృతి

రాజశేఖర్

హొళగుంద, న్యూస్‌టుడే: ఆడుకుంటూ వెళ్లి వేడిగా ఉన్న సాంబారు పాత్రలో పడి బాలుడు మృతి చెందాడు. కర్ణాటకలోని హులిగిలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. కర్నూలు జిల్లా హొళగుందకు చెందిన మంజునాథ్, మల్లమ్మ దంపతులు కుమారుడు రాజశేఖర్(3), ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం కర్ణాటకలోని హులిగికి వైదర్శనం నిమిత్తం వెళ్లారు. సోమవారం మొక్కులు తీర్చుకుని అక్కడే వంటలు చేసుకున్నారు. ఆ సమయంలో అక్కడే ఆడుకుంటున్న చిన్నారి ప్రమాదవశాత్తు వేడి సాంబారులో పడిపోయాడు. కుటుంబసభ్యులు గమనించేసరికే బాలుడు మృతి చెందాడు.

ఇంధనం కొనుగోలుదారులకు బహుమతులు

- ప్రపంచ క్రికెట్ కప్

పోటీల సందర్భంగా అందజేత

విజయవాడ, న్యూస్‌టుడే: ప్రపంచకప్ క్రికెట్ పోటీల సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ) ఆధ్వర్యంలో ఇంధన కొనుగోలుదారులకు పలు బహుమతులు అందజేయనున్నట్లు సంస్థ ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమణారావు వెల్లడించారు. మంగళవారం విజయవాడ మహాత్మా గాంధీ రోడ్డులోని ఐవోసీ పెట్రోల్ బంక్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఇండియన్ ఆయిల్ క్రికెట్ కార్-నివాల్' పేరిట నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బంకుల్లో ఇంధనం కొనుగోలు చేసిన వాహనచోదకులకు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ద్విచక్ర, త్రిచక్ర వాహనచోదకులు రూ.300 ఆపైన, నాలుగు చక్రాల వాహనాల చోదకులు రూ.1,000, ఆపైన కొనుగోలుచేసిన వారు ఈ బహుమతులకు అర్హులని తెలిపారు. కొనుగోలుదారులకు ఇచ్చే బిల్ నంబరును ఎస్ఎంఎస్ చేస్తే బహుమతులకు ఎంపికవుతారని తెలిపారు. ప్రతి 15 రోజులకోసారి తీసే డ్రాలో కొనుగోలుదారులకు ఉచిత ఇంధన కూపన్లు, చరవాణులు, ద్విచక్రవాహనాలు, క్రికెటర్ల సంతకాలతో కూడిన బ్యాట్లు బహుమతిగా ఇస్తారని తెలిపారు. తుది పోటీ అనంతరం జరిగే బంపర్‌డ్రాలో రూ.12 లక్షల విలువైన కారును బహుమతిగా ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కార్-నివాల్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ, తెలంగాణ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) బద్రీనాథ్, పైలట్ సర్వీస్ స్టేషన్ అధినేత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రమణారావు, బద్రీనాథ్ తదితరులు

ప్రజలపై అల్లా దయ ఉండాలి

సీఎం రంజాన్ శుభాకాంక్షలు

ఈనాడు డిజిటల్, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై, ప్రజలపై అల్లా దయ ఎప్పుడూ ఉండాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. "దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దాన ధర్మాలు, చెడును త్యజించి మానవులకు సేవచేయడం వంటి పనుల ద్వారా భగవంతుని స్మరణలో తరించే రంజాన్ రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు కల్గించాలి. నమాజ్, కలిమా, రోజా, జకాత్, హజ్ అనే ఐదు అంశాలతో భగవంతునికి కృతజ్ఞతలు తెలిపే వేళ ప్రతి ఒక్కరికీ శుభాభినందనలు" అని సీఎం పేర్కొన్నారు.

శాంతిసామరస్యాలకు ప్రతీక రంజాన్: పవన్

సర్వమానవాళి స్నేహ సౌభ్రాతృత్వానికి, శాంతి సామరస్యాలకు రంజాన్ ప్రతీకగా నిలుస్తోందని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ముస్లిం సోదర, సోదరీమణులకు తన తరఫున, జనసైనికుల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

రఘువీరా శుభాకాంక్షలు

దేశంలోని ముస్లింలకు ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గ గుడి హుండీ ఆదాయం తరలింపులో చేతివాటం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గ గుడి హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కింపునకు తీసుకెళుతుండగా చేతివాటం ప్రదర్శించిన దేవస్థానం స్వీపర్ సింహాచలం, ఆయన భార్య, కాంట్రాక్టు ఉద్యోగి దుర్గను విజయవాడ వన్‌టౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి 12 గ్రాముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. దుర్గ గుడిలో భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపునకు గుడ్డ హుండీని తెరుస్తుండగా.. బంగారం వస్తువులతో ముడుపు కట్టిన సంచిని స్వీపర్ సింహాచలం గమనించాడు. కానుకలను గిన్నెలో పోసే క్రమంలో.. ముడుపు సంచి పడిపోకుండా పట్టుకున్నాడు. తరువాత బాత్‌రూంలోకి తీసుకెళ్తున్నట్లు నటించి తన భార్య కాంట్రాక్టు ఉద్యోగి దుర్గ ఎడుట ముడుపు సంచిని విడిపెట్టాడు. ఈ విషయాన్ని సీసీ కెమెరాల్లో గమనించిన పోలీసులు దుర్గను అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతరం భార్యాభర్తలను అరెస్టు చేశారు. చేతివాటం ప్రదర్శించిన వారిని గుర్తించడంలో సహకరించిన ముగ్గురు సిబ్బందికి ఈవో కోటేశ్వరమ్మ రివార్డు ప్రకటించారు.

భార్యాభర్తల అరెస్టు

పోలీసుల అదుపులో దుర్గగుడి ఉద్యోగి సింహాచలం, అతని భార్య దుర్గ

కూర్పు

ఓపెనింగ్‌లో రోహిత్, ధావన్.. వన్‌డౌన్‌లో విరాట్.. నాలుగో నంబరులో రాహుల్.. వికెట్ కీపర్‌గా ధోని.. ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్య స్థానాలకు ఢోకా లేదు. పేసర్లు ముగ్గురా? ఇద్దరా? అన్న దానిపైనే తుది జట్టు కూర్పు ఆధారపడి ఉంటుంది. ముగ్గురు ప్రధాన పేసర్లతో బరిలో దిగితే బుమ్రా, షమి, భువనేశ్వర్ తుదిజట్టులో ఉంటారు. అప్పుడు హార్దిక్‌తో కలిపి ఆరుగురు బ్యాట్స్‌మెన్‌తో టీమ్‌ఇండియా బరిలో దిగుతుంది. స్పిన్ కోటాలో కుల్‌దీప్‌యాదవ్ లేదా చాహల్‌లలో ఒకరికి అవకాశం లభించనుండగా మిగిలిన ఒక స్థానం కోసం జడేజా, కేదార్ జాదవ్‌ల మధ్య పోటీ నెలకొంటుంది. తుదిజట్టులో జడేజాకు చోటు దక్కే అవకాశాలే అధికం. ఒకవేళ ఇద్దరు ప్రధాన పేసర్లతో ఆడితే భువనేశ్వర్ స్థానంలో జాదవ్‌కు అవకాశం లభిస్తుంది.

పిచ్ ఎలా ఉందంటే..

మంగళవారం మధ్యాహ్నం వరకు వికెట్ పచ్చికతో కళకళలాడింది. ఆ తర్వాత పచ్చికను పూర్తిగా తొలగించారు. ఈ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. బ్యాట్స్‌మెన్ క్రీజులో కుదురుకుంటే పరుగులు రాబట్టొచ్చు. వర్షం పడినా.. వాతావరణం చల్లగా ఉన్నా పేసర్లు ప్రభావం చూపొచ్చు. బుధవారం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. వర్షం పడే అవకాశముంది.

4

ప్రపంచ కప్‌లో రెండు జట్లు నాలుగు మ్యాచ్‌ల్లో తలపడగా.. దక్షిణాఫ్రికా మూడు గెలిచింది. ఒక దాంట్లో భారత్ నెగ్గింది.

83

భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డేలు. భారత్ 34 మ్యాచ్‌ల్లో గెలవగా.. దక్షిణాఫ్రికా 46 విజయాలు సాధించింది. 3 మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు.

మేం సిద్ధం

దక్షిణాఫ్రికా ప్రతిభావంతుల జట్టు. తనదైన రోజున ప్రమాదకర ప్రత్యర్థి. కొత్తవాళ్లు వచ్చినా పటిష్ఠమైన జట్టే. దక్షిణాఫ్రికాను తేలిగ్గా తీసుకోం. తొలి మ్యాచ్‌కు ముందు సమయం దొరకడం టీమ్‌ఇండియాకు కలిసొచ్చేదే. విరామ సమయంలో చాలా విషయాలు నేర్చుకున్నాం. విజయాలు సాధించిన జట్టు ఏ సమయాల్లో ఎలా ఆడాయో గమనించాం. పరిస్థితులకు తగ్గట్టు తుదిజట్టును ఎంపిక చేసుకునే వెసులుబాటు మాకుంది. ముగ్గురు పేసర్లు లేదా ఇద్దరు స్పిన్నర్లతో బరిలో దిగొచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోడానికి మేం సిద్ధం"

– విరాట్ కోహ్లి

ఛాంపియన్

ఇంకా కప్పు ఫైట్!

మధ్యాహ్నం 3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

ప్రపంచకప్ ప్రారంభమై వారం రోజులైనా జోష్ లేదు

శ్రీలంక 136 పరుగులకే ఆలౌటైనా ఆరా తీసేవారు కరవు

దక్షిణాఫ్రికాకు బంగ్లాదేశ్ షాకిచ్చినా పట్టించుకునేవారు లేరు

ఫేవరెట్ ఇంగ్లాండ్‌ను పాకిస్థాన్ చిత్తుచేసినా ఆసక్తి అంతంతే!

అయితే..

ఈ నిరాసక్తతను పోగొడుతూ.. స్తబ్ధతకు తెరదించుతూ టీమ్‌ఇండియా వచ్చేస్తోంది.

ఉరకలెత్తే ఉత్సాహంతో.. గెలవాలనే కసితో.. గుండెల నిండా కప్పు స్ఫూర్తితో దూసుకొచ్చేస్తోంది.

ప్రపంచకప్ గేరు మార్చేందుకు, అభిమానుల్లో జోష్ నింపేందుకు అన్ని అస్త్రశస్త్రాలతో కదనరంగంలో దూకడానికి సిద్ధమైపోయింది కోహ్లీసేన.

కోట్ల భారతీయులు నిరీక్షణలు ఇంకొన్ని గంటలే! బుధవారం దక్షిణాఫ్రికాతో పోరుతో టీమ్‌ఇండియా కప్పు వేటను మొదలుపెట్టనుంది.

పోరాటానికి భారత్ సిద్ధమవుతుంటే క్రికెట్ ప్రేమికుల్లో ఎంత ఉద్విగ్నతో! ఎప్పుడెప్పుడు ప్రపంచ కప్‌లో కోహ్లీసేన ఆట చూద్దామా అని తహతహలాడుతన్న సగటు అభిమానికి ఎన్ని కలలో! ఓ 1983 పునరావృతం కావాలని.. ఓ 2011 అద్భుతాన్ని మళ్లీ చూడాలని.. మనోళ్లు పరుగుల వరద పారించాలని, వికెట్ల వేటలో విజృంభించాలని.. ఎంతో ఉత్సుకతో, ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాడు. ఆ ఎదురుచూపు అర్థంలేనిదేమీ కాదు. ఎలాంటి బ్యాట్స్‌మెన్‌నైనా బెంబేలెత్తించే పేసర్లు.. మ్యాచ్ గమనాన్నే మార్చగల స్పిన్నర్లు.. ధనాధన్ బ్యాటింగ్‌తో రెచ్చిపోయే బ్యాట్స్‌మెన్‌తో మూడోసారి కప్పును ముద్దాడేందుకు అన్ని వనరులూ ఉన్నాయి భారత్‌కు. కొన్ని సవాళ్లున్నా భారీ అంచనాలతో కోహ్లీసేన బరిలోకి దిగుతోంది. రెండు పరాభవాలతో డీలాపడ్డ దక్షిణాఫ్రికాతో సమరంలో భారత్ ఫేవరెట్ అనడంలో సందేహం లేదు. మరి అసలు పోరులో భారత్ ఎలా ఆడబోతోంది? చూసేందుకు సిద్ధంగా ఉండండి!

నేటి నుంచే భారత్ వేట

తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో ఢీ

సాధాంపన్

భారీ అంచనాలు.. అంతకు మించిన ఆకాంక్షల మధ్య భారత్ ప్రపంచకప్‌లో తొలి పరీక్షకు సిద్ధమైంది. తన ఆరంభ పోరులో బుధవారం దక్షిణాఫ్రికాను ఢీకొట్టనుంది. ఐపీఎల్ తర్వాత 20 రోజులు విశ్రాంతి తీసుకున్న జట్టు ఉత్సాహంతో ఉరకలెత్తుతోంది. స్నాహక మ్యాచ్‌ల్లో మిశ్రమ ఫలితాలు ఎదురైనా లోతైన బ్యాటింగ్.. పదునైన బౌలింగ్‌పై తిరుగులేని నమ్మకంతో ఉంది. రోహిత్‌శర్మ సామర్థ్యం.. కెప్టెన్ విరాట్ కోహ్లి సత్తా.. ధోని చాణక్యం టీమ్‌ఇండియాకు పెట్టని కోటలు. ఈ ముగ్గురి

చుట్టూ అల్లుకున్న ఈ జట్టు కథను శుభారంభం అత్యంత కీలకం. మరోవైపు వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన దక్షిణాఫ్రికాది దాదాపు దారేదో పరిస్థితి. మూడో మ్యాచ్‌లోనూ ఓడితే సెమీస్ అవకాశాలు సన్నగిల్లడం ఖాయం! కొంత బలహీనపడ్డట్టు కనిపిస్తున్నా ఆ జట్టును తేలిగ్గా తీసుకునే పరిస్థితి లేదు. బ్యాటింగ్ రెండు జట్లు బలంగా ఉన్న నేపథ్యంలో పోరు రసవత్తరంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది.

వ్యూహం

భారత్: ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా తానాడిన రెండు మ్యాచ్‌ల్లోనూ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత ఇంగ్లాండ్ (311/8) తర్వాత బంగ్లాదేశ్ (330/6) భారీస్కోర్లు సాధించాయి. లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా వరుసగా 207, 309/8 స్కోర్లతో మ్యాచ్‌ల్ని చేజార్చుకుంది. పోర్టర్‌లో పదును లేదు. బ్యాటింగ్‌లో లోతు లేదు. ఈ రెండింటిపై టీమ్‌ఇండియా దృష్టిసారించొచ్చు. టాస్ గెలిస్తే భారత్ బ్యాటింగ్ ఎంచుకునే అవకాశముంది. దక్షిణాఫ్రికా ఎప్పుడు బ్యాటింగ్ చేసినా ఓపెనర్లను త్వరగా ఔట్ చేస్తే మిడిల్ ఒత్తిడిలో పడుతుంది. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ స్పిన్ బలహీనతను భారత జట్టు సొమ్ము చేసుకోవచ్చు.

దక్షిణాఫ్రికా: వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన దక్షిణాఫ్రికాకు టీమ్‌ఇండియాతో మ్యాచ్ జీవన్మరణ సమస్య. ఈ మ్యాచ్‌లోనూ ఓడితే సెమీస్ అవకాశాలు దెబ్బతింటాయి. షార్ట్ బంతులు ఎదుర్కొనే విషయంలో భారత బ్యాట్స్‌మెన్ బలహీనత నుంచి లబ్ధి పొందేందుకు సహారీ జట్టు ప్రయత్నించొచ్చు.

సన్నద్ధత

భారత్: రెండు నెలల పాటు ఐపీఎల్‌లో బిజీగా ఉన్న భారత ఆటగాళ్లకు సుమారు 20 రోజుల విశ్రాంతి లభించింది. తొలి వార్మప్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో హోరాహోరీగా ఓడిన టీమ్‌ఇండియా.. రెండో వార్మప్ పోరులో బంగ్లాదేశ్‌పై సాధికారిక విజయం సాధించింది. వార్మప్ మ్యాచ్‌ల అనంతరం కూడా కోహ్లి బృందం ఎవ్విక సాధనకే మొగ్గు చూపింది. ఒక రోజు సాధన.. మరో విశ్రాంతి లేదా విహారానికే ప్రాధాన్యమిచ్చింది. ఐపీఎల్ తర్వాత.. ప్రపంచకప్‌కు ముందు ఆటగాళ్లు ఒత్తిడి, అలసటకు దూరంగా ఉన్నారు. కావాల్సినంత విశ్రాంతితో సరికొత్త ఉత్సాహంతో తొలి పోరుకు సిద్ధమయ్యారు.

దక్షిణాఫ్రికా: ప్రపంచకప్ ఆరంభ పోరులో ఇంగ్లాండ్ చేతిలో దక్షిణాఫ్రికా బోల్తాపడింది. 104 పరుగుల తేడాతో చిత్తయింది. రెండో మ్యాచ్‌లో ఆ జట్టుకు బంగ్లాదేశ్ షాకిచ్చింది. పూర్తిస్థాయి బౌలింగ్ వనరులతో బరిలో దిగిన సహారీ జట్టు.. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ప్రత్యర్థి జట్లకు 300 పైచిలుకు స్కోర్లను సమర్పించుకుంది. తొలి మ్యాచ్‌లో విఫలమైన బ్యాట్స్‌మెన్.. రెండో మ్యాచ్‌లో తేరుకున్నా ఫలితం లేకపోయింది. వరుసగా రెండు ఓటములతో దక్షిణాఫ్రికా ఆత్మవిశ్వాసం దెబ్బతింది. మానసికంగా ఆ జట్టు బలహీనంగా కనిపిస్తోంది.

స్టెయిన్

భారత్: మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ కేదార్ జాదవ్ తొలి మ్యాచ్‌లో ఆడేది అనుమానమే. భుజం గాయం నుంచి పూర్తిగా కోలుకున్నా.. నెట్స్‌లో బాగా శ్రమించినా దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో అతడు ఆడే విషయంలో స్పష్టత లేదు. ప్రాక్టీసులో మోచేతికి గాయమైన ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ తొలి వార్మప్ మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. రెండో వార్మప్ మ్యాచ్‌లో అతడు బ్యాటింగ్, బౌలింగ్ చేశాడు. ఐతే శంకర్ ఫిట్‌నెస్ గురించి జట్టు మేనేజ్‌మెంట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సాధనలో కెప్టెన్ విరాట్ కోహ్లి చేతి వేలికి గాయమైనా.. అతడు కోలుకున్నాడు. వెన్ను నొప్పితో బాధపడుతున్న హార్దిక్ పాండ్య.. వార్మప్ మ్యాచ్‌ల అనంతరం ప్రాక్టీస్ సెషన్‌లకు దూరంగా ఉన్నాడు. ప్రత్యేకంగా ఫిట్‌నెస్ ట్రెయినింగ్‌లో పాల్గొంటున్నాడు.

దక్షిణాఫ్రికా: ఐపీఎల్‌లో భుజం గాయానికి గురైన పేసర్ డేల్ స్టెయిన్ ప్రపంచకప్‌కు దూరమయ్యాడు. ఇంకా కోలుకోని అతడు టోర్నీ ఆడడని దక్షిణాఫ్రికా టీమ్ మేనేజ్‌మెంట్ తెలిపింది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో గాయపడిన ఎంగిడి కూడా భారత్‌తో మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. ఆమ్లా ఆడనున్నాడు.

ఫిట్‌గా ఉన్నట్లేనా?

భారత్: రోహిత్‌శర్మ, శిఖర్ ధావన్, విరాట్ కోహ్లి.. ప్రపంచంలోనే అత్యుత్తమ టాప్ ఆర్డర్. గత కొన్నేళ్లు టీమ్‌ఇండియా విజయాల్లో టాప్ ఆర్డరిదే కీలకపాత్ర. ఐతే వార్మప్ మ్యాచ్‌ల్లో రోహిత్ (2, 19), ధావన్ (2, 1) విఫలమవడం జట్టుకు ఆందోళన కలిగించేదే. వీరిద్దరి ఫామ్ భారత్‌కు అత్యంత కీలకం. విరాట్ కోహ్లి ఫామ్‌పై ఎవరికీ అనుమానాల్లేకపోయినా.. మిడిలార్డర్‌పై ఆందోళనలు పూర్తిగా తొలగిపోలేదు. రెండో వార్మప్ మ్యాచ్‌లో సెంచరీతో నాలుగో స్థానంపై కేఎల్ రాహుల్ భరోసా కల్పించినా.. ఒక్క మ్యాచ్‌తో అంచనాకు రావడం తొందరపాటే! భారీ ఇన్నింగ్స్‌లు ఆడలేకపోవడం ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ లోపం. వికెట్ కీపర్ ధోని మంచి ఫామ్‌లో ఉండటం అతిపెద్ద సానుకూలాంశం. బంగ్లాదేశ్‌తో వార్మప్ మ్యాచ్‌లో ధోని సాధికారిక శతకంతో మరోసారి ఫామ్ చాటుకోవడం కలిసొచ్చేదే. బౌలింగ్ విభాగంలో పైనామన్ కుల్‌దీప్‌యాదవ్ అంతగా ఫామ్‌లో లేకపోవడం మరో సమస్య.

దక్షిణాఫ్రికా: బౌలర్లు అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోతుండటం దక్షిణాఫ్రికా ప్రధాన సమస్య.

సవాళ్లివే..

వీళ్లు కీలకం

భారత్: భారత జట్టు కోహ్లిపై ఎక్కువ ఆధారపడిందనడంలో సందేహం లేదు. ఐతే అతడి తర్వాత వచ్చే కేఎల్ రాహుల్ ఎలా ఆడతాడన్నది కీలకం. మిడిల్ భారం రాహుల్‌పై ఉంది. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య మరో కీలక ఆటగాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో అతడు రాణిస్తే జట్టుకు తిరుగుండదు. దక్షిణాఫ్రికా బ్యాటింగ్‌పై ఎక్కువగా ఆధారపడింది. డికాక్, డుప్లెసిస్, వాండర్ డసెన్ ఆ జట్టుకు కీలకం.

భారత్: కోహ్లి (కెప్టెన్), ధోని, రోహిత్, ధావన్, రాహుల్, హార్దిక్, బుమ్రా, షమి, భువనేశ్వర్, కుల్‌దీప్, జడేజా/జాదవ్

దక్షిణాఫ్రికా: డుప్లెసిస్ (కెప్టెన్), డికాక్, ఆమ్లా, డసెన్, మిల్లర్, మోరిస్, డుమిని, రబాడ, తాహిర్, ఫెలుక్వాయో, ప్రిటోరియస్

జట్లు (అంచనా)

ఈ సమయంలో ధైర్యంగా ఉండటం చాలా ముఖ్యం. ఫలితాలు మన చేతుల్లో ఉండవు. అయితే మానసికంగా ధృఢంగా ఉండటం మన చేతుల్లోనే ఉంటుంది.

– డుప్లెసిస్

కోహ్లీని కట్టడి చేస్తేనే!

గ్రేమ్ స్మిత్

ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాకు పరీక్ష కాలం ఆసన్నమైందని చెప్పకుండా దాచలేం. ఇప్పటికే ఆ జట్టు కఠిన పరిస్థితుల్లో ఉంది. టీమ్‌ఇండియాతో మ్యాచ్‌లోనూ ఓడితే... ఆ తర్వాత సెమీస్ చేరడం కష్టమే. బ్యాటింగ్‌లో టీమ్‌ఇండియా టాప్‌ఆర్డర్‌పై అతిగా ఆధారపడింది. కెప్టెన్ కోహ్లిని కట్టడి చేసేందుకు దక్షిణాఫ్రికా స్పష్టమైన ప్రణాళికలు కలిగి ఉండాలి. లేదంటే ఓటమి తప్పదు. కొన్నేళ్లుగా టీమ్‌ఇండియా వన్డే విజయాల్లో స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. చాహల్, కుల్‌దీప్ తుది జట్టులో ఉంటారనుకుంటున్నా. బ్యాటింగ్‌లో లోతు కావాలంటే జడేజాను కూడా తీసుకొనే వీలుంది. మరోవైపు బుమ్రా, షమి, భువనేశ్వర్ రూపంలో అత్యుత్తమ పేస్ దళం ఆ జట్టుకుంది.

12ధ్ మ్యాన్– అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడతాడు
FRANKLIN TEMPLETON
లిక్విడ్ ఫండ్స్ పెట్టుబడులు - అత్యవసరాల కోసం మెరుగైనవి
9010340000 కు మిస్డ్ కాల్ ఇవ్వండి, iPhone X మరియు ఇతర ఉత్పత్తులను బహుమతులుగా గెలుచుకోండి ఎంపికలన్నీ తొలగించండి

నాలుగులో రాహులే సరి

జాంటీ రోడ్స్

దక్షిణాఫ్రికాకు బ్యాటింగ్‌లో, బౌలింగ్‌లో చాలా సమస్యలు ఉన్నాయి. సెమీఫైనల్ ఆశలు నిలవాలంటే మిగిలిన ఏడు మ్యాచ్‌ల్లో ఆరు నెగ్గాలి. మంచి రన్‌రేట్‌తో ఐదు నెగ్గినా ఫర్వాలేదు. కానీ అన్ని విజయాలు సాధించడం



అంత తేలికేమీ కాదు. భారత్‌పై నెగ్గడం కష్టమైన విషయమే. ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని భారత్ ఉత్సాహంగా ఉంది. ఆ జట్టు తరఫున నాలుగో స్థానంలో ఎవరు ఆడతారన్నది ఆసక్తికరం. రాహుల్, విజయ్ శంకర్‌లలో ఎవరికి అవకాశం వస్తుందో చూడాలి. నన్నడిగితే రాహుల్‌నే తీసుకోవాలని చెబుతా. ఎందుకంటే అతడు మ్యాచ్ విన్నర్.

బంగ్లా పులులతో కివీస్ ఢీ

ఉత్సాహంతో

ఈ ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా లాంటి బలమైన జట్టును ఓడించిన బంగ్లాదేశ్ చాలా ఉత్సాహంగా ఉంది. మరో పంచ్‌కు సిద్ధం అవుతోంది. తానాడిన తొలి మ్యాచ్‌లో శ్రీలంకను చిత్తు చేసిన కివీస్ కూడా మరో విజయం కోసం ఆవురావురంటోంది.

ప్రత్యేకత

బంగ్లాదేశ్ స్టార్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్‌కు ఇది 200వ వన్డే. ఈ మైలురాయి చేరుకోబోతున్న మూడో బంగ్లా ఆటగాడతను. కెప్టెన్ మొర్తజా (210), ముష్ఫికర్ రహీం (206) అతనికన్నా ముందున్నారు. గత మ్యాచ్‌లో సత్తా చాటిన షకిబ్ ఈ మ్యాచ్‌లోనూ రాణించాలని బంగ్లా కోరుకుంటోంది.

స్టార్ మాట

ప్రపంచకప్ లాంటి మెగా ఈవెంట్లో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కోవాలి. అందుకు మేం సిద్ధమై వచ్చాం. పెద్ద జట్లను ఓడించగల సత్తా మాకుందని దక్షిణాఫ్రికాపై గెలిచి మరోసారి నిరూపించాం. ఇదే జోరు కొనసాగించాలని కోరుకుంటున్నాం"

– షకిబ్ అల్ హసన్

సా.6 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

వేదిక: లండన్

చూడదగ్గ ఆటగాళ్లు

గప్టిల్, రాస్ టేలర్, విలియమ్సన్ (న్యూజిలాండ్), షకిబ్ అల్ హసన్, సౌమ్య సర్కార్, మహ్మదుల్లా (బంగ్లాదేశ్)

4 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఆడిన మ్యాచ్‌లు. అన్నింట్లో కివీసే గెలిచింది.

35 బంగ్లా, కివీస్ ఆడిన వన్డేలు. న్యూజిలాండ్ 24 గెలవగా, బంగ్లా 10 గెలిచింది. ఒక మ్యాచ్ రద్దయింది. తాజాగా 3 మ్యాచ్‌ల్లో కివీస్‌దే పైచేయి.

కుశాల్ పెరీరా

అఫ్గానిస్థాన్ ముందు శ్రీలంక ఉంచిన లక్ష్యం 187.. అఫ్గాన్ ఊపు చూస్తే ఈ మ్యాచ్‌లో సంచలనం సృష్టించేలాగే కనిపించింది. కానీ స్ఫూర్తిదాయక ప్రదర్శనతో ఆకట్టుకున్న లంక ప్రపంచకప్‌లో బోణీ కొట్టింది. నువాన్ ప్రదీప్ (4/31), మలింగ (3/39) సత్తా చాటడంతో ఆ జట్టు 34 పరుగుల తేడాతో అఫ్గాన్‌ను ఓడించింది.

చాంపియన్

- అఫ్గాన్‌పై గెలుపు
- ప్రపంచకప్‌లో బోణీ

లంక.. విజయఢంకా

కార్తిఫ్

ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్ చేతిలో ఘోర ఓటమి చవిచూసిన శ్రీలంక తన రెండో మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్‌పై గెలిచింది. మంగళవారం మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక.. మహ్మద్ నబి (4/30), రషీద్‌ఖాన్ (2/17) ధాటికి 36.5 ఓవర్లలో 201 పరుగులకే ఆలౌటైంది. కుశాల్ పెరీరా (78, 81 బంతుల్లో 8×4) ఒక్కడే రాణించాడు. వర్షం కారణంగా కుదించిన లక్ష్యాన్ని (41 ఓవర్లలో 187 పరుగులు) అఫ్గాన్ అందుకోలేకపోయింది. ఆ జట్టు 32.4 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌటైంది. నజిబుల్లా (43; 56 బంతుల్లో 6×4) పోరాడినా అఫ్గాన్‌ను గెలిపించలేకపోయాడు.

విజృంభించిన పేసర్లు: 187 పరుగుల ఛేదనలో అఫ్గాన్ ఆరంభం నుంచి తడబడింది. లంక పేసర్లు విజృంభించడంతో ఆ జట్టు 57 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. షెజాద్ (7), రహ్మత్‌షా (2), హజ్రతుల్లా (30), షాహిది (4), నబి (11) ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయారు. ఈ స్థితిలో నజిబుల్లా, నయిబ్ (23) నిలబడడంతో అఫ్గాన్ శిబిరంలో ఆశలు చిగురించాయి. ఈ స్థితిలో నయిబ్, రషీద్‌ఖాన్ (2)లను ఔట్ చేసిన ప్రదీప్.. అఫ్గాన్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. నజిబుల్లా క్రీజులో ఉండడంతో ఆఖరి వరకు అఫ్గాన్ ఆశతో ఉన్నా.. అతను రనౌట్ కావడంతో ఆ జట్టు కథ ముగిసింది.

నబి అదరహో: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లంకకు ఆరంభం అదిరింది. కరుణరత్నె (30), కుశాల్ పెరీరా ధాటిగా ఆడడంతో లంక 13 ఓవర్లలో వికెట్లేమీ కోల్పోకుండా 92 పరుగులు చేసింది. ఈ దశలో ఆఫ్‌స్పిన్నర్ నబి.. ఈ జోడీని విడదీశాడు. ఫ్లయిటెడ్ బంతితో కరుణరత్నెను బోల్తా కొట్టించి అఫ్గాన్‌కు బ్రేక్ ఇచ్చాడు. తిరిమానెతో కలిసి కుశాల్ జోరును కొనసాగించడంతో లంక 21 ఓవర్లలో 144/1తో భారీ స్కోరుపై కన్నేసింది. కానీ ఒక్క ఓవర్ తేడాతో ఆ ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. అద్భుతంగా బంతులేసిన నబి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. 22వ ఓవర్లో మొదట తిరిమానె (25)ను క్లీన్‌బౌల్డ్ చేసిన నబి.. ఆ తర్వాత కుశాల్ మెండిస్ (2)ను పెవిలియన్ చేర్చాడు. అదే ఓవర్ చివరి బంతికి మాథ్యూస్ (0)ను ఔట్ చేసిన నబి.. లంకను ఇబ్బందుల్లో నెట్టాడు. నబికి తోడు రషీద్‌ఖాన్ కూడా విజృంభించడంతో లంక 33 ఓవర్లలో 189/8తో పీకల్లోతు కష్టాల్లో చిక్కుకుంది. ఈ స్థితిలో వర్షం కురియడంతో మ్యాచ్ ఆగిపోయింది. వర్షం ఆగాక ఇన్నింగ్స్‌కు 41 ఓవర్ల చొప్పున కుదించారు. మళ్లీ బ్యాటింగ్ ఆరంభించిన లంక.. 18 పరుగులే జోడించి మిగిలిన రెండు వికెట్లు కోల్పోయింది.

శ్రీలంక ఇన్నింగ్స్: కరుణరత్నె (సి) నజిబుల్లా (బి) నబి 30, కుశాల్ పెరీరా (సి) షెజాద్ (బి) రషీద్ 78; తిరిమానె (బి) నబి 25, కుశాల్ మెండిస్ (సి) రహ్మత్‌షా (బి) నబి 2; మాథ్యూస్ (సి) రహ్మత్‌షా (బి) నబి 0; ధనంజయ డిసిల్వా (సి) షెజాద్ (బి) హమీద్ 0; తిసార పెరీరా 2; ఉదాన (బి) జద్రాన్ 10; లక్షన్ నాటౌట్ 15; మలింగ (బి) జద్రాన్ 4; ప్రదీప్ (బి) రషీద్ 0; ఎక్స్‌ట్రాలు 35, మొత్తం: (36.5 ఓవర్లలో ఆలౌట్) 201; **వికెట్ల పతనం:** 1-92, 2-144, 3-146, 4-146, 5-149, 6-159, 7-178, 8-180, 9-199, **బౌలింగ్:** దౌలత్ జద్రాన్ 6-0-34-2; హమీద్ 7-0-53-1; ముజీబ్ 3-0-19-0; నబి 9-0-30-4; నయిబ్ 4-0-38-0; రషీద్ 7.5-1-17-2

అఫ్గానిస్థాన్ ఇన్నింగ్స్: షెజాద్ (సి) కరుణరత్నె (బి) మలింగ 7; హజ్రతుల్లా (సి) పెరీరా (బి) ప్రదీప్ 30; రహ్మత్‌షా (సి) మాథ్యూస్ (బి) ఉదాన 2; షాహిది (సి) కుశాల్ పెరీరా (బి) ప్రదీప్ 4; నబి (బి) తిసార పెరీరా 11; నయిబ్ ఎల్‌బీ (బి) ప్రదీప్ 23; నజిబుల్లా రనౌట్ 43; రషీద్ (బి) ప్రదీప్ 2; దౌలత్ (బి) మలింగ 6; హమీద్ (బి) మలింగ 6; ముజీబ్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 17; మొత్తం: (32.4 ఓవర్లలో ఆలౌట్) 152; **వికెట్ల పతనం:** 1-34, 2-42, 3-44, 4-57, 5-57, 6-121, 7-123, 8-136, 9-145, **బౌలింగ్:** మలింగ 6.4-0-39-3; లక్షన్ 6-0-27-0; ఉదాన 6-0-28-1; ప్రదీప్ 9-1-31-4; తిసార పెరీరా 4-0-19-1; ధనంజయ 1-0-7-0

ఈతరంలో ఇదే అత్యుత్తమ బౌలింగ్

సౌథాంప్టన్: ప్రపంచకప్ ఆడిన భారత జట్లలో ప్రస్తుత బౌలింగే అత్యుత్తమమని సచిన్ తెండుల్కర్ అన్నాడు. "2003లో శ్రీనాథ్, జహీర్, నెహ్రా, హర్భజన్‌సింగ్‌లు టీమ్‌ఇండియాను ఫైనల్‌కు తీసుకెళ్లారు. 2011లో జహీర్, నెహ్రా, హర్భజన్, మునాఫ్, యువరాజ్‌ల బౌలింగ్ విభాగం ఇంకొంచెం మెరుగ్గా ఆడింది. ఇప్పుడున్న బౌలింగ్ కూర్పు అత్యుత్తమంగా ఉంది. ఈతరంలో ఇదే పరిపూర్ణమైన బౌలింగ్ దళం" అని సచిన్ తెలిపాడు.

నారింజ జెర్సీల్లో టీమ్‌ఇండియా

దిల్లీ: టీమ్‌ఇండియా అంటేనే రక్తం గుర్తొచ్చేది నీలి రంగు జెర్సీ ఎప్పుడు.. ఎక్కడ.. ఏ టోర్నీలో ఆడినా నీలి రంగు దుస్తుల్లోనే టీమ్‌ఇండియా ఆటగాళ్లు బరిలో దిగుతారు. ప్రపంచకప్‌లో ఈ రంగు మారనుంది. కొత్తగా నారింజ రంగు జెర్సీల్లో ఆటగాళ్లు దర్శనమివ్వనున్నారు. ఐతే అన్ని మ్యాచ్‌లకు కాదు. ఐసీసీ నిబంధనల ప్రకారం అతిథ్య దేశం తప్పితే ప్రతి జట్టు రెండు రంగుల కిట్‌ల వివరాల్ని అందజేయాలి. రెండు జట్ల జెర్సీల రంగు ఒకే విధంగా ఉన్నప్పుడు అందులో ఒక జట్టు.. వేరే రంగు జెర్సీని ధరించాలి. ఆతిథ్య జట్టు ఇందుకు మినహాయింపు. ఇంగ్లాండ్, మరో రెండు జట్లతో మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా ఆటగాళ్లు నారింజ రంగు జెర్సీల్లో బరిలో దిగుతారని సమాచారం.

రివర్స్ కోసం త్రోలు..!

నాటింగ్‌హామ్: రివర్స్ స్వింగ్‌కు అనుకూలించే విధంగా బంతిని గరుకుగా మార్చేందుకు ప్రయత్నించిన ఇంగ్లాండ్, పాకిస్థాన్ ఆటగాళ్లను అంపైర్లు హెచ్చరించారు. ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్‌లో మైదానంలోని అంపైర్లు ఎరాస్మస్, సుందరం రవి ఈ విషయంపై పాక్ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్, ఇంగ్లాండ్ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్‌తో మాట్లాడారు. బంతిని గరుకుగా మార్చే ప్రయత్నంలో రెండు జట్ల ఆటగాళ్లు.. బంతిని నేలపై విసురుతున్నారని తెలిపారు.

టెన్నిస్ అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూసే పోరుకు సమయం ఆసన్నమైంది. రోజర్ ఫెదరర్, రఫెల్ నాదల్ ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్‌లో అడుగుపెట్టారు. ఫైనల్లో స్థానం కోసం వీళ్లద్దరి మధ్యే సమరం జరుగనుంది. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు టెన్నిస్ ప్రపంచం సిద్ధమవుతుండనడంలో సందేహం లేదు. మరోవైపు మహిళల సింగిల్స్‌లో బ్రిటన్ భామ జొహన్న కొంటా తుది నాలుగు జాబితాలో చోటు సంపాదించింది. సెమీస్ చేరిన ఆమె 36 ఏళ్ల తర్వాత ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆ ఘనత సాధించిన తొలి బ్రిటిష్ మహిళగా చరిత్ర సృష్టించింది.

దిగ్గజాల పోరుకు సై!



- సెమీస్‌లో తలపడనున్న నాదల్, ఫెదరర్
- నత్తాచాటిన కొంటా • ఫ్రెంచ్ ఓపెన్

పారిస్

ఫ్రెంచ్ ఓపెన్‌లో దిగ్గజాలు ఫెదరర్, నాదల్ జోరు కొనసాగుతోంది. అద్భుత ఆటతీరుతో ప్రత్యర్థులను చిత్తుచేస్తూ సాగుతున్న వీళ్ల ప్రయాణం సెమీస్ వరకూ చేరుకుంది. కానీ ఫైనల్‌కు వెళ్లేది ఒక్కరే. మంగళవారం జరిగిన క్వార్టర్స్‌లో రెండో సీడ్ నాదల్ 6-1, 6-1, 6-3తో ఏడో సీడ్ నిషికోరి (జపాన్)పై గెలిచాడు. మ్యాచ్‌లో నాదల్ దూకుడును నిషికోరి అడ్డుకోలేకపోయాడు. మూడు ఏస్‌లు కొట్టిన నాదల్.. ఏడుసార్లు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేశాడు. మరో క్వార్టర్స్‌లో ఫెదరర్ 7-6 (7-4), 4-6, 7-6 (7-5), 6-4తో స్టాన్ వావ్రింక (స్విట్జర్లాండ్)పై విజయం సాధించాడు. మూడు గంటల 35 నిమిషాల పాటు సాగిన మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా జరిగింది. ఇద్దరు ఆటగాళ్లు హోరాహోరీగా తలపడ్డారు. మూడో సీడ్ ఫెదరర్‌కు వావ్రింక నుంచి గట్టి పోటీ ఎదురైంది. తొలి సెట్‌ను టై బ్రేకర్‌లో సొంతం చేసుకున్న ఫెదరర్.. రెండో సెట్‌లో వెనకబడ్డాడు. ఐతే తిరిగి మూడో సెట్‌లో పుంజుకొని ఆధిక్యం సంపాదించాడు. అదే జోరుతో మరో సెట్‌ను సొంతం చేసుకొని మ్యాచ్ గెల్చుకున్నాడు. ఐదు ఏస్‌లు సందించిన ఫెదరర్.. రెండుసార్లు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేశాడు.

కొంటా సరికొత్త చరిత్ర: కొంటా సత్తాచాటింది. అంచనాలకు మించి రాణించిన ఆమె ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ తుది నాలుగు జాబితాలో చోటు దక్కించుకుంది. క్వార్టర్స్‌లో 26వ సీడ్ కొంటా 6-1, 6-4 తేడాతో ఏడో సీడ్ స్టాన్ స్టీఫెన్స్ (అమెరికా)కు షాకిచ్చింది. గతంలో నాలుగుసార్లు ఫ్రెంచ్ ఓపెన్ బరిలో దిగినా కూడా ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించని కొంటా ఈసారి ఏకంగా సెమీస్ వరకు చేరింది. తొలిసెట్‌ను పెద్దగా కష్టపడకుండానే ఆమె సొంతం చేసుకుంది. జొహన్న జోరు ముందు స్టీఫెన్స్ నిలవలేకపోయింది. ఐతే రెండో సెట్లో పుంజుకున్న స్టీఫెన్స్.. జొహన్నకు పోటీ ఇవ్వగలిగింది. కానీ కీలక సమయాల్లో చెలరేగిన జొహన్న సెట్‌తో పాటు మ్యాచ్ కైవసం చేసుకుంది. మ్యాచ్‌లో ఆరు ఏస్‌లు సందించిన జొహన్న.. 25 విన్నర్లు కొట్టింది. జొహన్న కంటే ముందు 1983లో బ్రిటన్ క్రీడాకారిణి జో డూరీ ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్ చేరింది.

అలాంటి ఆటగాళ్లు తరానికి కొంతమందే!

సౌరభ్ గంగూలీ

ఎట్టకేలకు ప్రపంచకప్‌లో భారత్ తన తొలి మ్యాచ్ ఆడబోతుంది. ఇప్పటికే ప్రతి ఒక్కరు ఆ మెగాటోర్నీ జ్వరంతో ఊగిపోతున్నారు. దక్షిణాఫ్రికాకిది మూడో మ్యాచ్. ఆ జట్టు పరిస్థితి బాలేదు. వాళ్ల బ్యాటింగ్ బలహీనంగా ఉందనిపిస్తున్నారు. కానీ బౌలింగ్ కూడా సాధారణంగానే ఉంది. నా తొలి ప్రపంచకప్ (1999)లో దక్షిణాఫ్రికాతో మొదటిసారి ఆడడం గుర్తుకొస్తోంది. అప్పట్లో ఆ జట్టు అద్భుతంగా ఉండేది. పొలాక్, క్లూసెనర్ అత్యుత్తమ ఫాస్ట్‌బౌలర్లే కాకుండా అవసరమైన సమయంలో బ్యాట్‌తో శతకాలు కూడా బాదే నైపుణ్యం ఉన్నవాళ్లు. అలాంటి ఆటగాళ్లు తరానికి కొంతమందే ఉంటారు. కానీ ఆ జట్టుతో పోలిస్తే ప్రస్తుత దక్షిణాఫ్రికా జట్టు పేలవంగా ఉంది. టీమ్‌ఇండియా రూపంలో ఆ జట్టుకు కఠిన సవాలు ఎదురుకానుంది.

SEAGRAM'S
ROYAL STAG
MEGA MUSIC CDs

'పదోన్నతుల్లో సబార్డినేట్ నిబంధనలు అమలు చేయాలి'

ఈనాడు డిజిటల్, అమరావతి: రోడ్లు- భవనాలు, నీటిపారుదల తదితర శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతుల కల్పనలో సీనియారిటీని మార్కుల ఆధారంగా కాకుండా ఏపీ సబార్డినేట్ నిబంధనల ప్రకారం సమీక్షించాలని ఏపీ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారులసంఘం డిమాండ్ చేసింది. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయస్థానం ఆదేశాల ప్రకారం కనీసే క్వెన్షియల్ (తదనంతర) సీనియారిటీ అమలు కాకపోవడం దారుణమని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిశంకర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీనియారిటీ అమలు చేయకపోవడంపై జాతీయ ఎస్సీ కమిషన్ ఇచ్చిన నోటీసుకు ప్రభుత్వం స్పందించాలన్నారు.

మల్లన్న సన్నిధిలో జస్టిస్ ఎన్.వి.రమణ

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయంవద్దకు చేరుకున్న ఆయనకు దేవస్థానం ఈవో శ్రీరామచంద్రమూర్తి స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవార్లను జస్టిస్ ఎన్.వి. రమణ దర్శించుకున్నారు.

తెలంగాణ అక్రమ ప్రాజెక్టులపై ప్రభుత్వ వైఖరేంటి: తులసిరెడ్డి

ఈనాడు డిజిటల్, అమరావతి: కృష్ణా నదిపై అనుమతి లేకుండా తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరేంటో తెలియజేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. అనుమతులేకుండా తెరాస ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల, 30 టీఎంసీల సామర్థ్యంతో డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుల్ని నిర్మిస్తోందన్నారు.

గిరిజన గురుకులాల కార్యదర్శిగా బాలాజీ నాయక్

గిరిజన సంక్షేమ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా కె.బాలాజీనాయక్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈయన ప్రస్తుతం సొసైటీ సంయుక్త కార్యదర్శిగా ఉన్నారు.

నడక నేర్పిన నాన్నపై నడివీధిలో దాడి

- ఆస్తి తగాదాలో కుమారుడి దాష్టీకం
- కారప్పొడి చల్లిన కోడలు

తిరుపతి (నేరవిభాగం) – న్యూస్‌టుడే

వృద్ధులైన తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న కుమారుడే మానవత్వాన్ని మరిచాడు. ఆస్తుల కోసం కని పెంచిన తండ్రిపై విచక్షణ కోల్పోయి దాడికి పాల్పడ్డాడు. అతడికి భార్య తోడై.. నడివీధిలో స్థానికులు చూస్తుండగానే కారప్పొడి చల్లింది. తిరుపతిలో మంగళవారం జరిగిన ఈ సంఘటన కలకలం రేపింది.

తిరుపతి అనంతవీధిలో మునికృష్ణయ్య(80), ఆయన భార్య కృష్ణవేణమ్మ నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు విజయ్ భాస్కర్, తులసీరామ్. పెద్ద కుమారుడు బిల్డింగ్ కాంట్రాక్టరుగా పని చేస్తున్నారు. కొన్నేళ్ల క్రితం వీరు అప్పులు చేసి సొంతగా ఇల్లు కట్టుకున్నారు. తర్వాత కొన్నాళ్లకు తమ్ముడు తులసీరామ్‌ను అన్న విజయభాస్కర్, అతని భార్య నీరజ కలిసి ఇంటి నుంచి పంపించారు. మరోవైపు ఇంటి కోసం చేసిన అప్పులు తీర్చలేకపోవడంతో పెద్ద కుమారుడు తండ్రిని వదిలిపెట్టి వెళ్లిపోయాడు. చిన్న కుమారుడు తులసీరామ్ వచ్చి తల్లిదండ్రులను పోషించడంతో పాటు ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు దాదాపుగా తీర్చారు. బాకీలు తీరిపోతున్నాయని తెలుసుకున్న పెద్ద కుమారుడు భార్యతో కలిసి ఇటీవల తల్లిదండ్రుల వద్దకు చేరుకున్నాడు. అప్పటి నుంచి తల్లి కృష్ణవేణమ్మ పేరుతో ఉన్న ఇంటిని తనకు ఇవ్వాలని రోజూ గొడవపడేవారు. అయితే ఇంటికి చేసిన అప్పులో కొంతైనా తీర్చాలని పెద్ద కుమారుడిని తండ్రి కోరారు. దీంతో గొడవలు ముదిరాయి. నీరజ తమ్ముడు వంశీకృష్ణ.. అక్కా బావలకు మద్దతుగా ఈ గొడవలో తలదూర్చి వివాదం పెద్దది చేశాడు. మంగళవారం తండ్రి, పెద్ద కుమారుడు, కోడలు మధ్య వాగ్వాదం జరిగింది. రెచ్చిపోయిన విజయ్‌భాస్కర్ తండ్రిపై రక్తం వచ్చేలా దాడిచేశాడు. కోడలు వంటింట్లోని కారప్పొడి తెచ్చి.. మామ కళ్లలో చల్లింది. ఈ దాడిని స్థానికులు ఫొటోలు, వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో.. వెలుగులోకి వచ్చింది. వృద్ధుడిని వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వ రుయా ఆసుపత్రి అత్యవసర విభాగానికి తరలించారు. స్థానికులే వెళ్లి వెస్ట్ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. నిందితులు విజయ్ భాస్కర్, నీరజ, ఆమె తమ్ముడు వంశీకృష్ణపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

తండ్రి మునికృష్ణయ్యపై దాడికి పాల్పడుతున్న కుమారుడు విజయభాస్కర్, కారప్పొడితో కోడలు నీరజ

బీటెక్ విద్యార్థులకు వేసవి నైపుణ్య శిక్షణ

ఈనాడు, అమరావతి: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో డసాల్ట్ సిస్టమ్స్ సహకారంతో విద్యార్థుల కోసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ సీఈవో, ఎండీ శ్రీకాంత్ తెలిపారు. బీటెక్ పూర్తిచేసినవారితో పాటు చివరి సంవత్సరం చదువుతున్నవారు కూడా శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చు. 30 రోజుల పాటు క్యాటియా, డెల్మియా, సిముులియా సాఫ్ట్‌వేర్లలో వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు http://engineering.apssdc.in/dassault/html/register.html ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 18004252422లో సంప్రదించవచ్చని సూచించారు.

140 కేజీబీవీల్లో ఇంటర్ విద్య

ఈనాడు, అమరావతి: వచ్చే విద్యా సంవత్సరం నుంచి 140 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయా (కేజీబీవీ)ల్లో ఇంటర్ విద్యను ప్రారంభించేందుకు అనుమతిస్తూ పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్ ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటికే 31 కేజీబీవీల్లో ఇంటర్ బోధిస్తుండగా, మరో 140 విద్యాలయాల్లో ప్రారంభించేందుకు ఉత్తర్వులు ఇచ్చారు.

కోడె దుర్గాప్రసాద్ రాజీనామా ఆమోదం

ఈనాడు, అమరావతి: రాష్ట్ర హోంశాఖ సలహాదారు కోడె దుర్గాప్రసాద్ రాజీనామాను ఆమోదిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మే 28న ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

మడ్డువలస జలాశయం వద్ద ఏర్పాటు చేసిన కేజ్‌కల్చర్ యూనిట్‌ను పరిశీలించేందుకు వచ్చిన ఫిషిన్ కంపెనీ బృందం

'పంజర సాగు'పై ప్రయోగాత్మక పరిశీలన

- మడ్డువలస జలాశయాన్ని సందర్శించిన విదేశీ బృందం

పంగర, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫిషిఇన్ కంపెనీ (యూఎస్ఏ) రాష్ట్రంలో 14 'పంజర సాగు' యూనిట్లను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తోందని ఆ సంస్థ డైరెక్టర్ విజయగోపాల్ వుడాటా తెలిపారు. పంబరాలలో చేపల పెంపకానికి గత ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. మంగళవారం రాష్ట్రంలోని తోటపల్లి, తాండవ, ఏలేరుతో పాటు శ్రీకాకుళం జిల్లా వంగర మండలం మడ్డువలస జలాశయాల్లో ఏర్పాటు చేస్తున్న 'కేజ్‌కల్చర్ (పంజర సాగు)' యూనిట్‌లను ఆ సంస్థ సీఈవో మనీష్‌కుమార్‌తో పాటు సాంకేతిక బృందం పరిశీలించింది. మడ్డువలస జలాశయంలో సుమారు రూ.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న యూనిట్‌ను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలిచ్చారు. ఇక్కడి ఫలితాలను బట్టి భవిష్యత్తు కార్యాచరణ సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఫిషిఇన్ కోఆర్డినేటర్ డి.ప్రశాంత్‌బాబు, కంపెనీ ప్రతినిధులు, పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఏదీ పచ్చని చెట్టు?

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ఎండలెందుకు మండిపోతున్నాయి? రాష్ట్రంలోనే విజయవాడలో ఎండలు ఎందుకని ఎక్కువ? వామ్మో బెజవాడ ఎండలు అనాల్సిన దుస్థితి ఎందుకొచ్చింది? తరచి చూస్తే కారణాలు అనేకం. ప్రస్తుతం ఈ ప్రాంతం ఎటుచూసినా భవనాలతో నిండిపోయింది. వేల కొద్దీ మేడలు పైకి లేస్తున్నా.. ఎక్కడా పచ్చదనం కనిపించడం లేదు. కనీసం ఆ దిశగా చర్యలూ లేవు. పర్యావరణ పరిరక్షణ, చెట్లను పెంచడం వంటి అంశాలపై అవగాహన కొరవడటంతో ఏటికేడు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. విజయవాడ వన్‌టౌన్ ప్రాంతంలో వేలకొద్దీ భవనాలున్నా వాటి మధ్య ఒక్కటంటే ఒక్క చెట్టు కూడా లేదు. పచ్చదనం పెంపుపై మరిన్ని చర్యలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాల్సిన అవశ్యకతను చెప్పకనే చెబుతోంది ఈ చిత్రం.

– ఈనాడు, విజయవాడ

కేంద్రంపై పోరాటమే

- హోదా, విభజన అంశాలపై ముందుకే...
- కార్యకర్తలపై దాడులు సరికాదు
- భవనాల అప్పగింత ఏకపక్ష నిర్ణయమే
- లోక్‌సభ నియోజకవర్గాలవారీగా తెదేపా కమిటీలు
- పార్టీ ముఖ్యనేతలతో చంద్రబాబు సమావేశం

ఈనాడు, అమరావతి: తెదేపా ఇకపై లోక్‌సభ నియోజకవర్గాల వారీగా పార్టీ కమిటీలను నియమించనుంది. రాష్ట్రంలో ఒక్కో లోక్‌సభ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న నేపథ్యంలో తెదేపా అలాగే పార్టీ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించింది. విభజన చట్టంలోని అంశాలు, రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన హామీల్ని సాధించేందుకు పోరాటం కొనసాగించనుంది. తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ ముఖ్య నేతలు కొందరితో సమావేశమయ్యారు. దేశంలో, రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, ఎన్నికల అనంతర పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. దాదాపు 4 గంటలపాటు ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పార్టీ కార్యకర్తలపై దాడులు, కొత్త ప్రభుత్వ పనితీరు, హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన భవనాలను తెలంగాణకు ఇస్తూ ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకోవడం వంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఎంపీ గల్లా జయదేవ్, మాజీ ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప విలేకరులకు వివరించారు.



కేంద్రంపై ఇకపైనా పోరాటం: గల్లా

ప్రత్యేక హోదా సహా విభజన చట్టంలోని అంశాలు, కేంద్రం ఇచ్చిన హామీల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని ఎంపీ గల్లా జయదేవ్ తెలిపారు. ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందిగా కేంద్రాన్ని వేడుకోవడం తప్ప మనం చేయగలిగిందేమీ లేదని అనడంద్వారా సీఎం జగన్ పోరాటాన్ని మళ్లీ మొదటికి తెచ్చారని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామనితెలిపారు.

కార్యకర్తలపై దాడుల్ని సహించం: చినరాజప్ప

ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, అధికారంలోకి వచ్చినవారు ప్రతిపక్ష పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులపై దాడులు చేయడం మంచిది కాదని చినరాజప్ప పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన 10 రోజుల్లోనే అనేకచోట్ల తెదేపా కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు దురదృష్టకరమన్నారు. కొన్ని చోట్ల శిలాఫలకాలు, స్వాగత ద్వారాలు ధ్వంసం చేశారని, తెదేపా జెండా దిమ్మెలు పగులగొట్టారని తెలిపారు. కార్యకర్తలపై దాడుల్ని సహించబోమని, బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని పేర్కొన్నారు.

మంత్రివర్గంలో చర్చించకుండానే నిర్ణయమా?

హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేటాయించిన భవనాల్ని తెలంగాణకు ఇచ్చేస్తూ ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకోవడం సరికాదన్న కోణంలో సమావేశంలో చర్చ జరిగింది. 9, 10 షెడ్యూళ్లలోని సంస్థలు, ఆస్తుల విభజన పూర్తిగా జరగకుండా, తెలంగాణ నుంచి మనకు రావాల్సిన ఇతర ప్రయోజనాల గురించి మాట్లాడకుండా భవనాలను వారికి అప్పగించడం సరికాదన్న అభిప్రాయం ఈ సందర్భంగా వ్యక్తమైంది. మంత్రివర్గం ఏర్పాటైన తర్వాత వారితో చర్చించి అన్ని కోణాల్లో ఆలోచించి నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమైంది.

జనం వెంటే ఉందాం..

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ పరిపాలనపై ఇప్పుడే స్పందించకుండా వేచి చూడాలని, మంత్రివర్గం ఏర్పాటై పూర్తి స్థాయిలో పాలన గాడినపడ్డాక... వారి తీరు ఎలా ఉంటుందో చూసి అప్పుడు మాట్లాడాలని సమావేశంలో నిర్ణయించారు. నిరంతరం జనం వెంట, వారికి అండగా నిలవాలని, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అటు శాసనసభలోనూ, బయటా గట్టిగా మాట్లాడాలని అనుకున్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగిపోయిందని పదే పదే చెప్పి ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు వైకాపా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న అంశంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కళా వెంకట్రావు, యనమల రామకృష్ణుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కేశినేని నాని, లోకేశ్, వర్ల రామయ్య, నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదికను చంద్రబాబుకు కేటాయించాలి

ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం పక్కనే ఉన్న ప్రజా వేదిక భవనాన్ని ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఆయనకు అధికార నివాసంగా కేటాయించాలని ప్రభుత్వాన్ని తెదేపా కోరింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు విజయవాడలోని గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు చెందిన కార్యాలయ భవనాన్ని కొన్ని రోజుల పాటు తెదేపా రాష్ట్ర కార్యాలయంగా వినియోగించుకోనున్నారు.

పార్లమెంటులో పార్టీ డిప్యూటీ లీడర్ల నియామకం

తెదేపా లోక్‌సభపక్ష ఉపనాయకుడిగా, పార్టీ విప్‌గా ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)ని, రాజ్యసభలో తెదేపా ఉపనాయకుడిగా సీఎం రమేష్‌ను నియమించారు. రాజ్యసభలో పార్టీ విప్‌ను త్వరలో నియమించనున్నారు.

ఐపీఎస్‌ల బదిలీలకు రంగం సిద్ధం

- నేడో, రేపో ఉత్తర్వులు
- సీఎంతో భేటీ అయిన డీజీపీ సవాంగ్

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో ఐపీఎస్‌ల బదిలీలకు రంగం సిద్ధమైంది. నేడో, రేపో బదిలీలపై అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. పోలీసు ప్రధాన కార్యాలయంలో పనిచేసే స్టాఫ్ ఆఫీసర్స్ మొదలుకుని జిల్లాల ఎస్పీల వరకూ భారీ స్థాయిలో స్థానచలనం ఉండనుంది. ఎవరెవర్ని ఏయే స్థానాలకు బదిలీ చేయాలనే దానిపై ప్రభుత్వ ప్రాధమ్యాలకు అనుగుణంగా రూపొందించిన జాబితాను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికి డీజీపీ గౌతమ్ సవాంగ్ మంగళవారం అందజేశారు. తాడేపల్లిలోని సీఎం నివాసంలో బదిలీల అంశంపై ఆయనతో చర్చించారు. శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ, సీఐడీ విభాగాధిపతి, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం అదనపు డీజీ, శాంతిభద్రతల విభాగం డీఐజీ తదితర స్థానాల్లో మార్పులు ఉండే అవకాశముంది. విజయవాడ, విశాఖపట్నం నగర పోలీసు కమిషనర్లనూ మార్చనున్నట్లు సమాచారం. విజయనగరం, చిత్తూరు, గుంటూరు గ్రామీణ, అనంతపురం, కృష్ణా, విశాఖపట్నం గ్రామీణ జిల్లాల ఎస్పీలను వేరే పోస్టుల్లోకి మార్చనున్నట్లు ప్రచారం సాగుతోంది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు అర్బన్ తదితర జిల్లాల ఎస్పీలకు ఇతర జిల్లాల్లో ఎస్పీలుగా బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. రేంజి డీఐజీలుగా ఉన్నవారిలో కొందరికి స్థానచలనం తప్పకపోవొచ్చు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన ఏ.ఆర్.అనూరాధ, రవాణాశాఖ కమిషనరుగా బాధ్యతలు నిర్వర్తించిన ఎన్.బాలసుబ్రహ్మణ్యం శ్రీరామ్ ముఖ్యమంత్రి జగన్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

■ తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి మంగళవారం వచ్చారు. ఇటీవల జగన్ తిరుమలకు వెళ్లినపుడు అక్కడే ఆయనను రమణ దీక్షితులు కలిశారు. మంగళవారం సీఎం కార్యాలయ అధికారులను ఆయన కలిసి మాట్లాడినట్లు తెలిసింది. అయితే ఆయన జగన్‌ను కలిశారా లేదా అన్న విషయంపై మాత్రం స్పష్టత రాలేదు.

పోలీసులకు వారాంతపు సెలవుపై కార్యాచరణ

- అధ్యయనానికి కమిటీ
- వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని డీజీపీ సవాంగ్ ఆదేశం

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో పోలీసు సిబ్బందికి వారాంతపు సెలవు (వీక్లీఆఫ్) మంజూరు చేసే దిశగా డీజీపీ గౌతమ్ సవాంగ్ కార్యాచరణ ప్రారంభించారు. ఈ సెలవును ఎలా అమలు చేయాలనే అంశంపై అధ్యయనం చేసేందుకు శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో మంగళవారం కమిటీని ఏర్పాటు చేశారు. ఐజీ మొదలుకుని ఎస్సై స్థాయి వరకూ మొత్తం 21 మందిని ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కమిటీలో పర్సనల్ విభాగం ఐజీ, గుంటూరు రేంజి ఐజీ, ఏలూరు రేంజి డీఐజీ, గుంటూరు గ్రామీణ, కృష్ణా జిల్లాల ఎస్పీలు, విజయవాడ నగర పోలీసు కమిషనరేట్‌లోని శాంతిభద్రతల విభాగం డీసీపీ, ఎస్ఐబీ విభాగం ఎస్పీ, ఏపీఎస్పీ బెటాలియన్స్ డీఐజీ, నిషా భద్రతా విభాగం ఓఎస్డీ, ఏపీఎస్పీ ఆరో పటాలం సహాయ కమాండెంట్ తదితరులు సభ్యులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు మాన్యువల్‌ను (ఏపీపీఎం) అనుసరించి పోలీసుశాఖలోని అన్ని విభాగాల్లో వారాంతపు సెలవు అమలు చేయడం ఎలా? అనే దానిపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వనుంది. పోలీసు సిబ్బందికి వారాంతపు సెలవు ఇస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా గౌతమ్ సవాంగ్ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వారాంతపు సెలవు ఇస్తామని ప్రకటించారు. అందులో భాగంగానే కమిటీ ఏర్పాటు.

ఆకాశంలో నెలవంక దర్శనం

ముగిసిన రంజాన్ ఉపవాస దీక్షలు

హైదరాబాద్, న్యూస్‌టుడే: ముస్లింలు అత్యంత పవిత్రంగా పాటించిన రంజాన్ ఉపవాస దీక్షలు మంగళవారం రాత్రి ముగిశాయి. రాత్రి 7.30 గంటలకు ఆకాశంలో నెలవంక కనిపించినట్టుగా రుయ్యత్ ఏ హిలాల్ కమిటీ తెలియజేసిందని మక్కా మసీదు సూపరింటెండెంట్ ఎం.అదీర్ సిద్దిఖ్ వివరించారు. బుధవారం ఉదయం 10 గంటలకు చరిత్రాత్మక మీర్ ఆలం ఈద్గాలో రంజాన్(ఈదుల్ ఫితర్) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు.

గవర్నర్, కేసీఆర్ శుభాకాంక్షలు: రంజాన్ వర్ధంతిన్ని పురస్కరించుకొని రాష్ట్ర గవర్నర్ నరసింహన్, తెలంగాణ సీఎం కేసీఆర్‌లు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

పరిషత్ పోరు.. తెరాస జోరు

- ఎంపీటీసీల్లో 62 శాతం, జడ్పీటీసీల్లో 83 శాతం స్థానాల్లో విజయం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పరిషత్ ఎన్నికల్లో.. ప్రత్యర్థులు అందుకోలేనంత వేగంతో 'కారు' దూసుకెళ్లింది. ఈనెల 7,8 తేదీల్లో చేపట్టే పరోక్ష ఎన్నికల్లో మొత్తం 32 జిల్లా పరిషత్‌లతో పాటు.. 382 ఎంపీపీ పీఠాలు తెరాస వశం చేసుకోనున్నట్లు స్పష్టమవుతోంది. రాష్ట్రంలో ఎంపీటీసీల్లో 62 శాతం, జడ్పీటీసీల్లో 83 శాతం స్థానాలను తెరాస కైవసం చేసుకొంది. రెండింటిలోను కాంగ్రెస్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎంపీటీసీ, జడ్పీటీసీల బ్యాలెట్ బాక్సులను రాష్ట్రవ్యాప్తంగా 123 కేంద్రాల్లో మంగళవారం ఉదయం తెరిచి ఓట్లను లెక్కించిన అధికారులు.. పలుచోట్ల ఫలితాలను వేగంగానే వెల్లడించగలిగారు. దీంతో ఏపార్టీ హవా ఉన్నదీ మధ్యాహ్ననికే వెల్లడైంది.

తెరాస విజయ ఢంకా: రాష్ట్రంలో మొత్తం 5,817 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలను నిర్వహించగా వాటిలో ఏకగ్రీవాలు కలిపి 5,751 స్థానాల ఫలితాలు మంగళవారం రాత్రివరకు వెలువడ్డాయి. వీటిలో 3,556 చోట్ల (62శాతం) తెరాస అభ్యర్థులు విజయ ఢంకా మోగించారు. కాంగ్రెస్ అభ్యర్థులు 1,377 చోట్ల (24శాతం) గెలుపొందారు. స్వతంత్రులు, కొన్ని ఇతర పార్టీల వారు కలిపి 573 స్థానాలు (10శాతం) పొందగా.. భాజపా 211, తెదేపా 21 ఎంపీటీసీ స్థానాలను గెలిచాయి.

జడ్పీటీసీల్లో.. మొత్తం 538 జడ్పీటీసీల్లోను మంగళవారం రాత్రివరకు 532 స్థానాల ఫలితాలు వెల్లడికాగా.. వాటిలో తెరాసకు 446 (83శాతం), కాంగ్రెస్‌కు 76 (14శాతం), భాజపాకు 8, ఇతరులకు 5 స్థానాలు లభించాయి. సర్పంచులకే తప్పతమకు నిధులు, విధులంటూ ఏపీ లేకుండా పోయాయంటూ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు బాలాకాలంగా వాపోతూ వస్తున్నప్పటికీ.. ఎన్నికలు మాత్రం పోటాపోటీగానే కొనసాగాయి.

అజ్ఞాతం వీడిన రవిప్రకాశ్

- సైబరాబాద్ సైబర్‌క్రైం పోలీసుల ఎదుట హాజరు
- ఐదు గంటలపాటు విచారణ

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, రాయదుర్గం: టీవీ 9 మాజీ సీఈవో రవిప్రకాశ్ ఎట్టకేలకు అజ్ఞాతం వీడారు. మంగళవారం సాయంత్రం సైబరాబాద్ సైబర్‌క్రైం రాణాలో పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. సైబర్‌క్రైం ఏసీపీ సీహెచ్‌వై శ్రీనివాసకుమార్‌తో పాటు ఇన్స్పెక్టర్ల బృందం ఆయన్ను సుదీర్ఘంగా విచారించింది. టీవీ9 సంస్థ వాటాల వివాదంలో అలందా మీడియా యాజమాన్యం రవిప్రకాశ్‌పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్‌క్రైం పోలీసులు కొద్దిరోజుల క్రితం రెండు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. తర్వాత నాటకీయ పరిణామాల మధ్య రవిప్రకాశ్ అజ్ఞాతంలోకి వెళ్లారు. ముందస్తు బెయిల్ కోసం రవిప్రకాశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. అక్కడ తిరస్కరణ ఎదురవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించగా హైకోర్టుకే వెళ్లాలనే సూచించింది. తప్పనిసరిగా పోలీసుల విచారణకు హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం.. ఈనెల 10న హైకోర్టులోనే తాజా బెయిల్ పిటిషన్‌కు అనుమతించిన నేపథ్యంలో రవిప్రకాశ్ సైబర్‌క్రైం రాణాకు వచ్చారు. పుదుచ్చేరి రిజిస్ట్రేషన్‌తో కూడిన కారు (పీవై05 సీ0055)లో ఆయన రాణాకు వచ్చారు. సుమారు ఐదు గంటలపాటు విచారించిన అనంతరం బుధవారం తిరిగి హాజరుకావాలని రవిప్రకాశ్‌ను పంపించారు.

నేరంచేసిన ఆధారాలపై అరా

టీవీ9 మాతృసంస్థ ఏబీసీఎల్‌లో వాటాలు కొనుగోలు చేసిన కొత్త యాజమాన్యం అలందా మీడియా రవిప్రకాశ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వాటాల వివాదంలో రవిప్రకాశ్ తప్పుడు పత్రాలు సృష్టించారనే ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు గతంలోనే బంజారాహిల్స్‌లోని రవిప్రకాశ్ ఇంటితోపాటు టీవీ9 కార్యాలయంలో సోదాలు చేసి పలుపత్రాలు, హార్డ్‌డిస్కుల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వివాదాన్ని తెగనీయకుండా కొనసాగించేందుకే రవిప్రకాశ్..తన నుంచి సీసీనటుడు శివాజీ వాటాలు కొన్నట్లు పత్రాలు సృష్టించారని అలందా మీడియా ఆరోపిస్తోంది. ఈనేపథ్యంలో రవిప్రకాశ్, శివాజీ మధ్య నడిచిన ఈ-మెయిల్ సందేశాలపై పోలీసులు ఆధారాలు నేరరాసారు. వీటికి సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టినట్లు తెలిసింది.

దొంగ కేసులు పెట్టారు: రవిప్రకాశ్

విచారణ అనంతరం రవిప్రకాశ్ మీడియాతో మాట్లాడారు. 'టీవీ9ను ఇద్దరు ధనికులు అక్రమంగా కొనుక్కున్నారు. నాపై దొంగ కేసులు పెట్టారు. ఈ యుద్ధంలో అంతిమంగా జర్నలిజమే గెలుస్తుంది' అని పేర్కొన్నారు.

TIRUMALA
Day & Residential (A/c)
E.M. హైస్కూల్ | జూనియర్ కాలేజ్ | IIT & MEDICAL అకాడమి
» రాజమహేంద్రవరం ✆: 888 614 7777, 888 664 2298
» విశాఖపట్నం ✆: 9133332 103, 104, 105
» భీమవరం ✆: 9133332 101, 102
EAMCET - 2019 లో మా విద్యార్థులు సాధించిన సంచలన ఫలితాలు
EAMCET (Agri, Pharma, Veterinary)
STATE 3rd RANK 35
A. PRAVEEN GUPTA
Ch.B. DURGA SAI
102 D. VENU
124 N. FATIMA
168 A. JULIA OSCAR
176 K. D. VYSHNAVI
208 PMM KRISHNA
225 ANS VINEELA
245 S. PRATHYUSHA
265 B.D. PRASANNA
272 S. CHANDHINI SAI
281 K. YASASWI
301 N. BHAVANA
307 G.K. JAKKANKSHA
327 G.S. SRIYA
335 K.S. CHANDRA
346 DVS PAVAN
EAMCET (Engineering)
STATE 16th RANK 91st
S. HARSHITHA
N. RADHASYAM
110 Y.K. PAVAN SAI
117 KVMSG KARTHIK
126 M. SOMESWARA RAO
148 T. VINAY KUMAR
154 G.B. RATNA BINARY
168 N. ADITHYA
180 CH. VIROOPAKSH
207 VHV333 ARUN
219 M. SRI HARI
225 S. SAI SAKETH
229 B.D. PRASANNA SAI
233 M. DHANUSH
235 INVSK KALYAN
239 J. RAJESH
265 BHSL HANISHA
267 SV. KRISHNA
269 CH. SRAVYA SRI SAI
309 MS BHARGAV TEJA
318 PVS HARSHA
328 S. SAI SANDEEP
341 CH.VVS NARAYANA
358 S. VAMSI KRISHNA
380 V. SUBRAMANIAME
399 S.L. KRISHNA
Agri, Pharma, Vet. ర్యాంకుల విశ్లేషణ
❖ కోచింగ్ తీసుకున్నవారు : 352
❖ 500లోపు ర్యాంకులు : 26
❖ 1000లోపు ర్యాంకులు : 44
❖ 2000లోపు ర్యాంకులు : 71
❖ 3000లోపు ర్యాంకులు : 93
❖ 6000లోపు ర్యాంకులు : 146
విశాఖపట్నం మరియు భీమవరం క్యాంపస్‌లలో LKG నుండి Jr. Inter వరకు Hostel & Day-Scholar అడ్మిషన్లకై సంప్రదించగలరు
Engineering ర్యాంకుల విశ్లేషణ
❖ కోచింగ్ తీసుకున్నవారు : 1568
❖ 500లోపు ర్యాంకులు : 32
❖ 1000లోపు ర్యాంకులు : 60
❖ 5000లోపు ర్యాంకులు : 278
❖ 10000లోపు ర్యాంకులు : 495
❖ 20000లోపు ర్యాంకులు : 780
KALYANI ADS
JEE (Advanced), JEE (Mains) & NEET లాంగ్‌టర్మ్ కోచింగ్ కొరకు స్కాలర్‌షిప్ టెస్ట్
ది.09-06-2019 ఉ. 10 గం॥లకు మా క్యాంపస్‌లలో హాజరుకాగలరు

ఫీజు రాయితీ	JEE-MAIN (CRL)	EAMCET (Engg. & Agri, Pharma)
100%	< 20000	< 2000
50%	< 30000	< 3000
25%	< 40000	< 4000

MARUTI SUZUKI ARENA
Eid Mubarak
AT TIMES, YOU CAN CHOOSE YOUR BLESSINGS.
Like a drive in your new Maruti Suzuki car.
BIGGER SAVINGS
DZIRE ₹50,000* ALTO ₹35,000*
CELERIO ₹50,000* WAGONR ₹15,000*
CELERIOX ₹45,000* SWIFT ₹45,000*
EECO ₹10,000* VITARA BREZZA ₹30,000*
ERTIGA DZIRE CELERIO CELERIOX EECO ALTO WAGONR SWIFT VITARA BREZZA
E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP
AUTHORISED DEALERS: CENTRAL ANDHRA (VIJAYAWADA): MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGLE) CALL: 9618599433. BHARGAVI: (NELLORE) CALL: 9248744744. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 08816-251555. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 08819-229123.
*Offer includes consumer offer, exchange bonus & retail support (wherever applicable). Terms and conditions apply. Offers may vary from city to city and variant to variant for all models. Colors shown may vary from actual body color due to printing on paper. Images used are for illustration purposes only. Offers valid till 30th June 2019.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications; a division of Ushodaya Enterprises Private Limited and Printed at EENADU Press, Gudavalli Village & Panchayat, Vijayawada Rural Mandal, Krishna District, A.P and EENADU Press, Patamatalanka, Vijayawada AND Published at EENADU Press, Patamatalanka, Vijayawada-520 010. Phones: 2494900 (4 Lines), Fax-2470000. Regd. No. VJ/013/2018-20 RNI No. 32238/78. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10-00

Eenadu epaper

రెండు తెరలు

ల్యాపీ డబుల్.. హ్యాపీ!

రెండు తెరల ఫోన్‌లను చూస్తున్నాం. ఇకపై రెండు తెరల ల్యాప్‌టాప్‌లను చూడొచ్చు. అందుకు ఈ 'డ్యూయల్ స్క్రీన్' ల్యాపీలే సాక్ష్యం.. గత వారం తైవాన్‌లో జరిగిన కంప్యూటెక్స్-2019 కంప్యూటర్ల పండగలో ఇవి కొలువుతీరాయి.

మడిచి వాడుకునే రెండు తెరల ఫోన్‌లు.. ముందు, వెనక ఏర్పాటు చేసిన తాకే తెరల ఫోన్‌లలో ఎప్పటికప్పుడు ఊహించని విప్లవాత్మకమైన మార్పులు చూస్తున్నాం. మార్కెట్‌లో వాటి సందడి అంతా ఇంతా కాదు. ఇకపై ల్యాపీల్లోనూ ఇదే తరహా వినూత్న మార్పులు చూడొచ్చు. ముఖ్యంగా రెండు తెరల ల్యాప్‌టాప్‌లు. ఎప్పుడో 2016లో యాపిల్ 'టచ్‌బార్'తో 'సెకండరీ డిస్‌ప్లే'లకు బీజం వేసింది. తర్వాత అంతలా చెప్పుకోదగ్గ మార్పులేవీ ఇతర కంపెనీల ల్యాపీల్లో చూడలేదు. కానీ, ఇప్పుడు మాత్రం ల్యాపీల ట్రెండ్ మారుతోంది. స్మార్ట్‌ఫోన్‌లకు భిన్నంగా క్వర్టీ కీప్యాడ్‌లపైనే అదనపు తెరలతో ముస్తాబవుతున్నాయి.

కొత్త తరానికి..

ఇప్పుడంతా మల్టీటాస్కింగే. ఒక పని చేస్తూనే మరోదానిపై ఓ కన్నేసి ఉంచాల్సిన పరిస్థితి. అలాంటప్పుడు ఒకే తెరతో ల్యాపీని వాడడం అంటే కొంచెం కష్టమే. అదే ల్యాపీకి రెండు తెరలు ఉంటే. కచ్చితంగా అది రేపటి తరానికి సరిపడే ల్యాపీనే. ఆసుస్ తయారు చేసిన Zenbook Pro Duo అలాంటిదే. దీంట్లో 15 అంగుళాల తెరతో పాటు క్వర్టీ కీబోర్డుపైనే అర్ధంగా 14 అంగుళాల తెరని ఏర్పాటు చేశారు. అదే 'స్క్రీన్‌ప్యాడ్ ప్లస్'. ఈ సెకండరీ డిస్‌ప్లేలో 4కే రిజల్యూషన్‌తో వీడియోలు చూడొచ్చు. ప్రత్యేక విండో మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌తో ప్రైమరీ స్క్రీన్‌లో ఉన్న కంటెంట్‌ని సెకండరీ స్క్రీన్‌లోకి కూడా వచ్చేలా చేయొచ్చు. కావాల్సిన ఆప్లికేషన్లను గుత్తగా పెట్టుకుని 'ఇన్‌స్టంట్ మల్టీ-యాప్ లాంచ్'గా తెరని వాడుకోవచ్చు. ప్రైమరీ తెరపై పని చేసుకుంటూనే సిస్టంలోని ఫైల్‌ని సెకండరీ స్క్రీన్‌లో ఎక్స్‌ప్లోర్ చేయడం సులభం అవుతుంది. స్టైలస్‌తో నోట్స్ రాసుకోవడానికి సెకండరీ స్క్రీన్ ఎంతో అనుకూలం. టచ్‌ప్యాడ్‌పైనే అవసరానికి నంబర్‌ప్యాడ్‌ని యాక్సెస్ చేయొచ్చు.

ఇతర వివరాలకు http:bit.ly/2kdDoIC

ఇంటెల్ మాయలో..

ఆసుస్, హెచ్‌పీలతో పాటు ఇంటెల్ కూడా డ్యూయల్ స్క్రీన్ ల్యాపీల తయారీలతో తనదైన ముద్ర వేసే ప్రయత్నం చేస్తోంది. రెండు రకాల నమూనా ల్యాపీలను కంప్యూటెక్స్ షోలో ప్రదర్శించింది. వాటిల్లో Honeycomb Glacier ఒకటి. రెండు డిస్‌ప్లే తెరలతో దీన్ని తయారు చేశారు. 15 అంగుళాల ప్రైమరీ ప్యానల్ ఒకటి. 12.3 అంగుళాల సెకండీ ప్యానల్ మరోటి. వీటి కింద క్వర్టీ కీబోర్డు. చిత్రంలో మాదిరిగా అవసరం మేరకు రెండు స్క్రీన్‌లను వాడుకోవచ్చు. సెకండరీ స్క్రీన్‌ని కూడా అవసరం మేరకు పైకి పెట్టుకుని పని చేసుకోవచ్చు. దీంతో పాటు Twin Rivers పేరుతో డ్యూయల్ స్క్రీన్ ల్యాపీని పరిచయం చేసింది. 12.3 అంగుళాల రెండు తాకేతెరలతో రూపొందించారు. రెండు తెరల్ని వేరు వేరు అవసరాలకు వాడుకోవచ్చు. చిత్రంలో మాదిరిగా క్వర్టీ కీబోర్డుని జత చేసుకుని ల్యాపీని వాడుకోవచ్చు. ల్యాపీ మోడ్‌లోనే కాకుండా టెంట్, బుక్ మోడ్‌లలో దీన్ని వాడుకోవచ్చు.

గేమింగ్ ల్యాపీ..

రెండు తెరలతో తయారైన గేమింగ్ ల్యాప్‌టాప్. హెచ్‌పీ కంపెనీ రూపొందించింది. పేరు Omen X 2S. ఈ తరహాలో అందుబాటులోకి వచ్చిన తొలి గేమింగ్ ల్యాపీ ఇదే. కంప్యూటెక్స్ షో కంటే ముందే టెక్నాలజీ ప్రియుల్ని ఆకట్టుకుంది. క్వర్టీ కీప్యాడ్‌కి, ప్రైమరీ స్క్రీన్‌కి మధ్య మరో టచ్‌స్క్రీన్‌ని ఏర్పాటు చేశారు. తెర పరిమాణం 6 అంగుళాలు. ప్రైమరీ స్క్రీన్‌లో గేమర్స్ గేమ్స్ ఆడుతూ సెకండరీ స్క్రీన్‌పై ఇతర ఆప్లికేషన్స్‌ని రన్ చేయొచ్చు. లేదంటే.. బుల్లి తెరపై గేమ్స్ ఆడుతూ ప్రైమరీ స్క్రీన్‌పై పని చేసుకోవచ్చు. అంటే.. ఒకే డెస్క్‌టాప్‌కి రెండు మానిటర్లు ఉన్నట్లుగా పని చేసుకోవచ్చు.

ఇతర వివరాలకు http:bit.ly/2HNFtMi

మైక్రోసాఫ్ట్ సంసిద్ధం

ప్రముఖ ల్యాప్‌టాప్ తయారీ కంపెనీలన్నీ డ్యూయల్ స్క్రీన్ ల్యాపీలకు తగిన హార్డ్‌వేర్ రూపకల్పనలో తమదైన ముద్ర వేస్తున్నాయి. అయితే, వీటికి తగిన ఓఎస్ లేనప్పుడు ల్యాపీల మూల ప్రయోజనం యూజర్లకు చేరదు. ఈ నేపథ్యంలో ల్యాపీలకు తగిన సాఫ్ట్‌వేర్‌ని అందించడంలో మైక్రోసాఫ్ట్ ప్రధాన భూమికను పోషించనుంది. విండోస్ ఓఎస్‌లో తగిన మార్పులు చేసి డ్యూయల్ స్క్రీన్ ల్యాపీలకు అందించాలి. దీంట్లో భాగంగానే మినూత్న మార్పులతో ప్రత్యేక ఓఎస్‌ని విండోస్ రూపొందించే పనిలో ఉందని టెక్నాలజీ విశ్లేషకుల అంచనా.

చిట్కా

లాక్ చేశారా?

పొరబాటున సిమ్ పోగొట్టుకున్నారు. దాన్ని ఇతరులు వాడకుండా సురక్షితం చేయాలంటే? అందుకు ఫోన్‌లో సిమ్‌లకు ప్రత్యేక పిన్ నంబర్‌ని పెట్టుకోవచ్చు. దీంతో ఇతరులు ఎవరైనా సిమ్‌ని వాడటానికి ప్రయత్నిస్తే పిన్ నంబర్ అడుగుతుంది. ఎంటర్ చేస్తేగానీ సిమ్ పని చేయదు. మీ ఫోన్‌ని ఇతరులు దొంగిలించినా, ఫోన్‌లోని సిమ్‌లను వేరే ఫోన్‌లో ఇన్‌సర్ట్ చేసి వాడేందుకు ప్రయత్నించినా పిన్ నంబర్‌ని ఎంటర్ చేయాలి. అప్పుడే నెట్‌వర్క్ ఎనేబుల్ అవుతుంది. ఫోన్‌ని రీస్టార్ట్ చేసినా కూడా సిమ్ పని చేయాలంటే పిన్ నంబర్‌ని ఎంటర్ చేయాలి. సిమ్‌లకు పిన్‌ని పెట్టుకునేందుకు ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లండి. మీ ఫోన్ మోడల్ ఆధారంగా సెక్యూరిటీ విభాగంలోకి వెళ్లి సిమ్‌కి పిన్‌ని పెట్టుకోవచ్చు.

బడ్జెట్ టీవీ

దేశీయ తయారీ

ఇప్పుడంతా వరల్డ్ కప్ పండగే. మ్యాచ్‌లు క్రమం తప్పకుండా పాలో అవుదాం అనుకుంటున్నారా? ఇంట్లో ఉన్న ఒక్క టీవీతో మీ కోరిక తీరదం లేదా? అయితే, మీరున్న గదిలోనే ప్రత్యేకంగా ఎల్ఈడీ టీవీని పెట్టుకుంటే? 'అబ్బే అంత బడ్జెట్ పెట్టడం కష్టమే' అంటారా? అయితే, మీరు దేశీయ కంపెనీ డీటెల్ తయారు చేసిన ఎల్ఈడీ టీవీ గురించి తెలుసుకోవాల్సిందే. దీని పేరు డీ1 స్టార్. 17 అంగుళాల ఎల్ఈడీ తెరతో తయారు చేశారు. ధరెంతంటే రూ.3,699. ఫుల్ హెచ్‌డీ ప్యానల్‌తో తీర్చిదిద్దిన స్క్రీన్ రిజల్యూషన్ 1920X1080 పిక్సల్స్. రెండు వైపులా 5వాట్‌ల స్పీకర్లను ఏర్పాటు చేశారు. టీవీకి యూఎస్‌బీ, హెచ్‌డీఎంఐ, వీజీఏ పోర్టులు ఉన్నాయి. పెన్ డ్రైవ్‌లను కనెక్ట్ చేసుకుని సినిమాలు చూడొచ్చు. స్క్రీమ్‌కాస్ట్, ఫైర్ టీవీ స్టిక్‌లను పెట్టుకుని డిజిటల్ మీడియా కంటెంట్‌ని చూడొచ్చు. ఇతర వివరాలకు http:bit.ly/2YXKp72

అప్‌డేట్

డిస్‌ప్లేలోనే కెమెరాలు

భిన్నమైన డిజైన్లతో మొబైల్ ఫోన్ మరింత స్మార్ట్‌గా మారిపోతోంది. నాచ్ డిస్‌ప్లే తర్వాత 'హోల్ పంచ్' కెమెరాలతో ముందుకొచ్చింది. పాప్-అప్‌తోనే సందడి చేస్తున్నాయి. ఇప్పుడు ఏకంగా ముందు కెమెరాలు ఉన్నాయా? లేవా? అన్నంతలా తాకే తెరల కిందికి వెళ్లిపోతున్నాయ్! అందుకు ఒప్పో, షామీ కంపెనీల నమూనా ఫోన్‌లే సాక్ష్యం. అంచుల వరకూ స్క్రీన్ కనిపిస్తుంది. సెల్ఫీ కెమెరా వెతికినా కనిపించదు. సెల్ఫీ తీసుకోవాలనుకున్నప్పుడు కెమెరా యాప్‌ని తాకితే చాలు. కెమెరా ఆన్ అవుతుంది.

ఈ-కబుర్లు మీవే

మెయిల్ రహస్యం

ఫోన్‌లో జీమెయిల్ యాప్ వాడుతున్నారా? మెయిల్స్‌ని ఎలా పంపుతున్నారు? సాధారణ పద్ధతేనా? అన్ని మెయిల్స్‌ని అలానే పంపడం సురక్షితం కాదు. రహస్య పద్ధతిని వాడండి. అందుకు 'కాన్ఫిడెన్షియల్ మోడ్' ఉంది.. వాడుతున్నారా? సిస్టంలో వాడుతున్నాంగానీ.. జీమెయిల్ యాప్‌లో ఎప్పుడూ ప్రయత్నించలేదే' అంటారా? అయితే, ఫోన్‌లో జీమెయిల్ యాప్ ఓపెన్ చేసి కంపోజ్ మెయిల్ కోసం ప్లస్ గుర్తుని సెలెక్ట్ చేయండి. టెక్స్ట్ కంపోజ్ చేయడానికి ముందే కుడివైపు పై భాగంలో ఉండే మూడు చుక్కల్ని తాకి 'కాన్ఫిడెన్షియల్ మోడ్'ని సెలెక్ట్ చేయండి. ఎంత సమయం తర్వాత మెయిల్ ఆటోమాటిక్‌గా తొలగిపోవాలో నిర్ణయించాలి. ఆ తర్వాతే మెయిల్ కంపోజ్ చేసి పంపండి.

– ఖన్నా, విజయవాడ

'గ్రామర్' అసిస్టెంట్

మెయిల్స్ పంపుతుంటాం.. సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేస్తుంటాం.. ముఖ్యమైన విషయాల్ని డాక్యుమెంట్స్‌లా క్లౌడ్‌లో భద్రం చేస్తాం. వీటన్నింటిలో ఏవైనా అక్షర, వ్యాకరణ దోషాలు ఉన్నాయేమో చెక్ చేయాలంటే? థర్డ్‌పార్టీ టూల్స్ కోసం చూడాల్సిందే. 'గ్రామర్లీ' సర్వీసుని ఎక్స్‌టెన్షన్‌లా బ్రౌజర్‌కి జత చేస్తే సరి. మీరు ఏది టైప్ చేస్తున్నా వెంటనే వ్యక్తిగత సహాయకుడిలా సాయం చేస్తుంది. రాతల్లో తప్పులు దొర్లకుండా ఎక్స్‌టెన్షన్ పని చేస్తుంది. వెబ్ సర్వీసు టెక్స్ట్ మేటర్‌ని రాస్తే క్షణాల్లో గ్రామర్లీ సాయం పొందొచ్చు. కృత్రిమ మేధస్సు (ఏఐ) సాయంతో పని చేస్తుంది.

క్రోమ్, ఫైర్‌ఫాక్స్

● డౌన్‌లోడ్ లింక్: http:bit.ly/2PKMxeQ

పద్ధతిగా చేయండి

రోజూ ఏవేవో పనులు. అన్ని సభాలంలో ముగించాలంటే? కచ్చితంగా ప్లానింగ్ ఉండాలి. దీంతో సమయపాలన అలవడుతుంది. మరైతే Todoist ఎక్స్‌టెన్షన్‌ని బ్రౌజర్‌కి జత చేయండి. థర్డ్‌పార్టీ యాప్‌లు, టూల్స్‌తో పని లేకుండా బ్రౌజర్‌లోనే షెడ్యూల్ చేయొచ్చు. 'యాడ్ టాస్క్'తో చేయాల్సిన పనుల్ని జాబితాగా పెట్టుకుని ఒక్కొక్కటిగా ముగించొచ్చు.

క్రోమ్, ఫైర్‌ఫాక్స్

● డౌన్‌లోడ్ లింక్: http:bit.ly/2H0K8cd

ఒక్కటే 'ట్యాబ్'

బ్రౌజర్‌లో అవసరం నిమిత్తం ఎన్నో రకాల ట్యాబ్‌లను ఓపెన్ చేస్తుంటాం. అన్నీ అడ్రస్‌బార్ పైన వరుసగా కనిపిస్తాయి. కొన్నిసార్లు ట్యాబ్‌లు పదుల్లో ఉండొచ్చు. ఇలా ఓపెన్ చేశాక వాటిల్లో మీకు కావాల్సినవి తిరిగి పొందేందుకు కొంచెం కష్టపడాలి. 'వన్‌ట్యాబ్' ఎక్స్‌టెన్షన్‌తో ఈ సమస్య ఉండదు. బ్రౌజర్‌కి జత చేసిన తర్వాత ఐకాన్ గుర్తుపై క్లిక్ చేస్తే చాలు. ఓపెన్ చేసి ఉంచిన అన్ని ట్యాబ్‌లు జాబితాగా వచ్చేస్తాయి. వాటిల్లో కావాల్సిన వాటిని చిటికెలో పొందొచ్చు. అన్ని ట్యాబ్‌లను ఒకేసారి బ్రౌజర్‌లో ఓపెన్ చేయాలంటే 'రీస్టోర్‌ఆల్' చేయొచ్చు. అన్ని ట్యాబ్‌లను ఒకేసారి క్లోజ్ చేసేందుకు 'డిలీట్ ఆల్' ఆప్షన్ ఉంది.

క్రోమ్, ఫైర్‌ఫాక్స్

● డౌన్‌లోడ్: http:bit.ly/2Y9CjrG

ట్రాక్ చేయాలా?

డిజిటల్ ప్రపంచానికి బాగా దగ్గరవుతున్న నేపథ్యంలో ఫోన్‌లను కాస్త దూరంగా పెట్టేందుకు ప్రత్యేక బిల్ట్‌ఇన్ ఆప్షన్లు అందుబాటులోకి వచ్చాయ్. వాటిని ఎనేబుల్ చేసి రోజూ ఫోన్‌లో ఎంత సమయం గడుపుతున్నామో ట్రాక్ చేస్తున్నారు. మరి, మీరు నిత్యం వాడే పీసీ సంగతేంటి? మీరెంత సమయం సిస్టం ముందు గడుపుతున్నారో తెలియాలంటే? ZenScreen ఎక్స్‌టెన్షన్‌ని వాడొచ్చు. క్రోమ్ యూజర్లకు ప్రత్యేకం. బ్రౌజర్‌కి జత చేసి సర్వీసులో లాగిన్ అయితే చాలు. ట్రాకింగ్ మొదలవుతుంది. ఎంతెంత సమయం ఏయే సర్వీసుల్లో గడిపారో చూడొచ్చు. టైమ్ లిమిట్‌ని సెట్ చేసే వీలుంది. యాప్ రూపంలో ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని వాడొచ్చు.

క్రోమ్

● డౌన్‌లోడ్ లింక్: http:bit.ly/2Q4ZXCO

వాడేస్తే పోలా!

బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్లు

బ్రౌజర్ ఏదైనా.. వెబ్ విహారాన్ని సౌకర్యంగా మార్చుకోవాలంటే? ఎక్స్‌టెన్షన్స్ సాయం తీసుకోవాల్సిందే. మరి, ఇప్పటి వరకూ మీరేం ఎక్స్‌టెన్షన్లు వాడుతున్నారు? 'అబ్బే... ఎప్పుడూ ట్రై చేయలేదు' అనేట్టు అయితే... వీటిని ప్రయత్నించి చూడండి. ఒక్కో దానికి ఒక్కో ప్రయోజనం.

స్క్రీన్‌షాట్ కోసం..

వెబ్ పేజీలను స్క్రీన్‌షాట్ తీయాలంటే? కీబోర్డులోని ప్రింట్ స్క్రీన్ మీటని నొక్కుతారు. దీంతో డెస్క్‌టాప్‌పై కనిపించేత వరకూ క్యాప్చర్ అవుతుంది. మిగతా కంటెంట్ మాటేంటి? పదే పదే ఒక్కొక్కటిగా స్క్రీన్‌షాట్‌లు తీసుకోవాల్సిందేనా? ఏం అక్కర్లేదు. 'నింబస్ స్క్రీన్‌షాట్...' ఎక్స్‌టెన్షన్‌ని బ్రౌజర్‌కి జత చేయండి చాలు. కావాల్సినట్టుగా స్క్రీన్‌షాట్‌లు తీసుకుని పలు రకాల ఫార్మాట్‌ల్లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తీసే స్క్రీన్‌షాట్‌లకు వాటర్‌మార్క్‌లను పెట్టుకోగలగడం దీంట్లో మరో ప్రత్యేకత. సెట్టింగ్స్‌లోకి వెళ్లి వాటర్‌మార్క్‌ని పెట్టుకోవచ్చు. వెబ్ కెమెరా ఉంటే స్క్రీన్ రికార్డింగ్ చేయొచ్చు కూడా. అవ్వన్నకు పలు రకాల షార్ట్‌కట్‌లను పెట్టుకోవచ్చు.

క్రోమ్, ఫైర్‌ఫాక్స్

డౌన్‌లోడ్ లింక్: http:bit.ly/2WqF5bB

అనుసంధానిస్తుంది

ఫోన్, ల్యాపీ, ట్యాబ్.. ఇలా రెండు, మూడు పరికరాల్ని యాక్సెస్ చేస్తూ పని చేయడం సర్వసాధారణం. అలాంటప్పుడు మూడింటినీ కలిపి వాడేస్తే బాగుంటుంది కదూ. అందుకు సరైన వేదిక 'పుష్‌బుల్లెట్'. ఎక్స్‌టెన్షన్ రూపంలో బ్రౌజర్లలో ఒదిగిపోతుంది. ఫోన్‌కి వచ్చిన నోటిఫికేషన్స్‌ని సిస్టంలో చూడొచ్చు. అంతేకాదు.. వాట్సాప్ మెసేజ్‌లకు పీసీ నుంచే రిప్లై పంపొచ్చు. ఫోన్ కాల్ అలర్ట్‌లను కూడా అందిస్తుంది. ఒక దాంట్లో నుంచి మరో దాంట్లోకి డేటాని పంపొచ్చు. ఇంకా చాలానే చేయొచ్చు.

క్రోమ్, ఫైర్‌ఫాక్స్

● డౌన్‌లోడ్ లింక్: http:bit.ly/2GYdp7k

మన్మథుడి జోరు

'మన్మథుడు 2'లో నాగార్జున, రకుల్‌ప్రీత్ సింగ్

'అయ్యో రామా... ఈ బామ.. బలే ముద్దొస్తున్నాడే, అయ్యో రామా... అందంతో నన్ను చంపేస్తున్నాడే' అంటూ 'మన్మథుడు'లో నాగార్జున చేసిన అల్లరి ప్రేక్షకులకు చక్కటి వినోదాన్ని పంచింది. అదే తరహాలో ఆయన మరోసారి అందమైన బామలతో కలిసి సందడి చేయబోతున్నారు 'మన్మథుడు 2'తో! నాగార్జున కథానాయకుడిగా రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. రకుల్‌ప్రీత్ సింగ్ కథానాయిక. సమంత, కీర్తిసురేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మనం ఎంటర్‌ప్రైజెస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, వయాకామ్ 18 మోషన్ పిక్చర్స్ కలిసి రూపొందిస్తున్న ఈ చిత్రానికి నాగార్జున, పి.కిరణ్ నిర్మాతలు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతోంది. నాగార్జున, కీర్తిసురేష్, ఇతర తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమా ఇప్పటికే సింహభాగం పూర్తయినట్టు తెలుస్తోంది. ప్రచార చిత్రాల్ని నాగార్జున ట్విటర్‌లో పంచుకున్నారు. వాటిలో హుషారైన ఆయన రూపం అభిమానుల్ని ఆకర్షిస్తోంది. 'మన్మథుడు' తరహా వినోదంతో ఈ చిత్రం రూపొందుతోందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. లక్ష్మి, వెన్నెల కిషోర్, రావురమేష్ తదితరులు నటిస్తున్నారు. ఛాయాగ్రహణం: ఎం.సుకుమార్, సంగీతం: చైతన్య భరద్వాజ్.

పూజిత పొన్నాడ, నందితా శ్వేత, హవీష్, అభిషేక్ నామా, త్రిధా చౌదరి

'7'తో కొత్త హవీష్‌ని చూస్తారు

'కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రం '7'. ఒకసారి ఈ సినిమాని చూడమని నిర్మాత రమేష్ వర్మ చెప్పడంతో చూశా. నాకు చాలా బాగా నచ్చింది. దాంతో వెంటనే ప్రదర్శన హక్కులు తీసుకున్నా. ఇందులో కొత్త హవీష్‌ని చూస్తార'న్నారు నిర్మాత అభిషేక్ నామా. ఆయన విడుదల చేస్తున్న చిత్రమిది. హవీష్ కథానాయకుడిగా నటించారు. నిజార్ షఫీ దర్శకుడు. నందితా శ్వేత, అనీషా ఆంబ్రోస్, త్రిధా చౌదరి, అదితి అర్య, పూజిత పొన్నాడ కథానాయికలు. రమేష్ వర్మ నిర్మాత. రెహమాన్, సుంకర లక్ష్మి కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 6న చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా చిత్రబృందం మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించింది. హవీష్ మాట్లాడుతూ "కథ విన్నప్పుడు ఎంత ఆసక్తిగా అనిపించిందో, ట్రైలర్ చూస్తున్నప్పుడూ అదే అనుభూతి కలిగింది. రమేష్ వర్మ మంచి కథ ఇచ్చారు. నిజార్ షఫీ అనుకొన్న కథని అనుకున్నట్టుగా తెరపైకి తీసుకొచ్చారు. చైతన్య భరద్వాజ్ సంగీతం బాగా కుదిరింది. సినిమా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది" అన్నారు. "నేను నటించిన సినిమాలు రెండు నెలలకే ఒకటి చొప్పున విడుదలవుతున్నాయి. వాటన్నింటిలోకి ఈ చిత్రం ప్రత్యేకం. నాకు బాగా నచ్చిన రమ్య అనే పాత్రని పోషించా" అన్నారు నందిత శ్వేత. ఈ కార్యక్రమంలో కథానాయికలు త్రిధా, పూజితా పొన్నాడ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు సినిమా

ఆ డబ్బుతో నేనేం చేయాలి?

సాయి పల్లవి

నటులకి ఆదాయ మార్గం సినిమా ఒక్కటే కాదు. కాస్త పేరు, గుర్తింపు వస్తే చాలు... మా ఉత్పత్తులకి ప్రచారం చేసిపెట్టండంటూ కంపెనీలు ఎగబడుతుంటాయి. రూ.కోట్ల కొద్దీ డబ్బు కుమ్మరించడానికి ముందుకొస్తుంటాయి. అలా రెండు చేతులా సంపాదిస్తున్న తారలు చాలామందే. అయితే కొంత మంది మాత్రం కొన్ని రకాల ఉత్పత్తులకి ప్రచారం చేయడానికి ఇష్టపడరు. అలాంటి వారిలో సాయిపల్లవి ఒకరు. తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేసిన అందం ఈమె సొంతం. దక్షిణాదిలోని అన్ని భాషల్లోనూ ఆమెకు అభిమానులున్నారు. ఆమె క్రేజ్‌ని చూసే సౌందర్య ఉత్పత్తుల కంపెనీలు ఆమెతో ప్రకటనలు చేయించేందుకు పోటీ పడుతుంటాయి. కానీ ఆమె మాత్రం రూ.కోట్ల కొద్దీ ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా సున్నితంగా తిరస్కరిస్తోంది. "అలాంటి ప్రకటనలు చేయడంతో వచ్చే డబ్బుతో నేనేం చేయాలి" అంటుంది సాయిపల్లవి. "నాకు పెద్దగా అవసరాలు లేవు. సినిమాలతో వచ్చే డబ్బుతో నేను, నా చుట్టూ ఉన్నవాళ్లంతా ఆనందంగా గడుపుతున్నాం. అది చాలు కదా. అయినా రంగు పెరుగుతుంది, అందం పెరుగుతుందని చెప్పడం నా భావాలకి విరుద్ధం. ఇది మన రంగు. మన భారతీయ రంగు. మనం ఇలాగే ఉంటాం" అని చెప్పింది సాయిపల్లవి.

ముందు హాస్యం... తర్వాత పోరాటం

రవితేజ

రవితేజ కథానాయకుడిగా ఎస్.ఆర్.టి. ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం 'డిస్కోరాజా'. వి.ఐ.ఆనంద్ దర్శకుడు. పాయల్ రాజ్‌పుత్, నభా నటేష్ కథానాయికలు. రామ్ తాళ్లూరి నిర్మాత. రెండో షెడ్యూల్ చిత్రీకరణ జరుగుతోంది. అందులో భాగంగా రామోజీ ఫిలింసిటీలో రవితేజ, వెన్నెల కిషోర్‌లపై కొన్ని కీలకమైన హాస్య సన్నివేశాల్ని తెరకెక్కించారు. అనంతరం హైదరాబాద్ శివార్లలో పోరాట ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. సైన్స్‌తో ముడిపడిన అంశాలతో ఓ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇందులో రవితేజ సరసన ముగ్గురు కథానాయికలు ఆడిపాడనున్నారు. ఇప్పటికే ఇద్దరిని ఎంపిక చేయగా, మరో నాయిక కోసం చిత్రబృందం అన్వేషణ సాగిస్తోంది. బాబీ సింహా, సత్య, సునీల్ తదితరులు నటిస్తున్నారు. సంభాషణలు: అబ్బూరి రవి, సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: కార్తీక్ ఘట్టమనేని.

తెలుగు నేర్చుకోవడంపై దృష్టిపెట్టా

సంగీత దర్శకుడిగా మొదలై కథానాయకుడిగా మారారు విజయ్ ఆంటోనీ. 'డా.సలీమ్', 'బిచ్చగాడు' లాంటి చిత్రాలతో విజయాల్ని అందుకొన్న ఆయనకి తెలుగులో మంచి మార్కెట్ ఏర్పడింది. ఆయన తమిళంలో నటించే ప్రతి సినిమా తెలుగులో విడుదలవుతోంది. తాను నటించిన 'కిల్లర్' శుక్రవారం విడుదలవుతున్న సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడారు విజయ్ ఆంటోనీ.

విజయ్ ఆంటోనీ

"తెలుగు ప్రేక్షకులకి నన్ను 'బిచ్చగాడు' బాగా దగ్గర చేసింది. దాంతో నా ప్రతి సినిమా తెలుగులో విడుదలైంది. అయితే అన్నీ ఆశించిన ఫలితాల్నివ్వలేదు. 'కిల్లర్' మాత్రం తప్పకుండా మెప్పిస్తుందనే నమ్మకం నాకుంది. ఇది పట్టు సడలని స్క్రీన్‌ప్లేతో సాగే ఓ సస్పెన్స్ థ్రిల్లర్. రొమాన్స్ కూడా ఉంటుంది. నా ఫ్రెండ్ అంధ్రా లూయిస్ చెప్పిన ఈ కథ నాకు బాగా నచ్చింది. మేం కలిసి చదువుకొనే రోజుల్లో తను దర్శకుడు అవుతాడని అస్సలు ఊహించలేదు. తను ఏడేళ్ల కిందట ఓ సినిమాని తెరకెక్కించాడు. ఆ తర్వాతే నాకు ఈ కథ చెప్పాడు. మంచి కథకుడు అంధ్రా".

● "ఒక యువకుడు కిల్లర్‌గా ఎందుకు మారాల్సి వచ్చింది? తను కుటుంబం కోసం ఏం చేశాడనే అంశాలు ఇందులో ఆసక్తికరం. భావోద్వేగాలతో కూడిన చిత్రమిది. కుటుంబమంతా కలిసి చూసేలా అంధ్రా తెరకెక్కించాడు. సైమన్ కె. సింగ్ సంగీతం, మాక్స్ ఛాయాగ్రహణం ప్రధానాకర్షణ. పోలీసు అధికారి పాత్రలో అర్జున్ నటన ప్రత్యేకంగా ఉంటుంది. ఆయనతో కలిసి చేయడం ఓ వరం. మా ఇద్దరి మధ్య సాగే యాక్షన్ సన్నివేశాలు కొత్తగా అనిపిస్తాయి".

● "బయటి నిర్మాతలకి కూడా సినిమాలు చేయాలనే ఉద్దేశంతోనే, నేను సొంతంగా సినిమాలు నిర్మించడం లేదు. సంగీతంతో పాటు స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్‌లపై నాకు పరిజ్ఞానం ఉంది. అయినా నటుడిగానే కొనసాగుతున్నా. ప్రస్తుతం సెంథిల్ దర్శకత్వంలో 'బాకి' అనే ద్విభాషా చిత్రం చేస్తున్నాను. అరుణ్ విజయ్‌తో కలిసి 'జ్వాల' అనే మరో ద్విభాషా చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నాను. ఆనంద్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాను. ఇవి కాకుండా మరో పది సినిమాలు నటించడానికి ఒప్పుకొన్నా. తెలుగులో నేరుగా సినిమా చేస్తా. కానీ అది చేయాలంటే ముందు తెలుగు నేర్చుకోవాలి. దానిపైనే దృష్టి పెట్టా".

అనుభవించకపోతే అందంగా చెప్పలేం

టి.ఎన్. కృష్ణ

"సామాజిక మాధ్యమాల యుగంలో ఉన్నాం. అందుకు తగ్గట్టే సినిమాలు రూపొందుతున్నాయి. ఏ రంగంలోనైనా కాలానికి తగ్గట్టు మారాల్సిందే. ప్రేక్షకులు ఏం కోరుకుంటారో అదే మేం తీస్తున్నాం" అన్నారు టి.ఎన్ కృష్ణ. ఆయన తెరకెక్కించిన చిత్రం 'హిప్పీ'. కార్తికేయ కథానాయకుడు. కలైపులి ధాను నిర్మాత. ఈ నెల 6న చిత్రం విడుదలవుతున్న సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడారు టి.ఎన్ కృష్ణ.

"కార్తికేయ నటించిన 'ఆర్ఎక్స్ 100' సినిమాని చూశా. ఆ తర్వాత అతణ్ని కలిసి ఓ కథని వినిపించా. జాన్ మిల్టన్ రాసిన "పేరడైజ్ లాస్" పోయమ్ ప్రేరణతో రాసిన కథ అది. కార్తికేయ కథ విన్నాక కొత్తగా ఉందన్నారు. ఆ తర్వాత ఈ కథని నిర్మాత ధానుకి వినిపించా. ఆయనకీ నచ్చడంతో తెరకెక్కింది. అంతే తప్ప ఇది 'ఆర్ఎక్స్ 100' విజయం నుంచి పుట్టిన కథ కాదు. నా జీవిత అనుభవాలు కూడా ఈ కథలో ఉన్నాయి. ప్రేమని అనుభవించకపోతే, ప్రేమకథని అందంగా చెప్పలేమనేది నా అభిప్రాయం".

హిప్పీ అంటే?: "మనసుకి ఆ క్షణంలో ఏది అనిపిస్తే అది చేసేస్తూ సంతోషంగా గడిపేవాడినే 'హిప్పీ' అంటారు. అలాంటి ఓ కుర్రాడి చుట్టూ తిరిగే రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ ఇది. కార్తికేయ బాక్సర్‌గా, కథానాయిక దిగంగన బైకర్‌గా కనిపిస్తారు. ప్రేమ లేనిదే జీవితం లేదని చెప్పే ప్రయత్నం చేశాం. ఈ తరం ప్రేమికులు అధునాతన సాంకేతిక పరికరాలిచ్చే సౌకర్యాలతో ఎలాంటి పోకడలు పోతున్నారనేది ఈ సినిమాలో కీలకం. ఈ తరహా ప్రేమ కథా చిత్రాన్ని తెరపై ప్రేక్షకులు చూసి ఉండరని అనుకుంటున్నా".

కొత్త చిత్రాల కబురు..: "తమిళంలో మూడు సినిమాలు చేశా. వాటిలో ఒకటి విడుదల కాలేదు. నా తొలి చిత్రంలో సూర్య జ్యోతిక జంటగా నటించారు. అది 'నువ్వు నేను ప్రేమ' పేరుతో తెలుగు ప్రేక్షకులకి బాగా చేరువైంది. తెలుగులో చేస్తున్న నా తొలి సినిమా ఇది. నిర్మాత ధాను తదుపరి నా దర్శకత్వంలో ఓ ద్విభాషా చిత్రాన్ని తీసేందుకు సిద్ధమయ్యారు. ఫీఫుల్ మీడియా ప్యాన్షర్ సంస్థలోనూ ఓ సినిమా చేయబోతున్నా. అది గ్లోబల్ కాన్సెప్ట్‌తో కూడిన చిత్రం. ఇకపై నా నుంచి చాలా చిత్రాలు వస్తాయి".

అతని పేరు భారత్ ఊపిరి భారత్!

సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా నటించిన ప్రతిష్ఠాత్మక చిత్రం 'భారత్'. కత్రినా కైఫ్ కథానాయికగా కనిపించనుంది. దిశా పటానీ, టబు, జాకీ ష్రాఫ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. వరుణ్ ధావన్ అతిథి పాత్రలో మెరవనున్నారు. అలీ అబ్బాస్ జాఫర్ తెరకెక్కించారు. కొరియన్ చిత్రం 'ఓడ్ టు మై ఫాదర్'కు రీమేక్‌గా రూపొందిన ఈ సినిమా ఈద్ కానుకగా నేడు ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ముందే ఎంతో ఆసక్తి రేపిన 'భారత్' విశేషాలివీ.

'భారత్'

విడుదలకు సిద్ధం

సల్మాన్‌తో 'సుల్తాన్', 'టైగర్ జిందా హై' లాంటి రెండు విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించారు అలీ అబ్బాస్ జాఫర్. ఇప్పుడు వారి కలయికలో రూపొందిన హ్యాట్రిక్ చిత్రం 'భారత్'. 'టైగర్ జిందా హై' తర్వాత మరోసారి సల్మాన్, కత్రినా కైఫ్ జోడీగా నటించిన చిత్రం కావడంతో దీనిపై ఆసక్తి నెలకొంది. ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చినప్పట్నుంచీ దేశంతో పాటే పెరుగుతూ జీవితంలో ఎదిగిన భారత్ అనే వ్యక్తి కథతో ఈ చిత్రం తెరకెక్కింది. సల్మాన్ ఇందులో 18 ఏళ్ల కుర్రాడి నుంచి 70 ఏళ్ల వృద్ధుడి వరకూ ఐదు రకాల గెటప్పుల్లో కనిపించనుండటం విశేషం. ప్రోస్థెటిక్ మేకప్‌తో సల్మాన్ ఆహార్యాన్ని తీర్చిదిద్దారు. జీవితంలోని ఆయా దశల్లో సర్కస్ కళాకారుడిగా, చమురు బావుల కార్మికుడిగా, నేవీ అధికారిగా ఇలా పలు రకాల వృత్తుల్లో పనిచేసే సల్మాన్, అందుకు సంబంధించిన గెటప్పులతో ప్రేక్షకులను అలరించనున్నారు. కత్రినా, దిశా పటానీ అందాలతో కనువిందు చేయనున్నారు.

కథేంటి: భారత దేశం, భారత్ అనే వ్యక్తి కలసి చేసిన ప్రయాణమే ఈ చిత్ర కథ. స్వాతంత్ర్యం, దేశ విభజన, నిరుద్యోగం, ఎమర్జన్సీ, ఆర్థిక మాంద్యం, ప్రపంచీకరణ.. ఇలా ప్రతి దశనూ దాటుకుంటూ, ప్రతి సవాల్‌నూ ఎదుర్కొంటూ, ప్రతి గాయాన్నీ ఓర్చుకుంటూ, ఓటమి నుంచే నేర్చుకుంటూ, ఒక్కో మెట్టూ పేర్చుకుంటూ ఎలా ఎదిగారన్నది ఈ చిత్రంలో స్ఫూర్తిదాయకంగా ఆవిష్కరించనున్నారు. ఓ రకంగా చెప్పాలంటే అతని పేరు భారత్. ఊపిరి భారత్. అయితే భారత్ జీవితంలో కనిపించని ఓ విషాదముంటుంది. బాల్యంలో తండ్రికిచ్చిన మాటే అతణ్ని బతికిస్తుంటుంది. ఆ విషాదమేంటి? తండ్రికిచ్చిన మాటను భారత్ నిలబెట్టుకున్నాడా అన్నది ఆసక్తికరం.

ఒక టన్ను పేపర్ రీసైక్లింగ్ చేస్తే పదిహేడు చెట్లను రక్షించినవాళ్లం అవుతాం. ఒక ప్లాస్టిక్ సీసా రీసైక్లింగ్ నెలకు అరవై వాట్ల విద్యుత్‌ని ఆదా చేస్తుంది. ఒక ప్లాస్టిక్ బ్యాగ్ భూమిలో కలవడానికి సుమారు ఐదువందల ఏళ్లు పడుతుంది. ఇన్ని తెలిసినా పర్యావరణానికి హాని చేస్తుంటాం. తిరిగి వాడుకోగల వస్తువుల్ని సైతం ఏమీ ఆలోచించకుండా పడేస్తుంటాం. కానీ... ఈ మహిళలు మనలా కాదు... పర్యావరణహిత స్టార్టప్‌లతో సమాజానికి మేలు చేస్తున్నారు. ఆదాయాన్నీ పొందుతున్నారు.

అమ్మ నేర్పిన విద్యతో...

చిన్నప్పుడు శిఖ వాళ్లమ్మ మదుషా ఇంట్లో ఎక్కడా చెత్త కనబడనిచ్చేది కాదట. అలాని పారేసేది కాదు. కాస్త సృజనాత్మకంగా ఆలోచించి, వృథా అనుకున్న వస్తువును ఉపయోగపడేలా మార్చేది. చిన్నప్పటినుంచీ ఆవన్నీ చూసిన శిఖకు కూడా పర్యావరణంపై ఆసక్తి పెరిగింది. తల్లి మాటలతో ప్రభావితమై... ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో ఎంఎస్ చేసింది. దిల్లీలో చదువు పూర్తి చేసుకున్న ఆమెకు ఉద్యోగరీత్యా దేశమంతా తిరిగే అవకాశం లభించింది. అలా ప్రయాణించినప్పుడు.. ఎక్కడ చూసినా చెత్తే కనిపించేదట. దాని నిర్వహణ సరిగా లేకపోవడం ఓ సమస్య అయితే...వాటివల్ల నీరు, గాలి, భూమికి కలిగే హాని గురించి తెలుసుకుంది. అప్పుడు తట్టిన ఆలోచనే "స్క్రాప్‌శాల". అదే సమయంలో ఐఐటీ మద్రాస్ సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కి అవకాశం కల్పిస్తోందన్న విషయం తెలిసి దరఖాస్తు చేసుకుంది. అక్కడ రెండు నెలల కోర్సు పూర్తి చేశాక సొంతూరు వారణాసికి వెళ్లిపోయింది. తన ఆలోచనను అమ్మ మదు, తన చిన్ననాటి స్నేహితురాలు కృతీసింగ్‌తో పంచుకుంది. వారు తన ఆలోచనను సమర్థించడంతో ముగ్గురూ కలిసి బృందంగా ఏర్పడి సంస్థను ప్రారంభించారు. దీని ద్వారా చెత్తను రీసైకిల్ చేసి అందమైన వస్తువులుగా మలచి మార్కెట్ చేయడం మొదలుపెట్టారు. అంతేకాదు పబ్లిక్ క్లౌడ్ బేస్డ్ డేటాబేస్‌తో ప్రజల్లో అవగాహన తీసుకు వచ్చే ప్రయత్నం కూడా చేసింది శిఖా బృందం. ఇందుకోసం గ్రామీణ మహిళలకు శిక్షణ ఇప్పించింది. ఈ క్రమంలోనే పలు ఎన్‌జీవోలతో కలిసి పనిచేస్తోంది. అంతే కాదు 'వృథా చాలా విలువైనది' అంటూ ప్రచారం చేస్తూ ఎన్నో ఉపయోగపడే వస్తువులను తయారు చేస్తోంది. ఇందుకోసం లక్షల రూపాయల జీతాన్ని తృణప్రాయంగా వదిలేసుకుంది. ఇప్పటివరకూ సుమారు పదివేల కిలోల చెత్తను అందమైన వస్తువులుగా తీర్చిదిద్దింది. 50000కుపైగా ప్లాస్టిక్ సీసాలను ఇప్పటివరకూ కొత్తగా ఉపయోగించింది. వీటిని అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, క్రాఫ్ట్‌విల్లా వంటి సుమారు పదిహేను ఈ-కామర్స్‌సైట్లలో అమ్మకానికి ఉంచుతోంది. దీనిద్వారా వచ్చే ఆదాయంలో కొంత మహిళలకు ఉపాధి శిక్షణ కల్పించడానికి ఉపయోగిస్తోంది. ఎందరో గ్రామీణ కళాకారులకు, మహిళలకు శిక్షణ ఇచ్చి స్క్రాప్‌ని అందమైన వస్తువులుగా మలిచే సామర్థ్యాన్ని వారికి అందించింది. దీనిద్వారా సుమారు వందమందికిపైగానే ఉపాధి పొందుతున్నారు. అంతేకాదు ఎవరైనా ఆసక్తి కొద్దీ నేర్చుకోవాలనుకున్నా ఉచితంగా నేర్పిస్తానంటోంది శిఖా షా.

ఏ వస్తువూ వృథా కాదు... అని తల్లి పాటించిన సూత్రాన్నే స్ఫూర్తిగా తీసుకున్న శిఖా షా... స్క్రాప్‌శాలను ప్రారంభించింది. వృథా వస్తువులెన్నింటినో తిరిగి వాడుకునేలా చేస్తోంది.

చెత్త వీళ్లకు బంగారం!

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

ఒక్క మిస్డ్‌కాల్‌తో...

సౌకర్యం కోసం మనం వినియోగిస్తున్న ఎన్నో వస్తువుల్ని... కొన్నాళ్లకే వృథా అంటూ పక్కన పడేస్తాం. ఇక నగరాల పరిస్థితి అయితే చెప్పనే అక్కర్లేదు. ఇవి చెత్తకు అడ్డాలు. ఇంట్లోని వస్తువులన్నీ పోగేసి ఓ మూలన పెట్టి ఎప్పుడు ఆ పాతవస్తువులు కొనేవాడు వస్తాడా అని ఎదురుచూసేవాళ్లు ఉంటారు. చివరకు స్క్రాప్ దుకాణానికి వేయడమో లేదా పారేయడమో చేస్తారు. అవేవీ లేకుండా కేవలం ఓ మిస్డ్ కాల్ ఇస్తే చాలు.. అలా వృథా అనుకున్న చెత్తను ఇంటికొచ్చి మరీ సేకరిస్తుంది హైదరాబాద్‌కి చెందిన స్క్రాప్‌క్యూ సంస్థ. దీని నిర్వాహకులు హిమ బిందు చామకూర, రీతూ సుంకర, పుష్పలత, శైలజ... స్నేహితులు. నిత్య జీవితంలో తమకు ఎదురైన సమస్యకు పరిష్కారం చూపించాలనుకున్నారు. ఒకప్పుడు వాళ్ల ఇళ్లల్లో కూడా చెత్త పేరుకునేది. ఏం చేయాలో తెలియని పరిస్థితి. దాన్ని వృథాగా పారేయకుండా ఏదయినా సంస్థ తీసుకుంటుందేమోనని అంతర్జాలంలో శోధించారు. అసలు చెత్తను రీసైకిల్ చేసే సంస్థలపైనా అధ్యయనం చేశారు. చివరకు వృథాను సేకరించడం ఓ పెద్ద సమస్య అని అర్థం చేసుకున్నారు. అందుకే వాళ్లే పరిష్కారం ఆలోచించి స్క్రాప్‌క్యూని ప్రారంభించారు. సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించడం మొదలుపెట్టారు. ఓ మిస్డ్ కాల్ ఇస్తే చాలు ఇంటికే వచ్చి పనికిరాని వస్తువులను తీసుకెళ్తారు. ఇది చేస్తూనే గేటెడ్ కమ్యూనిటీలు, సంస్థల దగ్గరకు వెళ్లి అవగాహనా సదస్సులు, వేస్ట్‌మేనేజ్‌మెంట్ డ్రైవ్‌లు మొదలుపెట్టారు. అలానే స్థానికంగా చెత్తను సేకరించే వ్యక్తులకు టెక్నాలజీ సహకారం అందించడం మొదలుపెట్టారు. ఇళ్లను నుంచి సేకరించిన వృథాకు డబ్బులు కూడా చెల్లిస్తున్నారు. దాన్ని ఆనుమతి పొందిన రీసైక్లింగ్ పరిశ్రమలకు పంపిస్తారు. ఇంట్లో పడేసిన పేపర్‌లు, ప్లాస్టిక్, అట్టపెట్టెలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను కొనుగోలు చేస్తారు వీళ్లు. ఇలా ఇప్పటివరకూ సుమారు 45 వేల మంది వీరికి ఖాతాదారులయ్యారు. వాటిల్లో గూగుల్, మైక్రోసాఫ్ట్, యశోదా హాస్పిటల్స్ వంటి సంస్థలూ ఉన్నాయి. అంతేకాదు లాయర్లు, చార్టెడ్ అకౌంటెంట్‌ల వంటి ప్రొఫెషనల్స్ కోసం షెడ్డింగ్ సర్వీసెస్ కూడా అందిస్తున్నారు. ఇలా వీరు సంపాదించిన మొత్తంలో ఎక్కువ శాతాన్ని చిన్నపిల్లల వైద్యం విద్య వంటి వాటిపై పనిచేసే హ్యాపీ స్మైల్ ఫౌండేషన్ కోసం ఖర్చు చేస్తున్నారు. 040-30707070ని సంప్రదించినా స్క్రాప్‌క్యూ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకున్నా మీ ఇళ్లల్లో చెత్త సమస్య అనేదే ఉండదంటోంది ఈ మిత్ర బృందం.

ఎక్కడపడితే అక్కడ పేరుకుపోతోన్న చెత్తకు ఓ పరిష్కారం చెతకాలనుకున్నారు ముగ్గురు మహిళలు. ఆ ఆలోచన నుంచి రూపుదిద్దుకుంటే స్క్రాప్‌క్యూ. బిందు, రీతు, లత, శైలజ... ఈ సంస్థను ప్రారంభించారు.

మనం నడుస్తున్న దారిలో మురికి కుప్ప కనిపిస్తే ముక్కు మూసుకుంటాం. ఆ వ్యర్థాల నుంచి దూరంగా నడుస్తాం. అయితే ఆ వ్యర్థాలకు కొత్త అర్థాలను చెప్పి పర్యావరణానికి మేలు చేస్తోంది ముంబయికి చెందిన దివ్యా రవిచంద్రన్.

స్క్రాప్... వ్యాపార మార్గంగా

దివ్య స్వస్థలం ముంబయి. తండ్రి డిఫెన్స్ ఉద్యోగి కావడంతో ఆమె దేశంలోని వివిధ ప్రాంతాలు చుట్టొచ్చింది. రెండేళ్ల క్రితం ముంబయిలో దివ్య ఇంటికి దగ్గర్లో ఓ అగ్నిప్రమాదం జరిగింది. 'ఆ మంటలు నింగికెగిశాయి. పొగలు ఆ ఇంటిని కొన్ని రోజులు కమ్మేశాయి. ఆ సమయంలో కాలిపోయిన వ్యర్థాలను వేరు చేసే పని మొదలుపెట్టే ముందు మరో పెద్ద సమస్యకు పరిష్కారం కనుక్కోవాలనుకున్నా. చివరకు నేను అనుకున్నది సాధించా. చెత్తతో నిండిన ఆ ప్రాంతాన్ని చూసి నాకు మతిపోయినంత పనైంది. దాన్ని ఆటస్థలంలా భావించి పిల్లలు ఆ పక్కనే ఆడుకుంటున్నారు. భరించలేని దుర్గంధం. కాసేపు కూడా ఉండలేకపోయా. దాన్ని బాగు చేసే పరిష్కారం ఆలోచించా...' అని అంటోంది దివ్య. అలా 2017లో నాలుగు లక్షల రూపాయల పెట్టుబడితో 'స్క్రాప్' పేరుతో ఓ స్టార్టప్‌ను ప్రారంభించింది. ఈ సంస్థ వృథాకు పరిష్కారాలు ఆలోచించడమే కాదు పెద్ద స్థాయి కార్యక్రమాలు, వేడుకల్లో తన సేవలను అందిస్తుంది. అంతేకాదు కార్యాలయాల్లోని వ్యర్థాలను ఎలా ఉపయోగకరంగా మార్చుకోవాలో కూడా చెబుతుంది.

రెండు రకాలుగా... ఈ సంస్థ రెండు విధాలుగా పనిచేస్తుంది. ఒకటి ఏదయినా వేడుకకు ముందు... ఎలాగంటే... వేడుక జరగడానికి ముందు దివ్య బృందం ఆ యాజమానులతో మాట్లాడుతుంది. వీలైనంతవరకూ భూమిలో కలిసిపోయే వస్తువులనే వాడమని కోరుతుంది. అలాగే ఈ బృందంలోని సభ్యులు తిరిగి వాడుకునే వస్తువుల పట్టికను తయారుచేసి సంబంధిత యజమానికి అందజేస్తారు. ఇక, కార్యక్రమం జరుగుతున్నప్పుడు కూడా... బృంద సభ్యులు వేదిక వద్ద అతిథులు వ్యర్థాలను పడేయడానికి అనుగుణంగా వివిధ ప్రదేశాల్లో పెద్దగా ఉండే రంగుల డబ్బాలను ఏర్పాటు చేస్తారు. వేడుక జరిగే చోట ఎక్కడా చెత్త కింద పడకుండా చూసేందుకు ప్రత్యేక బృందం అక్కడ సిద్ధంగా ఉంటుంది. అలా ఆ వృథాను సేకరించి... క్రమపద్ధతిలో పెడతారు. వాటిలో ఉపయోగకరమైన వాటిని సహజ ఎరువుల తయారీకి, రీసైక్లింగ్‌కి పంపిస్తారు. అలా ఈ సంస్థ ఇప్పటివరకు పాతికకు పైగా కార్యక్రమాలు నిర్వహించింది. ఇది ఇతర స్వచ్ఛంద సంస్థలతో అనుసంధానమై ఉంటుంది. 'మేం చేయాల్సింది ఇంకా ఉంది. మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవడంలో మాకూ కొన్ని సవాళ్లు తప్పలేదు. ఈ సంస్థ పెట్టిన కొత్తలో ఎవరూ మా సాయం కోరలేదు. కొన్నాళ్ల తరువాత నెమ్మదిగా మార్పు మొదలైంది. ప్రస్తుతం వినియోగదారులు మమ్మల్ని సంప్రదిస్తున్నారు. ఒక కార్యక్రమానికి నలభై వేల రూపాయల నుంచి మూడు లక్షల వరకు తీసుకుంటాం. కేవలం వృథాను సేకరించడమే కాదు... రీసైక్లింగ్ కాని వస్తువులను కూడా మేం వేరు చేస్తాం.' అని చెబుతోంది దివ్య.

వసుంధర

? నేను ఉద్యోగిని. కొన్ని రోజులుగా జాతీయ పింఛను పథకం(ఎన్‌పీఎస్)లో డబ్బులు మదుపు చేస్తున్నా. వీటిని మధ్యలో తీసుకోవడానికి వీలవుతుందా? లేక అకౌంట్‌ను పూర్తిగా రద్దు చేసుకోవాలా? సలహా ఇవ్వగలరు? – ఓ సోదరి

పింఛను డబ్బు తీసుకోవచ్చా?

✔ మీరు ఎన్ని రోజుల నుంచి జాతీయ పింఛను పథకంలో పెట్టుబడి పెడుతున్నారో రాయలేదు. ఈ పథకం ప్రారంభమైన తొలినాళ్లలో డబ్బును పాక్షికంగా ఉపసంహరించుకునే వీలుండేది కాదు. కొన్ని రోజుల తరువాత ఈ పథకంలో జమ చేసిన డబ్బు మొత్తం నుంచి 25 శాతం వరకూ ఉపసంహరించుకునే వెసులుబాటు కల్పించారు. పెట్టుబడి పెట్టడం ప్రారంభించిన పదేళ్లకు మాత్రమే ఈ అవకాశం. ఈ పాతికశాతం కూడా మీరు మదుపు చేసిన మొత్తంలోంచే తీసుకోవడానికి అనుమతిస్తారు. దీని మీద వచ్చే రాబడిపై నుంచి తీసుకునే అవకాశం లేదు. ఐదేళ్ల కాలవ్యవధితో మూడు సార్లు డబ్బు ఉపసంహరించుకోవచ్చు. ఉదాహరణకు మీరు నెలకు రూ.5 వేల చొప్పున పదేళ్ల పాటు జమ చేశారనుకోండి... పదేళ్ల తరువాత రూ.ఆరు లక్షల వరకు అసలు అవుతుంది. ఇందులో రూ.లక్షన్నర వరకు ఉపసంహరించుకోవచ్చు. మళ్లీ ఐదేళ్ల తరువాతే ఉపసంహరించుకోవడానికి వీలుంటుంది. అన్ని సందర్భాల్లో వీటిని తీసుకునే వీలు లేదు. పిల్లల ఉన్నత చదువులు, పెళ్లి... మీరు, పిల్లలు, తల్లిదండ్రులు, భాగస్వామి ఇలా ఎవరో ఒకరు అనారోగ్యం పాలైనప్పుడు, మొదటి సారి ఇల్లు కొంటున్నప్పుడు లేదా కట్టించుకుంటున్నప్పుడు, ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు... వాటిని తీసుకునే వీలుంది.

ప్రీమెచ్యూర్ ఎగ్జిట్... అంటే అరవై ఏళ్ల కంటే ముందే ఎన్‌పీఎస్ నుంచి డబ్బులు ఉపసంహరించుకుంటున్నప్పుడు కనీసం 80శాతం జమ అయిన డబ్బును పింఛను ఇవ్వడానికి వినియోగించాలి. మిగిలిన మొత్తాన్ని ఒకేసారి తీసుకోవచ్చు. ఒక వేళ మీరు జాతీయ పింఛను పథకం నుంచి వైదొలగాలంటే అది కచ్చితంగా పదేళ్ల తరువాతే. మొత్తం జమ అయిన రూపాయలు లక్ష కంటే తక్కువుంటే వాటన్నింటినీ ఒకేసారి ఉపసంహరించుకోవచ్చు.

డియర్ వసుంధర

- స్వప్న కంతేటి
ఆర్థిక రంగ నిపుణురాలు

మీ ప్రశ్నలు ఇకపై vasufin@eenadu.net కు పంపించగలరు.

మ్యాచింగ్ మ్యాచింగ్!

ఫ్యాషన్‌కు చిరునామా జీన్స్. కాలేజీ, ఆఫీసు, గెట్ టూ గెదర్‌లు... ఇలా ఎక్కడికైనా జీన్స్- ఓ టాప్ వేసుకుని బిందాస్‌గా వెళ్లిపోవచ్చు. మరి చెప్పుల మాటో! హీల్స్, స్నీకర్స్, లోఫర్స్ ఇలా ఏదో ఒకటి ఎంచుకుంటాం. అయితే అవి సాదాగా కాకుండా ఇకపై మీ జీన్స్‌కి మ్యాచ్ అయ్యేలా చూసుకోండి. అదే ఇప్పుడు ఫ్యాషన్. ఫ్యాబ్రిక్, టైలింగ్ డై, కాన్వాస్ పెయింటింగ్ వంటివాటితో మీకు నచ్చినట్లు తయారు చేసుకోవచ్చు. అలా కాదనుకుంటే అచ్చంగా జీన్స్ షేడ్‌లోనే ఆ చెప్పులు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. అలాంటివే ఇవన్నీ... ప్రయత్నించి చూడండి.

పోటీపరీక్షలలో తెలుగుకి వెలుగురవ్వ..
ప్రబంధ నాయికల సిరిమువ్వ
పేరడీల్లో చమత్కార చెణుకులు...
ప్రముఖ కళాకారుల నాన్న జ్ఞాపకాలు
తెలంగాణ సాహిత్య అకాడమీ
పురస్కార విజేతల పరిచయాలు

శేషశాయి విభిన్న కావ్యదర్పణం...
బేతవోలుతో
ఆత్మీయ సంభాషణం



రామోజీ ఫౌండేషన్

మీ ప్రతి కోసం ఈనాడు ఏజెంటును సంప్రదించండి.
ఇప్పుడు మీ అభిమాన తెలుగువెలుగు అంతర్జాలంలో కూడా అందుబాటులో ఉంది. teluguvelugu.inని సందర్శించండి.
భాషా సాహిత్య సౌరభాలను నిత్యం ఆఘ్రాణించండి.

సరికొత్తభావాల సాహితీ గవాక్షం
తెలుగు వెలుగు

బంగారం వెండి

4న ముగింపు-క్రితం

	హైదరాబాద్		విజయవాడ	
బంగారం(24క్యా)	33,510	33,250	33,550	33,310
ఆర్నమెంట్	31,290	31,050	31,100	30,850
వెండి (కిలో)	37,600	37,380	37,800	37,700
	ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం	
బంగారం(24క్యా)	33,350	33,200	33,340	33,310
ఆర్నమెంట్	30,970	30,700	30,970	30,950
వెండి (కిలో)	37,700	37,600	37,600	37,500
	విశాఖపట్నం		తమిళనాడు	
బంగారం(24క్యా)	33,210	33,100	-------	-------
ఆర్నమెంట్	30,890	30,790	3,097	3,076 గ్రా
వెండి (కిలో)	37,500	38,500	39.60	39.40 గ్రా

మిక్స్డ్ వెజిటబుల్ రోటీ

అమ్మచేత కమ్మగా

కావల్సినవి: గోధుమపిండి - ఒక కప్పు, నూనె - పావుకప్పు, క్రీం చీజ్ - ఒక చిన్న డబ్బా, మిరియాలపొడి, కారం - అరచెంచా చొప్పున ఉప్పు - తగినంత, అల్లంవెల్లుల్లి ముద్ద - చెంచా, క్యారెట్ తురుము - పావుకప్పు, కొత్తిమీర తరుగు - రెండు పెద్ద చెంచాలు, జీలకర్ర - చెంచా, నువ్వులు - అరచెంచా.

తయారీ: నూనె, క్రీంచీజ్ తప్ప మిగిలిన పదార్థాలన్నీ ఓ గిన్నెలో తీసుకుని బాగా కలపాలి. తరువాత నీళ్లు పోస్తూ చపాతీపిండిలా చేసుకోవాలి. ఇది పదినిమిషాలు నానాక మరోసారి కలిపి ఓ ఉండను తీసుకుని చపాతీలా వత్తుకోవాలి. దీన్ని వేడిపెనంమీద వేసి రెండువైపులా నూనె వేసుకుని కాల్చుకుని తీసుకోవాలి. ఇప్పుడు క్రీంచీజ్ రాయాలి. ఇలాగే మిగిలిన పిండిని కూడా చేసుకుంటే చాలు. కావాలనుకుంటే ఈ చపాతీని నచ్చిన ఆకృతిలో చేసుకోవచ్చు.

నెక్స్ట్ జనరేషన్ డిజిటల్ ప్లాట్‌ఫాం

టెక్నికల్.. కమ్యూనికేషన్.. రైటింగ్.. ఇలా అన్ని రకాల అప్‌డేటెడ్ నైపుణ్యాలను కలిగి ఉంటేనే ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధ్యం. అయితే ఆ ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు నేర్చుకోవడం అందరికీ ఎలా కుదురుతుంది? ఇందుకు 'ఇన్ఫీ టీక్యూ' సరైన సాధనం. ఇన్ఫోసిస్ అందిస్తోన్న ఈ-లర్నింగ్ అప్లికేషన్ ఇది. మొబైల్, డెస్క్‌టాప్‌లకు అనుకూలమైన యాప్. పూర్తిగా ఉచితం. కాలేజీ చదువులు పూర్తయిన విద్యార్థులు ఎవరైనా... ఎక్కడి నుంచైనా ఈ నైపుణ్యాలను నేర్చుకోవచ్చు. ఇన్ఫోసిస్‌తో పాటు అన్ని కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలను సంపాదించుకోవచ్చు.



ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు కూడా ఈ వేదిక ద్వారా తమ నైపుణ్యాలు పెంచుకోవచ్చు.

ఇంటి నుంచే నేర్చుకో.. ఇన్ఫీ టీక్యూ

ఇంజినీరింగ్ విద్యాసంస్థల నుంచి వచ్చే తాజా గ్రాడ్యుయేట్లను తీసుకుని, వారికి అత్యుత్తమ శిక్షణను అందించే సంస్థగా ఇన్ఫోసిస్‌కు ప్రపంచవ్యాప్తంగా పేరుంది. ఆ శిక్షణను కళాశాలలో ఉండగానే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావటానికి ఇప్పుడు ఇన్ఫీ టీక్యూను అభివృద్ధి చేసింది. దీని ద్వారా ఇన్ఫోసిస్ ప్రామాణిక కంటెంట్, ఐటీ, ప్రోగ్రామింగ్, డేటాబేస్ నైపుణ్యాలు, సాఫ్ట్‌స్కిల్స్ కోర్సులు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి. క్యాంపస్ ద్వారా నియమించుకున్నవారికి ఇన్ఫోసిస్ ఇచ్చే ఇండక్షన్ శిక్షణతో ఇది సమానం.

ప్రధానంగా ఇంజినీరింగ్, ఎంసీఏ, ఎంఎస్‌సీ -సీఎస్ విద్యార్థులకు ఉద్దేశించినప్పటికీ బీఎస్‌సీ లేదా ఏ ఉన్నతవిద్యాకోర్సు చేసేవారయినా ఇన్ఫీ టీక్యూకు సబ్‌స్క్రయిబ్ చేసుకోవచ్చు. అంతే కాదు; ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు కూడా ఈ వేదిక ద్వారా తమ నైపుణ్యాలు పెంచుకుని, ప్రయోజనం పొందవచ్చు.

ఇన్ఫీ టీక్యూ మొబైల్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లేదా వెబ్‌సైట్ https://infytq.infosys.com/ ద్వారా దీన్ని పొందవచ్చు.

ఇంజినీరింగ్, ఎంసీఏ, ఎంఎస్‌సీ -సీఎస్ విద్యార్థులకు ఉద్దేశించినప్పటికీ బీఎస్‌సీ లేదా ఏ ఉన్నతవిద్యా కోర్సు చేసేవారయినా ఇన్ఫీ టీక్యూకు సబ్‌స్క్రయిబ్ చేసుకోవచ్చు.

ఏ కోర్సులు?

ఇన్ఫీ టీక్యూలో నాలుగు ఫౌండేషన్ కోర్సులు, నాలుగు కమ్యూనికేషన్ స్కిల్స్ కోర్సులు, కమ్యూనికేషన్ ఎటికెట్, బ్లాక్ బైన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లాంటి ఫ్యూచర్/డిజిటల్ నైపుణ్యాలకు సంబంధించిన పరిచయ కోర్సులుంటాయి.

ప్రస్తుతం అందిస్తున్న ఫౌండేషన్ స్కిల్స్: ★ ప్రోగ్రామింగ్ పండమెంటల్స్ యూజింగ్ పైథాన్: వ్యవధి 9 రోజులు ★ ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్ యూజింగ్ పైథాన్: వ్యవధి 5 రోజులు ★ డేటా స్ట్రక్చర్స్ అండ్ అల్గారిదమ్స్ యూజింగ్ పైథాన్: వ్యవధి 7 రోజులు ★ లర్నింగ్ డీబీఎంఎస్ అండ్ ఎస్‌క్యూఎల్: వ్యవధి 10 రోజులు

ఈ నాలుగు కోర్సులకూ నిర్దేశించిన వ్యవధి 31 రోజులైనప్పటికీ విద్యార్థి తన సామర్థ్యాన్ని బట్టి అంతకంటే ఎక్కువ వ్యవధిలోనూ పూర్తిచేసుకోవచ్చు.

అందిస్తున్న సాఫ్ట్ స్కిల్స్: › బిజినెస్ ఇంగ్లిష్ › బేసిక్స్ ఆఫ్ బిజినెస్ కమ్యూనికేషన్ › స్పీక్ అప్ › ఈ-మెయిల్ రైటింగ్ స్కిల్స్

డిజిటల్ బేసిక్స్ కోర్సులు: ◗ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ 101 ◗ బ్లాక్‌చైన్ ఓవర్ వ్యూ ◗ బిగ్ డేటా 101 ◗ ఎన్‌ఓఎస్‌క్యూఎల్ డేటాబేసెస్ 101

ఈ నైపుణ్యాలతో పాటు ఇన్ఫీ టీక్యూలో మరెన్నో కోర్సులను ప్రవేశపెట్టటం ఇన్ఫోసిస్ ప్రణాళికలో ఉంది.

ఇన్ఫోసిస్ సర్టిఫికేషన్

2020లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకునే ఇంజినీరింగ్, ఎం.ఇ., ఎంటెక్, ఎంఎస్‌సీ, ఎంసీఏ విద్యార్థుల్లో అర్హులకు సర్టిఫికేషన్‌ను ప్రవేశపెడుతోంది ఇన్ఫోసిస్. దీని రిజిస్ట్రేషన్ ఇన్ఫీ టీక్యూ పై ఉంటుంది. తేదీలను తర్వాత ప్రకటిస్తారు.

ఈ సర్టిఫికేషన్ పరీక్షలో 65 శాతం మించి స్కోరు చేసినవారు ఇన్ఫోసిస్‌లో ఎంట్రీ స్థాయి ఉద్యోగాల ఆన్ ది స్పాట్ జాబ్ ఇంటర్వ్యూలకు అర్హులవుతారు. ఇన్ఫీ టీక్యూ ప్లాట్‌ఫామ్‌పై ఇన్ఫోసిస్ సర్టిఫికేషన్‌కు రిజిస్టర్ చేసుకున్న వారికి ఇదో గొప్ప అవకాశమవుతుంది. 2020 బ్యాచ్ నుంచి విద్యార్థులు ఇన్ఫీ టీక్యూలో ఫౌండేషన్ కోర్సులు పూర్తిచేసుకునివుంటే సర్టిఫికేషన్ పరీక్షకు హాజరయ్యేటప్పుడు అదనపు ప్రయోజనం కలుగుతుంది. ఇతర విద్యార్థులైతే రిజిస్టర్ చేసుకుని, ఫౌండేషన్ కోర్సులు పూర్తి చేయాల్సివుంటుంది.

సర్టిఫికేషన్ పరీక్షను అర్థం చేసుకునేందుకు మాక్ టెస్టుకు హాజరుకావొచ్చు. ఈ లింకులో-

https://infytq.infosys.com/infosyscertification

హ్యాక్ విత్ ఇన్ఫీకి ఉపయోగం

విద్యార్థుల్లో కోడింగ్ అప్టిట్యూడ్‌ను పరీక్షించటానికి ఇన్ఫోసిస్ నిర్వహించే కోడింగ్ పోటీ - 'హ్యాక్ విత్ ఇన్ఫీ'. దీనిలో పాల్గొనేవారిలో టాప్ 3,300 మందికి ఇన్ఫోసిస్‌లో ప్రీ ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూ అవకాశం లభిస్తుంది. ఈ పోటీ మూడు దశల్లో జరుగుతుంది.

2020లో బీఈ/బీటెక్; ఎంఈ/ఎంటెక్ కోర్సు పూర్తిచేసే వారు హ్యాక్ విత్ ఇన్ఫీకి అర్హులు.

తొలి రౌండు: జూన్ 30, జులై 1, 2019 తేదీల్లో నిర్వహిస్తారు. ఇది ఆన్‌లైన్ ఛాలెంజ్‌గా ఉంటుంది. **రెండో రౌండు:** జులై 14, జులై 15, 2019 తేదీల్లో. ఇది కూడా ఆన్‌లైన్ ఛాలెంజే. **మూడో రౌండు:** ఇది గ్రాండ్ ఫినాలే. ఇది ఆగస్టు 16న మొదలై ఆగస్టు 19న ముగుస్తుంది. దీనికి ఇన్ఫోసిస్, ఫుణె వేదికగా ఉంటుంది. ఎంపికైన ఫైనలిస్టులకు ప్రయాణ, వసతి ఖర్చులను ఇన్ఫోసిస్ స్పాన్సర్ చేస్తుంది.

ఇలాంటి కోడింగ్ పోటీలకు సిద్ధమవ్వటానికి ఇన్ఫీ టీక్యూ

ఫౌండేషన్ కోర్సులు ఉపయోగపడతాయి. వీటితో పాటు www.hackerrank.com, www.hackerearth.com, www.geeksforgeek.com, www.codechef.com, www.interviewbit.com లాంటి కోడింగ్ ప్లాట్‌ఫారాల్లో సాధన చేయటం కూడా అవసరం.

దీని రిజిస్ట్రేషన్ లింకు: https://infytq.infosys.com/hackathon రిజిస్ట్రేషన్‌కు **చివరి తేదీ:** జూన్ 20, 2019.

అత్యుత్తమ శిక్షణకు మార్గం

అన్ని ఐటీ సంస్థలూ నియామకాల కోసం అభ్యర్థుల్లో ప్రధానంగా చూసేవి- కోడింగ్/ ప్రోగ్రామింగ్, డేటా బేస్, డేటా స్ట్రక్చర్స్, అల్గారిదమ్స్. దీంతోపాటు కమ్యూనికేషన్, సాఫ్ట్‌స్కిల్స్‌ను ప్రధానంగా పరీక్షిస్తాయి. ఇవన్నీ నేర్చుకోగలిగే అవకాశమిచ్చే 'ఇన్ఫీ టీక్యూ' ఉద్యోగ సాధనకు అత్యుత్తమ శిక్షణ వేదికగా ఉపయోగపడుతుందని చెప్పవచ్చు. ఉద్యోగ ఇంటర్వ్యూకంటే ముందుగానీ, తర్వాతగానీ ఐటీ పరిశ్రమకి కావాల్సిన నైపుణ్యాలను నేర్చుకునేందుకు ఇదో మంచి సాధనం. కొత్త టెక్నాలజీలు కంపెనీలకు ఎలా ఉపయోగపడతాయనేదానిపై అవగాహన ఐటీ విద్యార్థులకు ఎంతో ముఖ్యం. అలాంటి సమాచారం అందించి, ఫుల్‌స్టాక్ ఇంజినీర్‌కు అవసరమైన నైపుణ్యాలు దీని ద్వారా పెంచుకోవచ్చు.

ఐటీ రంగంలో కోర్సులు నేర్చుకోవాలనుకునే ఔత్సాహికులకు నాణ్యతతో ఉన్న కంటెంట్ చాలా అవసరం. ఈ నేపథ్యంలో ఇన్ఫోసిస్ అందించే శిక్షణ కార్యక్రమాలు ఇన్ఫీ టీక్యూ ద్వారా అందరికీ అందుబాటులోకి వచ్చాయి. రకరకాల ఇంటర్న్‌షిప్స్, ఉద్యోగావకాశాలను ఇన్ఫోసిస్ ఈ వేదిక ద్వారా అందజేస్తోంది. ఈ నైపుణ్యాలు ఇన్ఫోసిస్‌లో మాత్రమే కాకుండా ఏ ఇతర కంపెనీల్లోనైనా ఉద్యోగాలు పొందటానికి చక్కగా ఉపయోగపడతాయి.

- పరుచూరి సతీష్‌చంద్ర, డైరెక్టర్- ఇండస్ట్రీ రిలేషన్స్, బీవీఆర్‌ఐటీ, శ్రీవిష్ణు విద్యాసంస్థలు.

ఆటగాళ్ల ఆహారంపై కోర్సులు

స్పోర్ట్స్ న్యూట్రిషన్ కోర్సు విభిన్నమైనది. దేశంలోని క్రీడాకారుల ఆహారపు అలవాట్లను మార్చి, ఆట తీరును అంతర్జాతీయ స్థాయికి మెరుగుపరిచే విధంగా ఇందులో శిక్షణ పొందుతారు. ఆటగాళ్లను మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంచే శిక్షణ ఈ కోర్సులో ఉంటుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) 2019 విద్యాసంవత్సరానికి ఎంఎస్సీ (స్పోర్ట్స్ న్యూట్రిషన్) ప్రోగ్రాం కోసం ప్రవేశపరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంఎస్సీ (అప్లైడ్ న్యూట్రిషన్) కోర్సుకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా త్వరలో విడుదల కానుంది.

మనుషుల ఆహారపు అలవాట్లలో కాలానుగుణంగా ఎన్నో మార్పులు వచ్చాయి. ఏది పడితే అది తినేయకుండా వాటిలో ఏయే పోషకాలు ఉన్నాయి...వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటన్నది తెలుసుకుంటున్నారు. సాధారణ వ్యక్తులే ఇలా ఆనుకుంటే క్రీడల్లో రాష్ట్రాలు, దేశాలకు ప్రాతినిధ్యం వహించే అథ్లెట్లు ఇంకెన్ని జాగ్రత్తలు తీసుకోవాలి? అందుకు శాస్త్రీయమైన శిక్షణ అందించే కోర్సే స్పోర్ట్స్ న్యూట్రిషన్.

బీఎస్సీ హోమ్ సైన్స్‌లో ప్రధాన సబ్జెక్టుగా ఫుడ్ అండ్ న్యూట్రిషన్/ న్యూట్రిషన్/ అప్లైడ్ న్యూట్రిషన్ అండ్ పబ్లిక్ హెల్త్/ క్లినికల్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్/ ఫుడ్ సైన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ లేదా బీఎస్సీ లైఫ్ సైన్సెస్‌లో బోటనీ/ జువాలజీ/ జెనెటిక్స్/ మైక్రోబయాలజీ/ బయోకెమిస్ట్రీ/ బయోటెక్నాలజీ లేదా ఎంబీబీఎస్ లేదా బీఏఎంఎస్ ఉత్తీర్ణులైనవారు ఈ కోర్సు చేయడానికి అర్హులు.

ఎంపిక విధానం

ప్రవేశపరీక్ష ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు నాలుగు విభాగాలుగా ఉంటాయి. మొత్తం 100 మార్కులు. 90 నిమిషాల కాలపరిమితితో పరీక్ష నిర్వహిస్తారు. మొదటి విభాగంలో జనరల్ నాలెడ్జ్, అప్టిట్యూడ్‌కు సంబంధించిన 20 ప్రశ్నలు, రెండో విభాగంలో న్యూట్రిషన్ ప్రశ్నలు 40, మూడో విభాగంలో ఫిజియాలజీ ప్రశ్నలు 20, నాలుగో విభాగంలో బయోకెమిస్ట్రీ ప్రశ్నలు 20 ఉంటాయి. ప్రతి ప్రశ్నకూ ఒక మార్కు.

ఎంఎస్సీ (స్పోర్ట్స్ న్యూట్రిషన్) లో మొత్తం 15 సీట్లు ఉంటాయి. అందులో తెలుగు రాష్ట్రాలకు 5 సీట్లు ఉన్నాయి. మిగిలినవి కేంద్ర కోటా కింద ఇతర రాష్ట్రాల అభ్యర్థులకు కేటాయిస్తారు. 50 కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తేనే ఎన్ఐఎన్ ప్రవేశపరీక్ష నిర్వహిస్తుంది. అంతకంటే తక్కువ వస్తే పరీక్ష ఉండదు. వచ్చిన దరఖాస్తుల్లో నుంచి డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

ఉద్యోగ అవకాశాలు

ఈ కోర్సును పూర్తి చేసినవారికి ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో మంచి అవకాశాలుంటాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా/ స్పోర్ట్స్ అకాడమీలు/ సంస్థలు/ ఫెడరేషన్లు/ స్పోర్ట్స్ సప్లిమెంటరీ పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందవచ్చు. అథ్లెట్లకు ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలిచ్చే వ్యక్తిగత సహాయకులుగా చేరవచ్చు. ఒబెసిటీ, డయాబెటిస్, హైపర్‌టెన్షన్ తదితర సమస్యలతో బాధపడేవారికి సహాయకులుగా ఉండొచ్చు. స్పోర్ట్స్ న్యూట్రిషన్ ఉపాధ్యాయులు/ అధ్యాపకులు/ రిసెర్చర్లుగా చేయవచ్చు. సొంతంగా ఫిట్‌నెస్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు.

ముఖ్యమైన తేదీలు: ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ **చివరితేదీ:** జూన్ 14

పరీక్ష తేదీ: జులై 05

మరింత సమాచారం కోసం: ఐసీఎంఆర్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, తార్నాక మెట్రోస్టేషన్ పక్కన, జామీ-ఉస్మానియా పోస్ట్, హైదరాబాద్ - 500007, తెలంగాణ. ఫోన్: 040-27197200

ఈ-మెయిల్: directornin@ninindia.org , nin@ap.nic.in,

వెబ్‌సైట్: http://www.nin.res.in/

ఎన్ఐఎన్ ఎంతో ప్రత్యేకం

శాస్త్రవేత్తలు విద్యాబోధన చేయటం ఎన్ఐఎన్ ప్రత్యేకత. వారితో విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకునే వీలుంటుంది. అందువల్ల ఇక్కడ చదివే విద్యార్థికి ఆలోచనా పరిధి విస్తృతంగా పెరుగుతుంది. ప్రతి ఒక్క రిసీ ప్రాక్టికల్ పరిజ్ఞానం అలవడుతుంది. ఇక్కడ అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, ల్యాబ్‌లు ఉన్నాయి. ఇక్కడ కోర్సు పూర్తిచేసినవారికి ఉద్యోగాల్లో సైతం ప్రాధాన్యం లభిస్తుంది.

- డా. వై. వెంకటరమణ, హెచ్ఓడీ, ఫిజియాలజీ అండ్ స్పోర్ట్స్ న్యూట్రిషన్

డిగ్రీ, ఆనర్స్ డిగ్రీ తేడా?

బాలాకాలం నుంచి నాకో సందేహం. ఆనర్స్ డిగ్రీ అంటుంటారు కదా? అదేమిటి? దీనిలో ఏడాది ఎక్కువ చదవాలా?

- ప్రవీణ్, కొత్తగూడెం

ఆనర్స్ డిగ్రీల్లో చేరినవారు అదనంగా మరో ఏడాది చదవాల్సిన అవసరమేమీ ఉండదు. బ్యాచిలర్స్ డిగ్రీ/ బ్యాచిలర్ డిగ్రీ ఆనర్స్.. రెండింటి కాలవ్యవధీ మూడేళ్లే. సాధారణంగా డిగ్రీస్థాయిలో ఉన్న అవకాశాలు- బీఎస్‌సీ, బీఏ, బీకాం. వీటిల్లో విద్యార్థి తనకు నచ్చిన/ అవకాశమున్న కాంబినేషన్‌తో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసుకుంటాడు. దీనిలో ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన ప్రాథమిక జ్ఞానాన్ని పొందుతాడు. ఆనర్స్ విషయానికొస్తే ఒకే సబ్జెక్టును ప్రధానంగా చదువుతాడు. విశ్లేషణకూ, సొంత ఆలోచనలను రూపొందించుకునే అవకాశం ఇస్తుంది ఆనర్స్. మూడు సబ్జెక్టులనూ చదివినా, ఒక దానిలో ప్రత్యేకంగా ప్రావీణ్యం లభించేలా చేస్తుంది ఇది. కాబట్టి, విద్యార్థి తనకు బాగా ఆసక్తి ఉన్న అంశంలో నైపుణ్యం సాధించాలనుకుంటే ఆనర్స్ డిగ్రీని ఎంచుకోవచ్చు.

ఉదాహరణకు- బీఏ సైకాలజీ (ఆనర్స్) ఎంచుకున్నారనుకుంటే.. సైకాలజీతోపాటు సోషియాలజీ, ఇంగ్లిష్ కూడా చదవాల్సి ఉంటుంది. అయితే ప్రధాన దృష్టి మాత్రం సైకాలజీపై ఉంటుంది. ఆనర్స్ ఉద్దేశం విద్యార్థిలో పరిజ్ఞానాన్ని పెంపొందించడంతోపాటు సంబంధిత సబ్జెక్టులో పరిశోధనకు అవసరమైన నైపుణ్యాలను పెంచడం. జనరల్ డిగ్రీ విషయంలో నిర్ణీత సబ్జెక్టులన్నింటి పరిచయం ఏర్పడుతుంది. ఆనర్స్ డిగ్రీతో పోలిస్తే జనరల్ డిగ్రీని సులువని చెబుతారు. ఉద్యోగ విషయంలోనూ జనరల్ డిగ్రీ వారితో పోలిస్తే.. ఆనర్స్ డిగ్రీ వారికి ప్రాధాన్యం కాస్త ఎక్కువ ఉంటుంది.

ఆనర్స్ డిగ్రీలు సాధారణ డిగ్రీలోనే కాదు; బి.ఇ.లో, ఎంఎస్సీలో కూడా ఉన్నాయి. సుప్రసిద్ధ విద్యాసంస్థ బిట్స్ పిలానీ కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఈఈఈ, ఈఎస్ఈ, మెకానికల్, మాన్యుఫాక్చరింగ్ విభాగాల్లో బి.ఇ. ఆనర్స్ కోర్సులను అందిస్తోంది. ఇక్కడే ఎంఎస్సీ ఆనర్స్ కోర్సులు బయాలజీ, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథ్స్, ఫిజిక్స్‌లలో అందుబాటులో ఉన్నాయి.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్

భారత సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన ఘజియాబాద్ (యూపీ)లోని సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (సీఈఎల్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 74 **పోస్టులు:** అసిస్టెంట్ మేనేజర్, అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్, మేనేజర్, ప్రాజెక్ట్ మేనేజర్, మార్కెటింగ్ మేనేజర్, తదితరాలు. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్, పీజీ ఉత్తీర్ణతతోపాటు అనుభవం. **ఎంపిక:** ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** జూన్ 10 నుంచి జులై 01 వరకు. **వెబ్‌సైట్:** http://celindia.co.in/

సదరన్ రైల్వే, చెన్నై

చెన్నై ప్రధాన కేంద్రంగా ఉన్న సదరన్ రైల్వే కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ❑ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్స్/ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, డిజిటల్ ఆఫీస్ అసిస్టెంట్స్ **మొత్తం ఖాళీలు:** 95 **అర్హత:** బీఎస్సీ/ బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్/ ఐటీ) లేదా డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఎంఎస్ ఆఫీస్ సర్టిఫికెట్ ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష/ ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** జూన్ 30. **వెబ్‌సైట్:** http://www.rrcmas.in./

ఏపఐసీఎల్ఏఎస్, న్యూఢిల్లీ

న్యూఢిల్లీలోని ఏపఐ కార్గో లాజిస్టిక్స్ అండ్ అల్లైడ్ సర్వీసెస్ కంపెనీ లిమిటెడ్ (ఏపఐసీఎల్ఏఎస్) ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ❑ సెక్యూరిటీ పర్సనల్ అండ్ ఎస్ రే స్క్రీనర్స్ **మొత్తం ఖాళీలు:** 176 **అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు వాలిడ్ సర్టిఫికెట్, నిర్దిష్ట శారీరక ప్రమాణాలు, స్థానిక భాష వచ్చి ఉండాలి. **ఎంపిక:** ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్/ రాతపరీక్ష/ ఇంటర్వ్యూ. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్. **చివరితేదీ:** జూన్ 20. https://aaiclasnecom.org/

వాక్-ఇన్స్

ఎన్ఎండీసీలో అప్రెంటిస్ ఖాళీలు

ఛత్తీస్‌గఢ్‌లోని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ)కి చెందిన బైలదిల్లా ఐరన్ ఓర్ మైన్ కిరందాల్ కాంప్లెక్స్ కింది అప్రెంటిస్ ఖాళీల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 180 **అప్రెంటిస్ - ఖాళీలు:** ట్రేడ్ అప్రెంటిస్ -122, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్-27, టెక్నీషియన్ అప్రెంటిస్-11, టెక్నీషియన్ ఒకేషనల్ అప్రెంటిస్-20. **అర్హత:** సంబంధిత ట్రేడ్‌లో 10+2 టెక్నాలజీ వొకేషనల్, ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ ఉత్తీర్ణత. **వాక్‌ఇన్‌తేదీలు:** జూన్ 15-25 **వేదిక:** ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, బైలదిల్లా ఐరన్ ఓర్ మైన్ కిరందాల్ కాంప్లెక్స్, కిరందాల్, దంతెవాడ, ఛత్తీస్‌గఢ్-494556. https://www.nmdc.co.in/